Srinatha, 1400-1440

కాశీఖండము : పద్యకావ్యము

Madras, 1888

Record no. 134

Srinatha, 1400-1440

Kāśīkhaṇḍamu : padyakāvyamu

Madras, 1888

Record no. 134

Bibliographic Record Target

Srinatha, 1400-1440

కాశీఖండము : పద్యకావ్యము / శ్రీనాథనామధేయ ప్రణీతంబైన కాశీఖండము పద్యకావ్యము, ఇయ్యది శ్రీమాన్ - కందాడ - రంగాచార్యులవారిచే బరిష్కరింపబడినది. - Madras : జ్ఞానసూర్యోదయ ముద్రాక్షరశాల, 1888.

184 p. ;20 cm.

Record no. 134

Srinatha, 1400-1440.

Kāśīkhaṇḍamu : padyakāvyamu / Śrīnāthanāmadhēya praṇītambaina Kāśīkhaṇḍamu padyakāvyamu, Iyyadi Śrīmān - Kandāḍa - Raṅgācāryulavāricē bariṣkarimpabaḍinadi. - Madras : Jñānasūryōdaya Mudrākṣaraśāla, 1888.

184 p. ;20 cm.

Record no. 134

శ్రీరస్తు.

శ్రీనీలకంఠాయనమః

శ్రీమత్కమలనాభపౌత్ర మారయ[illegible]త్ర

సుకవిజనవిధేయ

శ్రీనాథనామధేయ ప్రణీతంబైన

కాశీఖండము

పద్యకావ్యము.

ఇయ్యది,

శ్రీమాన్ - కందాడ - రంగాచార్యులవారిచే

పరిష్కరింపఁబడె.

భువనగిరి ॥ రంగయ్యశెట్టిగారి కుమారుఁడు

చెన్నకేశవులుశెట్టిగారి

జ్ఞానసూర్యోదయ

ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

MADRAS.

1888.

శ్రీరస్తు.

శ్రీమన్నిలలోహితాయనమః.

కాశీఖండప్రారంభము.

శా॥ శ్రీకాశీనగరాధిరాజ్యపదవీసింహాసనాధ్యాసిలో।కైకగ్రామణివిశ్వనాథుఁడు విశాలక్షీమనోభర్తసు।శ్లోకుఁ దొడ్డయయల్లభూవరతనూజున్ వీరభద్రేశ్వర।క్ష్మాకాంతున్ జగనబ్బగండని మహైశ్వర్యాన్వితుం జేయుతన్॥ సీ॥ కంఠాగ్రకరిరాజు డుండివిఘ్నేశుండు వడకు గుబ్బలికూఁతుఁ గొడుకు గుజ్జు। యాకాశమండలంబనునల్లగలువకు నకరువాధ్యుండు లోలార్కమూర్తి।గోపాలభామలగుబ్బచన్నుల మెచ్చుగీర్వాణవంద్యుండు కేశవుండు।కుక్షిప్రవిష్టాశూన్యకటిగోపురద్వారపరిరక్షకుఁడు కాలభైరవుండు। గాలకంఠునిశిరసుపూఁగగనగంగ।కాశికాక్షేత్రమునఁ గేడుగడయునైన।యిందఱునునిత్తు రెల్లప్పుడీప్సితమ్ము లల్లఘూపాలువీరభద్రాధిపునకు॥ సీ॥ కబరికాభారంబు గై పెక్కి విరులతో నవటుభాగంబుపై నత్తమిల్ల। నలఁతివేఁజెమరు చేనసలుకొన్నలలామ కుంకుమంబునఁ జిన్నికురులు మునుఁగఁ। బసిఁడికుండలఁబోలు పాలిండ్లభరమున సన్నపుఁగౌఁదీఁగ జలదరింపఁ। దరళతాటంకరత్నప్రభారింఛోళి గండస్థలంబులఁ గౌఁగలింపఁ। గాశికారామకల్పవృక్షములనీడఁ। గుతపవేళలయందు నాకొన్నవారి। కమృతదివ్యాన్న మిడు విశాలాక్షి గౌరి। శాశ్వతైశ్వర్యములు కృతిస్వామికొసఁగు॥ ఉ॥ పాయకనిర్నిరోధనిరపాయసమగ్రకృపాగుణైకపా। రాయణతావిలాసముదిరంబు గనంబుజసూతివీరనా।రాయణదానవైభవధురంధరు సంగరసవ్యసాచిదీ।ర్ఘాయురుపేతుఁ జేయుతనృపాగ్రణి నల్లయవీరభద్రునిన్॥ గీ॥ కంఠపీఠకనోంకారఘంట మొఱయఁ। జెలఁగు గావుతమన్మనఃక్షేత్రసీమఁ। గవికుటుంబంబు పాలిటి దిజసురభి। జలజసంభవుబోఁటి భాషావధూటి॥ వ॥ అనిసముచితప్రకారంబునఁ బూజ్యపూజాతత్పరుండనై యొక్కనాఁడాత్మగతంబున నిట్లని వితర్కించి॥ సీ॥ చిన్నారిపొన్నారిచిఱుతకూఁకటినాఁడు రచియించితి మరుత్తరాట్చరిత్ర। నూనూఁగుమీసాలనూత్నయౌవనమున శాలివాహనసప్తశతి నొడివితి। సంతరించితి నిండుజవ్వనంబునయందు హర్షనైషధకావ్య మాంధ్రభాషఁ। బ్రౌఢనిర్భరవయఃపరిపాకమునఁ గొనియాడితి భీమనాయకుని మహిమఁ। బ్రాయమింతకు మిగులఁ గైప్రాలకుండఁ। గాశికాఖండ మనుమహాగ్రంథ మేను। దెనుఁగు జే

దగు కర్ణాట దేశ కటక పద్మవన హేళి శ్రీనాథభట్టసుకవి॥ ఉ॥ స్కాందపురాణసంహితకు ఖండములేబదియందులోన నానందవనానుభావ కథనంబున శ్రోతకు వక్తకు గాశుభానందపరంపరావహము నై జగంబున గాశిఖండమా కందువయే నెఱింగి సమకట్టితి గావ్యము గా నొనర్పగన్॥ వ॥ తన్మహాప్రారంభంబు గర్ణాకర్ణికావశంబున నాకర్ణించి కర్ణాంత విశ్రాంత విశాల నేత్రుండును బంటవంశకమలమిత్రుండును నశ్రాంత విశ్రాణన క్రీడాపరాయణుండును వీరనారాయణుండును నిత్యసత్యుండును బల్లవాదిత్యుండును భూభువనభారభరణ దీక్షాదక్షదక్షిణభుజాభుజంగుండును రాయవేశ్యాభుజంగుండును గీర్తిగంగాతరంగిణీప్రవాహపవిత్రిత స్వర్గమర్త్యపాతాళుండును జగనగోపాలుండును విమలధర్మశీలుండును నగు వల్లయవీరభద్రభూపాలుండొకనాడు॥ సీ॥ త్రైలోక్యవిజయాభిధరమైన సౌధంబు చంద్రశాలాప్రదేశంబునందు సచివసైన్యాధీశ సామంత నృపవారసీమంతినీజన శ్రేణిగొలువ శాస్త్రమీమాంసయు సాహిత్యగోష్ఠియు విద్వత్కవీంద్రులు విస్తరింప కర్పూర కస్తూరికా సంకుమద గంధసార సౌరభము దిక్పూరితముగ నిజభుజావిక్రమంబున నిఖిలదిశలు గెలిచిన రాజ్యపీఠమెక్కించినట్టి యన్నవేమేశ్వరుని గాంకమాశ్రయించి నిండుకొలువుండె గన్నులపండువగుచు॥ వ॥ అప్పుడు సన్నంబిలువం బంచి సముచితాసనంబునం గూర్చుండ నియమించి యున్నయవసరంబున॥ గీ॥ రాయవేశ్యాభుజంగ సంగ్రామపార్థ గాయగోవాళ వేమనక్ష్మావరుండు గూర్మియనుజన్మహృదయంబు కోర్కి మెఱిగి యర్థి ననుజూచి యిట్లనియానతిచ్చె॥ సీ॥ వచియింతు వేములవాడ భీమన భంగి నుద్దండలీల నొక్కొక్కమాటు భాషింతు నన్నయభట్టుమార్గంబున నుభయవాక్ప్రౌఢి నొక్కొక్కమాటు వాక్రుత్తు దిక్కయజ్వప్రకారము రసాభ్యుచిత బంధముగ నొక్కొక్కమాటు పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని రేవ సూక్తివైచిత్రి నొక్కొక్కమాటు నైషధాదిమహాప్రబంధములు పెక్కు చెప్పి వాడవు మాకు నాశ్రితుడవనఘ యిపుడు చెప్పదొడంగిన యీ ప్రబంధ మంతమును సేయు వీరభద్రయ్యపేర॥ శా॥ ఈక్షోణి నిన్నుబోలు సత్కవులు లేరీ నేటికాలంబునన్ దాక్షారామ చళుక్యభీమవర గంధర్వాప్సరోభామినీ వక్షోజద్వయగంధసారఘుసృణద్రవ్య రాజ్యభారంబున గ్యక్షించుఁ గవిసార్వభౌమ భవదీయ ప్రౌఢసాహిత్యముల్॥ వ॥ అనియనంతరంబ కర్పూరవసంతరాయండు వీరభద్రేశ్వరుండు కర్పూరతాంబూల సహితంబుగా జాంబూనదాంబరాభరణంబు లిచ్చినం బరిగ్రహించి॥ సీ॥ ఆంధ్రక్షమామండలాఖండలుండైన వేమభూపతి కృపావీక్షణంబు ఘోడెరాయాంక సద్గుణరాజభీమేశ్వర స్వామి పదస

మారాధనంబు కమలాద్రినిలయ మార్కండేయ శివమౌళిచంద్రాంశు నవసుధాసారధార వేదాద్రి నరసింహ విపులవక్షస్థలీ కల్హారమాలికా గంధలహరి కారణంబులు సుద్బోధకములుగాగ సంభవించిన సాహిత్యసౌష్ఠవమున వీరభద్రేశ్వరు ప్రబంధవిభుని జేసి కాశికాఖండమ దెనుగుగా నొనర్తు॥ గీ॥ కలిగెం బదియాఱు వన్నెబంగారమునకు బద్మరాగంబుతోడి సంపర్కలబ్ధి కాశికాఖండమను మహాగ్రంథమునకు నాయకుండు వీరభద్రభూనాథుఁడగుట॥ వ॥ అని తన్మహాప్రబంధకల్పనాకుతూహలాయత్తచిత్తుండనై॥ సీ॥ బాదరాయణు పాదపద్మంబులకు మ్రొక్కి ప్రాచేతసుని మనఃపదవి నిలిపి భట్టబాణ మయూర భవభూతి శివభద్ర కాళిదాసుల మహాకవులఁ దలంచి రాజశేఖరుని భారవి మాఘుం గీర్తించి ప్రవరసేనుని దండి భాసుఁ దలంచి హర్షు బిల్హణుని మల్హణు జోరుఁ గొనియాడి క్షేమేంద్రజిత్తపుం జిత్తగించి శబ్దశాసను నన్నపాచార్యవర్యు సత్కవిశ్రేష్ఠుఁ దిక్కయజ్వను భజించి సత్ప్రబంధమహేశ్వరు శంభుదాసు నధికతరభక్తి సంయుక్తి నాదరించి॥ గీ॥ మత్పితామహుఁడగు పితామహునిఁ దలతుఁ గలితకావ్యకళాలాభు కమలనాభు చంద్రచందనమందార సదృశకీర్తి సరససాహిత్యసామ్రాజ్యచక్రవర్తి॥ వ॥ అని యనంతరంబ కృతీశ్వరు నభివర్ణించెద॥ సీ॥ కలశాబ్ధికన్యకాకరపల్లవద్వయీ సంవాహనక్రియా సముచితంబు నిఖిలవేదాంతవాణీవధూధమ్మిల్ల బహుళప్రసూనామోదభావితంబు ప్రణుత నానాసుపర్వకిరీటసంఘాతరత్నాంశుని రాజి రాజితంబు సనకాదిసన్మునీశ్వరమనోమంటపాభ్యంతర రత్నదీపాంకురంబు పతగకేతను శ్రీపాదపంకజంబు గారణంబుగ జన్మించె భూరిమహిమ గంగ సయిదోడు రిపుకోటిగళము త్రాడు నాలుగవజాతి సమధికోన్నతివిభూతి॥ శా॥ ఆవర్ణంబున నుద్భవించి గుణరత్నార్ణోనిధానంబు శ్రీ మాపూరం బెరుమాణిరెడ్డి యభివృద్ధుల్గాంచె మృత్యుంజయశ్రీవాత్స్యోళకళంకపంకహరణక్రీడాకళాగర్విత ద్యావాపృథ్వ్యవకాశపేశలయశోధారానభస్సింధువై॥ గీ॥ అతని యర్ధాంగలక్ష్మి శ్రీయన్నమాంబ గాంచెదనయుల నర్థార్థికల్పతరుల నల్లయాధీశ పెదకోటయన్నప్రోల కువలయేశ దొడ్డయ చిన్నకోటవిభుల॥ సీ॥ అవనిభారధురీణతాధరీకృత మహాక్రోడ ప్రధాన మల్లాడనృపతి ఘాటీసమాటీక నాటోపవిధ్వస్త కుటిలాహితుండు పెదకోటశౌరి పంటాన్వయక్షీరపాథోధి సంపూర్ణపూర్ణమావిధుఁ డన్నప్రోలవిభుఁడు ప్రౌఢామనుప్రతాపోదయ వ్యతికర స్వాయాధికుండు దొడ్డాయరెడ్డి హాటకాచలధీరుండు మేటిబిరుదు పాటకలవాడు కరహాట లాట ఘోట కాశ కర్ణాటదేశ రాట్పటకసుకవి కోటినుతకీర్తి శ్రీచిన్నకోటరెడ్డి॥ గీ॥ పంటకులరాజు దొడ్డభూపాలుఁ డ

కును। బరమకల్యాణి యన్నమాంబకు ననుసుతులు। బ్రోలభూపతియును గోటభూ
పతియును। భువననుతకీర్తి యల్లాడభూపతియును॥ అందు॥ సీ॥ కుటిలారిరాట్కం
ఠకుహరాంతముల గాని క్రీడింపనీదు కౌక్షేయకాహి। హరిదంతసౌధశృంగా
గ్రవీథుల గాని తిలకింపనీదు కీర్తిధ్వజంబు। నాశ్రితబంధుమిత్రామాత్యుల గాని
సాగనీదు కృపావసంతలక్ష్మి। హరిణభృన్మూర్ధన్యచరణాబ్జముల గాని మరుగనీ
దు నిజాత్మమధులిహంబు। ప్రళయసంరంభశుంభదారభటీపటిమ। భయదభా
లాక్షుధావసంభవదభంగ। దహనమహనీయదివ్యప్రతాపవిసర। దసమజయ
హారి దొడ్డయయల్లశౌరి॥ మ॥ జయధాటీసమయంబులన్ విలయజంఝామారు
తాడంబరా।న్వయరంహఃప్రవిజృంభమాణఘననిస్వానోగ్రభేరీస్వనం। బయి
యొడ్డావిభయంకరోడ్డమరశౌర్యంబైన శ్రీరెడ్డిదొ।డ్డయయల్లాడనృపాలువా
లునకు బిట్టల్లాడు దిక్చక్రముల్॥ మ॥ లలితాహంకృతిదొడ్డభూవరుని యల్లాడక్షు
మానాధునా।జుల మార్కొన్న విరోధిరాజు లమరస్తుత్యప్రతాపప్రభా। కలితశ్రీ
యుతులై సుఖింతు రెలమిం గల్యాణశైలంబుపై। గలధౌతామలహర్మ్యరేఖల
మరుత్కాంతాకుచాగ్రంబులన్॥ మ॥ అన వేమక్షితిపాలు పౌత్రియగు వేమాంబా
మహాదేవికిన్। ఘనుడయ్యల్లడభూమిపాలునకు సంగ్రామస్థలీగాండివుల్। తన
యుల్ వేమవిభుండు వీరవసుధాధ్యక్షుండు దొడ్డప్రభుం।డును నన్నయ్యయు బా
హువిక్రమకహాటోపప్రతాపోద్ధతుల్॥ వ॥ అందగ్రజుండు॥ మ॥ కొనియెన్ గంచు
కముల్ సముద్భటనటద్ఘోటీభటప్రౌఢిగై।కొనియె న్వేడుక బేడికాడయహితక్షో
ణీశులల్లాడజా।కొనియెన్ నాకవరంబు వీకమదవద్ఘోరారిసంహారియై। ఘనుడల్లా
డమహీశు వేమనని రాఘూమైక ధాటీగతిన్॥ సీ॥ సప్తమాదియరాజచంద్రబిం
బాననాచికురవల్లరులపై జిన్నిపువ్వు। ఝూడె జంతుర్నాటిజననాథశుద్ధాంతకు
చకుంభములమీది కుంకుమంబు। బారహాదొంతిభూపాలలీలావతీగండస్థలంబుల
గలిగినవ్వు। కలువపై యొడ్డాదికటకాధిపతివధూసీమంతవీథుల జేరుచుక్క। య
ల్లడాధీశ వేమక్షమాధినాధ। భూరినిష్ఠురధాటీవిహారచటుల। సైన్యచాసీరతు
ఖార్కరశఫపుటోద్ధ। వింధ్యపార్శ్వవసుంధరావిపులధూళి॥ సీ॥ పండువాసురధా
ణి పావడంబిచ్చినభద్రేభములు వీధిబాళెమందు। నొడ్డిధాత్రీనాధుడు పదబు
త్తెంచిన బంచారుణోష్ఠిసంబేలవహించు। గర్ణాటభూపతి కానుకయనిపినముక్తా
తపత్రంబు ప్రోలమెఱయు। యవనాధిపతియు పాయనముగా నొసగిన పాగా
హాయంబులు వాగెవచ్చు। దూరమంతంత బారహాదొంతిమన్నె। సప్తమాడియరా
జన్యసమితి మ్రొక్కు। రాయవేశ్యాభుజంగసంగ్రామపార్థ। గాయగోవాళవేమ
నక్ష్మాధవునకు॥ క॥ చటులత నల్లయ వేమన। పటుధాటీవిజయభేరిభాంకృతులె

నయున్। ఇటసామజహరి సమధిక। కటుకంఠగభిరకుహారకహాకహారవమున్॥
సీ॥ ధరియింపనేర్చిరి వెట్టైకు ప్రేళ్లలీలమాణిక్యాంగుళీయకములు। కల్పింపనేర్చి
రి గంగమట్టియమీద గస్తూరికాపుండ్రకములు నొసలసవరింపనేర్చిరి జన్నిదంబు
ల ప్రోలదారహారములు ముత్యాలసరులు। చెరువంగ నేర్చిరి శిఖలనెన్నడుము
లగమ్మనిక్రొత్తచెంగల్వవిరులు। ధామముల వెండిబైడియుదడబడంగ। బ్రాహ్మ
ణోత్తముల గ్రహారముల యందు। మేరుభూపాలుడనుజన్ము వీరభద్రు। ధాత్రియే
లింపగౌతమీతటమునందు॥ గీ॥ ప్రకటశాఖోపశాఖలబంటవంశ్యు।డుద్ధరించిన
వేమేంద్రుడుదయవేళ। శివువిశాఖునితండ్రి బూజించు భక్తి। లలితబిల్వత్రిశాఖ
పలాశసమితి॥ సీ॥ త్ర్యంబకాచలకన్యకాంబుపూరంబున నఘమర్షణస్నానమా
చరించి। నిద్దమైనమడుంగునీర్కావిదోవతికనకమేఘులతో డగటిఘటించి। మూ
లమంత్రాక్షరంబుల భూతిమంత్రించి పుండ్రకంబుగ ఫాలమున ధరించి। క్రొత్త
ముత్యములతో రుద్రాక్షమాలికలష్టోత్తరశతంబుల నుతదాల్చి। పుండరీకాజిన
మున గూర్చుండి శంభు। నర్చనము జేయునవుడు మహాప్రమథుడు బాలనొప్పారు
రెండవశంభునట్లు। వీరనారాయణుడు రెడ్డివేమవిభుడు॥ శా॥ చంచల్లీలలహస్త
కంకణమణిచ్ఛాయల్ ప్రసాళింపబూ।జించున్ వేమమహావిభుండు నవరాజీవంబు
లన్ గల్వలన్। బ్రాంచత్కాంచనపుష్పకేసరములం బ్రాసాదపంచాక్షరిన్। మం
చుంగొండయనుంగు బెండ్లికొడుకుం మధ్యాహ్నకాలంబునన్॥ వ॥ తదనుసంభవుం
డు॥ ఉ॥ రాజశశాంకశేఖరుడు రాజకిరీటవతంసమష్టది। గ్రాజమనోభయంకరు
డు రాజులదేవర రాజరాజు శ్రీ। రాజమహేంద్రభూభువనరాజ్యరమారమణీమ
నోహరుండాజిగిరీటి కీర్తినిధియల్లయవీరనరేంద్రుడున్నతిన్॥ మ॥ మనుతుల్యుండ
గు గాటభూవరుని వేమక్ష్మాతలాధీశునం।దనబాణిగ్రహణంబుచేసి ప్రియమొం
దన్ వీరభద్రేశ్వరుం। డనితల్లిన్విన తామతల్లినుదయాస్త్రాద్రీంద్రసీమావనీ। ఘన
సామ్రాజ్యసమర్థసుప్రథిమసాక్షాదిందిరాదేవతన్॥ గీ॥ అట్టినీతల్లి పుణ్యాగుణాభి
రామ మదనకుబట్టంపుదేవిగా ధన్యలీల। వసుధ యెల్లనే కాతపవారణముగ। నేలున
ల్లయవీరభద్రేశ్వరుండు॥ సీ॥ మకరకుండలవజ్రమాణిక్యదీప్తులు చెక్కుటద్దముల
పై జీరువాఱ। డాకాలిగండపెండారంబుదాపున బొమ్మలై వైరిభూభుజులు వ్రేల
గలయంగ నలదిన కస్తూరినెత్తావి యష్టదిక్కులయందు నవఘళింప। మొగము
చూచినమాత్ర మూర్ధాభిషిక్తులు మోడ్పుజేతులు మస్తములఘటింప। మెఱుగుదీ
గెలబోలు భామినులు గొలువ। నిండుకొలువుండె గన్నులపండువగుచు। రాయ
వేశ్యాభుజంగ వీరప్రతాప। విభవుడల్లాడభూపతి వీరవిభుడు॥ స్రగ్ధర॥ జంభా
రాతీభశోభాచకచకనిభముల్ శాంభవీయాట్టహాసా। రంభావష్టంభరేఖారభ

టెలటహాముల్ రాజరాజాద్రి తేజ। స్సంభారభ్రాంతిదంబుల్ సకలభువనదీక్షాకరంభంబులయ్యెం జృంభించున్ వీరభద్రక్షితిరమణుయశశ్శ్రీవధూవిభ్రమంబుల్॥ క॥ లేరీధరణిపులల్లయవీరక్ష్మాపతికిసాటివితరణగరిమన్। ధారాధరధారాధర। ధారాధరవాహదానధారానిధికిన్॥ సీ॥ గోదావరీపావనోదకంబుల హేమకలశశతంబులజలకమార్చు। కర్పూరకస్తూరికాకుంకుమంబులగలపంబుగూర్చి శ్రీగంధమలదు। సప్తగోదావరస్వర్ణపుష్పక హేమ సౌగంధికములనర్చన మొనర్చు। కలధౌతపాత్రలగాలాగరుచ్ఛేదబహులధూపంబులు పరిఢవించు। వే. న వేలునివాళులవిస్తరించు। నమృతదివ్యాన్నములనుపహారమిచ్చు। సంఘటించున శేషోపచారములను। ప్రమథనాయకునకువీరభద్రనృపతి॥ చ॥ విలసితకీర్తిశాలియగువీరమహేశ్వరుదేహరంబు శ్రీ। నిలయమునంద్రిసంధ్యమునునిర్మలసౌధసువర్ణజాలకంబులవెడలున్ గిరీశగళమూలహలాహలకాంతిబోలిగుగ్గులమహాసాక్షివాసనలగ్రాహ్యనమంగళధూపధూమముల్॥ ఉ॥ ఈశ్వరుడింటవేల్పుజగదేకగురుండగుఘోరదాయభీమేశ్వరుడాత్మవంశగురుడీగులునిత్యవినోదకృత్యముల్। శాశ్వతధర్మకీర్తులుదలంపగనమ్మినసొమ్ములాదిగర్భేశ్వరుడంటనైజమెనమేర్పుపుల్లయవీరశౌరికిన్॥ సీ॥ తెంచునెవ్వనిహేతిదృప్తారినవరగ్రీవేయపరిలసత్కంధరములు। ముంచునెవ్వనికీర్తిముగ్ధేందుశరకంఠకాకోలవిషమసికాళిమంబు। బెంచునెవ్వనిబుద్ధిపంచాస్త్రపరిబంధిపాదపాథోజతాత్పర్యచర్య। మించునెవ్వనిమూర్తిమీనచిహ్నజయంతనలకూబరాదులన[illegible]యించి। యతడుపొగడొందురాయవేశ్యాభుజంగుడనధిమహీధరచరమగాఢాంధకార। ఘట్టఘట్టనపటుప్రతాపతపను। డల్లవరనాథుదొడ్డభూవల్లభుండు॥ శా॥ వారాయల్లయరెడ్డిదొడ్డవసుధాధ్యక్షుండుధాటీచమూ। భేరీభాంకృతిఘోరఘోషమునని ర్భేదించెనొడ్డాదిశ్వం। గారంకోటయులోతుగడ్డయును నుద్ఘాటించెనత్యుద్ధతిన్। క్షీరాంభోధితటంబునన్నిలిపెదిక్సీమాజయస్తంభముల్॥ మ॥ హరిదాటించెబుగోపకంఠమునవాహ్యాళిప్రదేశంబునందనుదేయల్లయరెడ్డినందనుడుదొడ్డయ్యాఖ్యమాధీశ్వరుం డిరువైనాలుగుమూళ్లవేరయదిపోనెక్కింపగానేలయుద్ధరణీనాథునికీర్తిదాటెగడునుద్దండించిబ్రహ్మాండముల్॥ మ॥ సరిలేరీజలరాశివేష్టితమహీచక్రంబునన్విక్రమా। పరగాండీవికిజక్రవాళమహీభృత్పర్యంతవిశ్వంభరా। ధరణప్రౌఢభుజాభుజంగమునకున్ధాత్రీశుల్లల్లాడభూ। వరునన్నయ్యకకుంఠవాఙ్మయకళావైకుంఠరాట్సయ్యకున్॥ సీ॥ జిష్ణువైభవరేఖజెలువొందుటయుగాక పావకవిస్ఫూర్తిబరగుచెట్లు। ధర్మరాజువిభూతిదర్పించుటయుగాక పుణ్యజనోపాఖ్యబూనుచె

ట్లు। మహేంద్రచేతోరీతిమహిమదాల్చుటకాక తగజగత్ప్రాణాఖ్యదాల్చుచెట్లు। ధనదత్వవిఖ్యాతిఘనతనొందుటగాక శంకరసుషమచేజరగుచెట్లు। తెలిసిదిక్పాలకాంతావతీర్ణుడగుట। భోగమునశుద్ధిసూనృతమునజయమున। నాజ్ఞబలమునధనమునసధికకరుణ। నల్లభూపాలనందనుడల్లవిభుడు॥ ఉ॥ వల్లకిచక్రికాహాళియువంశముఘక్కహుక్కజర్ఝరుల్। ఝుల్లరియాదిగాగలుగుశబ్దపరంపరతాళశబ్దమై। యుల్లసిలంప్రబంధములకొప్పగనాడుదురగ్రవేదిపై। బల్లవపాణులీశ్వరునిబటమహీశులుపూజసేయగన్॥ శా॥ మార్కండేయమహేశ్వరుండఖిలసామ్రాజ్యంబుపాలింపగా। నర్కేందుల్గలయంతకాలముతదీయాంఘ్రిద్వయీభక్తిసం। పరోదంచితభాగ్యసంపదలనాక్ష్మామండలీవల్లభుల్। కోర్కుల్ నిండగసేవకత్వమునగైకొండ్రాయురైశ్వర్యముల్॥ సీ॥ ఉండునేలీలమార్కండేయమునినాథసజ్జలింగమనంగశాసనుండు। ప్రవహించునేవీటిపశ్చిమప్రాకారమొరసిగంగమ్మసాగరముకొమ్మ। యావిర్భవించినాడేవీటిలోబలభేదిమదనగోపాలమూర్తి। పాలించునేవీటిప్రాగుదక్కోణంబునుమహోద్రిశ్రీమల్లగూరశక్తి। ప్రబలదారాసురత్రాణభద్రజాతి। కరిఘటాసైన్యదుస్సాధకనకలోహ। గోపురద్వారకవాటప్రదీపితమది। సాంద్రవిభవంబు రాజమహేంద్రపురము॥ మ॥ కలపుంస్కోకిలకంఠకోమలకుహూకారస్ఫురత్పంచమ। స్థలదధ్వన్యములైనకాలములమార్కండేయనాథేశ్వరున్। లలితక్రీడలవీరభూపతివసంతంబాచ్చనవ్వీటివీ। ధుల కర్పూరహిమాంబుసంకుమదకస్తూరిపటీరంబులన్॥ ఉ॥ ప్రాకటవిద్రుమస్ఫురణరాజమహేంద్రము రాజధానిగా। నేకసితాతపత్రమునేలునువీరనృపాలుడుత్తమ। శ్లోకుడువేమశౌరియనుజుండుసమున్నతవైభవాఢ్యుడై। చీకటియున్గళింగయునుజిల్కసముద్రముసింహశైలమున్॥

※ షష్ఠ్యంతములు. ※

క॥ ఈదృశగుణగణనిధికిని। వేదార్థకవిత్వతత్త్వవిథివిస్ఫూర్తికిన్। త్ర్యాదివిజకవిజనాశీర్వాదప్రాగ్రియమాన వైభవనిధికిన్। క॥ తురీకాకరభేతాళున। కరిభయదభుజాపరాక్రమాభీలునకున్। శరణాగతమరుకేరళ! కురుభూపాలునకు జగదగోపాలునకున్॥ క॥ అంబోధివలయితావనసంభరణప్రౌఢజభుజార్గళయుగళీ। సంభావితకిటికన్యప। కుంభీనససార్వభౌమకులకుధరునకున్॥ క॥ వేమాధిపానుజునకును। రామాయదనునకుఘోడిరాయగురుశ్రీ। భీమేశ్వర శిష్యునకు। నేమాంబాగర్భసలిలనిధిచంద్రునకున్॥ క॥ త్రైలోక్యవిజయసౌభవి। శాలమహాచంద్రచంద్రశాలాసతత। వ్యాలంకితగౌతమక। [illegible] తాండవశాటోపునకున్॥ క॥ అనితల్లివల్లభునకున్। గనకాద్రిపిన [illegible] వనభవనకి

న్నరస్త్రీ।జనతా జైగీషమానచారిత్రునకుఁ॥క॥ నిర్ఘృణనిర్ఘాతస్ఫుట।నిర్ఘోష
కఠోరధాటినిస్సాణమహా।దీర్ఘతరధణధణంకృతి।ఘూర్ణద్ఘట్టననిర్దళితచతుర్దిక్తు
సకుఁ॥ క॥ హాటకకుభృద్ధనుర్ధర।జూటీకోటీకుటీరసుమనస్తటినీ।వ్యాటీకితోర్మి
సంఘా।ఘ్నాటవచోవైఖరీజితద్రుహిణునకున్॥క॥ గజదళవిభాళబిరుదున।కడ
గవధరభక్తిభావితాత్మునకుసమ।స్వజయునకురాయవేశ్యా।భుజగునకునువీర
భద్రభూపాలునకుఁ॥వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగానాయొనర్పంబూనిన
కాశీఖణ్డంబు॥సీ॥ పద్మాదికంబులుపదియునేనిమిదియునాదిపురాణంబులాపురా
ణ।జాతంబునాల్గులక్షలసంఖ్యగలయదియునుబురాణంబులందుద్భవించె।బహు
నొకండవదియై బహుసంహితలతోడబహుఖండములతోడబహువిచిత్రకథల
తోనేకలక్షగ్రంథపరిమాణకలితమై శ్రీమహాస్కాందమొప్పు।నమ్మహాస్కాంధ
మునకుసారాంశమన్నగఁ।నాల్గుపురుషార్థమునకుఁదానకమనంగ। బ్రహ్మవిద్య
కునావికారణమనంగ।నఖిలఖండంబులందుఁబ్రఖ్యాతివడసి॥ గీ॥ మూఁడుఁ[illegible]
లుఁబదినేడుమొనసిపోవఁ।దాఁబ్రవర్తిల్లులక్షగ్రంథములతోడ। సమధికస్ఫూ
ర్తినేపురాణములుసాటి।గరిమఖండంబునకుమహాస్కాందమునకు॥గీ॥ వరుసనె
సమిదియున్న దేవతలజెప్పు।బదిపురాణంబులీశ్వరుఁబ్రస్తుతించుఁ।జంద్రమౌళిప్ర
భావంబుసమధికముగ।శ్రుతులయట్లపురాణసంహితలునోడువు॥గీ॥ సరవిస
ర్గంబువాఁబ్రతిసర్గమునఁగ।వరుసతోవంశవంశానుచరితములనఁ।గ్రమపరిప్రా
ప్తిమన్వంతరములనంగలలిఁబురాణంబునకునైదులక్షణములు॥గీ॥ గ్రంథపరిసం
ఖ్యనాల్గులక్షలుపురాణ।మదిచతుర్దశవిద్యలయందుఁబెద్ద।సాగుధర్మార్థమంచా
నుషంగికమయి। యాదికాలికమందుబ్రహ్మోగరిమ॥ ఉ॥ అట్టిదివోపురాణము
మహాత్వమునూతుఁడుదద్వితుండుగాఁ।బట్టికనిష్టజన్మమునబ్రాకృతుడయ్యును
రుద్రభావులై।నట్టిమహామునీంద్రులకునంబుజసంభవునంతవారికిన్। దిట్టతనం
బుమీఱనుపదేశముసేయుచునుండుబ్రహ్మముం॥సీ॥ ఆదిమనోమయంబగునొక్క
చక్రంబుగల్పించెబ్రహ్మజగద్ధితముగ।గల్పించియాబండికలుఁడొచ్చెసత్యలోకం
బుననుండుడియాకమలగర్భు।డదితొల్లిగిరివిష్టపాంతరంబులుదాటిక్రమముతో
ధూమించక్రమునవ్రాలెవ్రాలిరంహాస్ఫూర్తివచ్చివచ్చిధరిత్రనిమ్నోన్నతములశీర్ణ
నేమియయ్యె।నేమివిరిసినకతనసన్నేలనెలవు। నైమిశంబయ్యెనదియతానైమి
శంబు।దన్మహాపుణ్యవనమునద్వాదశాబ్ద।సత్రయాగంబుగావించెశౌనకుండు॥
ఆసత్రయాగంబునందుశౌ[illegible]దిమహామునులునుస్తుత్యర్హసంభవుండైనసూతు
నర్చించితన్ముఖ[illegible]జ్యేతిహాససంహితలువినిరి[illegible]గావుననిమ్మహావిద్యా
స్థానంబుసూత[illegible]దాత్మకంబు॥గీ॥ స్కాందమునయందునేబదిఖండము

లకు।బహుకథాసంగతులుసేయబాగుగాదు।ఖండఖండంబులందునుగలిగినట్టి
కథలపాలిపిసంగతిగ్రహణముచేకు॥వ॥ ఇమ్మహాస్కాందమ్మునకునవయవంబు
లాఱుసంహితలవిక్రమంబునసనత్కుమారసంహితపంచపంచాశత్సహస్రిక
సూతసంహితషట్సహస్రికశాంకరసంహితత్రింశత్సహస్రికవైష్ణవసంహిత
పంచసహస్రిక బ్రహ్మసంహితత్రిసహస్రసౌరసంహితయేక సహస్రికయీ
సంహితలయందుబంచనాగరఖండంబుగమలాలయఖండంబురేవా ఖండంబు
నేకవీరాఖండంబుమైలారఖండంబుగోదావరీఖండంబునవియాదిగాగలయవి
పంచాశత్ఖండంబులందు॥ఉ॥ ప్రాశస్త్యంబువహించుద్వాదశసహస్రిగ్రంథసం
క్లిప్తివిశ్వేశక్షేత్రవియున్నదీపటుకడుండీశాదిసత్కీర్తనా। దేశప్రక్రమశోభితా
ద్భుతకథాధిష్ఠానమై శ్రేష్ఠమై।కాశీఖండమఖండవైభవముసన్ స్కాందాబ్ధిమ
ధ్యంబునన్॥వ॥ ఈకాశీఖండంబువేదవ్యాససూతసంవాదత్మకంబైయుసుం
గొందఱుచెప్పుదురుదీనికింగథాక్రమణికవింధ్యనారదసంవాదంబుబ్రహ్మలోక
ప్రభావంబుగోదానమాహాత్మ్యంబువారణాశి యందగస్త్యాశ్రమవర్ణనంబు
మునిదేవతాసమాగమంబుపతివ్రతాచరిత్రంబు కుంభసంభవప్రార్థనంబుతీర్థ
ప్రశంసశివశర్మోపాఖ్యానంబుసప్తపురీప్రశంసయమనీస్వరూపంబుమహేం
ద్రలోకదర్శనంబువహ్నిసముత్పత్తిక్రవ్యాద్వరుణసంభవంబుగంధవత్యలకా
వర్ణనంబుచంద్రలోకవృత్తాంతంబుశుక్రసముద్భవంబు శనైశ్చరలోకవర్ణనం
బుసప్తలోకధ్రువలోకవర్ణనంబు[illegible]మారాగస్త్యసంవాదంబు[illegible]కర్ణికా
సముద్భవంబుగంగామాహాత్మ్యంబుభైరవావిర్భావంబుదండపాణిజన్మంబుక
ళావత్యుపాఖ్యానంబు సదాచారంబుబ్రహ్మచారిప్రకరణంబుస్త్రీలక్షణంబు
కృత్యాకృత్యప్రకరణంబుగృహస్థధర్మంబుయోగనిరూపణంబుకాలజ్ఞానంబుది
వోదాసవర్ణనంబుయోగినీవర్ణనంబు లోలార్కోత్తరార్కసాంబాదిత్యద్రుపదా
దిత్యాదులాదిత్యవర్ణనంబులుదశాశ్వమేధతీర్థమాహాత్మ్యంబుపిశాచ మోచ
నంబుగణేశ్వరప్రేషణంబుగతేశ్వర మాయాప్రపంచంబుఢుండిప్రాదుర్భావం
బువిష్ణుమాయాప్రపంచంబుదివోదాససముచ్చాటనంబుపంచనదోత్పత్తిబిం
దుమాధవసంభవంబువైష్ణవతీర్థమాహాత్మ్యంబుమందరాచలంబుననుండిశం
దుమౌళికాశికాపురంబునకేతెంచుటజైగీషవ్యోపాఖ్యానంబుకృత్తికావాసస
ముత్పత్తిదుర్గామాహాత్మ్యంబుఓంకారమాహాత్మ్యంబుత్రిలోచనసముద్భవం
బుకేదారకేశవత్ర్యంబకమాహాత్మ్యంబులుపక్షికథవిశ్వభుజాఖ్యానంబుదుర్గ[illegible]కథ
వీరేశ్వరాఖ్యానంబు కామేశ్వరవిశ్వకర్మేశ్వరసతీశ్వరామృతేశ్వరవర్ణనంబు
వ్యాసభుజాస్తంభంబుక్షేత్రతీర్థకదంబవర్ణనంబుముక్తిమంటపవర్ణనంబువిశ్వే
శావిర్భావంబుదేవతాయాత్రావిధానంబుననుబున్నాఖ్యానంబు [illegible]

దిక్కుంజరంబులకుఁ దిక్కై కూర్మంబునకు నర్మిలియై క్రీడాక్రోడంబునకుం దోడై పాపతాంకి | బాపై మేను బోలె నెక్కటియై సర్వసర్వంసహాచక్రంబును భరియింపంగలయవ్వసుమండలంబునకు స్థిరనిశ్చలంబు సలిలనిలయంబసంబసంబ స్తవ్యస్తంబుద గుంబన హృదయంబు క్రాంచంబకింపనంబు గంధమాదనంబు కుబేరపారియాత్రంబౌ నస్త్రాత్రంబును మలయదర్దురత్రికూటంబులోక పాటిసిమ హేంద్రనిషధద్రోణంబులు దరి ప్రాణంబులు హేమకూటంబు గిటగిటనంవక్కు చిలుగొండల బేర్కొన గారణంబేమి యిప్పుడిప్పాట పాతోడంబ్రబంఘటిపంగల యదిసురగరుడఖచరవిద్యాధర యక్షకిన్నరగంధర్వదర్వీకరాత్రశయంబును గల్పతర్వానికానూనకాముద్గ్రనుమంగళంబున విబుధనేంద్రశుండాదండచులికితోద్గీర్ణస్వర్ధదికాండఖండమూషితబ్రహ్మాండగోళంబు మనగను మేరుశైలంబు మాగుణ్దాల తారతమ్యంబును నెఱుంగుదు నాకునగ్గిరికిప్పుడు గొన్నివాసరంబులనుండియు రసంబు పెరుగంగల యతినెట్టుకొని నాలుచున్నది యిక నెట్టుండు భట్టారకా మోహంబుడిగి పక్షపాతంబు పరిత్యజించి యానతిమ్ము॥ గీ॥ అని యవష్టంభ సంరంభమతిశయిల్ల | బలుకుట యునాత్మగర్జంబు వినలువపట్టి | యొండుదాక యొక్కింత సేపూరకుండై | యుస్సునుచు వేడినిట్టూర్పు పుచ్చి॥ వ॥ పరంపత్తీలంపమాని లఘుప్రియుండగాపునంద్రిభువనోపద్రవకారణంబై నను నంచు మహామహీధరసంఘర్షణంబునకు సమ్మతించి శక్తిసంభుతశక్తార్థంబు వింధ్యంబునకిట్లనియె శా॥ నానోసీపుడు శైలాడికి ప్రధానత్వంబపేక్షించి ప్రస్ఫీతాటోపమహాప్రతాపగుణగంభీరాధ్యక్షయుక్తంబుగా | నాతోసిట్లని యాడె మేరువు ప్రధానత్వంబపేక్షించి ప్రస్ఫీతాటోపమహాప్రతాపగుణగంభీరాధ్యక్షయుకంబుగన్॥ గీ॥ సీ వెఱుంగుదు సీలాపు సిక్కువముగ | నెఱుగుదనలాపు తానంమహీధరంబు | తప్పకు డుమీయిద్దఱ తారతమ్య | మెంత వారును జెలియంగ నెంత వారు॥ వ॥ శ్రీశైల వేంకటాహోబిలశోణాద్రి సాలగ్రామాది పర్వతంబులు మహానుభావంబులు మీయిద్దఱకు బెనధికంబులు మీ గర్వాలాపంబులు విని యోర్వవచ్చునే మిమ్ము నేమనవచ్చు హెచ్చుకుందాడ నేరకీ వివాదంబు ననిట్టూర్పు విగుడించితి మము బోటి తీర్థయాత్రాపారీణులకు నిది యేటికి చెంత మీకు మేలయ్యెడుం బోయి వచ్చెద నని నారదుండు డెనీయుం జనియె తదనంతరంబ॥ గీ॥ విబుధముని మాట చెవికి గ్రొవ్వేడి గాసి | సంధ్యగర్వోదయుం డైన వింధ్యశిఖరి | చాలనుద్వేగమంది విచారపరత | నాత్మగతమున దానునిట్లనుచుండె | గీ॥ శాస్త్రరూచార్యసన్నిధి జదువడేని | సిద్ధబోధంబునదిసంగ్రహింపడేని | దెగువమీతి ప్రతిజ్ఞ సాధింపడేని | జ్ఞాతిజయముందడేని జ్ఞనుడు జనుడే॥ ఉ॥ కంటికి నిద్రవచ్చునె సుఖంబగునే రతికేళి జిహ్వకున్ | వంటకమిం

డు నేయితరవైభవముల్ పదివేలు మానసంబుంటు నెమ్మనుషంబు గలయట్టిమనుష్యునకెట్టివానికిన్ | గంటకుడైన శాత్రవుడొకండు దనంతటివాడు గల్గగన్॥ క॥ ఎవ్వనితో నెచ్చోటం | జివ్వకు జేజాపవలదు జేజాచినచో నివ్వలనవ్వలనెవ్వరు | నవ్వకయుండంగ బగ సనందీర్పఁదగున్॥ శా॥ ఆద్వంద్వంబున నంతరంగమునకత్యంతంబు దిప్రవ్యథా | ప్రాచుర్యంబు ఘటింపజాలదతి ఘోరంబయిన దావానలం | బేచందంబున సంతరంగమున కిష్టజ్ఞాతిభూభృజ్జిగీ | షా చింతాభరమావహించు తిమస్వాస్యవ్యథాభారంబునన్॥ సీ॥ భేషజంబెద్దానిభేదింపజాలదు లంఘనంబున నెద్దిలావుచెడదు | తలగించు బుద్ధి రామహోన్నమహోత్సుధాకార తేజోబలాదినెద్ది | నాసత్యచరకధన్వంతరిప్రభృతి వైద్యులకుసాధ్యమైయెయ్యున్నది నెద్ది | దివసంబులారేయ మించియెవ్వ పుటేణ త్వదశసధిష్ఠ పఱద్ది ప్రత్యహంబునవత్వంబు వడయు నెద్ది | గాట్టిచింతాజ్వరంబునన్నలమికొనియె | నేమిసేయుదునింక నే నెవటజొత్తు | నెట్టసిజేంతు మేరుమహీధరంబు॥ క॥ ఉప్పరమెగసియజాండము | చిప్పలు రాలంగ మేరుశిఖరంబులపై | గుప్పించి దాటుకొందునో | తవ్వక నామనసు రోసితహాతహాదిన్॥ ఉ॥ ఒక్కడు మాకులంబున సమున్నతిజూపిన జాతరోషుడై | ఱెక్కలు దెంచి వేలుపుల ఱేడటు సాసము చేసెగాని యా | ఱెక్కలు నేడు గల్గిన నెఱింగిజవంబున బాహుతెంచిబి | ఱక్కనె కూటకోటితటులెల్లను నుగ్గులు గాగ మేరువున్॥ గీ॥ అదను లోపలక దాటిపండది మినట్టు | లదుముదునె కాని పాతాళమంటికొనగ | వేల్పులెల్లను విభ్రాంతివివ్హలి పబాదములమెట్టినా దాయబసిడికొండ॥ శా॥ ఈ ఐశ్వర్యము చూడజాలుదునె నేనిప్పాటనానాటికి | నేయిందు గ్రహతారకంబులు పక్ష్మిరేఖ మహావుందు సేవా యోగంబు మెయిన్ ప్రదక్షిణము గావతిల్లగా నిర్భరా | సూర్యామూనపరీత చేతస్ఫుడనైనూన్యోర్ధ్వత ప్రక్రియన్॥ గీ॥ అడ్డపెట్టెద గకతీవ్రాంశు ధము | ప్రహరివిదుర్మగిరికి | దంతరంబీ యజాండకర్పర ము దాక | ఘనశిరశ్శృంగశృంగాటకములుగ కయుండంగ భవెంచి॥ వ॥ అని యవష్టంభసంరంభంబున॥ వ॥ అవనోథి చెను వింధ్యభూధరము బ్రథానైశ్వంబు దర్పోద్ధుర | ద్వ్యవసాయోద్భటకాద్రిభంగిసురలింగాకారుడై యీశ్వరుం | డవరోధించినగ ప్పశేఖబద్ధిత్యధ్వంసి నారాయణు | డవరోధించిన దేవమూర్ధముగి రూర్ధ్వాండబుతోడానగన్॥ గీ॥ మేదినీధరమిట్లుంగి మిన్నుముట్టి నిట్టనిలుచుండి చూచెదిక్కి మిషవృష్టి | దనయానుష్ఠాన కాలంబు సప్పకుండు బ్రాహ్మణులు లేశడబోలె భానుపోవుపు॥ అంత॥ సీ॥ చిఱుసానబట్టించి చికిలిసేయుచుంచి గ ద్రుగొడ్డలిని నాగవసలత్తన | గాజోఱన్న నిబిడాంధకారధారాప్రవాహసత్రశాటికివిట్టిమోరా త్రశజి—న్నినశత్రకు మూదకా

ననముగ నై దుబోటి ప్రాచి నెత్తినహస్తపల్లవాగ్ర॥ మరసిమింటికి మంటికైక్యసం
దేహంబు పరిహరింపంగ బాల్పడ్డ యవధి। సృష్టికి తొలుసంజచెలిమికాడు।
కుంటువిన తామహాకవి కోడుకు గుజ్జు। సవిత్ర సారథికట్టె రుచాయ దెలుప। నరు
ణుడుదయించె బ్రాగ్గిశాభ్యంతరమున॥ సీ॥ ప్రాలేయకిరణబింబు వెల్వలబారియ
స్తాచలంబుపై వ్రత్తమిల్ల। వరుసతో నోషధీవల్లీమతల్లులు కాంతివైభవలక్ష్మిక
చ్చువదల। రవికాంత పాషాణరత్నంబులందుబ్బియగ్ని ప్రత్యుద్ధాన మాచరిం
ప। ప్రబలాంధకారధారాచ్ఛటాపటంబు పంచబంగాళమై పారిపోవ। నుదయ
పర్వతకటకగండోపలముల। పక్షముల ప్రాచ్ఛిదా వ్రణప్రభవమైన। నెత్తురని
యెదుని చికిత్సనివ్వటిల్ల। భానుకిరణంబులోకకొన్ని పాకెనభము॥ సీ॥ తలిపి
వెన్నెలలో నిధావళ్యమొకకొంత నవసుధాకర్ద మద్రవముగాగ। జిన్నారిపొ
న్నారి యుత చీకటిచాయనసలు కొన్చినమషీరసముగాగ। నిద్రమేల్కాంచిన
నెత్తమ్మిమొగడిశపరువంపు పుప్పొళ్లుహరిదళముగ। దొగయుగన్నియలేతతొలు
సంజకెంజాయకమ్మయధాతు రాగంబుగాగ। వర్ణములుగూడియామినీవ్యాపగ
మమున। జగముచిత్రింపనూనికచందమైన। గొనరుబాయుపునూసూగుగొదమ
యెండ। ప్రాచికభివమాణిక్యపదకమయ్యె॥ గీ॥ ప్రాగ్దిశాకాంతనిండుగర్భం
బునందు। సూర్యుడుదయింప ప్రొద్దులుచొచ్చియుండ। మొదలదింద్రించు లేత
క్రొమ్మొలకయెండ। నింగియుంగిలికానసభ్యంగమార్చె॥ చ॥ కమలములులసిల
రవికాంతశిలాఘనసనీల తాసహ। ప్రములగృపీటసంభవుడు రాజగజీకటియా
రుసారుగా। గుముదముని ద్రవొబొడవుగొండపయిన్। రవియొప్పెజూడగా।
సమధికలీలని ద్రమనిశాజారవుమెడపుఁబడికుండమై॥ సీ॥ చరమరింఖాపుటాం
చలటంకశిఖరంబులుదయాద్రిచతిజాంకుండ మోపి। తీగసాగినభంగి దిర్ఘదిర్ఘ
ములై నయంగకమ్ముల వాజులలమియెత్తనుత్తానుడై వెనుకకొడిగి। విచ్చురకుం
టువిప్రదిపంబుగావిసుతిసేయ। నవగతవ్యాసంగమగుటజిత్తరంబు వెలిగాగజ
క్రంబువిభ్రమింప। నభ్రవీథికిలంఘించెనాహవాధి। గంధవాహప్రవాహాభిఘట్ట
నమునగా। క్రాగేతనముమీది సిడికింకిణులు మొరయ। మెఱపు మెఱసినచందాన
మిహిరురథము॥ సీ॥ దోర్దండఘట్టన త్రుటితగ్రహగ్రావధూళి పాళీమిళద్వ్యస్థల
ములు। ధ్వజపటీపలవోర్ధ్వతమారుతస్పంద పరికంపమానోడు పరివృఢములు
గ్రాసాభిలాషానుగతవిధుంతుదఘనక్రీపా ప్రచక్రవ్యధోపద్రవములు। శ్రాన్తా
శ్వనిబిడశ్వాసధారాఘుతస్వర్భువింగ్ఘురజలధరములుగగనపదలంఘునైకజాం
ఘాలికములు। పద్మవనబాంధవుని రథప్రస్థితములు। సాగెనదివక్షిణాయనసమ
యమగుట। దర్దురముమీద మలయభూధరముమీద॥ గీ॥ నడచె దుర్జిర దేశంబునడిమి

చాయ। గగనఘంటాపథంబునఁగవలహాతుఁడు। పాండ్యభూపాలశుద్ధాంత
భవనహేమ। దీర్ఘికలయందుఁదనసీడ దేజరిల్ల॥ సీ॥ ఒకదీవికేకొండయుదియాద్రి
యైయుస్తనదియొండుదీవికిన స్తశిఖరి। యొకదవిదొలుసంజయున్మేషనానఁబొం
దునుదయించుమఱుసండ యొండుదీవి। నొకదీవిసింధుజంద్రికలుమిన్నులుద్రావఁడు
నొకదీవిరేయుండయుబ్బికాయ। నొకదివిరవణిలునొకబుతుప్రారంభమొకదీ
వినికుగొత్తునొండుబుతువు। దక్షిణాయనమొకదీవిఁదనరుజూపు। నుత్తరాయ
ణమొకదీవినుష్ణత్తిల్లు। నిన్నిటికియాత్రిభావంబు హేతుభూత। నట్టిరవితేర్పుసా
గెలంకాద్రిమీఁద॥ సీ॥ మలయాచలంబుపైఁజిలువయిల్లాండ్రిల ఘణరత్నముల
యంకుఁబ్రతిఫలించి। లంకాపురంబునశాంకరీదేవతనుకై సేంద్రరేఖలోమచ్ఛ
రించి। కాంచీపురోపాంతకంపాతరంగిణీనాళి కావనరాజి మేలుకనిపి। ద్రవిళసీ
మంతినీస్తనమండలంబులనవకంపు చెమరుబిందువులనిలిపి। సహ్యగిరిరాజన్యకా
జలనిధానసలిలహారిపరస్పరాసఫలనోర్ధ। కణలవాసారనీహారగంధవాహ।
సంగమంబులఁబతిపరిశ్రాంతిఁదొఱఁగి॥ వ॥ ఇవ్విధంబునదక్షిణాపథంబునంజను
నప్పుడు॥ సీ॥ విస్ఫురద్ధ్వాంతౌఘవిధ్వంసనక్రియాపరమదీక్షారంభగురుమయూఖ।
దశశతపరిషదధారమండలుఁడైన చండభానునికధిష్ఠానమగుట। భారంబుభరి
యింపబరువుపడ్డదివోలెవమూపుమూపుననుండిమొక్కలమున। నసిలంబులేదును
నంచెలంచెలుగట్టియాకాశవీథినందందనడవ। నడచు రవితేరు మింటినన్నడిమిచ
క్కి। బ్రగ్గనఁగఁదానె వింధ్యపర్వతముచటులకిరిసనిర్ఘోషనిర్ఘాతఘట్టనమునఁ।
బంకజాతభవాండకర్పరమువగుల॥ క॥ తగులువడియప్డు వడిచెడి। గగనమణి
రథంబుదొరగలుశడనిలిచెన్। బాగరుమొగడలియాకల్కిఁ దగిలినిలువఁబడిన
ఘనవితతియుబోలెన్॥ క॥ ఒక్కనిమేషమురాహువు। పుక్కిటిలోఁదగులువ
డకపోవెడుభానుం। డక్కొండప్రక్కఁజిక్కెం। జక్కడులువిధివశంబు పెం
పెట్టిదియో॥ గీ॥ రెండువేలునుసిన్నూట రెండుయోజనంబులర్ధనిమేషమాత్రంబు
నందు। నంబరంబునఁజారుతీవ్రాంశురథము। నిలిచెబహుకాలమిట్టిదెనియతిమ
హిమ॥ క॥ స్థితిసర్గవిసర్గములను। గతిభానుడుగేవలంబకానఁగదీయు। ప్రతిబంధ
ముదైత్రిలోక్య। ప్రతిబంధంబై విపత్పరంపరదనరెన్॥ సీ॥ లేవ వ్యాస్వాహాస్వధా
వషట్కారంబులుడివోవెఁ దేత్రితాగ్నిహోత్రవిధులు। కాలంబుకొలఁదిలెక్కలు
వెట్ట నేరకచిత్రగుప్తాదులుచిక్కువడిరి। యిదిసంజయిది రాత్రియిది వాసరంబను
సమయవర్గములపక్రమములయ్యె। ప్రావితోవర్షంబుసమకూలకుండుటపన్నతే
బరమయ్యెఁబాడితోడఁ। గొన్నిదేశంబులెండచేగొపరిపోయెఁ। గొన్నిదేశంబు
లివముచేఁగొంకువోయెఁ। గొన్నిదేశంబులిరులచేగుత్తిపడియెఁ। గొన్నిదేశం

బులివచేతఁగూడఁబడియె॥సీ॥ పూఁచినకొఱవపూఁబొదరింటిచందానఁగత్తెర
యొక్కచోఁగదలకుండె। నొకచోఁదగుల్పడియుపకారికొఱటికిఁదరమైనరో
హిణీతారకంబు। లొకచోఁబునర్వసువూఁకిన్వృతముకొమ్మసుడివడ్డముత్యాల
సోగువోలె।శయనించెనొకచోటశ్రవణనక్షత్రంబుగుంటిమీదటఁబ్రత్తికొడుకు
వోలె।స్వాతిచిత్తలుతోరణస్తంభయుగము। ననుకరించుచునొక్కచోనత్తమి
ల్లె।జిఱుతవోయినమాకుటిచెలువుదాల్చి।హత్తెనొకచోవిశాఖవింధ్యాద్రియం
దు॥సీ॥నేత్రంబులున్మేషనిస్పృహత్వమునొందశ్రుతిపుటంబులశక్తిచొక్కమగు
డఘ్రాణేంద్రియజ్ఞానకళయారుసొరుగాజిహ్వావివేకంబుచిఱుతవోవ।నింతరం
గమునమోహాంధకారముగ్రమ్మదనువుచేష్టాదరిద్రతవహింప।బ్రాణముల్శ్వా
సమాత్రమునబర్యవసింపఁదలచిరమెఱుఁగనిదశఘటిల్ల। బాముగఱచినమూర్ఛి
ల్లిపడినయట్లు।పడిరిపాశ్చాత్యదేశంబుపంచజనులు। తరణిదీధితిలేమిఁజైతన్య
మెడలి।వితతనిద్రాసమావేశవిహతులగుచు॥వ॥ అనినవిని నైమిశారణ్యమునీశ్వ
రులటమీదివృత్తాంతంబెయ్యదియనియడిగిన॥ శా॥ పారావారపరీతవిశ్వవసు
ధాభారోద్ధతిప్రక్రియా।ధౌరంధర్యసరోరుహేక్షణసమిద్గాండీవకోదండదా।
దోరామప్రమదాకఠోరకుచకుంభాభోగసంక్లిప్తక।స్ఫూర్తిస్థాసకముద్రితస్తగి
తవక్షోవీధికాభ్యంతరా॥క॥వేమాంబాప్రియనందన।హేమాచలధీరభువనహి
తచారిత్రా।వేమాధిపానుసంభవ।రామారతిరాజరాజరాజకిరీటా॥ భుజంగ
ప్రయాతము॥హరశ్రీపదాంభోరుహద్వంద్వపూజా।పరాధీనకారుణ్యపాథో
నిధానా।కురంగేక్షణాపుష్పకోదండమూర్తీ।శరచ్చంద్రికాస్నిగ్ధసంసిద్ధకీర్తీ॥

గద్య॥ ఇది శ్రీమత్కమలనాభ పౌత్ర మారయామాత్యపుత్ర సుకవిజ
నవిధేయ సార్వభౌమ శ్రీనాథనామధేయ ప్రణీతంబయిన కా
శీఖండంబను మహాకావ్యంబునందు ప్రథమాశ్వాసము॥

కాశీఖండము - ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరాజమహేంద్రవరమ।హారాజ్యశ్రీస్వయంవరాధీశ్వరశ్రీ।గా
రకళాఘుషకేతన।యారాధితభుజగహారయల్లయవీరా॥వ॥అక్కథకుండుశౌ
నకాదిమహామునులకిట్లనియె నివ్విధంబుననకాండప్రళయంబుసంభవించిననమ
రాసురోరగంబగులోకంబు గాందిశీకంబగుటయుమునులుదేవతలునుగూడిబ్ర
హ్మలోకంబునకుంబోయి బ్రహ్మనిట్లనిస్తుతియించిరి॥ గీ॥ బ్రహ్మబ్రహ్మస్వరూప
హిరణ్యగర్భ।యమృతకేవలయప్రతర్క్యానుభావ। వేదవేద్యచిదాత్మయనా

దినిధన చిత్తగింపుముసంస్తుతించెదమునిన్ను॥గీ॥ డెందమునువాక్కునెవ్వానినం
దలేవు।కాంతురెవ్వానిదహరపుష్కరమునందు।బరమయోగీంద్రులధికతాత్ప
ర్యలీల।నట్టినీకునమస్కారమఖిలవంద్య॥గీ॥ప్రకృతిరూపగుణత్రయోపాధియు
క్త।కాలకాలాతిరిక్తనిష్కామహృదయ। సత్వగుణమునహరివైరజస్తమోగు
ణములశంభుండవగునీకునతివిరించి॥సీ॥బుద్ధ్యహంకారరూపునిభజింతుమునిన్ను
బంచతన్మాత్రరూపాభజింపు। పంచకర్మేంద్రియపంచబుద్ధీంద్రియాత్మకమనో
రూపయేమఱకునుమ్ము। క్షిత్యాదిపంచకాకృతిమముగక్షింపువిషయాత్మకామ
మ్మువిడువవలదు। బ్రహ్మాండరూపమాపాలిపెన్నిధినీవుపాలింపుమముదదభ్యం
తరస్థ।కొలుతుమర్వాక్పరాగ్రూపుగోరినిన్ను।విశ్వరూపునినిన్నుసేవింతుమెవ్వు
డు।వర్ధింపుమునిత్యసత్యస్వరూప।సదసదీశ్వరయుభయహస్తంబునూపు॥సీ॥
నిగమత్రయంబునీనిశ్వాసపవనంబునీమూర్తిభేదంబునిఖిలజగము।నీయంఘ్రిమే
దినినీమూర్ధమాకాశమంతరిక్షమునాభియంశ్రవసీకు। జంద్రుండుహృదయంబు
చక్షువబ్జహితుండుతనురుహవ్రాతంబుదరులునీకు। నీవుసర్వంబునునీయదుస
ర్వంబుస్తోత్రస్తుతిస్తవ్యజాతమీవు।మ్రొక్కెదమునీకుననిమహామునులుసురలు।
నలికతలముననసేవాంజలులుఘటింప।ద్రుహిణుడంతయునాత్మసంతోషమంది
యందఱనిజ్జాడయిట్లనియానతిచ్చె॥గీ॥ఆర్యమగుమీస్తవంబునకనఘులార।యేనుబరి
తుష్టినొందితినిచ్ఛయందు।నేమివలసినవట్టిదయిచ్చుగాన। నిదియభీష్టదమనుపే
రనింపుమిగులు॥మ॥నిగవద్యస్థిరభక్తితోడనను గానీశంభుగానీరమే। శ్వరుగానీ
గుఱియించియెవ్వరటయీసారస్తవంబుల్జపింతురువారందఱకేమమువ్వవ
ముసంతుష్టింబ్రసాదింతుమిం। పరుదారక్ధనధాన్యపౌత్రపశురత్నాయుస్సు
ఖారోగ్యముల్॥వ॥మీకెయ్యదియటవరంబుగోరుండిచ్చెదసిక్కడికివచ్చియునిట్లే
టికినాకులత్వంబువిడువరుస్వస్థులుగండునాలోకంబునగామక్రోధలోభమో
హమదమాత్సర్యహింసాసూయాదులులేవుమూర్తంబులగునీయామ్నాయం
బులువిద్యలుయజ్ఞంబులుదక్షిణలుసత్యధర్మతపోబ్రహ్మచర్యముఖ్యంబులునుల్లసి
ల్లెదుంజూడుండనిమఱియునిట్లనియె॥ సీ॥ తల్లిదండ్రులకునిద్దపుభక్తిదవఱిల్లుచు
శుశ్రూషచేసినబుద్ధమతులు।పతులకునిర్వ్యాజపరమతాత్పర్యతబరిచర్యసలిపిన
పద్మముఖులు।సజ్జనావలికినిస్తారణంబునుపకారమొనర్చినధీరగుణులు। దఱి
దప్పకుండసంధ్యాజపహోమతంత్రంబులునెఱపినధర్మవిదులు। బ్రహ్మరతులు
తపస్యులుభవ్యదీర్ఘ।సేవకులునుసద్వ్రతుల్లునిస్పృహులుమొదలు।గాగనొప్పె
డుతత్ప్రత్యేకకర్మపరులు।వీరెచూడుండుసుఖమున్నకారలింపు।క॥సుతిచేసియిష్టధనము।మీ.
జెనుగులకునొసగినట్టిశిష్టులువొండీ। యతులహిరణ్మయగాహమ్మ్యస్థితుంగుచుఙ్

రించువారు చిరశుభశీలక్ ॥గీ॥ ఉభయముఖులగు గోవులనొండె నొండె । గపిలల
గు ధేనువుల బుణ్యకాలతిథుల । దానమొనరించినట్టి సత్యప్రతిజ్ఞు । లీమహార్హపీఠం
బుల నెసగువారు ॥వ॥ అని చెప్పి యప్పరమేష్ఠి బ్రాహ్మణుల సామర్థ్యంబును గోవుల
మాహాత్మ్యంబును నొక్కి యెంచుక వర్ణించుచు తలంపున నిట్లనియె ॥గీ॥ నాకుశంభునకు
నుబద్మనాథునకును । దుష్టికంబులు రెండువస్తువులు గలవు । విప్రులను గోవులనున
వివినుడు మొదల । నొక్కకులము ద్విధాభంగి నొందియున్న ॥చ॥ సకలఫలంబులుం
గురియు జన్మ తీర్థములెందు । బ్రాహ్మణ । ప్రకరములట్లు గాన బెడవాయుట యెట్లు
తదీయభావనో । దకములు సేవ కావళికి దక్షిణమాత్రన జన్మజన్మబో । ధకశత
సంగతంబులగు దత్తదనేక మహాఘపంకముల్ । ॥చ॥ వినుడనయంబు గోవులు పవిత్ర
ము గోవులు మంగళంబు దగ్ధుమ ఖురటంకశృంగపరిఘుట్టదళద్ధరసీరజశ్చటల్ । గను
గొని నవ్వుచుండు బురఘస్మరమూర్ధజటాటవీనట । ద్ధునపదసింధువార్లహరిగర్వ
భరార్భటి బావనోన్నతిక్ ॥చ॥ ప్రతివసియించు గోవుల ఖురాగ్రములందు సమస్త
తీర్థసంతతియును సర్వపర్వశవితానము గొమ్ములమధ్యసీమన । ద్భృతచరితుండు
శంకరుడు భూధరకన్యయు దానునుండు దద్వ్యోశకుచేభకుంభపరిదిగ్ధపటీరపవి
త్రవత్స్వదైక ॥క॥ కొనియాడు బితృగణంబులు । గొనియాడు ఋషివ్రజములు గురుస
మ్మదముల్ । జనియిన్చ వేల్పులలకు గం । దని పెంపు ననరుడు గోవుదానము సేయన్

శ్లో॥ గోమయం యమునా సాక్షాద్గోమూత్రం నర్మదా సదా । శుభా చ గంగా క్షీర
స్తుయాం సాం వై కిమతః పరం ॥ గవామంగేషు తిష్ఠంతి భువనాని చతుర్దశ । యస్మా
త్తస్మాచ్ఛివం మే స్యాదిహలోకే పరత్ర చ ॥క॥ అనుమంత్రంబులు చెప్పుచు । నొనరిం
చిన ధేనుదానము ర్వ్యసురవ । ర్యునకెప్పుడాతడధిగత । వినుతులు గను జగమునందు
విశ్రుతశీలక్ ॥క॥ స్తుతిపూర్వము గ ప్రదక్షిణ । మతిభక్తి రచించు నెవ్వడా వులకత
నిక్ । ధృతిబొంచు నపుడు సకల । క్షితిప్రదక్షిణము నియతి జేసిన ఫలముల్ ॥క॥ మం
దట బిఱుదగ్రేవల । డెందము నంగరము సందడింపస దా... । స్పందశుభావహము
లు గో । బృందములని మాకుబుట్టు బ్రియ మెల్లపుడున్ ॥క॥ నీరాజనంబు నెఱపుదు ।
రారగ గోపుచ్ఛమున నిజాంగములకె । వ్వారలు వారలయఘములు । దూరమునన
డంగు సెండ్లదొరకొను బ్రియముల్ ॥గీ॥ వినుడు గోవులు విప్రులు వేదచయము । సతు
లు లోభవిహీనులు సత్యపరులు । దానశూరులయ్యేడును దాల్చునెపుడు । నవని
నెంతయు విగతభయంబు గాగ ॥గీ॥ నాదులోకంబునకు మీదు నలిననాభు । లోక
మం మూఢక్వ్వము గుహలు లోకమవల । భృగుకు లోకంబు దత్సమీపస్థలమున । గోకు
లంబుల లోకంబు గోమరుమిగులు ॥గీ॥ ...ప్రవహించు నెచ్చోట బరిపూర్ణసంపద
దోలు కాడుచున పారదుగ్ధనదులు । సవరిల్లు నెచ్చోట జరడగ్గలు గనీక సంతతయ్యా

వనసౌష్ఠవంబు । లలరొందు నెచ్చోట నాజ్యనిర్ఝరులతో బహుసంఖ్యబాయసప
ర్వతములు । బెడగొందు నెచ్చోట గడమ యెంతయు లేమి సామగ్రి శుభవస్తుసన్న
యంబు । నట్టి గోలోకమునయందు నధివసింతు । రభవు చేబొద్దుపోనియ్యంబుగ
నుచు । నలఘుమూర్తులు గోమాతృకలును నీలయాదిగాగల పరమకల్యాణనిధులు ॥
వ॥ అట్లు గావున గోవులకు మిగిలినయుపాసనీయంబులు లేవు గోప్రదాతలకు మిగి
లిన పుణ్యవంతులు లేరు వెండియు నాకర్ణింపుడు సరస్వతీతీర్థమృతులును మార్తాం
డున్డు మకరస్థుండగుచుండ బ్రయాగతీర్థంబున మాఘస్నానంబు చేసిన కృతార్థు
లును వారణాశియందు బంచనదంబున గార్తికమాసంబున దీర్ఘమాడిన విశుద్ధ
దేహులును గురుక్షేత్రంబున గాకిణిమాత్రం బైనను గనకంబు దానంబొనర్చిన
దాతలు మొదలుగాగల నానాధర్మపరులస్మదీయలోకంబున వీరేసిజకల్పోచిత
పథంబులం గల్పస్థాయులయి సుఖంబుల ననుభవించుచున్నారు మీకు ననింక భయం
బువలదు మీరు వచ్చిన కార్యంబెఱుంగుదు వింధ్యంబవంధ్యగర్వోదయంబున గీ
ర్వాణభూధరంబుతో మచ్చరించి శృంగోచ్ఛ్రాయంబుల నంబరమార్గంబ వరో
ధించి భువనంబులకు బాధ సేయుచున్న యది యీయకాండప్రళయంబునకు బెగ్గ
లంబందియా పత్పరిహారార్థంబు నన్నుశరణంబు జొచ్చితిరి యదిప్పసిరసనంబునకు
నుపాయంబు చెప్పెద మహాముని యగస్త్యుండవిముక్తంబను విముక్తక్షేత్రంబున
విశ్వేశ్వరు విరూపాక్షు భోగమోక్షప్రదాయకుం దారకబ్రహ్మోపదేశార్థం
బు సేవించుచున్నవాడతండు మీకార్యంబు సంఘటింపంగలవాడు మీరచ్చోటికి
రిగి యమ్మహాత్ము నభ్యర్థింపుడు ॥క॥ వాతాపిల్వలులనియెడు । దైతేయులంగు
టిలకపటతంత్రోద్ధతులన్ । భాతిలవధించె వేల్మిడి । నాతండెల్లరును వెఱతుర
మ్మునిపతికిన్ ॥వ॥ పొండు మీకు మేలయ్యెడునని పుండరీకభవుండు వీడ్కొలిపిన వా
రును మహాప్రసాదంబని ప్రసన్నాంతరంగులై సత్యలోకంబు వెలువడి వచ్చువారం
తరాంతరంబుల మూర్తిమంతంబులైన వేదంబుల వేదాంగంబుల యజ్ఞంబుల దక్షి
ణల సత్యంబు ధర్మంబు దపంబు శ్రుతిస్మృతిపురాణేతిహాసంబులం బతివ్రతల బ్ర
హ్మచారుల మాతాపితృభక్తుల గోగ్రహణహతుల గాయత్రీజపశరాయణుల ను
భయముఖీగోప్రదాతలం గపిలదానతత్పరుల బ్రాహ్మణపాదోదకప్రాశను
ల సరస్వతీతీర్థమృతుల మకరరాశిస్థితుండై మార్తాండుండుండ మాఘస్నానంబు
ప్రయాగతీర్థంబునం జేసిన కృతార్థుల వారణాశియందు బంచనదంబునం గార్తిక
మాసంబునం దీర్థంబాడిన విశుద్ధదేహులం గురుక్షేత్రంబునం గాకణికామాత్రం
బైనను గనకంబు దానంబు చేసిన దాతలను మఱియును బుణ్యవస్తులను విలోకించు
చు వెలువడి ॥గీ॥ విమలకైవల్యకల్యాణవిత్తనిధికి । విశ్వనాథుని మొదలి శ్రీవేశ్మము

నకుఁ। గాశికాక్షేత్రమున కేఁగఁగదలిరపుడు। గోర్కులిగురొత్త బృందారకులు
నుమునులు॥ వ॥ హర్షోత్కర్షంబున నందమలోన॥ సీ॥ మనభాగ్యమునఁ గాదె కనకా
చలేంద్రంబు విశ్వాధికోన్నతవిభవ మొందె। మనభాగ్యమున గాదె మార్తాండ
మన్దలిపినువీధిరోధించె వింధ్యశిఖరి। మనభాగ్యమున గాదె మర్త్యపాతాళత్రివి
ష్టపంబులకు నరిష్టము దవె। మనభాగ్యమున గాదె కనకగర్భుండు ప్రత్యక్షుమైయు
వదేశమానతిచ్చె। నహహా మనభాగ్యమున గాదె యమరతటిని। దరివసించిన వా
డుహా తాపిదమను। డిన్నిభాగ్యంబులును గూడి యిచ్చె మనకు। గాశికాక్షేత్రరాజ
వీక్షాసుఖంబు॥ క॥ ఏకక్రియ ఫలయుగ్మము। నాకర్ణింపం గజాలు నాలో పాము।
ద్రాహాంతు గుతీచిపోవగ। శ్రీకాశీదర్శనంబు సిద్ధించెదగ౯॥ వ॥ అనుచు బ్రహ్మ
లోకంబుననుండి డిగ్గి వారు వారణాశిపురోపకంఠంబున శ్రీకంఠజటాటలీకుటజ
కోటకంబును బరమేష్ఠికమండలుసలిలధారాధోరణియును నగు పితకపిలమునిప
రివృఢకపిలదృగనలచుళికితవపురఖిలసగరసుతస్వర్గారోహణసోపానమార్గం
బును నగు భాగీరథియందు మణికర్ణికాకుండంబున దీర్ఘంబాడి దీర్ఘోపవాసులకు వా
సోహిరణ్యగన్ధసారకర్పూరకస్తూరికాకుంకుమంబులను ఖండశర్కరాపూప
సూపాజ్యదధిపయఃఫలాదితర్పణద్రవ్యంబులను పానత్పాదుకాచ్ఛత్రంబులను
గుండికాదండరల్లకవ్యజనచామరంబుల గౌపీనశాటికాకరండంబులను దైలలవ
ణేంధనంబులను గుగ్గులుమహిసాక్షిప్రముఖధూపద్రవ్యంబులను వెండియుంగ్రి
యాకాండరోబులనుం బరితోషంబు సంపాదించి విశుద్ధహృదయులు బ్రసన్నాత్మ
లునై శ్రుతిస్మృతిపురాణేతిహాసప్రతిపాదితవేదానువచనయజ్ఞదానతపోవ్ర
తాదులచేతం బ్రక్షీణసకలకలుషులు భస్మోద్ధూళితాంగులు రుద్రాక్షమాలికా
లంకారులునై శంకరు గురుంగాంక శేఖరు నిరస్తసమస్తోపాధికస్వప్రతిష్ఠాఖం
డసచ్చిదానందైకరసాద్వితీయస్వరూపు విరూపాక్షు విశాలాక్షీహృదయాధీ
శ్వరు విశ్వేశ్వరమహాదేవు సందర్శించి ప్రణమిల్లి జగన్నిర్మాణనియమపరిపాల
నాదిశక్తియుక్తుండగు నద్దేవుం బంచబ్రహ్మపంచాక్షరప్రణవమంత్రంబుల నావా
హనస్థాపనసాన్నిధ్యసన్నిరోధనసకలీకరణాదులగు దశవిధసంస్క్రియాక
లాపంబుల నుపచరించి వెండియు॥ క॥ ఆడిరి ప్రమోదనృత్తము। పాడిరి మన్ద్రీకప
హాప్రబంధంబుల మోము। మోడిరి తైర్థికులకు గో। ల్లాడిరి కైవల్యలక్ష్మి నినమురులుము
నులక్ష॥ సీ॥ అందంద చేసిరి శుభపుగేహమునకు నన్యాత్మలం బ్రదక్షిణములు।
యోగపీఠారూఢసుమబోటిన ర్చిచ్చిరభ్యర్హితులు సువర్ణాంబుజముల। ఢుంఠివిఘ్నే
శులడ్డుకపూపమోదకాద్యుపహారముల తృప్తినొందజేసి। రవధరించిరి పురాణా
ఖ్యానముఖముల సమధికంబగు మహాస్థానమహిమ। వీటిపెద్దతలారి విస్ఫాటికలకి

దీప్సమొలవేల్పు పార్వతీదేవిపట్టి। గాలభైరవు గురుక్రూరగణపరివృఢు। ననుచరిం
చిరి మునులు నాకౌకసులుమ॥ వ॥ అనంతరంబ॥ సీ॥ పంచాక్షరీమంత్రపారాయణ
మునకు నెవ్వానిమానసంబే డుగడయు। గర్వోద్ధతులగు వాతాపిల్వలులకు సుపథ
శీలాస్థానమెవ్వానికుక్షి। యాదినెవ్వానిదివ్యావతారమునకు బూర్ణాంబుకుంభం
బుపురిటియిల్లు। మెఱసిలోపాముద్ర మెఱుగుపాలిండ్లపైబవడిన్చు నెవ్వాఁ భవ్య
మూర్తి। కసరి యెవ్వానికంఠహుంకారరవముకొన్న చిలువలకులము లోఁగూర్చె
సహుషు। నట్టిపరమమహాశైవు నలఘుదేజు। వెదకి గానన్ధనమున లోవిబుధమును
లు॥ సీ॥ ఢుంఠివిఘ్నేశుడున్నప్రదేశమీక్షించి లోలార్కునగరిమోసాలవెదకి। దన్డ
పాణ్యాసవభాండేశ్వరంబులు గుక్కుటస్థానంబు గుద్దలిన్చి। కేశవస్వామిలోగిలి
పరామర్శించి కాలభైరవదేవు గనుజూచి। శ్రీవిశాలాక్షిగోష్ఠివాటశోధించియు
పవర్గవన్లపెపోప్రాన్తమరసి। విబుధగంగాతరంగిణీవేణిమధ్య। సైకతోత్సవవేది
కాసంప్రరూఢ। తరుణమన్లులకుంజవేతసకుడుంగ। వీధికలయన్దుదృష్టియాపేక్ష
దించి॥ వ॥ కుంభసంభవునన్వేషిన్చువారు జగద్ధితకార్యారంభులు జంభమథనపు
రోగములైనసురులును గీష్పతిప్రధానులైన మునులును నానన్దకాననంబు నమహా
శ్మశానంబున రుద్రావాసంబున గాశియును వారణాశియు నవిముక్తక్షేత్రం
బున లోలార్కకేశవులు కోటిద్వయంబును భాగీరథినారియు ధర్మంబు శరంబును
గపిలత్ర్యంబును విరూపాక్షుండు ధస్వియుం గాముక్తిపురంధ్రీభూపాలతానుకా
రంబును జంద్రరేఖాచ్ఛాయాప్రకారంబై తాను గోదండంబు భంగినంగీకరిన్చి వి
శ్వేశ్వరశ్రీమహాదేవునకు నిఖిలదేవతాసార్వభౌమునకు దైలోక్యసామ్రాజ్య
పట్టాభిషేకంబునకుదగు పీఠంబునంబోనియమ్మహాస్థానంబు గలయఁగ్రుమ్మరియ
చ్చో పెద్దలవలనం గందువ యెఱింగి చనితత్పుణ్యాశ్రమంబు ప్రవేశించిరన్దు॥ సీ॥
కండూయనము సేయు కరటిశుండాదణ్డపుష్కరమున సింహపోతకంబు। వాలా
రునఖములవదనమిన్చుక రొత్తిముద్దాడు బిలి లేటినుద్దరాలి। నిండుకౌగిట జేర్చి
నెమ్మిమైదోడేలుగౌదమచింబోతును గుస్తరించు। గుంజమంటపకుటీకోణడమ
ధ్యంబున నాఖుతో జెలులాడు నడవిపిల్లి। యెండదాకకయుండగ నెత్తిపట్టు। బ
గలుముంగికి భుజగంబు పడగగొడుగు। కోతితో మైత్రివాటించుకొన్న గోఁటియ।
యార్వశేయునిపుణ్యాశ్రమాంతరమున॥ వ॥ వెండియు నవ్వనంబున నీవారోదన
మన్నంబుష్ణమధురంబుగ గందూషించి క్రొత్తపురిటాలికెంగ రంగికిమెత్తమెత్త
నకురంగంబు గ్రోల్చుం బ్రసర్పత్సర్పిరభిఘాతప్రవాహధారాగన్ధపాణింధమం
బైకర్కంధూఫలోన్మిశ్రశాకపాకంబుల తాలింపులకమ్మనికంపు పాన్థఘ్రాణం
బులకింపుసొంపు సంపాదించు సరసీతీరంబున సారసంబు సారస్యంబు సత్మ్యలింప

లక్ష్మణాకంఠోపకంఠంబు జేర్చి సుఖపారవశ్యంబున జొక్కెనో ముక్కంటిలో గంటం గనుగొనుచు నిశ్చలధ్యానయోగానుసంధానంబున మాధుర్యంబు భుజించెనో యెఱుగరాకుండను శ్రుతిస్మృతిపురాణేతిహాససంహితాతాత్పర్యపర్యాలోచనపచేళిమంబైన వివేకంబున మత్స్యమాంసంబభ్యర్హితులు పరిహరిస్తురని యెఱింగి కాబోలు బంకజోత్పలకుముదకల్హారసంకులంబులగు కొలంకుల బెద్దమీను కొండికమీను న్దాక దుదరవికచవకుళకురువకనాగకేసరపరాగధూసరంబులగు మధుమాసవాసరంబులందును బంచబాణుండించువిల్లెక్కువెట్ట వెఱచుంగావున గొన్ని కొన్నియు బశుపక్షిమృగమిథునంబులు నిధువనక్రీడ లాచరించు గంతగతప్రాణంబులగు జన్తువులకుం గాలకంఠుండు గరుణావశంవదుండై కర్ణోపకంఠంబు చేరి యుపదేశించు తారకబ్రహ్మమంత్రరాజంబు మంతనంబున విని యెఱుగుటం జేసి మధుమదోల్లాసంబున నదివెల్లి విరిసేయుచున్న యవియో యనని ద్దిందిరంబులు మంద్రస్వరంబున ఝుంకారంబు సేయు నక్తభోజనవ్రతస్థులతోడి సంసర్గంబున నో చకోరవర్గంబు నక్తంబులం జంద్రచంద్రికాకరంభంబున గుక్షింభర్యంబు సంభావించునట్టి వ్యుత్క్రమంబు దరిసించు నప్పుడు మునులు బృందారకులును నిజాంతర్గతంబున॥ గీ॥ ఎన్నఁడును సేగి లేనట్టి యిమ్మహాశ్మ। శానమున యన్ను గా నున్న జన్తువులకు। నేటి నాకంబు పుణ్యేయుం బెడలినప్పు। డొఱకమున గూలవలయు గిలూడినట్లు॥ గీ॥ అవునరావృత్తి శంభులోకాధివాస। సౌఖ్యమొనగూడు నిచ్చోటి జంతువులకు। గాన మనకంటె గడుమేలు కాశి నున్న। కీటపక్షిసరీసృపక్రిమికులంబు॥ సీ॥ కాశికానగరంబు కడసీమమున నున్న చండాలు బోల రాఖండలాదులానందవనములో ననశనస్థితి నున్న త్రిభువనసామ్రాజ్యవైభవము బోలు। నవిముక్తదేశస్థుడయ్యోనే బతితు న్నశ్వమేధాధ్వరాహర్తదారయు। వారణాశీసంభవం బైన మశకంబు నైరావణముతోడ నవఘళించు। నాటుకొని శ్రీమహాశ్మశానమున నున్న। యణుకనగ్నాలవటుడైన నాగ్రహమున। గర్వితోద్ధతి నేతెన్చు కాళరాత్రి। మృత్యుదేవతముని పండ్లు మెఱుక జాలు॥ గీ॥ ఎన్ని కల్పంబు లరిగిన నెడలిపోవ। డెన్దరింద్రులు గడచిన నెలమిదప్ప। డెన్ని మన్వంతరంబులు చన్న నెపుడు। బసిమిదప్పదు కాశికాపట్టణంబు॥ ఉ॥ తత్తరపాటు లేక నదిదాన మొనర్చి పినాకపాణి దే। వోత్తము విశ్వనాధు గరుణోదధి గమ్మి పువ్వుగుత్తులన్। బత్తిరి బూజ చేసి నుతిపాఠములన్ దవణించువారికిన్। దొత్తులువోలె దక్కుదురు దొడ్డపులు దోరలు ముక్తిభామినుల్॥ సీ॥ ధర్మంబు కాశికాస్థానమధ్యంబున నాల్గుపాదంబుల నడచియాడు। నర్థంబు కాశీపురాంగణంబున గుస్తు నానాప్రకారమై పేనుమిగులు। గామంబు కాశికాకటకఘంటావీధి గరిగించు రాజలోకంబు శైవ। మోక్షసంపద బు కాశీక్షేత్రమున

యందు బ్రహ్మాండంబులై నివ్వటిల్లు। గాశికల్యాణమున కాదికారణంబు। కాశి యణిమాదిసిద్ధుల కట్టుపట్టు॥ కాశి జనలోకసంకల్పకల్పవల్లి। కలుషపిశితంబు మేసపు రాకాసి కాశి॥ సీ॥ ఉర్విధరశ్రేణులు పూరితలూగంగఁ నేడుగాడ్పులు వీచు నెన్నఁడేని। చండభానుండు పంద్రెండుమూర్తులు దాల్చి యెసఁగి యెండలు గాయు నెన్నడేని। పుష్కలావర్తకాంభోధరవ్రాతంబు లెలగోలు వర్షించు నెన్నడేని। భూర్భువస్స్వర్లోకములు ముంచి జలరాసు లేకోదకము చూపు నెన్నడేని॥ యెన్నడేనుస్తుగాలంబు మిన్న చికుక్క। భూతములు గ్రాలు నెన్నఁడేఁ బుట్టినిండ్ల। నప్పుడు వారాణశి క్షేత్రమైదు క్రోసు। లంతమేర యుపద్రవం బందకుండు॥ గీ॥ ఉత్తరోత్తరమభివృద్ధి నొందుచుండుఁ। గాశి ధర్మార్థకామమోక్షములు నాల్గు। చంద్రికళయట్లు శుక్లపక్షంబు రేలు। నాఁడు నాటికి నభివర్ధనంబు నొందు॥ సీ॥ సాలింద్లగదలంగ బసవుపయ్యెద విచ్చు నచలాధిపతికూర్మి యాఁడుబిడ్డ। ధూత్కార మొనరించు తొండంబు ముక్కున శీకరాసారంబు చిలుకుచుండి। ప్రత్యక్షమై వచ్చి భాగీరథీగంగ మృదులహస్తము సాచి మేను నిముఱు। బ్రమథోత్తముడు భృంగి భయరక్షణార్థమై ఫాలాగ్రమున దీర్చు భసితరేఖ। దక్షిణశ్రుతిమీఁదుగా ధాత్రిఁ జెంది। పెద్దనిద్రకు మూఁగన్ను వెట్టువేళ। బంచజనులకు దారకబ్రహ్మవిద్య। యభవుఁడుపదేశ మొనరించునపుడు గాశి॥ వ॥ అని వారణాశిపురంబు వర్ణించుచు॥ గీ॥ వృక్షశాఖాంచలంబు పై వ్రేలుచున్న। కోటిసంఖ్యల నీర్కావిగోవణములు। విఘ్నమృగముల బట్టజ వేసినట్టి। చీరతెరలను సంసృతి చిగురుగొల్పు॥ సీ॥ ఎదురలో పాముద్రపదపద్మముల ముద్రిసికతిలంబగు నేల జెలవుమిగుల। శ్యామాకముష్టియాచ్ఛార్థంబు మృగములు ఋషికన్యకల రాక కెదురుచూడ। దేవార్చనాధూపదివ్యగంధముల చే హోమధూమము తావి యుద్దివడయ। వటుజనస్వాధ్యాయవర్ణసందోహంబు శారీశుకంబులు చర్చసేయఁ। గాశికాపట్టణమునకుఁ గోశమాత్ర। గగనగంగాప్రవాహసైకటికభూమి। బ్రహ్మలోకమునకు ననుప్రాసమైన। కలశజునిపర్ణశాలఁ దగ్గతిరి మునులు॥ వ॥ అప్పుడు॥ మ॥ శివుఁడే దాత శివుండె భోక్త శివుఁడే చేయున్మఖాదిక్రియల్। శివుఁడే విశ్వమునన్ శివుండె యనుచున్ జింతించుచు బ్రాహ్మవీ। నవిధశ్రీఫలవృక్షవాటమున భస్మస్నానశుద్ధాంగుఁడై। భవకాశీధవసిలకంఠ యనుచున్ భావించు ధన్యాత్మునిన్॥ క॥ రుద్రాక్షభూతిముద్రా। ముద్రితనిభిలావయవుని ముక్తిపదశ్రీ। భద్రాసనస్థులోపా। ముద్రాపరిపూర్ణపార్శ్వ వమునిపుంగవునిన్॥ మ॥ నిజనామంబున శంభులింగము భవానీహృత్కరంభంబునం। బుజగర్వాదిసురేంద్రవందితపదాంభోజంబు గల్పించె మం। త్రజపధ్యానపరాయణుండగుచుం దదాస్పర్శవంబున న్దీపిరా। డజినాగ్రంబున నున్న పాశుపతదీద్యారాజ్యపీఠస్థునిన్॥ క॥ పాటలజటాకిరీటులు। లాటంతపన స్తన త్రిపులలితమనో

త్రి॥ స్ఫాటికమణిజపమాలావ్యాటి కిరత్కర సరోరుహాంగుళి పార్శ్వవ్ర॥ క॥
పంచబ్రహ్మంబును శ్రీపంచాక్షరమును ఘోరపాశుపతంబుల్ । గించిత్ప్రి
స్ఫురదధరోష్ఠాంచలముగ జపము సేయునాదిమశైవుల్॥ మ॥ అవధానంబున
నప్పటప్పటికి భక్త్యావిష్టుండై పార్వతీధవ గంగాధర నీలకంఠ మదనధ్వంసీమ
హాదేవ యు । ద్రవిరూపాక్ష భుజంగహార యనుచున్ ధారాధరవ్యూహసం। భ
వగర్జారభటిం బఠించుపరమబ్రహ్మర్షి లేఖర్షభుల్॥ సీ॥ అంతర్ద్విలోకనవ్యాప్తి
యుద్వాసించి బాహ్యంబునకు దృష్టిపాఱవిడిచి। లీల రుద్రాక్షమాలిక దక్షిణశ్రీ
వణశష్కులీశిఖియందు సంతరించి। పదిలంబుగా మున్ను పరిధవించినయట్టి నలి
నాసనంబు బంధమునదల్చి। వేదాగమపురాణవిద్యోద్ఘనములైన పురమర్దన
స్తోత్రములు పఠించి। యప్పుడప్పుడ యోగసమాధియుడిగి। యధికశాంతిప్రస
న్నాత్ముండైనవాని। బ్రణవపంచాక్షరీమంత్రపరమసిద్ధు। గుంభసంభవముని గ
నుంగొనిరి సురలు॥ గీ॥ జయజయధ్వను లెసగ గంగ సంయములును। నమరులును
ద్రిమొక్కరపుడమ్మహాత్మునకును। బిన్నపెద్దతనంబు రూపింపనీదు । శాంభవం
బైనదివ్యతేజంబు సుహీను॥ వ॥ అగస్త్యుండును బ్రత్యుద్ధానంబు చేసియందఱకు
నాతిథ్యసత్కారంబొనర్చి సుఖాసీనులైన నారింగుశలప్రశ్న పూర్వకంబుగా నా
గమనకారణంబడిగిన॥ గీ॥ మునులునమరులునత్యంతవినయపరత। దారువచ్చి
నకార్యమంతయు నా జెప్పి। యావదర్థప్రోక్తివిద్యానిరూఢు। నాంగిరసు బ్రార్థ
నము చేసిరధికభక్తి॥ వ॥ బృహస్పతియు నమ్మహానుభావునవలోకించి యిట్లనియె
సీ॥ ధన్యాత్ముకుండవు మాన్యుండవెంతయు గృతకృత్యుడవు జగద్ధితకరుడవు। ప్ర
త్యాశ్రమంబును బ్రతినగరంబును బ్రత్యరణ్యంబును వ్రతులు లేరె । నీప్రతాపం
బును నీప్రభావంబు నీయౌదార్యమును నెందు లేదుగాన। బ్రణవపంచాక్షరబ్ర
హ్మవిద్యాముహోపాసనిమత్తునీ ప్రాణపల్లవాగ్ర । మిట్టినినువేడవచ్చితిమిండజ
ము ను। గమలగర్భుని యానతి గాశిపురికి। భువనసంక్షోభకారియై ముట్టినొక్క।
కడిదియు త్పాతమదిసైపగడపవలయు॥ వ॥ అనిపలికి వాచస్పతి పుష్పంబునకు
వాసనయుంబోలెనవినాభావసంబంధంబున నమ్మహామునికి సహధర్మచారిణి
యైయున్న యతికి సావిత్రికి ననసూయకు శాండిల్యకు సరస్వతీలక్ష్ములకు మకుశత
రూపకు మేనకకును నీతికి సంజ్ఞకు స్వాహకుం దోడిజోడగులోపాముద్రవీక్షించి
యిట్లనియె॥ గీ॥ అమ్మ కుశలంబె సాధ్వియనామయంబె । దేవి భద్రంబె తెన్సలా
పూవుబోడి। సారపరమపతివ్రతాచారవైభ। వాధిరాజ్యంబు జరుగుచున్నది
యె తరుణి॥ సీ॥ ప్రాణేశుడారగింపక భుజింపవు భర్తనిద్రింపకయున్న నిద్రవో
వు। నాథుండు మేలుకొనకమున్న మేల్కాంతువు కైసేయకున్న డు గవయవధీవు।
ఘవృతుప్రోషితుడైన నతటీబాడియుండు దుర్గతికి నెన్నడు మాఱుపలుక వీవు। పురు

షునిగికిన ల్పమునకు సంతోషింతు మొగమెత్తనేరవు మగనియెదురగ । జెరగు
మాసిన మూన్నాళ్లు సిగ్గుతోడ। బతివిలోకనమార్గంబు పగిహరించి। సవితుడుద
యింపనాల్నాళ్ల జలకమాడి। చూడవెవ్వారిబురుషుని జూచి కాని॥ మ॥ పసపుం
గుంకుమ కజ్జలంబును సుగూర్పాసంబు తాంబూలముల్ । గుసుమంబుల్ కబరీ
భరంబు చెవియాకుల్ మంగళాలంకృతుల్ । వినువాకింతయు లేక తాల్పవల
యున్ వీనిన్ సదాకాలము। న్నసిచక్కంగ బ్రియుండు పర్ధిలుటకై నాళీకపత్రా
క్షికిన్॥ గీ॥ రజకితోడను దక్కతో శ్రమణతోడ। విధవతో నాథుతో రాయువెలది
తోడ। జెడిపెత్తొజాలబోరామి సేయజనదు। ప్రాణసంకటముల నుబుణ్యాంగన
లకు॥ సీ॥ పతిపిల్వబంచిన పనియేమియనివచ్చి చెప్పినయుడిగంబు సేయవలయు।
భర్తయానతిలేక ప్రకృతిబంధునకైన నేపదార్థంబు నీగిపెట్ట। జీవితేశ్వరుడు
డించిన యోగిరంబులు గుత్ససేయక భుక్తిగొనుట తగవు । సుఖసుప్తుడగు నిజే
శు బ్రబోధమొనరింపగాదనుస్థానభంగములు దప్పు। నొంటి నచ్చోటిగరుగుట
యుక్తిగాదు। తడుపుగట్టకనీళ్లాడదగవుగాదు। కడపమీదనుమణిసన్నకంటపీ
ద। జక్కిమీదను గూర్చుండజాతగాదు॥ క॥ నాగరికత్వము వాచా। ప్రాగల్భ్యము
జూపజనదు పతిముందటసం। భోగక్రీడావిభవో। ద్యోగంబులదక్కసతికి నుత్పల
నయనా॥ క॥ ఇదిధర్మంబిది-ఈలువ। ఇదివ్రతమిది సద్వివేకమిదియాచారం। బిది
దేవపూజయధిపతి। యుచితంబాలంబు సేయకుండుట పతికిన్॥ క॥ కాన్తుడు సన్తో
షిచ్చిన సన్తోషింపంగవలయు సతి కతడాత్మన్। సంతాపించిన పట్టున। సన్తాపింపగ
వలయు జలజేక్షణకున్॥ వ॥ కొందఱు కులటలు పతిదురవస్థబొందిన దెవ్వలుపడి
నశృంఖలాబద్ధుండైననుం బరిత్యజింతురు గొందఱతిలిపరులు లేమిగుందువడిన
భర్తనధికకార్పణ్యంబు పచరించి సర్ణవణ్ణతైలతండులాదులకై సిబ్బితిన
ఱుతురు కొందఱిచ్ఛావ్రతులు ప్రియుండు దమకు నేమియిచ్చిన మెచ్చక హెచ్చు
కుందాకుడు దురు కొందరువరాకలే కాకినులై మగని మొఱగి యొక్కడికేని
యుంబోదురు కొందఱు దుశ్శీలలశ్లీల వాక్యంబులనందంద ప్రియుని ముందట
మందె మేలంబున బ్రేలుదు రిందఱు నాథునింగులంబువారి నీనరకంబు నంద్రో
చితారును నందకూలుదురు॥ సీ॥ చీకటితప్పుచేసిన సరోరుహనేత్ర గూబయైపసి
యించుగోటరమున। వింతవానిగటాక్షవీక్షణంబునజూచుగిసలయోష్ఠి వహిం
చుగిల్లకన్ను । మగడు దన్మూర్తి నమూర్త్యనలిపేణివ్యాఘ్రియైజనియించు వన
ములోన। జిఱుదిండి దనవారి మొఱగియాహరించునతివె సూకరజాతియందు
బుట్టు। నధవు గోపించి హుంకారమాచరింతు। పడలి మూగవుసవతిసౌభాగ్యల
క్ష్మి। జూడజాలకమదిలోనసూయసేయు। భామ దుర్భగయగు నన్యభవములం
దు॥ ఉ॥ దూరము వోయియొండబడి మాపిలివచ్చిన ప్రాణనాథునిన్ । ద్వారకవా

టు గేహాళులదాఁక నెదుర్కొని తీర్థమార్చి యా। హారము వెట్టి వీడ్యము సమర్పణ చే
సి విహారశయ్యపై। నూరువులొత్తి చిత్తమునకుబ్బు నరించుట ధర్మమింతికిన్।
గీ॥ తగవు పాటించి యల్పంబు దండ్రి యిచ్చు। నల్పమల్పంబు భ్రాతయు నాత్మజ
స్ఠు। ప్రార్థితంబైన ధనమును నల్పముగ నిచ్చు। ప్రాణనాథుని సరియె యే బంధువులు
ను॥ సీ॥ పర్వమైనను పీడీన నుపవాసముండనీ మగనాలి సరివోల్పఁ దగదు విధవ। స
ద్భక్తి దేవతార్చనము సేయంగనీ మగనాలి సరివోల్పఁ దగదు విధవ। దిరిగి నానా
పుణ్యతీర్థంబులాడనీ మగనాని సరినోల్పఁ దగదు విధవ। నిద్రమేల్కాంచి రేపాడిని
యమపరత। నహిమభానునిఁ బ్రేక్షింపకటకమున్న। తగదు వీక్షింపనరునకు దల్లివ
దినె। నత్తగారిని డప్పింపించి యన్యవిధవ॥ ఉ॥ జీవముతోడ బ్బాసియఘు చిత్వముబో
ద్దిన మేను గంధతో। యావభృథాభిషేకము సహస్రఘటంబులనాచరించినన్।
బావనమానె యట్లు పతి బాసి పితంతుతి నొందినట్టిరా। జీవదళాయతాక్షి యఘు
చిత్వము వాయదు వేతెలుంగులన్॥ గీ॥ ప్రియము గలిగిన సంగీకరింపవలదు। ముం
డమేపన రేపాడి మోముజూచి। బైసిమాలిన పరమనిర్భాగ్యురాలు। విధవదాని
యాశీస్సు విషసమంబు॥ సీ॥ పెండిలినాడు భూబృందారకులు గన్యనప్పగించి
రోలేదో యధిపుగూర్చి। సహచారిణివిగమ్ము సకలకాలము నంచు నిండుజందు
రుని చంద్రికయుఁబోలె। దాలుకాటు మెఱుగు విద్యుల్లేఖయునుబోలె ననుగమిం
పగబాడియతివమగని। బితృవనంబునదాఁక బతివిమానము వెంటనై సేసికొల
నాడగదలుభంగి। బితికికండ మొకింత లేక టమి వేడ్క। జిచ్చుఱకబోవు వికచరా
జీవనేత్ర। కశ్వమేధంబు ఫలము తథ్యంబు గలుగు। బదము పనమునకిది వేదభాషి
తంబు॥ గీ॥ పుట్టలోపలి పాము నభ్యుద్ధరించు। వశ్యమంత్రుండు పాములవాడపో
లె। భర్తననభ్యుద్ధరించు పాపంబువలన। నగ్నినుఱికిన యట్టి పద్మాయతాక్షి॥
గీ॥ పెకుక మాటలనిటుబాగు పెట్టనేల॥ సాధ్విఘమిరోంపనొక దెట్టుచాలగ
లదు। గంధవాహంబు వెఱచునక్కలువకంటి। పసపుపర్యేదపాలిండ్లు బా
యదట్ట॥ గీ॥ ఔర్వశిఖికంటె శిఖికంటె నరుకకంటె। బిడుగుకంటెను
దీవ్రమై బిఱుసుచూపు। నాత్మదప్పగదలచుదురాత్మకులకు। నహా పతి
దేవతా ప్రభావాతిశయము॥ చ॥ తొలగుదురంతనంతయమదూతకిరాతు
లుభీతచిత్తులై। కలుషసమన్వితుండయిన కాంతుని దారుణ లోహపాశశృం।
ఖలికలు వీడ్చిపుచ్చుకొని కాంత చితాగ్ని శిఖాముఖంబునన్। వెలువడి
యాత్మభర్త వెనువెంట హుటాహుటిగూడ వచ్చినన్॥ గీ॥ ఎన్ని కకురోమకూ
పంబులెన్ని గలవు। దివ్యవర్షంబులన్ని మోదించు సాధ్వి। నాకభువనంబునందా
త్మనాథుగూడి। వెఱపొకింతయు లేక చిచ్చుఱికెనేని॥ గీ॥ తండ్రివంశంబునం జే
టు తన్నముల్లసనున్ [illegible] శంబునం దేమతి రములకును। ధవుని వంశంబునం జేడు

తరములకును। శాశ్వతస్వర్గసౌఖ్యమెంబాలు సాధ్వి॥ వ॥ అనిపలికి బృహస్పతి లో
పాముద్రం గనుంగొని నీప్రసంగంబునం గొన్ని యోషిద్ధర్మంబులు చెప్పితి నీవు
మహాపతివ్రతవు నీబోటి పుణ్యవతుకొందఱుకలుగంబట్టి కదా వసుంధర దిరంబై
యున్న యది నీకు నమస్కారంబు॥ క॥ మావచ్చిన కార్యమునకు। నీవనుకూలత భ
జించి నిర్మలకరుణా। శ్రీవెలయఁగఁ బ్రార్థితవు మునీవల్లభ భువనకుశలనిర్వాహ
కునిన్॥ వ॥ అనియగస్త్యమహామునిం జూచి వెండియుం బ్రణమిల్లి యాఖండల
గురుఁడిట్లనియె॥ సీ॥ ప్రణవంబు నీవు నిర్మలగుణాలంకారయామ్నాయవిద్య యీ
యులరుఁబోఁడి। తపమీవు శశికళోత్తంస భక్తినిధాన శాంతి యీ సంపూర్ణచంద్ర
వదన। ఫలమీవు వాతాపిబలదర్పభంజనసత్క్రియ యీ గంధసారగంధి। మిహి
రుండవీవు విశ్వహితప్రవర్ధక చైతన్యలక్ష్మి యీ చపలనయన। బ్రహ్మతేజంబు నీ
యందుఁ బ్రజ్వరిల్లుఁ। బ్రజ్వరిల్లు బతివ్రతాపరమ తేజ। మీలతాతన్వి యందు మా
కిందఱకును। నుభయతేజంబులును మహాభ్యుదయ మొసఁగు॥ గీ॥ శక్రుఁడీతండు శి
ఖివీఁడు జముఁడితండు। రాక్షసుఁడు వీఁడె పాథోధిరాజు వీఁడు। పవనుఁడీతఁడు
కిన్నరపతి యితండు। వృషభవాహనుఁడీతండు విశ్వవంద్య॥ వ॥ వీరెమునులు వీరె
సిద్ధసాధ్యమరుత్కిన్నరకింపురుషగంధర్వవిద్యాధరులగు దేవయోనులు మే
వచ్చిన కార్యంబవధరింపు వింధ్యంబను మహీధరంబు విబుధశైలంబుతోఁ బ్ర
తిస్పర్థించి యూర్ధ్వాండకర్పరంబు నిజశిరః శృంగశృంగాటకంబుల నుద్ఘాటిం
చుచు ననూరుసారథిరథంబవరోధించి నక్షత్రగ్రహతారకాచక్రంబుఁ జిక్కు
వఱిచిన ప్రసమీరణస్కంధంబులనుం బ్రతిబంధించి శింశుమారాకారంబునం
దారకావీథిఁ బవ్వడించిన పాంచజన్యధరునౌరసి యోత్తానపాదినుత్తరించిగగ
నగంగనాలింగనంబు చేసి యురులింగాకారుండైన ధూర్జటిం ద్రివిక్రమాకా
రంబున విరాడ్రూపుండగు విష్వక్సేనుననుకరించుచున్న యది మఱుదిని మేష కా
ష్ఠాకళా ముహూర్తాహోరాత్రపక్షమాసర్త్వయనసంవత్సరయుగ సం
ధ్యా సంధ్యాంశమన్వంతకల్పమహాకల్పాది భేదభిన్నంబై పదార్థంబులం బరి
చ్ఛేదించు కాలంబు నిరస్తసమస్తోపాధికస్వప్రతిష్ఠాఖండ సచ్చిదానందైకర
సాద్వితీయరూపుండై సవితృపాతుండు దప్పించి యన్యులం బరిచ్ఛేదించునట్టి
కాలంబున కుందపనపరిస్పందంబు మూలంబు మార్తాండుండు కొండ బ్రక్కం
జిక్కకడలి మొగయక్కలిందగులు పడినజోగునుంబోలె నెదుఱునడవ మరలం
బఱువలేక చికాకుపడియున్నవాఁడు ప్రాహ్ణాపరాహ్ణమధ్యాహ్న సమయం
బులు గత్తరఁగలసియుంటం జేసి నిత్యనైమిత్తికాది క్రియాకలాపంబులు పసం
హృతంబులయ్యెఁ బ్రాచ్యోదీచ్య దేశంబులంధకారాతకుహీమూనిలంబు
లచేతం జేతనానైకల్యంబు వహించె భువనంబు వనకాండ ప్రళయంబావిర్భ

పించెఁ గల్పాంతకాలంబునందు నుంగసుగ్రుండకుండుంగావున నవ్వేళఁ గాశీ
క్షేత్రంబునందునుపరతిచూపఁడేమియునన్మహోపద్రవంబునకుం బ్రశాంతి
గోరియు బ్రహ్మణ్యంబు సేయుచు బ్రహ్మశరణు జొచ్చితిమప్పీరించి కరుణాకటా
క్షంబున వీక్షించి యీయాపదయపనయింపవా తాపిహారి తాపనుండు దక్షుండ
క్తి నవాఁడు సమర్థుండుగాఁడ తలనిం బ్రార్థింపుఁడు పొండని తాననీకందువ చెప్పిన
నీయానందవనంబునకరుదెంచితిమిటమీఁద గోపాటోపావిశుంఠకఠిన వాలంకా
రథారాశస్తంభంబునం ద్రివిష్టపరాజ్యలక్ష్మీమదాంధుండై ననవాహుషునినిమిష
మాత్రంబున ధాత్రీమండలంబునం బడద్రోచినమహానుభావుండవు నీవు ప్రమా
ణంబు॥క॥ ఎవ్వఁడు నిసర్గకఠినుం। డెవ్వఁడు సన్మార్గరోధియీర్ష్యాపరుఁడై। యెవ్వఁడు
దనకధికునితో। జివ్వకుఁ జేసాచువానిసిరులధ్రువముల్॥వ॥ అనినవాచస్పతిపలు
కులాకర్ణించియమ్మునిపుంగవుండిట్లనియె॥గీ॥యత్నమొనరింతునీకార్యమనువు
పడగ। జనుఁడు మీ మీ నివాసదేశములకర్థి। నున్న వాఁడుగదా వీఁడె యుమయుఁదాను।
గాశికాభర్తమనపాలికల్పతరువు॥వ॥ అనినవారునుమహాప్రసాదంబని సముచి
తప్రకారంబునం గుంభసంభవుని వీడ్కొని నిజనివాసంబులకుం జనిరియనంతరం
బయ్యగస్త్యుండు లోపాముద్రం జూచి యిట్లనియె॥గీ॥కమలలోచనమనజడాక్ష్మ
టిదలంపు। దైవమొక్కటిదలచు నింతయును నిజంబు। కాశి నెడఁబాయనని యేను
గదలకుండ। గాశిబెడఁబాపెదైవంబు కరుణలేక॥ గీ॥ అప్పటికి నియ్యకొంటి గాకం
బుజాక్షి। ఋషులపాలింటి వేయింతలేసిపనులు। కొసరకాబోతు నాబోతు గ్రు
మ్ములాడ। నడిమి లేబెయ్యదెన వచ్చె నాకు నిపుడు॥సీ॥వివరించి చూడంగ విను మా
నములు గాక గోత్రారి వెఱచునే కుధరములకు। యుగవిరామమున నుగ్రాతలూ
పగఁ జాలు గాలి కొండదమింపఁ జాలవెట్టు। సర్వభూతంబుల నాశింపఁజాలెడుజ
ములా పుగిరియందు జటులువడునె। దహనుని దాహకత్వంబు మహీధ్రనంస్తం
భంబునకు శక్తిచాలదొక్కొ। రుద్రులాదిత్యఋషులు మరుద్గణములు। దక్షుఁ గలదే
వతలు జగత్త్రయము ద్రుంగి। యుమియఁజాలు దుర్దృష్టివారోపలేరె। వింధ్యగిరిగ
ర్వసంరంభవిభవమడప॥గీ॥కామధేనువుదనయింటఁ గట్టినాఁడు। గలవుదనతోఁట
లోపలఁ గల్పతరులు। అట్టియింద్రుఁడు ప్రార్థించె నట్టినన్ను। నింతపనికియ్యకొన
కుండ నెట్లునేర్తు॥ సీ॥ మాటనిల్పడఁగాదె మధుకైటభులునొల్లి హరిచేతఁ జచ్చిరే
కార్ణవమున। గరుడుండు మోమోటఁగాదె నాహానమయి వనజాక్షు నెక్కించు
కొన్కియొవీపు। సాకతంబునఁ గాదె చక్రాయుధుఁడడంపఁ బాతాళబిలములోఁ బలి
యడంగె। విశ్వాసమున గాదె వృత్రాసురేంద్రుండు సమసెనంబుధివేల శక్రుచే
త। మెఱసియుపకారమొనరింపమేలువచ్చు। గీడు వచ్చునెనంబులోనోడవలదు
వాఁడు చేసినధర్మంబు వానిఁగాచు।గీ॥ గిరియొక్కటి చాలదే కేవలంబ॥చ॥ ప్రతిదిశసం

బు వింధ్యము పురాణముఖంబున గాశియందు సం। తతముగ నంతరాయములు
దాకుచునుండు ననంగ నిప్పుడా। శ్రుతి నిజమయ్యెనే నిచెయ శోకమనస్కతనుండ
గానత। ర్హితఁ దగతివచ్చె జూడుమి దెకిన్నరకంఠి మహాంతరాయముల్॥గీ॥ విముఖు
డయ్యెజా మీ నాకు విశ్వభర్తగాక యూరక యేభంగి గలుగ నేర్చు। సకలకైవల్యక
ల్యాణజన్మనిలయ। కాశికాక్షేత్రనిప్రయోగవ్యధార్థి॥గీ॥ పాణియాహారకఖళిం
బు పాఱవైచి। కూర్పరము నాకు నిలవెట్టికూళవోలె। భోగమోక్షములకు జన్మ
భూమియైన। కాశివిడిచినరుండన్యదేశమరుగు॥చ॥ తటుకున నియ్యకొంటి మతిద
ప్పిమరుద్గురుఁడంతవానితో। నటమటమింక బోక యడియాసలనుండ ఱబాపు
దైవమా॥ యిటునను జిక్కువెట్టు దేయనేకవిధంబుల నెట్లు చెప్పినన్। గటకట యి
ట్టువాయనగు గాశిక మోక్షపదప్రకాశికిన్॥సీ॥ పాయంగవచ్చునే ప్రాలేయగిరి
కూటసమతీర్ణజటాఘుజహ్నుకన్య। మఱువంగ వచ్చునే మందారమధురసాస్వా
దఘూర్ణితనేత్రు వటుకనాథు। విడువంగవచ్చునే విఘ్నాంధకారార్కుఁడుండివి
ఘ్నేశు మండూకజఠరు। నూనంగవచ్చునే మధ్యాహ్నకాలంబు శ్రీవిశాలాక్షి కెం
జేతిభిక్షు। సురలు ప్రార్థింపగా బ్రతిశ్రుతము చేసి। యెట్టు పోకుండనేర్తునే నింతవా
డ। నెట్టు వోనేర్తుఁ గాశిబు కైవ్యకరాశి। బ్రకటగుణరత్నదుగ్ధాంబురాశి బాసి॥క॥
కాశీక్షేత్రము పంచ। క్రోశము కైవల్యలక్ష్మీకులగృహమనియా। క్రోశించు శ్రు
తులు విని యును। దేశాంతరమరుగ సమ్మతింతురె భాగ్యుల్॥ గీ॥ కాశిబాయుదు
గాకే మిక లుపకంటి। యంతరవిముక్తతీర్థంబు నాశ్రయింతు। నంతరవిముక్తతీర్థ
మెయ్యదియుయనిన। వరణయును నాశియునునైన వారాణాశి॥వ॥ భ్రూమధ్య ఘ్రాణం
బుల సంధియవిముక్తస్థానంబిది యభ్యంతరతీర్థంబు తీర్థంబులు బాహ్యాభ్యంతర
భేదంబుల ద్వివిధంబులై యుండు॥గీ॥ ఎల్లవియు బాహ్యతీర్థంబులిందువదన। య
రయ బాహ్యంబులయ్యునాభ్యంతరములు। కాశికాతీర్థ సూడిగాఁ గలవు కొన్ని।
వానివివరింతు బరిపాటివనిత వినుము॥సీ॥ శీర్షంబునందలి శ్రీశైలతీర్థంబు మల్లికా
ర్జునదేవు మనికిపట్టు। ఫాలభాగమునందు ప్రాలేయమయమైన విమలకేదారతీర్థ
ము వసించు। గుచచూచుకములందు గురుజాంగలక్షేత్రతీర్థరాజము సంప్రతిష్ఠ
బొందు। భ్రూవల్లరీయుగ్మమునకు మధ్యంబున నానందవనతీర్థ మధివసించు।
నంతరంగమున బ్రయాగమాశ్రయించు। నిమ్మహాతీర్థములు పార్వతీశ్వరునకు।
విహరణస్థానములు ప్రసిద్ధవిశ్రుతములు। వెలుపలను లోపలను నుండుదలిరుఁబోఁడి॥
వ॥ బాహ్యాభ్యంతరంబులయందును నవిముక్తతీర్థంబు త్తమోత్తమంబట్టి తీర్థం
బున నుండియు ఖండంబు సచ్చిదానందైకరసంబున ద్వితీయంబున గుణిషట్కళస
మాసంబునఁ దీర్థం నారీశ్వరాదిరూపంబైనసకలస్వరూపంబునను విశ్వనాథు
పాసించి యొడంగూడవయ్యెం గావున నింక నేను భావతీర్థంబున నయ్యభ

పాసింపఁదగుసంసారసాగరంబుఁ దరియింపసాధనంబగుటఁ దీర్థంబయ్యె నాభ్యంత
రంబైనయవిముక్తతీర్థంబు బ్రహ్మవిష్ణుమహేశ్వరులకుపలబ్ధిస్థానం బగుటం ద్రి
మూర్తులకుసాధారణంబయ్యు నామహేశ్వరునకుం బ్రధానస్థానంబై యుండు॥
సీ॥ ఏవిధంబున నాత్మ వెలుఁగుదు నేనంచు యాజ్ఞవల్క్యుండ త్రికా నతిచ్చె। నాయ
విముక్తమెందాశ్రయించినదియుంచఁ దగె గ్రమ్మఱ నత్రి యాజ్ఞవల్క్యు। ననువార
వరణయందును నాశియందును నదియుండునని యత్రికా నతిచ్చె। యాజ్ఞవ
ల్క్యుండు భ్రూమధ్యమాస్థలంబు। వరణసంసారదోషనివారణంబు। నాశియింద్రి
యదోషవినాశనంబు। జేయుచుండుట యిది నిర్వచింపఁబడియె॥ వ॥ ఆభ్యంతరావి
ముక్తక్షేత్రదర్శనంబు బ్రహ్మనాడీపవమానజయంబునం గాని సిద్ధింపదు॥ సీ॥ ప్ర
కృతిరూపిణియైన నాపపూర్వోఢికి మహదాదివికృతులు మఱల లేదు। మొగము
విచ్చి సుషుమ్నమూలరంధ్రముఁ గప్పి పివంశాస్త్రిసంబంధవళనలీల। నదిమీఁదుఁ బ్రా
కిమధ్యమనాడితోఁ గూడి ద్రుహిణరంధ్రముఁ గప్పు దోఁకవివర। జక్కఁ బాయజరిం
పసమక్షూరకుండుట నిడపింగళను గారియొక్కడిగ్గు। గెలనివాకిళ్లు రెండు వేగి
రమముఖాసి। నడిమి వాకిలి దెఱవ నెన్నండు నేర్చు! సాధకుడు నాడుగాని వశ్యంబు
గాదు। పవనవిజయంబు వానికిఁ బత్న నయన॥ క॥ ఇడ వామనాడి పింగళ। కుడినాడి
సుషుమ్న మధ్యగోచరయగుసీ। కుడియెడమమధ్యనాడుల। కుడుకాజ్ఞానని త్రి
మూర్తులొగి దైవంబుల్॥ క॥ హరియిడకు నలువ పింగళ। కరవిందదళాయతా
క్షీ యమృతాంశుకళాధరుఁడు సుషుమ్నానాడికి। బరిపాటి నధిపులనుచు బలుకు
దురార్యుల్॥ వ॥ పవనంబుకకు సుషుమ్నా ప్రదేశలక్షణంబైనయోగంబు వివరిం
చెద బ్రహ్మలోకప్రాప్తిద్వారంబగుట సుషుమ్న బ్రహ్మనాడియనం బరగు షణ్ణవ
త్యంగుళప్రమాణంబైన దేహంబునట్టనడుమ త్రికోణాకారంబై కుక్కుటాండం
బుచందంబున నుండున వికందస్థానంబు॥ గీ॥ నాభికందంబు క్రిందట నలినగంధి।
కుండలీశక్తి దేవతయుండు నెలవు। కుండలీశక్తి నాగజఘోరనేత్ర। పాము నందాన
నుండెడు ప్రథమథమని॥ వ॥ అదిమూలప్రకృతి మహదాది ప్రకృతివికారం
బు లేదును దానిమేనిమేలకలప్పాప చేడియయు సుషుమ్నా నాడితోడం బెనం
గొనియుండు॥ క॥ గిటగిట నెనిమిది మలకల। గుటిలీభావము భజించి కుండ
ప్రాకు। న్నిటలాంతము దాకను గ్రిం। దటి మొగమై వ్రేలు నంద్రుతజ్జ్ఞ
లుదాని॥ గీ॥ దానిచుట్టున నుండు వేదవిరుబోషి। డెబ్బదియు రెండు వేలు
నాడికలు మేన। ముఖ్యనాడులు వానిలో ముద్దశాల। పదియునాలుగు
ననుచుఁ జెప్పుదురు బుధులు॥ వ॥ ఇడానాడియందు జంద్రుండధివసించి
యుండు గావున నందు బవనంబుగ్గమించు కాలంబు రాత్రి ప్రవేశించుకా
లంబు పగలు పింగళానాడియందు సూర్యుండధివసించు గావున నందుఁ బవ

నంబుద్గమించుట దివంబు ప్రవేశించుట రాత్రి ప్రాఙ్ముఖస్థితుండగు పురుషునకు బి
ఙ్గళానాడి దక్షిణదిక్కున నిడానాడి యుత్తరదిక్కున నుండు గావున మకరాయనస
మయంబున దక్షిణదిగవస్థితుండగు సూర్యుండు గర్కటాయనపర్యంతంబును
త్తరాయణంబు నడచుటం జేసి యుత్తరాయణంబయ్యె నీచందంబునఁ బింగళా
స్థితుండగు పవనుండు యావత్కాలంబు నిడయందు సంక్రమించు నంతగాలం
బుత్తరాయణంబీ ప్రకారంబున దక్షిణాయనంబు నెఱుంగునది॥ ఉ॥ సమగతి నేక
కాలమున సంగతియామవతీకళత్రుడుఁ। గమలహితుండు ప్రాణమను గాడ్పు
లుదారయి కూడి పింగళా। ధమని నిడాసి తీవ్రగతిఁ దార్కొని క్రుంకుదు రస్తమిం
తురే। సమయమునందుఁ దాల్చునది చంద్రనిభాస్య యమాభిధానముం॥ గీ॥ పా
ముకుండలి చంద్రుఁడు ప్రాణపవన। మాశిరోవల్లి యప్పుడయ్యె నిలుఁ గ్రోలు। న
దియ శేషాంగక గ్రాసమైనయట్టి। గ్రహణకాలంబు సుమ్ము సారంగనయన॥ వ॥
ప్రాణంబయాదిత్యుండాదిత్యుండ చంద్రుండా ప్రాణానిలంబ మూలాధారప్ర
వేశానంతరంబుదయించు మూర్ధప్రవేశానంతరంబస్తమించు దేవతలకు మొ
దలివిషువంబైన మేషాయణంబున సూర్యుండుదయించు విషువాంతరంబైన తు
లాయనంబున నస్తమించు బ్రాణోదయాస్తమయసమయంబులు విషువద్వ
యంబు॥ చ॥ మొదల సుషుమ్న జొచ్చు నిడముట్టినగాడుపు గొంత సేపునం। బిదప
సుషుమ్నఁ బుట్టిన సమీరము చొచ్చు నిడాఖ్యనాడికిన్। మొదలను బిమ్మటన్ బవ
నముల్ దిరుగంబడి చొచ్చు గాన యయ్యదనులు సంక్రమంబులని యాడుదు
రాగమతత్త్వకోవిదుల్॥ వ॥ ఆనియవిముక్తక్షేత్రవియోగదుఃఖంబు మానసం
తరవిముక్తక్షేత్రమాహాత్మ్యంబుపన్యసించి యనంతరంబ కాశికావిరహవేద
నాభారంబు దుస్సహంబగుట నార్వ శేయుండు కాశిలక్ష్యంబుచేసి యిట్లనియె॥
క॥ ఆమచ్చికలాచనువా। ప్రేమాతిశయంబు విస్తరింపగవశమే। త్ర్యామండలతిల
కమపర। భూమికి నిన్నెట్లు వాసిపోవుదు కాశీ॥ మ॥ నిజమేబల్కెద బాహులెత్తి ఖ
తివాణీజాహ్నవీదేవతా। ధ్వజిని దుండిగణేశ్వరుల్ గలుగనో వారాణశీ దేవి
యో। గజచర్మాంబరుకూర్మిపట్టణమ యోకల్యాణి నిన్ బోలనం। బుజగర్భాండ
మునందు లేవు నగరంబుల్ తీర్థరాజంబులున్॥ గీ॥ లేవు లింగంబులవిముక్తలింగ
మునకు। సాటిసేయంగ భూర్భువస్స్వస్త్రయమున। రావు దక్కటి పుణ్యతీర్థములు
నీకు సాటిసేయంగ భూర్భువస్స్వస్త్రయమున॥ వ॥ అనియెట్టకేలకుం గదలి విరా
ళింగొన్న చందంబున మరలుఁ గుడిచిన పోల్కిన పస్మారంబెత్తినపగిది నన్నుఁ గ్రో
న్న విధంబున ధూపటిల్లిన తెఱంగునఁ దూలపోయిన రీతి విషంబెక్కిన లీల మూర్ఛఁ
గన్న వెట్టినలాగున లాహిరి వట్టిన భాతి మదంబెక్కిన మాడ్కి నుంగిటిగొన్న
భంగి నొసరిల్లుచు నుహ్వాను చున్నుమ్మలించుచు నాదిలం గొనుచు ను పతాపంబన్ను

చున్నాఁడు చున్నార్వశీనందనుండూర్ధ్వబాహుండై యుచ్చైస్స్వరంబున॥
సీ॥ పరమకల్యాణి యోభాగీరథీగంగ వార్ధిభామిని పోయివత్తునమ్మ। యమరేం
ద్రులార లోలార్క కేశవులార వనజసంభవ పోయివత్తునయ్య। శ్రీవిశాలాక్షి దా
క్షిణ్యపుణ్యకటాక్షవాసవార్చిత పోయివత్తునమ్మ। శ్రీపూర్ణభద్రపారిషదనాయ
కులార వటుకభైరవ పోయివత్తునయ్య। తీర్థసంవాసులార కృతార్థులార। పాశుప
తులార భాగసంపన్నులార। మందిరోద్యానవాటికామఠములార। పోయివత్తు
నేమి కాశీపురము విడిచి॥ సీ॥ కలహంసిరారా డెకరలి నాతోఁ గూడి నీ వేల వత్త
మ్మ నెమ్మి నుండి। కదళికాకాంతార కదలి రాననుఁ గూడి నీ వేల వత్తమ్మ నెమ్మి
నుండి। శ్రీవిశాలాక్షి విచ్చేయు నాతోఁ గూడి నీ వేల వత్తమ్మ నెమ్మి నుండి। నాతో
డఁ గూడి యంతగేహాయె తెమ్ము నీ వేల వత్తమ్మ నెమ్మి నుండి। రండు ననుఁ గూ
డి యోపరివ్రాట్టులార। వత్సలత గల్గి మీ రేల వత్తురయ్య। పరమనిర్భాగ్యుఁడైన
నాపజ్జ నట్టి కటకటా సౌఖ్యజలరాశిఁ గాశిఁ బాసి॥ వ॥ అని యెట్టకేలకు గాశీనగరం
బు వెడలి కొంతవవ్వు నడచి విప్రయోగ వేదనాదూయమాన మానసుండై వద
నంబు వెలువెల్లువట్టం బాదంబులు గుదిగొనఁ దనుహ్వానుచు నొక్క వటవిటపి నీడ నా
శ్లాఘరుండు చతికిలంబడి యోపాముద్ర కిట్లనియె॥ గీ॥ భూమిపతిపుత్రి చెప్పవే మాబు
ద్ధిమతివి। కాశి వెడలంగవలసెనే కారణమున। కారణము లేక యూరక గలు
గునెట్లు। సుఖము దుఃఖంబునను సులభలీల॥ వ॥ కాశ్మీరంబులయందుఁ గుం
కుమంబు ననది దేశాపేక్ష దివంబునందు కమలవికాసంబు రాత్రియందు యుత్ప
లవికాసంబు ననది కాలాపేక్ష పుణ్యవంతునకు సుఖంబు పాపిష్ఠునకు దుఃఖంబు
ననను నదియదృష్టాపేక్ష సర్వంబును నీశ్వరేచ్ఛాయత్తంబననది యీశ్వరా
పేక్ష విశ్వంబును గ్రహవశంబనునది గ్రహాపేక్ష మాకు జూడ నీశ్వరప్రేరణంబు
నం గర్మంబు సుఖదుఃఖంబుల నాపాదించు నీశ్వరుండెవ్వని రక్షింప వలసె వాని
చే బుణ్యకర్మంబులు సేయించు నెవ్వనిం జెఱుపవలసె వానిచే బాపకర్మంబులు
చేయించు నవిద్యాస్మిత రాగద్వేషాదిలక్షణక్లేశపంచకమూలంబుగ దా కర్మా
శ్రయంబగు కర్మంబిహలోక పరలోకంబులం బ్రాణులనుభవింతురు కర్మం
బులకు మూలభూతంబయిన క్లేశపంచకంబెంతగాలంబు నవర్తించు నంతగా
లంబు కర్మంబునకుం ద్రివిధంబు పరిపాకంబు నానావిధ యోనిజన్మప్రాప్తియు
నాయువు సుఖదుఃఖఫలోపభోగంబును జన్మంబును జన్మహేతుకర్మంబు చరితా
ర్థంబయ్యె నేసియు నవశిష్టంబులనీయాయుర్హేతువు భోగహేతువులునై
న కర్మంబులకు ఫలానురూపంబైన భాగ్యంబు పరమేశ్వరుండు గల్పించుచుం
డు। గీ॥ ఏమి చెప్పగనున్నది యేవిధమున। గాశి వెడలించుచున్నాఁడు కాలగళుఁడు।
మనములోఁ గితిమేని లోఁగు నెళివాజ్ఞ। యుడుమునడికిననడుకు నేఁబడియ పెట్టు॥ వ॥

అని వెండియు॥ సీ॥ రక్షస్థలంబున నై చుమంత్రము చెప్పి జమిశి పాము ఱాచ జన్ని
దంబు। జడలల్లి చొళ్లియం బిడి యొకసకెము గా బాలేందుశకలంబు పదిలపఱు
చు। గంఠమూలమునందు గస్తూరి మఱుఁగుగా గాలకూటవిషంబు గీలుకొలుపు।
గటిభాగమున యుండు గట్టురింగులువాఱు మెఱుగారు మువ్వన్నె మెకముతోలు
గట్టువాలుపడంతి చక్కటికి దోఁప। దఱుచు మ్రైసేయుండు నాతల్లి గాశి। యఱుచు
గోములపాలములోనంతనంత। జావకుండంగబుచ్చినే జంతువులకు॥ చ॥ అని
యెదురుండి మ్రొక్కి నయనాంబురుహంబుల బాష్పబిందువుల్। చినుకగ వెక్కి
వెక్కి కలశీసుతుఁడో యన నేడ్చు నీరెలుం। గుసనొక కొంతసేపు మఱి గొబ్బున మి
న్నులు మ్రోవ నుద్ధుర। ధ్వనిఁ బతియింపజొచ్చె ప్రణవంబున గూర్చి నమంత్రరా
జము॥ వ॥ అచ్చోటు గదలి ప్రతిదినప్రయాణంబుల వింధ్యాచలంబు డాయం జ
ను దెంచి విషమదృషత్ఖండవిలసనస్థలంబును జరత్తరుకోటరు జటిలుదజగ
రగళ గుహానిష్ఠ్యూతనిష్ఠురపవన సంధుక్షమాణదవదహనశిఖాకలాపంబు
నను గ్రతరళశరభచటులచపేటపాతమోహితకోలంబును సముద్ధితస్ఫురో
మకంఠకఠోరఘుర్ఘురధ్వానఘుమఘుమాయమానదిక్కుంజర క్రోడంబును
గ్రీడించు చిక్రోడశిశుచరణనఖశిఖాశిఖరశీర్యమాణశిఖర శేఫాలికాకుసుమకే
సరరజఃప్రసరధూసరవాసరకరకరవ్రాతంబును బరుషతరపవనబిలపతితపచే
శిమదధిఫలభక్షణ ఫుల్లగల్లభల్లూకప్రకరంబును నగు మహాగహనమధ్యంబు
న॥ సీ॥ యక్షరాజు దలంచి యక్షిగోళంబున నశ్రుపూరము నించు నర్మసఖిలి। ప
లుమాఱు మఱి దక్షపాణిసౌహార్దంబు భావించి భావించి పలవరించు। సంభ్రమో
ద్భ్రములవిశ్వాసపాత్రంబుల సోవిదల్లుల నర్థి సంస్మరించు। దిగ్గజాఘోరసిద్ధివి
నాయకకపర్దిచింతామణి గణేశితులఁ బొగడు। జ్యేష్ఠ సౌభాగ్యసుందరీ చిత్రకం
ఠ। వికటదుర్గామహాభైరవి విశ్వబాహు। పాపికా దేవతల నిజస్వాంతవీధి। గాన్పిగ
ఉదాల్చు సర్వాంగకములఁ దపసి॥ క॥ త్రిణయను నిర్వాణికాసము। నణిమాద్యష్ట
శ్వర్యవితరణామరతరువు। నణికర్ణికము క్తివధూ। మణి కర్ణికఁ దలచు దపసి మానస
పవిధి॥ సీ॥ కరవల్లి జింతించు కరము సంశోధించు బ్రాణోపనిషదభిప్రాయ మర
యు। బరిపాటి ముండకోపనిషత్తు దాపసీయోపనిషత్తు నభ్యసింపగ మిన్నుఁ। గఠ యు
నథర్వవేదశిరఃప్రపంచంబులారణ్యకము త్రోవల రసి చూచు। బ్రహ్మోపనిషదగ్ర
పరిమళంబు గ్రహించు శ్రీభగవద్గీత చిత్తగించు। దలపగారంబు శ్వేతాశ్వతర
మున నెడు। నుపనిషత్తులు దలపోయు నొయ్యనొయ్య। గాశికాక్షేత్ర విప్రయోగ
ప్రభూత। హృదయసంతాపశాంతికై యల్వలారి॥ వ॥ అప్పుడు॥ మ॥ క్షితిపాలో
త్తమవంశభూషణము లక్ష్మి భారతీ పార్వతీ। ప్రతిబింబంబు సమగ్ర కాంతిమతి
లోపాముద్ర వీక్షించి యు। మ్మతముం బొందు మహిష్ణ్వనామక మహాభూమిధరా

రణ్యాదేశనతలం దండనమస్కరింతురు మనోవాత్సల్యమేపారఁగన్॥ మ॥ నలివింధ్యాచలశానసాంతరమునన్ వారాణశీత్యాగవిహ్వలభావంబున నిల్చి నిల్చి పురసీమారాంశుమూర్ధన్యని ర్మలకాశీశ్వరనీలకంఠ యనుచున్ మార్గన్న వాటిల్లద తక్కలశీసూనుడు మూర్ఛగైకొను గ్రమత్సామాత్సురోల్లాపియై॥ వ॥ వెండియు గుంభసంభవుండు॥ చ॥ దురితములెన్ని చేసితినొ దొల్లిటజన్మమునందు గాశికాపురమున సర్వజంతువులు భూరివిముక్తులు గొల్ల వెట్టగా। హరహరసత్తి జేతులిడ యశ్రులు గన్నుల నుప్పతిల్లగా। గరిసిభయానతోనిదెపొశాలెద మిన్నులువడ్డచోటికిన్॥ గీ॥ ఏల భ్రమింగితి వాతాపినిల్వలుని ని। యేల త్రోచితి దివి నుండి నేల నహుషు। నా ప్రభావంబుగా దెనన్న దరిపాటు। కాశి వెడలంగ వ్రోచె నిష్కారణంబు॥ సీ॥ ఎన్నడు చూతునో యింకొక్కమారేను మహిమాస్పదము ముక్తిమంటపంబు। నెన్నడు చూతునో యింకొక్కమారేను బ్రకటకైవల్యంపు రాశి గాశి। నెన్నడు చూతునో యింకొక్కమారేను జగదేకపావని జహ్నుకన్య। నెన్నడు చూతునో యింకొక్కమారేను విశ్వలోకాధ్యక్షు విశ్వనాథు। నింక నెన్నడు చూతునో యేను డుండి॥ నింక నెన్నడు చూతునో యేను దుర్గ। నింక నెన్నడు చూతునో పవటుకు। నింక నెన్నడు చూతునో యేను గుహుని॥ వ॥ అనుచు నల్లనల్లన వచ్చు కుంభసంభవు పవ్వదవ్వులం గాంచి కాంచనశిరః శృంగ శృంగాటకంబులం గమలభవాండకటాహంబులు ఘట్టించుచు తన మేనపొడవు నేలసపాటంబుగా వన్చి వింధ్యాచలంబు మహానుభావు నెదుర్కొనియె నప్పుడప్పు నిరథంబు చక్కజాయన డచెబవనస్కంధంబుల నిర్బంధంబులు వీగనిందుండు చిందిలిపడసాగె మంగళ బుధ బృహస్పతి శుక్ర శనైశ్చర రాహు కేతువులు దమతమ తానకంబులు దప్పక చరింపందొడంగిరి ప్రపంచంబు సర్వంబును యథాపూర్వంబున బ్రవర్తిల్లగా లంబులేర్పడియె ననంతరంబ పురుషాకారంబు దాల్చి యజ్జగతీధరంబు గొన్నిహజ్జలు ప్రత్యుద్గమించ్చి॥ సీ॥ ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబు కడదాక నెఱిగినక అదలాని। వాతాపిదైత్యు నిల్వలునితోఁ గూడంగ జఠరాగ్ని వ్రేల్చిన సవనకర్త। గోపించిన హుషుని గుంభీనసంబుగా హుంకారమిచ్చిన యుగ్రతేజు॥ వానకాలమునన్నువండు వట్టిన నీటికాలుష్యము డిపిన కతకఫలము। బొండుభసితత్రిపుండ్రాంచితఫాలభాగు। భద్ర రుద్రాక్ష మాలికా భరిత వక్షు। భార్యయును దాను నేతెంచు పరమశైవు। గాంచె వింధ్యాచలేంద్రంబు కలశభవుని॥ క ॥ కాశీనగరీవిరహా। క్లేశభవక్రోధవహ్ని కీలలనాశా। కాశధరిత్రీవలయము। లాశుగతిం గాల్ప గడగునట్టి మహోగ్రున్ ॥ వ ॥ కాంచియకుంభినీధరంబు కుంభసంభవున తిథి సత్కారసంభావనా విశేషంబులం బరితోషంబు సంపాదించి కరాంభోరుహంబులు మొగిడ్చి మహానుభావానీ

యాజ్ఞాప్రసాదభావంబున ననుం గృతార్థుం జేయు దనని పలికిన॥ సీ॥ వింధ్యాచలేంద్ర పృథ్వీభృత్తులశ్రేష్ఠ దక్షిణాపథము తీర్థంబులాడ। బోవుచున్నార మీవు ప్రవ్వబోసియు నేను బెద్దగాలమునాటి పెరువగాన। లావుచాలదు జరాక్రాన్తుకైబ్యంబు కతమున బొడవెక్కనవుడు నుడిగనివుడు। నభ్రంకషములైన యాశిరశ్శృంగ శృంగాటకంబుల నిట్లు చిఱుతపఱిచి। యనఘ నే గ్రమ్మఱంగ వచ్చునత దాఁక। నుండవలయు ధరిత్రిలో నొదిగి నీవు। చేయు నా యాజ్ఞ లెస్సగాఁ జేయకున్న। నెఱిగెదవు గాక యజ్ఞాడ నేల యిపుడు॥ వ॥ అనిన వింధ్యంబు మహాత్మా చరాచరంబైన జగంబునందు నీయాజ్ఞఁ జేయని వారునుం గలరె నీవు మరలి విచ్చేయునంతి దాఁక ననునిట్లయుండెద ననినఁ గుంభవుండ తనిదీవించి నిజపాదాంభోరుహవిన్యాసంబుల విశ్వంభరాభాగంబు భాగ్యవంతంబుగావించుచు దక్షిణ దిశాభిముఖుండై చనియెనని చెప్పిన నైమిశారణ్యవాసులటమీఁది వృత్తాంతం బెయ్యది యనుటయు॥ ఉ॥ బలవద్వారహదొంతిమన్నె ధరణీపాలావరోధాంగనా। విలసన్మంగళసూత్రరక్షణకళావిఖ్యాతకారుణ్యయు। త్కళకర్ణాటతురుష్కరాట్పురమమిత్రాకుండలిస్వామికుం। డలపూజాపరతంత్రధీవిభవపంటత్క్ష్మారచూడామణీ॥ క॥ భూపాలమథనజంబూ। ద్వీపేశ్వరవిమతరాయవేశ్యావిటథా। టీపటహాధ్వాన్నినాదా। టోపప్రక్షుభితదిక్కుడుంగక్రోడా॥ ఉత్సాహ॥ బంధులోకపారిజాతఘంటవంశపావనా। సంధివిగ్రహప్రధానషడ్గుణావిశారదా। గంధనాహాభుక్కలాపకంఠకోణనాభిని। గంధనక్రియామహాప్రగల్భకీర్తినైభవా॥

గద్య ॥ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్యపుత్ర సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయప్రణీతంబైన కాశీఖండంబను మహాప్రబంధంబునందు॥

ద్వితీయాశ్వాసము-సంపూర్ణము.

కాశీఖండము - తృతీయాశ్వాసము.

శ్రీమద్దేసటివంశగ్రామణిమూర్ధాభిషిక్తకంఠీరవసు। త్రామనిభవైభవోన్నత। భామాపాంచాలవీరభద్రనృపాలా॥ వ॥ అక్కథకుండు శౌనకాదిమహామునులకిట్లనియె॥ ఉ॥ ఆపృథివీధరంబు హృదయంబున సంతసమందె నెంతయు। న్గోపనుఁడెల్లకాలమునుఁ గుంభభవుండతఁడిప్పుడు గ్రుచ్చైర। శాపవిషప్రయోగ

మునఁ జంపఁ ద్దలంచిన నడ్డ మెవ్వర। ష్టాపద శైలమిప్పటికి శంక వహింపక యుండుఁ
గాపుర్తన॥ వ॥ అనికుంభసంభవుని ప్రత్యాగమనంబు గోరుచు వింధ్యాచలంబ
వంధ్యోదయంబై వసుంధరాగర్భంబున నడంగియుండె॥ గీ॥ ముని జటాధారి శి
వభక్తుఁడనఘమూర్తి। యెవ్వఁడేతెంచునప్పుడత్తిరి చూచుఁ। గుంభసంభవుఁ
డను కోర్కి కొనలుసాగ। వసుమతీధరమతఁడేల వచ్చు మరలి॥ గీ॥ మొదలి పెక్కు వ
యసుబోయి మునిఁ గెనద్రి। కలశజుని నేత్రమునఁ గెంపు గాననైన। నొరుని యైశ్వ
ర్యమీక్షించి యుపతపించు। నట్టి ఖలునకు నదిపెద్దయానెదలఁప॥ క॥ సిద్ధింపవీప్సి
తంబులు। సిద్ధించిన వేనిపిదప జెడు నన్యునిసం। వృద్ధియు గనఁగొని యెంతయు। బు
ద్ధిననూయాగ్రహంబు బొందు నతనికిన్॥ గీ॥ అప్రయోజనమభివృద్ధి నతిశయిల్లు।
నప్రయోజనమడఁగు గాలాంతరమున। నకటయీర్ష్యాగ్రహాగ్రస్తుఁడైనయట్టి।
ఖలునిసంపదవిధవ చన్నులును బోలె॥ వ॥ ఆసమయంబున నంబాకశాసన పావకప
రేతరాజ పలలాశి పవనపాల స్త్యపశుపతులు పరమహర్షోత్కర్షంబున నగస్త్యమ
హర్షిం బ్రస్తుతించిరి పతంగుండును బసిండి కొండ నెత్తంబు చక్కటి వియత్తలం
బున నడవం దొడంగె॥ సీ॥ స్ఫటికభూముల యందు బ్రతిబింబములు చూచి యితర
రాశ్వబుద్ధి హేషిత మొనర్చు। బద్మరాగోపల ప్రస్థభాగము లందు జరమసంధ్యా
శంకజాడ్యమందు। మరకతమణిశిలా మధ్యంబునందు దృశ్యాదృశ్యమూర్తులై
యలచుసూతు। వైడూర్యమణిమయ వప్రాంతరములందు సలిలాభిలాష నాద
లలు వాంచుఁ। గిన్నరస్త్రీలఁ జూచి లంఘింపబోవు। గావరంబెత్తి యుద్దామకా
మవికృతి। వాయుజవములరవి తేరివారువములు। వేల్పుగుబ్బలి ప్రస్థానవీథియం
దు॥ సీ॥ తమతనుచ్ఛాయ మేఘములపచ్చని వన్నెనుభయపక్షములు నైయూఁగి
యాడ। గల్యాలదెగిన సృక్వముల గ్రొన్నెత్తురుబ్బానసంబులకుఁ గెంపావహింప।
నుడుపథంబున యందునుండిన గతిదారగమన వేగంబున గానబడగ। శుకముఖ
ద్విజకోటిసులభ కౌతూహలవ్యతిషంగమున జేరియనుచరింప జిలుకలును బోలె
హేమాద్రిశిఖరశృంగ। కల్పవృక్షాటవీ వాటిక ంజరించె। మహీధరము సేయునం
కిలిసూనుటయును। వనజజనబాంధవుని తేరివారువములు॥ సీ॥ ఆకాశవాహినీ సై
కతంబుల ఖురాంచలటంకములు గుప్పింగ జటులపడిన। శాతకుంభాచలస్థపుటస్థ
లంబున వజ్రాభిహతి వడి వాలకున్న। బహులదూర్వాశంక బ్రణతదేవకిరీటమక
రతద్యుతులకై మరులుకొన్న। నిందుబింబము జూచి చెందుప్వగలుసావియబు
లెత్తి నాకంగనాసపడిన। బసిడిగిలుకల చేర్పోలబరిఢవించి। కఠినహుంకార మొ
నరించికనకరథము। వారువంబులబఱపెదుర్వారలీల। బిరుసుతహతహావినువీ
థిబిచ్చుకుంటు॥ వ॥ ఇవ్విధంబున న్భువనోపద్రవంబు ప్రశాంతిం బొందించి దక్షిణ
కాశీసందర్శనంబునం గాని కాశీవియోగవేదనాభారంబు డిందుపడదని డెందం

బున నిశ్చయించి మందమంద ప్రయాణంబుల గెండలిదాకు బోడింగపు గండకుం
డము దండపిఱుందనడపించుచు నెడనెడ బుణ్యవాహినీతీర్థంబుల గ్రుంకులు వెట్టి
యష్టమూర్తిన భ్యర్చించుచుం గొన్ని వాసరంబులకు గుంభసంభవుండు గో
దావరి నోరసికొనుచు నాంధ్రదేశంబున నరుగునప్పుడు॥ మ॥ అహారారంభములం
దుబ్రస్రవణాశైలాధిత్యకాకందరా। కుహరక్రోడకటాహగద్గద నటద్గోదావరీ
సింధువార్గ్లహరీశీకరపాలి కాశిశిరముల్ పంపాసఖుద్గండకా। గహనగ్రాహు
లు వాయువుల్ దపసికిం గల్పించె నాహ్లాదముల్॥ గీ॥ ఋషికిఁ బంపాసరోవీచిపృష
తశిశిర। గంధవాహప్రవాహసంబంధములును। గౌశికాక్షేత్రవిప్రయోగప్ర
భూత। తాపశాంతి యొనర్పంగనోపవయ్యె॥ సీ॥ పట్టసశ్రీపీఠభద్రేశు సేవించి తిల
సోమనాథునం ఘ్రులకు నెరిగి। పురశాసను సంతభోగేశ్వరస్వామి హిమశైలక
న్యకాధీశుగొల్చి। పద్మాద్రిపై రుద్రపాదంబు లర్చించి చేరిమార్కండేయశివు భ
జించి। కోటిపల్లీతీర్థకుండలాముఖముల గ్ధందుధరు విరూపాక్షుదలచి। పల్వాల
స్థానమున భూభర్తనిలిపి। కొంతమున వృద్ధగంగను గ్రుంకు వెట్టి। దక్షవాటిక సప్త
గోదావరమున। మునిగిభీమేశ్వరుని గాంచె మునివరుండు॥ శా॥ ప్రాతఃకాలము
తీవ్రభానుడుదయింపన్ సప్తగోదావర। స్రోతఃపూరమునన్ మునింగి యభవున్
సోమార్ధచూడామణిన్। జ్యోతిర్లింగమయస్వరూపు గొలిచెన్ శుద్ధాంతరం
గంబునం। బాతివ్రత్యమహాప్రభావనిధి లోపాముద్ర భీమేశ్వరున్॥ మ॥ మునిచూ
డామణియెల్లసత్కళలకున్ మూర్ధాభిషిక్తుండగా। వునభూరికరణాంగహారము
లు తావుల్మెచ్చి కీర్తించుచున్। శనివారోత్సవవేళ గన్గొనియె నాస్థానంబునన్ రా
జనం। దనయుండానును దేశిమార్గమున గంధర్వాప్సరోనృత్తముల్।అంత॥ గీ॥
కుంభజుడు దక్షిణాభిముఖుండగుటయు। నదనువీక్షించి వచ్చెనో యనగవచ్చె।
శంబరారి ప్రతాపాగ్ని స్వామి ధేని। నవశరద్వేళ శ్రీభీమనాథులు గొలువ॥ గీ॥ జిగురు
కొన్న రజఃసూర్తి జెఱగు మూసి। జలదకుంభోదకంబున జలకమాడి। మలయజా
చ్ఛపయోధరమందలీల। దిగ్వధువులంమశుచి బ్రవర్తించె నపుడు॥ సీ॥ అభినవా
న్నేషచిహ్నంబైన తొలిచూపు కౌస్తుభాలోక రేఖలకు నలగ। సాంగభంగంబై
నయావులింతకు వేల్పులంగుళిస్ఫోటంబులాచరింప। సౌఖశాయసికులై సంవ
ర్తభృగ్వాదిమునులు హస్తాంభోజముల మొగుడ్ప। ధృతచేతనంబులై దివ్యా
యుధంబులు జయజయధ్వనులతో సంస్తుతింప। నలరు జేకులువోని పెంజిలువ
జెన్ని యరటికుబునంబు పొరలు మైనంటియుండ। నిదుర మేల్కాంచి కూర్చుం
డెనుదధినడుమ। విష్ణుడఖిలేశ్వరుడు శరద్వేళయందు॥ వ॥ వెండియుం బాకవశవిశీ
ర్ణదిశాశల్మలీగుల్మతూలారాశి దేశీయంబులు వియదురగ నిర్మోకశకలవిభ్ర
మంబులు నభ్రముపతిశరీరశుభ్రంబులునగు సితాభ్రంబుల భ్రంబునంబరిభ్ర

మించిఖండఖండంబులై యాఖండల కోదండదండంబులగగన మండలంబున
లంకరించెగోదమమొగుల్లుదెరలునుదడంజడువలుదవడగండు పుష్పాంజలు
లునుఱుము చప్పుళ్లుమద్దళధ్వనులుగాగగనరంగస్థలంబునం గ్రొమ్మెఱుంగు
గొండ్లిపరిఢవించెమత్తవనమయూరమత్తకాశిని సకలమధురకంఠకేకాగీతి
కావసానంబునంగళాపించెగుంభద్రోణంబులంభోధరంబులుగురిసివెలిచి న
యనంతరం బయంతంతనుట్టిపడునట్టిసలిలబిందువులునుంబోలె రజనీశుక్తి
ముక్తాఫలంబునక్షత్రంబులంతరిక్షంబునసంప్రేక్షణీయంబులయ్యెదాక్షారా
మకటకాప్సరసాటంకినీవదనారవిందలావణ్యబిందునిష్యందంబుచందురుండు
కందర్పదిగ్విజయ కీర్తిస్ఫూర్తియుంబోనియచ్చవెన్నెల విచ్చలవిడింగాయం
దొడంగెగుముదంబులు ముదంబందెలాంగలి చెంగలించెజెల్లుల్లసిల్లెగాసఁ
గాచెదోసపోరగిలం బారెబయ్యెరవిసరెవారివండఁజిమెగరిమదంబు గురిఁ
నందిసోతుపోతరించిఖణిల్లునఱంకెవైచెనసలడుగుపడియెనెటినిసుకదిబ్బచూ
పెనిద్రచవియయ్యెడేడాకులపొన్నకొన్నన బెరిగెవరిగవెరిగెగసగసమొసక
మొసగబెసరునురుకొనియెదవనికపొదలెతెక్కెప్రాసంగు నొండముక్కెపడి
యెమదకెల కలహంససారసకలాలాపకోలాహలవ్యాజృంభితక కుభంబులై
విహారవేళంతంబులంగాంతాకుచద్వయద్వ యసవారిపూరవంతంబులయ్యె
నయ్యవసరంబున ॥ గీ ॥ కార్తికిక వేళభీమశంకరునినగర । వింధ్యసంస్తం
భయితదూతెవిమలబుద్ధి। దొయ్యలియుదానుజిచ్చులతోరణంబు । కలుష
సంహతిసంహారకారణంబు ॥ క ॥ దక్షిణవారాణశియగు। దాక్షారామంబు
సాచ్చితరుణేందుధరుఁ । వీక్షించినగోలెనఁగా । శిక్షేత్రాలోకసుఖముచే
కురుబుషికిఁ ॥ క ॥ క్లేశంబునుసౌఖ్యంబును। నాశువెననఁగుంభజన్ముడభిమ
ర్శించెం।గాశీవిరహముదక్షిణ। కాశీసంగమమువరుసగలిగినకతనఁ॥వ॥పరో
పకారపరుండయిననానికి బుంఖానుపుంఖంబుసంపదలు సంభవించుదీర్ఘస్నా
నదానజపహోమదేవతార్చనాదులు పరోపకారంబునంబోలనేరవు పరోప
కారంబుకంటెధర్మంబులేదు లోకోపకారపరాయణుండైన వాతాపితా
పనునకింతలేసిప్రయోజనంబులుసమకూఱకుండు నెయివ్విధంబునభోగమో
క్షనివాసంబయిన దాక్షారామంబునం గొన్నిదినంబులుండి కొల్లాపురం
బునకు శ్రీమహాలక్ష్మిదర్శింపంబోదలంచియంమైత్రావణి ॥సీ॥ అంతఃప్రవా
హియైయావిర్భవించెసే ధరణీధరముపొంతతల్లిబాసి । పారెనేశైలంబు
పాదమూలంబున గల్లేటితోవృద్ధగంగవాసి । యుదయించెనేకొండయుత్త
రా శారసాతలకుక్షి సప్తగోదావరంబు । జనియించెనేశిలోచ్చయము
దక్షిణమున గణ్వవాహినియుప్పుగడలికొమ్మ । పద్మగిరితోడబుట్టువేపర్వ

తంబు।బలిసియుండునేయద్రికింబంటలింగి। యట్టివీరభద్రాఖ్యమహాచలమున।
కరుగుదెంచెనువింధ్యమదాపహారి॥వ॥ ఇటరుగుదెంచిలోపాముద్రకిట్లనియె॥
గీ॥దక్షిణానందవిపినమధ్యంబునందు।క్రతువిధ్వంసవేళదేవతలనడిచె। వీరభ
ద్రేశుఁడీభద్రివెన్నుఁదన్ని।గౌతమీవారిఁదరవాఁగడిగినాఁడు॥గీ॥ పంకజాక్షి
ధరమువీరభద్రగిరియు।నంధ్రభూమికివజ్రోరుహద్వయంబు।భువనచక్షుఃకరం
బమంభోరుహాక్షి।గౌతమిగంగముత్యాలకంఠమాల। సీ॥ ఎవ్వాఁడుదాచెఁత్రికో
ట్యాఁడీవనఖమునఁజిదిమెభాషాదేవిచిగురుముక్కు।గనకమేఖలగ్రుచ్చికట్టె నెవ్వ
డులీలఁజెఱఁగు మేఁబూమోరుక్కు మెఱుఁగుపండ్లు। కోరికెవ్వఁడుపదాంగుష్ఠభా
గంబునను రాజుపొట్టగుజ్జులుకనూఁకెఁ। దఱిగెనెవ్వఁడుఖడ్గధారాంచలంబు
ననగ్నినాలుకలేడునంటఁబట్టి। మోదనెవ్వాఁడుముష్టిదిమాడుకోళ్లు। వేలు
పులఁబారబారవెన్వెంటఁదగిలి।యట్టిశ్రీవీరభద్రుఁడీయద్రిమీఁద భద్రకాళియు
దానుండుఁపద్మనయన॥గీ॥బ్రహ్మాసంవేద్యమాదిగాఁబట్టిసాంత॥మతివగోదావ
రీనదీహారమునకు । నడుమనాయకరత్నమైయలువుమిగులఁబుచరింగాద్రయము
వీరభద్రశిఖరి॥వ॥అనిచెప్పియచ్చోటుగదలిప్రతిదినప్రయాణంబు॥క॥ క్షీరారా
మంబునఁద్రాక్షారామంబుననునాదిమారామమునం। దారాధిపచూడామ
ణి।నారాధించెనుమునీంద్రుఁడతివయుఁదానుఁ॥వ॥ అనంతరంబయ్యమునిసిం
హుండు సహ్యగిరికన్యకాప్రవాహంబునఁగృతావగాహనుండయికదలిపశ్చి
మాంభోధితీరంబు సౌరాష్ట్రసోమనాథేశ్వరశింశ్చచంద్రచంద్రికాధౌతకలధౌ
తసౌధవీధికామసముల్లిఖితగగనమండలంబయిపదునెనిమిదియోగపీఠంబులందు
నుప్రసిద్ధంబయినకొల్లాపురంబునకుంజనియెందు॥ఉ॥ శ్వేతవరాహకల్పము
నవెన్నుఁడుసూకరవేషధారియై।యాతతదంష్ట్రికాంకురమునందుధరిత్రివహిం
చియుండఁగా।నాతనినీఁదలేతపొలయల్కవహించితొలంగివచ్చెనో। యీతర
లాక్షియంద్రుబుధులెవ్వలెనాజగదేకమాతృకఁ॥గీ॥ భద్రకాళికమైఖండపర
శుధారఁ।గోలదైత్యునిఁబొరిగొన్నఘోరమూర్తి। శౌరివక్షస్థలీనభశ్చంద్రరే
ఖ।వీమహాలక్ష్మిభక్తివీక్షించెదపసి॥క॥ కొల్లాపురిలక్ష్మికిఁబ్రణ । మిల్లిరిపుల
కాంకురములుమేనలంబొడమఁ।హృల్లేఖామంత్రోపని। షల్లతికాకుసుమమున
కుసతియుంబతియుఁ॥వ॥అనంతరంబకుంభసంభవుండాత్మగతంబున॥ సీ॥క్షీరో
దకన్యకుశ్రీమహాలక్ష్మికిఁగమలాయతాక్షికిఁగంబుకంఠి।కఖిలలోకేశ్వరికావర్త్మ
నాభికినుతకుఁగనకకేతకిదృప్ప గర్భగౌరి।కరుణాధరోష్ఠికినమరకోటికిరీటకోటివి
టంకసంఘటితఘటిత।రాత్నాంకురప్రభారాజనీరాజితశ్రీపాదపద్మపీఠోపకంఠ
కంబురుహనాభుదేవికిఁగాదిశక్తి।కిందిరకులోకమాతకునిగురుహోడి। కలరువిలు

కాశిశల్లికిఁ బ్రౌఢిదాత్రి కల్పవల్లికి మ్రొక్కెదం గంగమంటి ॥ అనియనంతరంబ
గ॥ చందురునియందు జ్యోత్స్న వైపు చంద్రవదన ॥ ప్రభ ప్రభాకరకునందు బద్మన
యన! దాహశక్తి విభావసునందు। మ్రొక్కెదను నీకు కల్యాణమూర్తి ల
క్ష్మీ॥ గీ॥ బ్రహ్మపుట్టించు మనుచు నారాయణుండు। హరుడు హరియించు భువ
నంబుల నవసరమున। నెట్టు పనికూలు వీరికీ నీ ప్రభావ। మవ్వ కలుగంగఁ బట్టి కాకిందువ
దన॥ ఉ॥ పండితుడాతఁడాతఁడు ప్రభావసమగ్రుకతం డతండు శూరుడా। తండువివేకి
యాతడు వదాన్యుడతండు మహాకులీనుడా। తండు కళావదుండతడు ధన్యుడతం డు
మనోజ్ఞమూర్తియౌ। వ్వండు భవత్కృపాకలన వైభవలక్ష్మికి బాత్రమిందిరా॥ చ॥
పురుషుని బాగయ్యంద్యవిలాసము నుబొల్తుకయందు విలాసరేఖయుం గరిమ యలంద బ
క్షిభుజగంబులయందు మహీమహావళీ। హరితతృణాదులందు బనులందు సుబెయ్య
లయందు గుకలంబు। దమదుగ బెంప నోపు భవదంశవిశేషము సూరయిందిరా॥
గీ॥ కమలనయన నీవు గలచోటు సరసంబు। నీవు లేనిచోటు నీరసంబు। కంబుకంఠి నీ
వుగలవాడు కలవాడు। లేనివాడు నీవు లేనివాడు॥ సీ॥ పరిపూర్ణ హేమకుంభములు
హస్తంబుల ధరియించి యిరువంక నరులు గొలువ। బగళమై వరశంఖపద్మ మహాప
ద్మమకరాది నిధులు నేమమున గొలువ। వింజామరలు దాల్చి వెనుకదిక్కున దేవగం
ధర్వగుహ్యకాంగనలు గొలువ। నెలవంకబలువంక నింద్రాది దివిజులు సేవాంజలు
లు మౌళిఁ జేర్చి కొలువ। ధర్మపంకజకర్ణికా భద్రపీఠికాగ్రమున నిండు కొలువుండి
యఖిలలోకరక్షణము సేయునిన్నెన బ్రస్తుతింతు నసమ సౌభాగ్యగుణాఢ్య యసు
ధిక్ష్య॥ వ॥ పరమార్థవస్తువిచారము సేయు వచ్చిన శక్తిమంతుండయిన యీశ్వ
రునకు శక్తియగు నీకు భేదంబు లేదుగావున శక్తియుక్తుండయిన యీశ్వరునకుం గల
సృష్టిస్థితిసంహృతి తిరోభావానుగ్రహరూపంబు లయిన కృత్యంబు లయిదునుని
య్యవిదహనునకు దాహశక్తియును ష్ణాంశునకు దీధితియు జంద్రునకు జంద్రికయు
నుంబోలె నీశ్వరునకు నీవు సహజవృత్తివై యుండుదిహ జన్మజన్మాంతరంబు
ల విహితంబులయిన వ్రత దానాదుల చేత సంచితంబులయిన దురితంబులు నిరసిం
పంబడుటం జేసి సత్త్వరజస్తమస్త్వంబులయిన యుత్తమములు విశుద్ధసత్త్వులై సితత్వంబు
చింతింతురు భోగాపవర్గలక్షణంబైన ఫలంబు పరమేశ్వరుండు పశుగణంబునకిచ్చు
నవుడు నిన్ను మున్నిడికొని యీజాలం డుశబ్దబ్రహ్మంబు కారణంబు బిందాత్మకం
బై నిష్పందత్వంబున నుంబుసమీచ్ఛాప్రయత్నంబున మూలాధారావస్థిత పవనసం
ఘుక్షణంబునం జేసి యభివ్యక్తుండై పరావాక్కనంబడు నా బ్రహ్మంబీ నాభిపర్యం
తంబా వాయువు చేత నభివ్యజ్యమానంబైన మనంబుతోడఁ గూడి సామాన్యస్పంద
ప్రకాశరూపిణియగు పశ్యంతియగు బిందుతత్త్వాత్మికయు నీశ్వరాధిదేవతయు నగుచుండ

వాక్కనంబడు నా బ్రహ్మంబా వాయువు చేత హృదయపర్యంతం బభివ్యజ్యమా
నంబై నిశ్చయాత్మకబుద్ధియుక్తంబై విశేషస్పందరూపయు నాదబిందుమయియు
హిరణ్యగర్భాదిదేవతయునై మధ్యమవాక్కనంబడు నా బ్రహ్మంబాస్యపర్యం
తంబా వాయువు చేత సకంఠాదిస్థానంబులయం దభివ్యజ్యమానంబై యకారాదిక్ష
కారాంతవర్ణమాలారూపంబై నిశ్చయాత్మయై శ్రోత్రగ్రహణయోగ్యంబైన వై
ఖరీవాక్కనంబడు నీ చతుర్విధ సూక్ష్మస్థూలవాక్స్వరూపంబు పుట్టించువి నీకు నమ
స్కారంబు॥ గీ॥ అనినుతించి ప్రియమందియాగ్నికన్య। కలశజుం జూచి యిట్లను గార
వమున। ననఘ! స్తోత్రము చేసి నీయాత్మ మెచ్చె। నీవు గోరిన వరమిత్తు నెమ్మి విను
ము॥ వ॥ ఇంతకుంగలయిరువయితొమ్మిదవ ద్వాపరంబున నీవు వ్యాసుండవై వార
ణాశిపురంబున వేదపురాణసంహితా ధర్మశాస్త్రంబు లావర్తింపంగలవాఁడ
వు ఇప్పుడు లోకహితంబు సెప్పెదత్తు గభ దాక్షారంబున గిష్కింధాచలోపాం
తంబున స్వామిమలయను కాననంబున గువమారస్వామి వసించియున్నవాఁడు నీవ
చటికిం జని యతనివలన వారణాశీస్థానమాహాత్మ్యంబు వినుమని పలికి లోపాము
ద్రం గనుంగొని యక్కాంతకు ముద్రికా కటక హార కేయూరాదులగు దివ్యాభర
ణంబులు ప్రసాదించె నివ్విధంబున గొల్లాపురలక్ష్మి చేత బ్రసాదంబు వడసి దంప
తులు చరితార్థులై సముచితప్రకారంబున నమ్మహాదేవి వీడ్కొని స్వామిమలకుం జ
నువారై కొన్ని పయనంబులరిగి ముందఱ గతోపమద పరిణాత శావష్టంభంబై సం
రంభసముజ్జృంభమాణ హేరంబదశన కులిశకోటిభిద్యమాన హాటకకటకశాం
కారఘట్టిత తారాంగణంబై చతుర్ద్వారంబులను జతురంతర చతుష్పథ ద్వారంబు
ల షోడశగవాక్షంబుల ద్వాత్రింశన్మకరతోరణంబుల జతుష్షష్టి నాట్యకూటంబుల
బంచాశదుత్తరసహస్ర దీర్ఘికలను శతసహస్ర కోటిలింగంబులను దశసహస్ర
కోటి శక్తులను గోటి దీర్ఘంబులనుం గలిగిన రౌహకుండ మల్లికారకుండ క్షీరకుండా
దికుండంబుల చేతను గదళీవన బదరీవన గౌరీవన బిల్వవనావదిరవనంబుల చేతను హా
టకేశ్వర గుప్తమహేశ్వర సందిముండల నివృద్యాదులైన దివ్యస్థానంబుల చేతను
వనసిద్ధి రసాయనసిద్ధి గుళికాసిద్ధి పాదుకాసిద్ధ్యాదులగు సిద్ధక్షేత్రంబుల చేత
సుశోభితంబై దివ్యామృత నిర్మల శ్రీస్వయంభూజ్యోతిర్లింగమూర్తియగు మల్లికా
ర్జున మహాదేవునకు నివాసంబై యభిరామంబగు శ్రీశైలంబు చేరవచ్చె॥ నయ్యవ
సరంబున॥ మ॥ పరిరంభంబొనరించు గుంభభవుని బాతాళగంగాంబునిర్ఝరకల్లో
లఘటాదృష ద్వ్యతికర ప్రాలేయముల్ హాటకే। శ్వరజూటీకృత వాలకేసరరజ
స్సౌరభసంపన్నముల్। గరివక్త్రాభరణాహిపీత పరిముక్తంబుల్వ నీవాయు
వుల్॥ శా॥ ఆమిత్రావరుణాంశసంభవుని వింధ్యాటోపవిధ్వంసిలో। పాముద్రా

సహితుం గనుంగొని యయ్యెప్పు ప్రమోదంబునక | వ్యాఘ్రగ్రాహ్యపయోధరల్
కుటిలనీలాగ్రాలక లక్ష్యసుధ్యామధ్యస్థిత నిర్యలాటవిక సేనాధీశసీమంతినుల్ సీ
వాతాష్టదమనుం తునాతాళగంగయందఘువర్షణి సామ్య సూచ నద్రా | హాటకేశ్వ
రదేవునారగ్వధంబుల వర్చించె వింధ్యదర్పాపహారి | గగన గంగ వృషభ ముక్కుశీరవా
హిని వైనతటిలను ధ్యానసుగాలి చేసే కాంత గాడ్పుల డుసేఖరుని దర్శించె నీవా
రము ప్రింపచుండు | గూర్మి రంభోరువను దానా గుంభభవుడు | ఉభిసీధరవ హాత్య
వటజకాళి | కుంభసంభవ దర్పంబూ పరిరంభణార్తు శంభుశ్రీమల్లికార్జునిసంభజిం
చె || మహాస్రగ్ధర || యమిహృల్లేఖాదిమంత్రాభ్యాసన రతుడై యాగమోక్తప్రకా
రక్రమయుక్తి గంధపుష్పాక్షతదళముల శ్రీకంఠునర్ధాంగలక్ష్మిన్ || భ్రమరాం
బాదేవినంతర్భ్రమరి ఫలభరప్రహ్వచూతద్రుమశ్యామ శ్రమవాటీ హేమసింహాస
నవిలసనధిష్ఠానన్ర్చించె నిష్ఠన్ || గీ|| చెలువమయినుదానునా రీతిబిలసమాసన్ది మూ
ర్గశాఖోపశాఖర మానివరుడు | విధుకిరీటుల బూజించె వెదకి వెదకి యమృతమయ
లింగమూర్తులనధికభక్తి || వ|| వెండియునయ్యిల్వలమథనుండు యథావిధిమద్యా
కకుండంబున రుంకి పంచాక్షరీమంత్రసిద్ధుండు పంచధారాపల్లధారలనుక్ష్ఝ
రప్రవాహంబుల గృతాశగాహనం కయ్యెబాటల జటాకిరీటుండు హాటకకూట
శిఖరశృంగశృంగాటకాఖేటంబుల గోటి లింగంబులం భజించె లోపాముద్రాధిప
తియద్రికటకభద్రాసనంబున సముస్నింద్రప్రతాసముద్రావిధృతాత్ముద్రోపద్ర
వుండగును యీ వీరభద్రు శ్రీద్రవహారిద్రాక్షతంబుల భద్రిజారుద్రిపారిభద్రి
దుద్రిమత్సారకంబుల నారాధించె బ్రహ్మర్షిబ్రహ్మపాదారవిందద్వంద్వంబు హరి
చందనచర్చమచర్చికల ర్చించె సిద్ధతాపసమూర్ధాషిక్తుం ఘంటాసిద్ధేశ్వరు
నివలనమంత్రిసిద్ధివడసె మహాభాగుండు భోగవతీతీరంబున భోగేశ్వరు భోగాప
వర్గప్రదభుజంగభూషణు భజించె నివారము ష్టింపచుండిష్టకామేశ్వరుసకుంబ
టిష్ఠ మ్థసశేషంబుల దృష్టిగావించి భుజనగప్తమాతృకలదలంచె నహుషమూర్ధ
న్యుండు పుంషితసకలకలుషంబులకదళీన విషయభువని గమాభపక పరిషదనుగత
వృపభగమ యంగపటుశరపటుశ చలడుహిత్య సువ్యధునశ్రమతింగొలిచెననం
తరంబయొక్క ఏకాకృపద్దేశంబున సుఖాసీనుండై || గీ|| అర్థిగుంభోద్భవుండిట్టులనియె
సతికి బద్మలోచన చూడు శ్రీపర్వతమిది | పాయకెందుండు పార్వతీ ప్రాణవిభుడు
మల్లికార్జునదేవుండు మదనవైరి || గీ|| ధవళలోచన శ్రీపర్వతంబు హిమ ప్రస్తుతిం
పంగశక్యమే బ్రహ్మకైన | గండశిలలెల్ల శంభులింగంబులిందు సిద్ధమునులిందు జరియిం
చుచుందురెల్ల || క|| చాకున్న నీదు ముక్తుల | శ్రీకాశీక్షేత్రమెవ్వరికి నేనిక్ష్మాభృద్ధరమి
చ్చు శిఖరాలోకనమాత్రమున ముక్తుల్లసిలంగాన్ || వ|| అని యనప్పుడు లోపాము

ద్రముద్రికామణిమయూఖరేఖలు నఖశిఖరంబులం జిగురొత్త విద్రుమప్రవాళంబుల
యుల్లాసంబునుల్లసంబాడు పాణిపల్లవంబుల మోడ్చి ఫాలభాగంబున గీలించి వి
నయవినమితోత్తమాంగయై యున్న గనుంగొని సస్నేహంబును సబహుమానం
బును సానురాగంబును సాభిప్రాయంబును సవిభ్రమంబును సోపాలంభంబును రిగా
గుంభభవుండు మహాదేవికిట్లనియె || సీ|| హృదయంబులో సంశయించితిని గూఢార్థ
మిదమిద్ధము నిశ్చయింపలేక | యివి యేటి తెల్లంగా నడుగంగ దలంచి లజ్జాసాధ్వ
సంబులు సంపడింపవపనస్రముఖపద్మవయ్యెడ దానపుప్రాగల్భ్యసరణి యేర్ప
డునో యంచు | మాటాడ నేరని మాడ్కి నంగవునీవు సకలకాలంబు నోసరవిజాక్షి
కాంతయే కాంత వేళలు గాంతునెదుర | నగుచు దగడుచునుండుట తగవు సూవె
వలసి సిగ్గున నెఱుగ కలసి పెనసి | యుండకుంటకు మాబోటులోర్వగలరె || వ|| అని
నవినిలోపాముద్ర మహాసముద్రదిగ నాఢీమునీంద్రునకిట్లనియె || సీ|| చతురశీతా
యామసంపన్నమై యోజనాచ్ఛ్వవవైభవాభ్యుదయమయ్యు | మూప్పదియోజనం
బుల వెడల్పును గల్గి సార్థత్రికోటితీర్థాన్వితమయి | సమధికాష్టాశీతిసాహ
స్రసంయమిజవసమాజములమయ్యు సప్తకోటిమంత్రాశ్రయంబయ్యు మహాసీయ
మహిమమై తనరారు సీపర్వతంబునందు | శిఖరమీక్షించు నంతన చేరునట్టి ముక్తి
జనులకు జీవనము దొలంగ | జచ్చినప్పుడుగాని మోక్షంబులేని | కాశికరుగంగనే
టికి గాళ్ళజాలి || వ|| మఱికొందఱు కేవలజ్ఞానంబు ప్రశంసింతురు కొందఱు విజ్ఞా
నసముచితంబైన కర్మంబు సేవింతురు కొందఱు దానంబులు గొనియాడుదురు
కొందఱు వ్రతంబులు సెప్పుదురు కొందఱు యజ్ఞంబులు మెత్తురు కొందఱు తపంబు
లు గోరుదురు కొందఱు బ్రహ్మచర్యంబభివందింతురు కొందఱు గార్హస్థ్యంబు
బ్రస్తుతింతురు కొందఱు వానప్రస్థాశ్రమంబు మన్నింతురు కొందఱు సన్యాసంబు
ప్రసంగింతురు కొందఱు తీర్థసేవయావిష్కరింతురు కొందఱు స్వాధ్యాయంబు
నధికరింతురు కొందఱు కాశీ శ్రీపర్వతాదిశివస్థానంబులభ్యర్థింతురేని యుముక్తి
సాధనంబులయందులోన సులభంబగు ముక్తిసాధనం బెయ్యది వినవలతు నానతి
మ్మా సంశయబీజభూతంబులయిన యావి ప్రతిపత్తివచనసహస్రంబులు విన. గ
నాడెందంబుతో లాందోళనంబొందుచుండు || క|| అలయడిగిన గలశీసుతు | డను
మోదరసార్ద్రహృదయుడై దేవికిట్లను నడుగవలయునర్థము | వనజాననయ
డిగితి ముక్తివైభవములరన్ || శా|| శ్రీశైలాదులు ముక్తికారణములై చెప్పంబడుం దీ
ర్థముల్ ప్రాశస్త్యంబున నన్నితీర్థములకు త్యూహమై వర్ధిల్లుం | గాశీ
ప్రాప్తికరంబులైనకతసంగై వల్యలక్ష్మీగమముల్ | కాశీక్షేత్రము గైకొనుం దరుణి
నాతూన్యముక్తిహేతుత్వముల్ || వ|| ప్రయాగనైమిశంబు కురుక్షేత్రంబు గంగా

ద్వారంబవంతికయు యోధ్యయు మధుర ద్వారక సరస్వతీ సహ్యంబు గంగాసాగరసం
గమంబు కాంచి త్ర్యంబకంబు సప్తగోదావరంబు గాలాంజరంబు ప్రభాసంబు బద
రికాశ్రమంబు మహాలయ లబోంకారంబు పురుషోత్తమంబు గోకర్ణంబు భృ
గుతీర్థంబు భృగుతుంగంబు పుష్కరంబు శ్రీపర్వతంబు నాసి విమోక్షకారణం
బులైన మహాతీర్థంబులు॥ సీ॥ శంభుప్రసాదంబు మకుటముకుండిసీ తీర్థమాత్ర
కు సమ్మతింపదాత్మ। దీర్ఘంబులాడంగ దివ్యులేలేకు డిసప్రతిబంధ దురితంబు వాసి
పోదు। ప్రతిబంధమరికంబు వాసిపోకుండిన గాని కేగడు నట్టికడకలేదు। శ్రీకాశి
కాపుర క్షేత్రవాసము లేక విజ్ఞానవాసన విస్తరిలదు। జ్ఞానమున గాని మోక్షంబు
సంభవింప। దతవజ్ఞానంబవంగ వేదాంతవాక్య। స భవంబిదియ యజ్ఞాన
మందు। రితరమజ్ఞానమీస్వాత్మ మెఱిగికొనుము॥ క॥ ధారాతీర్థంబన గా। దా
రాధిపదపఖడ్గధారాంచలమ। ద్గారాంచలమున ద్రవ్విన। వీరాగ్రేసరుడు ము
క్తిభవము గాంచున్॥ గీ॥ తీర్థములు మానసములు ముక్తిప్రదములు। తరుణి
యాథ ములు బాహ్యతీర్థములకంటె। మానవుల దేహ ... మఱి మధురవాణి బాహ్య
తీర్థంబులాడ స్వప్నలము సూవె॥ సీ॥ తీర్థంబు సత్యమింద్రియనిగ్రహము తీర్థ
మనసూయ తీర్థకంబు వనరునార్తి త్యాగంబు దానంబు తీర్థంబు సంతోషమనుకంప
తీర్థంబు కనకగౌరి। బ్రహ్మచర్యంబు తీర్థంబు తీర్థము ధృతియను మము తీర్థము
విద్రుమాధరోష్ఠి సమత తీర్థంబు పుణ్యంబు తీర్థంబు పుణ్యంబు తీర్థంబు ప్రి
య్యబోడి। తీర్థములు మానసంబులు దేహశుద్ధి। యతిశయిల్లం నివియాడ కాడి
న్పు। పంచజనులకు గలహంసపత్త్రిగమన। బాహ్యతీర్థావళులు తీర్థ ఫలముని
వ్వు॥ చ॥ బిసరుహపత్త్రలోచన కృపీటములందు మునింగి యాడవే। మొసళులు మీ
ను కర్కటకముల్గు మఠంబులు వానికబ్బునే। యసదృశమైన తీర్థఫలమట్టి దంబు
సుమీ తలంపమా। తనమగు తీర్థమాడని జనంబులకు బహు బాహ్యతీర్థముల్।
గీ॥ సుదతి మేటికి నంతర్విశుద్ధి లేక। బాహ్యసంశుద్ధి బహు తీర్థ ... రిచయమున। వే
యు గడవలజనములవెంగడిగిన। గలుగు నే శుద్ధి వారుణీకలశమునకు॥ గీ॥ రాగదో
షములాపహరతు నంబు। మానసంబైన తీర్థంబు మందగమన। యవనిబకరగజో
ద్వ్యాపాయతమంబు। బాహ్యతీర్థంబు మేచకోత్పలపలాశాక్షి॥ సీ॥ దర్శించినప్పు
డుచిత్తంబు ... ధనందగు ప్రసాదగుణంబునందు నేని। గలుషంబుగాక దుర్గం
ధంబు బొరయని సలిలంబు నెరవుగా గలుగునేని। బావన క్షేత్ర పుణ్యావధరత
పోవనస్నానకర్మంబు దనరె నేని। సంశితవ్రతులైన సంయమి శ్రేష్ఠుల యధికపరి
గ్రహకబ్బునేని। దీర్ఘములదిదక్కు గలరు దివితీర్థము గునె। ధవళలోచన సలిలమా
త్రమున జేసి। ముదిత దేహమునందంగ మొలబోలె। తారతమ్యంబుగలదు తీర్థ

ములకవనీ॥ వ॥ సారంగనయన తీర్థాంగంబులు ప్రతిగ్రహంబున హాకారంబు
కోసనత్వంబు వాలస్యంబు సూస్పృతంబు సమాధానంబు శ్రద్ధధానత్వంబు హేతు
నిష్ఠ క్షేత్రోపవాసంబు పితృతర్పణంబు బ్రహ్మణభోజనంబు పితృశ్రాద్ధంబు పిం
డప్రదానంబు శిరోముండనంబు మొదలుగాగల యుపిసాంగోపాంగంబుల యుఫ
లంబులీజాలు మఱి తీర్థతారతమ్యంబు వివరించెద॥ సీ॥ చెలువ శ్రీగిరియందు మల్లి
కేశ్వరంబను శిఖరంబు జూచిన జెరుముక్తి। కాంత శ్రీశైలంబు కంటె వేగంబున గే
దారమిజాలు గేవలత్వ। మంతకంటెను వేగమరవిందలోచన యవ్వృతమీనోవ
ప్రయాగతీర్థ। మాఘ యాగముకంటె వతి వేగము న జేయు న పవర్గమింతి నుహా శ్మ
శాన। మతివయానంద కాననప్రాప్తికరము। అఖిలతీర్థంబులనుసంధియుం జే
దు। కాశికాతీర్థ మాడకకదియు రాదు। లక్షతీర్థంబులాడిన మోక్షలక్ష్మి॥ వ॥ ఈయ
ర్థంబు జెటపడనొకకథ యితిహాసంబు సెప్పెద వినుము ప్రతిష్ఠానపుర యను పట్టణంబున ని
వశర్మయనుని ప్రోత్తముండు గలండు తండు వేదంబులు సదివి తదర్థంబు తెలిసి ధ
ర్మశాస్త్రంబులు పఠించి పురాణంబు లధిగమించి యంగంబు లభ్యసించి తర్కం
బులాడించి మీమాంసాద్వయంబాలోకించి ధనుర్వేదంబవగాహించి యా
యుర్వేదంబు విచారించి నాట్యవేదంబు గ్రహించి యర్థశాస్త్రంబులు ప్రాపించి
మంత్రశాస్త్రంబులు దెలిసి భాషలు గఱచి నిపుణులు నేర్చి యర్థంబులు పార్జించి ధ
ర్మంబు చేపట్టి భాగ్యంబులనుభవించి పుత్రుల నుత్పాదించి వారికర్థంబు విభజిం
చి యిచ్చి యౌవనంబు పోకయు ముదిమి రాకయు శోకించి వ్యాకులుండయి నిజాంతర్గ
తంబున ॥శా॥ నానాశాస్త్రము లభ్యసింపను ననంతద్రవ్యమార్జింపసం। తాన
ంబు బడయంగ బుత్రులకు సద్ధనంబు విభాగించి యీ। పౌనఃపున్యమునన్ సుఖంబు
ననుభవింపం బోయె గాలంబు గౌ। రీనాథున్ భజియింపనైతసయితిన్ శ్రీకాశికావ
ల్లభున్॥ సీ॥ కొలువంగలేనైతి గోపాలకృష్ణుని నర్చింపలేనైతి హస్తివదను। మొ
క్కంగలేనైతి మునిజనశ్రేణికి సేవింపలేనైతి జిత్రభాను। యజియింపలేనైతి నమ
రసంఘాతంబు పూజింపలేనైతి భూదివిజుల। గట్టింపలేనైతి గమలకాసారంబు
లు వంగలేనైతి దులసివనము। పెరంటాంద్రనర్చింపగ నేరనైతి। సలిలసత్రంబు వాగిం
పజాలనైతి। నాజ్యతిలహోమవిధులు మంత్రాన్వితముగ। హూతవహు నియుంజు
జేయంగనోపనైతి॥ గీ॥ పురుషసూక్తము శ్రీసూక్తము నుజపింప। బాకమానిట
పింపదత్పరతమీఱ। నద్ధి శతరుద్రియంబు పంచాక్షరంబు। ప్రణవమంత్రంబు జపి
యింప బ్రతిదినంబు॥ క॥ ఈహా గ్మదులీ తురగము। లీ హేమములీ భుజిష్యలీ ధా
న్యములీ। దేహము నాతో వచ్చునె। యూహింపగ బుణ్యకర్మమొక్కటి దక్కన్॥
సీ॥ పొడిదగ్గు కంఠంబు పొరివుచ్చకయమున్న తల। ప్రకంపంబు బొందకయమున్న

బొమలు కన్నులమీఁద బొదివి వ్రాలకమున్న పొరనేత్రముల కడ్డుపోరకమున్న శ్రుతిపుటంబుల శక్తి సురిగిపోవకమున్న పళులు లోననె ముడుఁ బడక యనున్న హృదయంబులో జాగపద మదప్పకమున్న గాత్రంబు శిథిలంబు గాకయున్న పండ్లు వెళ్ళ్వాపి కదలు చూపకయున్న కాకికి డకంటి పైఁ జూపు రాకమున్న కాలు చెయ్యాడుతఱి యదకదంపవల యు దీర్ఘ సేకకు ప్రాణము స్థిరము గాఁగ॥ వ॥ అని తీర్థయాత్రాపరుండై యిల్లు వెడలి రెండు మూఁడు పయనంబుల గోలఁది తెరవున నొక్క వటవృక్షంబు క్రిందఁ బరిశ్రమాపనోదార్థంబు విశ్రమించి యంతరంగంబున నిట్లని వితర్కించె॥ మ॥ కరికర్ణాంతవిలోలమాయువు శరత్కాదంబినీచంచలా। శరళంబాత్మ పయస్తరంగచలముల్ తారుణ్యము ల్తీర్థముల్ పరిపాటిం జతురంత ధాత్రిఁ జరియింపన్ వచ్చునే యైననేఁ బురముల్ పాలుగ ముమ్మడు ముత్తెజపంబుల్ మున్ను వీక్షించెదన్॥ గీ॥ ఇజ్జ మునికాశిమాయయయోధ్య కాంచి। మధుర ద్వారక యునెడు సామములు గలిగి॥ పట్టణములు లేదు గీర్తిసంపదవహించు మహిత కైవల్యలక్ష్మికి మందిరములు॥ వ॥ అని నిశ్చయించి॥ సీ॥ సాకేతనము కేగి సరయూతరంగిణి సభిషేక మొనరించియధిక భక్తి। నల్పు శల్పును నైనవదులకూటము ప్రయాగాఖ్యంబునందుదేహంబుదోఁచి। గంగలో మణికర్ణికాతీర్థమునయందుసంకల్పపూర్వంబు గ్రుంకువెట్టి। కైవల్యకల్యాణఘంటాపథంబైన యానందవిపినంబు నాశ్రయించి। తీర్థదైవతకోటి బ్రాహ్మణంబి పలికి। యఖిలమును నాచరించితి ధర్మంగళముల। తీర్థములయందు శ్రీమహాదేవు గొలిచె భావనాచారనిరతుండు బ్రాహ్మణుండు॥ సీ॥ బ్రహ్మలోకోన్నతప్రాసాదనిశ్రేణియా జవకజవ భీతికభయపాణి। కలుషకంఠచ్ఛేదకాలాయసకృపాణి కైవల్యనవమార్తికమునకాణి। ధరావనీ సమధిష్ఠితాంతర్వాణి చతురుత్సవగంధసారసరణి చేతఃప్రసాదలక్ష్మీవిహారక్షోణి కల్పాంతకాలంబు గలపురాణి। పరమకల్యాణియాపగాంభ స్త్రీవేణి రాజరేఖారేఖావతంసు గారాపు రాణి సమధికప్రీతి జవియా సత్యవాణి। కేవలత్వాసుభశ్రేణి గేణివల్గొ॥ గీ॥ అఖిలతీర్థంబులను నాడియవలి సురుడు। గోకర్ణమై బుధ్యాలత్తుమ్మల గొల్లవెల్గొ। నటువిశేషించి గంగాప్రయాగతీర్థ మధిక తాత్పర్యనిష్ఠతో నాడదొడఁగె॥ సీ॥ వైకుంఠమున నుండి వచ్చి వైకుంఠుండు దేవీసహాయుడై తీర్థమాడు। గోలోకముననుండి గోమాపృకలు వచ్చి తీర్థమాడుదురదస్సరమనీష। గాశికాపురినుండి కాలకంఠుండు వచ్చి దివసంబు దివసంబు దీర్థమాడు। వరుసదిక్కులనుండి వచ్చి దిక్పాలరు త్రిదశేశ్వరాదులాడుదురు తీర్థ। మమరగంధర్వసిద్ధవిద్యాధరర్షి। గరుడకిన్నరయక్షరాక్షసపిశాచ। భూతములు తీర్థమాడు వేబోకఁ బురల। బూషమకరస్థుడైన యప్పుడు ప్రయాగ॥ వ॥ అది ప్రజాలపతి క్షేత్రంబు యాగంబులకంటెను బ్రక్ష్

ష్టంబగుట జేసి దానికి బ్రయాగ సమాహ్వయంబన్వర్థంబై యుండు మాఘమాసంబు మకరరాశిస్థుండయి యుండ మాఘమాసంబున మఘవమణిశిలాశకలంబులవిసరవిస్మరశీకరణసందోహసందేహదానదీక్షాధురంధరంబులగు కాళిందీసింధుకబంధంబులతో సంధించి కర్పూరగంధసారతారహారనిర్ఝరాహారనీహారక్షీరధారాశ్రేణి పాణింధమంబైన సౌరసైంధవధవళవాఃప్రవాహంబు ప్రవహింపసితాసితచ్ఛాయాచ్ఛటాంచలుచ్ఛవ్యాకరంబునం జేసి మోక్షలక్ష్మీకటాక్షవీక్షణంబునుం బోని యమ్మహాతీర్థరాజంబునం గ్రుంకి బ్రాహ్మణుండు గతార్థుండయ్యె వెండియు॥ గీ॥ కాశికే తెంచుమఱి ప్రయాగమునకేగు। కాశికేతెంచుమఱి ప్రయాగమునకేగు। మునుగు మణికర్ణికాతీర్థమునను మఱియు। మునుగు మణికర్ణికాతీర్థమునను మఱియు॥ శా॥ కింతు గ్వాణపు లవరాదిక మహాగీర్వాణకోటీకిరీటాంకస్థాపితనూత్నరత్నరుచిధారాశ్లేషకిమ్మీరప। త్పంకేజుదు మహాగుండు జంతువులకుం బ్రాణాంతకాలంబునందోంకారాక్షరమంత్రరాజము చెవిన్ యోచించు గాశీస్థలిన్॥ గీ॥ కర్ణికాంతము సేరి యేకతమ శివుడు। మనుపు మోక్షచింతామణి జనునకిచ్చు। గాన మణికర్ణికా సమాఖ్య కవహించె। నమ్మహాతీర్థ మమరంగ గాంతరమున॥ క॥ ఉద్భిజ్జములు జరాయు। ప్రోద్భూతములండ జాతములు స్వేదజముల్। తద్భూమండలి జచ్చిమ। హోద్భుతముగ బుట్టు హాలహాలకంధరులై॥ గీ॥ ఎడమ ప్రక్కకయి కాశిలో సిల్లునప్డు। మశకమశకంబును కొంకారమంత్ర రాజ। మభవుడుపదేశ మొనరింప నమరకోటి। సిగ్గువచుండు దమ వృథాజీవములకు॥ చ॥ కటకట కాశికాపురిని సాకాహాకసద్దురగన్ను మోడ్చియి। ప్పటగనువిచు నప్డుకుడిభాగముగ న్వానిచోద్యమందు దా। పటి జెస జూచియ ట్చ్పరువు పాటు వహించు మనస్సరోజసంరపుటమున నాడులాగుమగపోడిమియుంగల జంతుసంతతుల్॥ మ॥ గహమేధిప్రవరుండు విప్రుడమృతక్షేత్రంబు వారాణశిన్। ద్రుహిణ క్షేత్రము వాసిపోవదలచెన్ దూరంబుగా వెండియున్। మహాకైవల్యతదీర్థము ల్గలిమి సంభావించి శాస్త్రజ్ఞతన్। బహుధా విప్రతిజ తిథీవిషయముల్ దైవశాస్త్రార్థముల్ సీ॥ ఆనందవిపినప్రభావానుభావాధిక్య మెఱుగడా తానేమి యెఱుగదు యమను। కౌలియడంతా నేమి దేవలోకారోహణి శ్రేణియగు గంగ నిత్యమహిమ। మణికర్ణికాతీర్థమాహాత్మ్యవిభవంబు జూడడా తానేమి సూక్ష్మదృష్టి। నరయడా తానేమి యామ్నాయములు బురాణేతిహాసములు విశ్వేశు గరిమ। నకటనానా ప్రమాణాంతరానువృత్తి। నుదకమున్న తభూమిపై నుండలేక। పల్లమునకోడి గిల్లినపగిదిసతము। కదలెదీర్ఘాంకరమునకు గాశినుండి॥ వ॥ కవలి కతిపయ ప్రయాణంబుల॥ సీ॥ ఎపిటిశృంగారి యెలదోటలో నుండు గదల కెప్పుడు నీలకంధరుండు। ప్రయాగం

బునను నేపట్టణంబున కనుదివ్యాభిధాన బుదికగుచుండు। జేనంట శేనంట శివలింగములు గోటిసంఖ్య నీపురమునఁ జాలనొప్పు। గల్పాంతవేళ నేకటకంబు మునుఁగదు నింగికేఁగ రాయుము నటిపెల్లి। నట్టిమహిమలయుజ్జనికగు గుదించి। కాళిదర్శించి శ్రీమహాకాళు బగొలిచి యు డౌశివశర్మ హార గాఁజయోగపరత। నఖిలముక్తులకచ్ఛోటు నెలవుగాన॥ గీ॥ హాటకేశ్వరుఁడు మహాకాళనాథుడు। దారకేశ్వరుండు దలిరుబోడి। యుదక లింగ మలయి నా్వరు పాతాళ। మర్త్యనాకభువనమండలముల॥ ఉ॥ కందవు గాజు పాలవు వికారము నొందవు పూతిగంధముం। జెందవుహాడవ ప్పగనుసీమల నెఱెడవాఁ కన్గనుల్। క్రిందుగ దీర్ఘ ముద్రల ధరిత్రిశయించిన జంతు జోహముల్। సుందరి యిట్టి చోద్యములు సూడఁగ ముక్కి నతిగ్ధ భూములన్॥ క॥ లీల మహాకాళమహా। కాళ మహాకాళ యనుచుఁ గదుభక్తిమకా। కాళహస్థానాధీశ్వరు। గాళగళున్ సంస్మరింపగాంతురె ధన్యుల్॥ గీ॥ భవు మహాకాళు సేవించి బ్రాహ్మణుడు। గదలె గాంచికి నకాంచికాపురమున। కలికివేడుకకర్త్రె శ్రీకామకోటి। గవయునేకామ్రనాథుని గరిగిరీశు॥ ఉ॥ కంచికిబోయి బ్రాహ్మణుడు గాంచె మదావళ భూమిభృచ్ఛిరఃకాంచన కంధరానిలయు గైటభమర్దను గామకోటిద। ర్శించె శ్రీజింజె బాలశశి శేఖరు నేకరసాలనాయకున్ దంచెన తండ నేకజననంబులఁ బుట్టిన పాతకౌఘముల్॥ సీ॥ ముడువంగ నేర్తురు మూల దాపటికి రాజికురబంధ ములిగ జిరువార బొన్నపువ్వుల బోలుపాకిళ్లుబయలుగాఁ గట్టనేర్తురు చీరకటిభరమున। దొడువంగ నేర్తురు నిడుదవ్రేలు జెవులందునవతంసకంబుగా నల్లిపువ్వు। పదరింప నేర్తురు పదియాఱువన్నియ పసిడిపాదముల బట్టుపెంప। బ వ్యేదయు సిగ్గు బాలిండ్ల బాకనీక। తెలుచుపూయుచు రొండల గంధంపు బసవు। బండికత్తైలు సురత ప్రపంచవేళ। గంచియువతలసమస్త్ర ఖడ్గలతలు॥ గీ॥ కంచియందురు గొందఱు కాంచిపేరు। క్రమము కువిందరత్నసుకాంతదంతి। యస్వరంబున నేడు నాళ్లధివసించి। బ్రాహ్మణుడు సర్వదేవతాప్రతతి గొలిచె॥ వ॥ అందుండి ప్రభాసక్షేత్రంబు మీదుగా జని॥ క॥ ద్వారవతీనగరంబున। గోరిక శివశర్మయొండొకొన్ని దినంబుల్ నారాయణపుణ్యకథాపారాయణుడయ్యె బరమ భాగవతులతోన్॥ గీ॥ ధవళలోచన యొక్క చోద్యంబు వినుము। ద్వారవతియందు జచ్చిన వారి యొడలి। యస్థిశకలంబు లందంతరాంతరముల। దనరు శ్రీపాంచజన్య సుదరనముల॥ ఉ॥ కాంచన కేతకీ ముకుళగర్భదళోదర సారప్రభా। భ్యంచిత మైపట్టీరఘుసృణాగురుసౌరభలక్ష్మి శోభిసా। ళించుచుగమ్మనై పరిమళించు సజ్జ వ్వలగోపిచందనంబు చూచుక వేడ్కతోడ ధరియింతురు భాగవతోత్తముల్పురిన్॥ గీ॥ రమణిధరియింత్రు సూర్ధ్వపుండ్రములు నెఱయ ఫాలతలముల నప్పటి భాగవతులుకతి

నపాపపరంపరకంఠ నాళ। ఖండనప్రక్రియాక్రూర ఖడ్గలతలు॥ సీ॥ కమనీయ గోపికాగంధసారంబు నూర్ధ్వపుండ్రములు బాగొప్పదీర్చి। వక్షఃస్థలంబుల వనజాక్షమాలికాబాహునైపథ్యంబు సంతరించి। దక్షిణశ్రవణరంధ్రముల గోమల కృష్ణతులసీ ప్రవాళంబుల లవధరించి-నలినలోచన దివ్యనామసంకీర్తనాభంగికి జిహ్వాలు పాలుపెట్టి। ద్వారవతి యందు ముక్తికాంతావిహార। మంటపమునందుఁ దిరుగుదు రుద్రనిర్మలవివేక। నిరభిసంధికృపాగుణాగ్ని క్రోధ। పరమభాగ్యాన్వితులు మహాభాగవతతులు॥ గీ॥ ప్రతియుగంబున ద్వారకాపట్టణంబు। ముంచి రత్నంబు లెల్లను ముచ్చిలించుకొంచుబోయెడు కతమున గువలయాక్షి యబ్ధి కొఁడగూడె రత్నాకరాహ్వయంబు॥ సీ॥ కట్టురింగుల వారగటి భాగమునయందు బసిడికమ్ముల పచ్చపట్టు చేల-వక్షస్థలంబున వనమాల ధరియించు గౌస్తుభ గ్రైవేయకమున గూర్చి। నేసకొప్పున కుట్టి శిఖిపింఛ మించొళ్లిమ కలీంచుఁ జిల్లుమలుగు పాగ। గొజ్జంగి పూనీరు గులికి మేదించి కమ్మకస్తూరి మేనగలయఁ బలదు ద్వారకాపట్టణము పొలిమేరసీమగాలవశమున సన్నిహితక్షణంబు నందు। గైటభారాతిసారూప్య గరిమ గన్న। కీటపక్షిసరీసృపక్రిమికులంబు॥ ఉ॥ ఆ పృథివీసుపర్వుడు ప్రియంబున ద్వారకయందు దీర్ఘసేవాపరతంత్రుడై యుయిదు వాసరము ల్వసియించి పోయె మహా। యా పృథ్వీకమ్మహానగరమంబుజపత్రవిశాలనేత్ర దు। ష్ప్రాపము పూర్వజన్మమున బాపము సేసిన మర్త్యకోటికిన్॥ వ॥ అనగనంబునుగొందఱు హరిద్వారంబండ్రు కొందఱు మోక్షద్వారంబండ్రు కొందఱు గంగాద్వారంబండ్రు డెవ్వడైనఁ గ్రమించిక దా భాగీరథీభువనపావవిభవ జటాజూటావిర్భావ టికాకుటజకోరకంబు ముక్తిటంబెకుక్ఁసుఖంబుల గలసిన ట్టిమాయాపురంబు వంచు॥ సీ॥ తీర్థోపవాసంబుదీర్చి జాగరముండి తెల్లవాఱగ నేటదీర్థమాడి। పితృతర్పణము జేసి పిండప్రదానంబు యుపసక్తుచరువున నాచరించి। యగ్నికార్యము దీర్చి హాముని సభ్యస్త చిహ్నలు మోదుగాకులబుయిగుట్టి। రాగిలో హెందెవయ్యాయిలేకుండంగ వండిదింపని వురువంటకంబు కుడువ గూర్చుండి వడ్డించుకొన దలంచు। నంతలో నశిరస్త్రోదమావహిల్లె మేసుగ అూతాళ్చె జలివచ్చె మేడలు నొచ్చె। వేదలచూపె దాహమావిర్భవించె వ॥ అంతశిర్మ నిజాంతర్గతంబున॥ గీ॥ బ్రతుకుమిదయాస పాయంగఁ బెట్టె తెజిచ్చువంటి వేకివచ్చె వపుడ। జలధినట్టిపడుమసాం యాత్రికుడుగలం। బవిసివష్ప్రడు నమునాశపోలె॥ సీ॥ ప్రతివాసరము గృహారామసస్యక్షేత్ర పశువీక్షణము సేయబ్రాపు డెవ్వ। డిటమీద నేభంగి నందుబింబా సనవిఫలసంసారంబు వెడలఁద్రోయు। దనయులింకే భంగిధనవిభాగములకై సోరితంబులు లేకపొసడియుండు। రఖిలపురాణేతిహాస శాస్త్రాగమ గ్రంథసంరక్ష యెక్కడ దీయింకనకటమిన్నలు

వడ్డబోసనదపోలె దిక్కు మాలినప్రేతనైతీరవలసెశిరసుపైమృత్యువాడెడుజే
నడంత। చావుకిరాంబుబ్రతుకుటసంశయంబు॥ శా॥ సంతాపంబునబొందనేమి
టికినీసంసారయాత్రావృథా। చింతాభారముప్రూనిజూర్తిద హనాశ్చర్ద్రాహ
ముల్లాసలచేచింతింతుస్నదివిశ్వనాయకుశివుఞ్ శ్రీకాశికాధీశ్వరుఞ్। జింతింతుఞ్
పరసీరుహాతురిహారిఞ్ శ్రీద్వారకావల్లభుఞ్ ॥గీ॥ ఏలచింతింపనిహామునందె
ల్లసుఖము।ననుభవించియమధురామహాపురమున। బరమునందువిముక్తిసంపద
యుగలిగె। నేమపురములదీర్థంబులాడగనుట॥వ॥ అవివితర్కించుచుండ ॥శా॥
పాటల్లెఞ్ ధరణీసురోత్తమునకప్పాటఞ్ సిదాహజ్వరో। ష్ణాటోపంబుననత్యు
పద్రవముమైనాపాదమస్తంబుగా। గోటీవృశ్చికకీటపుచ్ఛతిరాకోటీశిఖాకంట
కత్రోటీకట్టవసంప్రభూతవిషమాదుర్వారదాహోద్ధతిఞ్॥క॥ తన్నెఱుగకె
దిరినెఱుగక।కన్నులుకెంపొంగనెఱుగకవసుంధరపై।గొన్నిదినంబులుబ్రాహ్మ
ణుండున్నట్లనయుండెనొంటియయూరుప్రతోడఞ్॥క॥ ఇటుబహువిధములగడు
సం। కటపడిమాయాప్రపంకరమునమరు।త్తటినీతటనికటమునం। దటుకున
శివధర్మకాలధర్మమునొందెఞ్ ॥అంత॥మ॥ అసితాంభోధర నీలవర్ణులురుభ
ద్రాకారులాజానుదీ। ర్ఘసముత్తుంగభుజాచతుష్టయులలంకారాశ్వితుల్పుణ్య
శీలసుశీలాఖ్యులువిష్ణుకింకరులులీలంబక్షిరాజేంద్రకేతనో। ల్లసితంబైనరథంబుదె
చ్చిరిరుచుల్నిద్దిక్కులంబర్వగఞ్ ॥సీ॥ వెలిదామరలబోలువెడదకన్నులతోడగా
స్తుభశ్రీవేయకంబుతోడ।బసిడికమ్ములపచ్చపట్టుపుట్టంబుతోడెలుగుచామని
చాయమేనితోడ। గీలుకొప్పనపసిండిగేదంగిపూవుతోఁ గస్తూరికాంగరాగంబుతో
డ।నటవీమయూరపింఛావతంసంబుతో జిగురొత్తమొలకలేనగవుతోడ। నవుడ
సాక్షాత్కరించినహరియుబోలె-నెక్కెశివశర్మగాంభీర్యమెసగమెసగగింకిణీ
జాలమాలికాలంకృతంబు।గరుడకేతనసహితంబుగనరథము ॥వ॥ ఇట్లు
విమానారోహణంబొనర్చి శివశర్మవిష్ణుకింకరులం జూచియిట్లనియె ॥గీ॥
విష్ణుభక్తులు చెప్పంగ విందునెపుడు । నేబురాణేతిహాస సంహితలయం
దు।బుణ్యశీలసుశీలులఞ్ బుణ్యపురుష । లచ్యుతునిసంముఖమున నుపేంద్రధి
షులనుదు ॥గీ॥ వారుగారుగ దామీరువనజనేత్రు । లంబుధరనీలవర్ణులుకం
బుగళులు।మద్రదివ్యాకృతులు చతుర్బాహుదండు । లసితతులసీపలాశమా
ల్యాభరణు॥వ॥ అనినవారుమహాత్మానీయట్టిమహానుభావులెఱుంగని-ధర్మం
బులుగలవె నీవుమునీవుపెద్దలవలనంబు రాణేతిహాససంహితాముఖంబులన్నపు
ణ్యశీలసుశీలురముగుదుము నీకలోకంబులుగడచిపోని వైకుంఠపురమునకుఁబోవరా
దయ్యెనులోకంబుల విశేషంబులునీకుంజెప్పెదముసావధానమతివైయువధరిం

పుమీవునడుగవలసినయర్థంబులడు గుమనినసట్లకాకయనిచనువాఁడుముండ
ట ॥సీ॥ కటకుసైపీకిన కుటిచజుంజుటువెండ్రుకలును గండెనబాయకాయ
ములును ।గలివోసినాస్చిన గ్రచ్చకాయలభంగి గొఱదూలినట్టి దృగ్గో
కములు ।తొట్టవాతెఱపైదూరంబుసాగిన గొగ్గిపండులతోడికుముఖము
ను ॥గూనివీపులమీదగోడియెయిబోటెత్తికరిబడ్డకంకాళతండములును। రా
భద్రూనకంఠనిర్హ్రావకఠిన । ఘుర్ఘరాట్యక్తభాషితోద్గారములును । గలి
యిటకొందరున్నారుగగనవీధి । నారిమెగెడగూడుకొనినెవ్వరొకొ-వీరు
వ॥అనినదివ్యపురుషులతనికిట్లనిరి॥గీ॥ఇదిపిశాచలోకమిటధూమ్రవర్ణులుపిసు
శాచరాజులనఘవీర।చంద్రశేఖరునిప్రసంగవశంబునఁ।గొలిచినారుభక్తిగొ
చియంబు॥వ॥ అనియిట్లు క్రమంబునఁబ్రశ్నోత్తరరూపంబునగర్మానురూప
బులుఫలంబులనుభవించుచునుందురనినమర భావంబులనుత్తరోత్తరాభ్యస్త
తంబులగునాయాయిలోకంబులవసింయించియున్నపుణ్యపురుషులంగనుంగొ
నుచు శివశర్మగుహ్యకలోకంబునుగంధర్వలోకంబును విద్యాధరలోకంబును
తిక్రమించియప్సరోలోకంబునకుంబోవునవసరంబున ॥చ॥ ఎదురుగవచ్చె హే
మరథమెక్కికృతాంతుడుసౌమ్యమూర్తియై-పదురునిజాప్తకింకరులుపార్శ్వ
యుగంబునభక్తిగొల్చిరాముదిరనినాదముంజఱచిముందటిచకటటిదివ్యదుంద
భుల్ మృదులగభీరనాదములుమిన్నులుముట్టజెలంగుచుండగఞ్ ॥గీ॥ ఎదురుగా
వచ్చినతఱింబేలురాజు।ధర్మరాజుగరంబుసంతసమెలర్ప। సాధుసాధుమహాబు
ద్ధిబోధముహిత।మెలుమేలనిశివశర్మమెచ్చిపొగడె॥సీ॥ అభ్యసించితివేదమాఱ
గమురతోడబరిచర్యచేసితిగురుజనులకు। నాదిపురాణేతిహాసంబులుధర్మశా
స్త్రంబుసదివితిసారధీషణసమబుద్ధివైమహేశ్వరుబుండరీకాక్షుసేవించితేకాం
తశీలమునను।గైవల్యకల్యాణఘంటాపథములైనతీర్థంబులాడితివిరివ్యుడు। నన
ఘనీభాగ్యమునకదియెంతగలదె।చూడుమాయెంతటిదియొనీసుకృతగరిమ।భూ
సురోత్తమమాయంతలేనీవారి।చేనమస్కారములుగొనజెల్లెనీకు ॥వ॥ అనిధ
ర్మండుశివశర్మనభినందించినిజనివాసంబునకుంబోనెంతదనంతరంబ ॥గీ॥ విప్ర
కులముఖ్యుడత్యంతవినయపరత।నిటులనిరియెహ్యృషీకేశుహితులజూచి॥ యన
ఘులార యతిక్రూరుడంద్రుయముఁ।సౌమ్యుడైయున్నవాఁడెట్టిచందమొకొ-॥
గీ॥యమునిరూపంబుకర్ణింతురనఘజనులు।గుండెఝల్లనునట్లుగాఘోరలీల॥జ
మునిజూడగగన్నులుచల్లనయ్యెనిప్పుడారౌద్రరసరేఖయెందుబోయె॥గీ॥ ఇది
యరూపంబాయియీతనికికనొక్క ।రూపమున్నదియోమహాక్రోధమునకు।నె
ఱుగనానతియిందునాకీరహస్యమనఘమతులారసందేహమాపవలె।అనినవా

రనిట్లనిరి॥ క॥ ఘనుఁబోటిపుణ్యవంతులు। కనఁగా శమనుండు సౌమ్యమగు నాకారం
బున నుండు దుర్జనులకు। యనరౌద్రాకారుండై యాదగ్రతమూర్తిన్ ॥ వ॥ ఈ దండధ
రుండు దంష్ట్రాకరాళవదనుండును గ్రోధరక్తాంతలోచనుండును నూర్ధ్వకేశుం
డును గృష్ణాంగుండును బ్రళయాంబుదనిస్వనుండును బిభ్రమద్భ్రుకుటీకుటిల
నిటలతటవిటంకుండును వికటకటవికటాకారుండును నైదుర్వ్యాపిలనెట్లని శాసిం
చు॥ సీ॥ పాదంబులరుచేసి బట్టి కుంజుండు ఘర్ఘరితంబుగా వీసి జటులతాత। మెడ
మెట్టి గోగ్గాండి మెఱికిఫుచ్చుమివీ గ్రుడ్లుచెకుడ్లను నెత్తురులు స్రవింప। గడికండలు
గవిసి కంఠంబు వ్రేయుండు గరసానబట్టిన ఖడ్గధార॥ బలుత్రాళ్లబంధించి తలక్రిందు
గా వ్రేలబట్టుడు వీనివృత్తుంబు కొమ్ము। అంపమున వీనిగంఠంబు ద్రెంచివిడుడు। మడ
మతావ్రులవినిమర్మములు నొంప డెట్టిగా నగ్నిగా గినయినుపయినుక గులికి పో
యుడువీని ముక్కులను జెవుల॥ గీ॥ పరకళత్రంబు కుచకుంభపాళియందు। నఖను
ది విచ్చిన పాపాత్మునఖమునందు। నెట్టిగా నగ్ని గాచినయినుపసూదులు గ్రుచ్చి పెట్టి
నిజోన్నుడత్యాగ్రహమున వపరదారముఖాఘ్రాణంబు చేసిన పాపిష్ఠు వదనం
బున నిష్ఠురనిష్ఠీవనంబు బోనర్చుడు పరదారభావనమనంబోనర్చిన కర్మచండాలుని
పాదంబులు ప్రదండఖడ్గంబున ఖండింపుడు పరదారాధరోష్ఠబింబంబు చుంబిం
చినయ్యసంబంధుమూర్ఖబుద్ధత చపేటంబున దాటింపుడు పరాపవాదపరుతి
వక్షంబులక్ష్యంబు సేసితీక్ష్ణముఖశితక్షురప్రంబున సేయుడు పరసంతాపకారి
కటుకవచనుండగు కుటిలబుద్ధిని నింగలంబున గాగినమఱిగలంబున స్రేల్వుడు పరు
నియందు మిథ్యాదోషంబారోపించు నిర్దయు బ్రశర్దనపూయశోణిత కర్దమంబు
న ముంపుడు గురునిందాకర్తను గుధూర్తునోరసంవర్తితతప్తలోహంబు పోయుం
డు పరకళంకప్రకాశకుం సగుసంకుసుకు చెవులనశ్న కకాలాయసశంకువులు గూ
ర్పుడని దండధరుండు ప్రచండకోపాటోపంబున గింకరులం బలుకువెడియు॥
గీ॥ రౌరవంబనగను మహారౌరవమన। గాలసూత్రంబు కుంభపాకంబనగ। నం
ధతామిస్రమనగ సంహారమనగ। నారకంబులు మఱియు నెన్నంగఁగలవు॥ వ॥ ఈ వి
రకంబులయందు దేవస్వభోక్తల బ్రాహ్మణస్వభుజుల శిశూహంతల కృతఘ్నుల
గురుతల్పగుల గోఘ్న స్త్రీఘ్న మిత్రఘ్నుల బరక్షేత్రపరాయాపహర్తల గూట
సాక్షుల గర్భఘ్నుల బ్రజాపీడాకరుల సురాపుల గూట శాల్మలిం బ్రాకించియు బ
ట్టుగాగ్లంబట్టియుదలక్రిందుగా వ్రేలగట్టియు నిత్యయంత్రంబుల బీడించియు
నరథకూపంబున ద్రోపించియు నిను పముకుకలకాడులం గఱపించియు యమకిం
కరులు పెక్కువిధంబుల బాధపెట్టుదురు॥ క॥ హరినామకీర్తనంబును। హరినా
మజపంబు నెవ్వడావర్తించున్। నరకగుహావేదనయన్నరునకు బ్రాపింపకుండు

నయతత్త్వనిధీ ॥ వ॥ ఈయర్థంబు నీకుం దెల్లంబుగా నించెదమాకర్ణింపుమాది।
కలంబున సంగృతాంతుండు నిజకింకరులతో నిట్లనియె ॥ సీ॥ గోవిందభూతేశగో
పగంగాధర చాణూరమర్దనచండికేశ। కంసప్రణాశనకర్పూరగౌర గోపీపతిశంక
రపీతవదన। గిరీశగోవర్ధనోద్ధరణబాలమృగాంకవర్ణమాధవ వాసుదేవవిష
మేక్షణముర హరివృషభధ్వజహృషీకపతి భూతపతిశౌరి ఫాలనేత్రకృష్ణహరిగరు
డధ్వజకృత్తివసనకల్మషారిగౌరీపతికమఠశూలి। యనుచు బఠియింతు రెవ్వారు
ఘనులు మీకు। వందనీయులు చెనకంగవలదు వారి ॥ సీ॥ హరిజనీశకహావతంస
రమేశ్వరపినాకపాణి శ్రీమభర్గ। యనిరుద్ధశూలపాణినృసింహత్రిపథగార్ద్ర
జటాకలాపమురహరయీశ। రాఘవయురగాభరణపద్మనాభయుగ్రమధుసూ
దనపినాకపతియాద్యప్రమథాధినాథనారాయణమృత్యుంజయపురుషోత్తమత్రి
దశైనాథయచ్యుతాకామశత్రుపయుబ్జపాణి। దిగ్వాసనచక్రపాణిభూతియు
తయనుచు దలతు రెవ్వారు వారలుత్తములు భువన। పావనాత్ములందఱు ప్రభు
లు మీకు॥ సీ॥ బ్రహ్మణ్యదేవకర్మము దండవిశ్వేశ్వర సనాతనత్రినేత్రరావణారి।
శ్రీకంఠధర్మధురీణశంభువకమలాకరయీశానయదుపతిమృడధరణీధరహరయం
ధకహరశార్ఙ్గపాణిపురారివిష్ణువసీలకంఠ। వైకుంఠదేవదేవమధురిపుడత్రిలో
చనకైటభరిపుడచంద్రజూట। కేశినాశగిరీశలక్ష్మీపతిత్రిపు। రారివసుదేవసూను
డత్యాశ్రితయనుచు జపము సేయుదు రెవ్వారివిపులపుణ్యౌఘనులగదిసి నప్పుడమీరు
గల్లవచ్చు॥ వ॥ మఱియు నీనుండు శ్రీకాంతశివయను నిబ్రహ్మణ్యమన్మథరిపుడజనా
ర్దనఖండపరశుడశంఖపాణిశశిశేఖరదామోదరత్రిపురసూదనయబుడనీలస్థా
ణువయానందకందసర్వేశ్వరయనుచు నీదివ్యనామంబులు భావించుకృతార్థులు
మీకు మాననీయులు నండీ యుని యివ్విధంబునంతకుండు గింకరవర్గంబునను శా
డు సత్యశౌచపరిభ్రష్టుండు సంధ్యాస్నానవివర్జితుండు శివనిర్మాల్యాహర్త వీని యందొక్క ధ
ర్మంబు లేశంబు గలిగిన నానతిండు విని యెదము వీని పుణ్యాపుణ్యవివేకంబునకు మీరప్రమాణం
బనినఁ గృతాంతకింకరుల వాక్యంబులాకర్ణించి శివకింకరులు వారికిట్లనిరి॥ క॥ శివధర్మంబతి
సూక్ష్మము। శివధర్మము లేశమాత్రె సిద్ధించిన యే। వివిధమహాపాపోపద్రవములు చేరంగరా
వు ధన్యుని నతనిఁ॥ గీ॥ స్థూలదృష్టి వీక్షించిన దోపకుండు। సూక్ష్మదృష్టి వీక్షించిన జాడ్యకం
డు। గాన శివభక్తి మార్గంబు గాఢమహిమ। కానవచ్చినయట్లుండుఁ గానరాదు॥ గీ॥ ఆచా
రంబినియనఁగన। నాచారంబిదియనంగ నజునకు నైనన్। గోచరము గాదు శివధర్మాచా
రము సూక్ష్మసూక్ష్మమైవరిల్లున్॥ వ॥ ఇతఁడు చేసిన పుణ్యకర్మంబులు వినుండు॥ సీ॥ ఆశనము
బ్బిక యున్ననైనను శివరాత్రి యొరంతప్రొద్దును నుపవసించె। శోకిరంబు హరింపఁ నాన వెట్టు
కొని యైన వేగునంతకు జేసె జాగరంబు। పాత్రావలోకనోపాయంబునకు నైన వెలనైన దీపం
బు వెలుగ జేసె। జాడనోల్లక యైన జాచెనీశ్వరుమౌళి బడులు చేసిన యట్టి ప్రసవపూజ। జచ్చె
విధిమూఢియై యనుజంప్రధరుని। నగరి మోసాల చెంద్రోవ నట్టనడుమ। సూక్ష్మదృష్టి విచారించి
చూచినప్పు। డింతకంటెను ధర్మంబు లెవ్వి గలవు॥ వ॥ అని పారిషదులు యమదూతల వీడ్కొ
లిపి యతని దివ్యవిమానారూఢుం జేసి శివలోకంబునకుం గొనిపోయి శివుసన్నిధిం బెట్టిరి శివుం
డును బ్రదీపతేజస్సంధుక్షణాది పుణ్యానురూపంబైన ఫలంబున గళింగదేశాధిపతియైన య
రిందమునకుఁ దనయుండై వముండను పేరనాదేశంబునకు రాజుగా ననుగ్రహించి ప్రత్తెంచె నీ
శ్వరానుగ్రహంబునం బట్టాభిషిక్తుండై॥ క॥ చాటించె గళింగేంద్రుఁడు। వీటను దేశమున శంభు
వేశ్మంబులలో। బాటించె దీపకళికా। కోటుల సంఖ్యములు మెండుకొనియుండుటకున్॥ క॥
ఇలువరుస జంద్రశేఖరు। నిలయంబున దీపకళిక నిలుపని వారిన్। దలద్రెవ్వగ ఖ్రేయుండని। త
లవరులం బంచె రాజు దన దేశమునన్॥ వ॥ దీపికాదానపుణ్యప్రభావంబున గళింగాధిపతి జ
న్మాంతరంబునం గుబేరుండై యీశ్వరునకు సఖుండయ్యె నావృత్తాంతంబు వినిపించెద ముసావ
ధానమతివై యాకర్ణింపుము॥ సీ॥ పద్మకల్పమునందు బ్రహ్మమానససరోజమున బులస్త్యుం
డు సంభవించె। నాపులస్త్యునకు మహాముని ప్రవరుడావిర్భవమును బొందె విశ్రవస్సు। విశ్ర
వస్సునకు దపశ్శ్రీసనాథుండు వైశ్రవణుడు సముద్భవము నొందె। వైశ్రవణుండు సర్వజ్ఞుస
చ్చెలికాడు పాలించె నలకయన్ పట్టణంబు। ఘనయశుడు మేఘవాహనకల్పవేళ। యాజ్ఞదీ
క్షిత నేశ్వరుడయ్యె బిదప। జిత్ర్వకాశిక గాశికఁ జేరవచ్చి। శివుప్రతిష్ఠించె నవిముక్తసీమయందు
మ॥ అవిముక్తంబున యాజ్ఞదత్తి శివు నీహారాద్రిరాట్కన్యకా। ధవు నిందప్పక చూచుచుండె

నయుతాబ్దంబుల్ నిమేషక్రియా। వ్యవహారస్పృహలేని నేత్రములఁ జమణస్థుల్ సిరావల్లరీ।
నివహంబుల్ పరిశుష్కయుగ్మసభివర్ణింపంగఁ ద్రైలోక్యముల్॥సీ॥ జగదైత్యాజమనుండు
కార్పాసఫలతూలవర్తి ప్రరోహభావము భజింప। వడకుగుచ్ఛలిరాచవారికూరిమికన్య
యాలంబనస్తంభయష్టిగాఁగఁ। బరమవిశ్వాసతాత్పర్యనిర్భరభక్తిసంపద్విశేషంబుచ
మురుగాఁగఁ। బ్రవితతధ్యానధారాసముద్భారియంబుసమధికోజ్జ్వలతరజ్వాలగాఁగఁ। గా
మమునఁగ్రోధమునునాదిగాఁగగలుగు। శాత్రవులుపాతకములైనశలభములుగ। విమలవిజ్ఞా
నదీపంబువెలుఁగఁజేసె। నప్రతిమధైర్యసంపత్తియాజ్ఞదత్తి॥గీ॥ విమలవిజ్ఞానదీపంబు వెలుఁగు
చున్నెడ। శాంతిధారాజలంబులజలకమార్చి। భవునినర్చించెభావప్రసూనములభక్తి। నతివిశుద్ధ
మనోవృత్తియాజ్ఞదత్తి॥వ॥ ఇవ్విధంబున యాజ్ఞదత్తి విజాతీయప్రత్యయావ్యవహితసజా
తీయప్రత్యయసంతానానువృత్తిరూపంబైననిదిధ్యాసనంబుననివాతనిష్కంపదీపంబునుం
బోలెఁబెద్దగాలంబు కాలకంఠమంగళజ్యోతిర్లింగమూర్తి నంతరంగంబున నాలింగనంబు నే
యుచుండె। నాఖండేందుమౌళిప్రసన్నుండై వత్సరంబు వేడుమునినసమాధినిమీలితంబులైన
లోచనంబులు దెఱచి కనుంగొనునప్పుడు శతసహస్రకోటిసూర్యప్రభాభాసురంబైన తేజో
మండలంబున ఫణిఫణికుండలుండును దప్తారకూటపాటలజటాజూటాకోటివినద్ధముగ్ధేం
దుండును దుగ్ధపారావారధవళస్నిగ్ధభసితవిశుద్ధదేహుండునయి యద్దేవతామూర్ధాభిషిక్తుండ
ర్ధాంగలక్ష్మిదైనభవానితోఁడంగూడి పొడచూపినవిస్మయధూమకేతనజ్వాలాజాలంబుతో
మేలంబాడునప్పుడు నాడలిదీప్తిమిఱుమిట్లుగొనుచు వెఱచవనటిమిఱంజటిచినంపూరదా
రుపోయియుతనికన్నులశక్తిగడతేరనంధుడైయంధకారాతినందుండలపకార ఛాందోగ్య
ముండకైతరేయబృహదారణ్యకశ్వేతాశ్వతరాద్యుపనిషత్తులనుబంచ బ్రహ్మపంచాక్షరప్ర
ణవాదిమంత్రంబులనారాధించి యంజలిపుటంబులలాటంబునఘటియించినిర్నిరోధనిరవ
గాధకరుణాసుధాపూరపూరితాంతఃకరణశరణుదేవతాకోటికోటీరకోటీఘటితమణిమ
యూఖరేఖాపుంజకింజల్కితంబులు త్రయ్యంతవిద్యాసీమంతినీసీమంతసీమాసిందూరపరాగ
పాటలంబులు కుటిలకృతాంతదంతతాడనక్రీడానిష్కృపంబులగు శ్రీపాదపద్మంబులుద
ర్శించుచుసత్త్వసామర్థ్యంబుగృపసేయవేయిదియనాకువరంబనిన ద్రవ్యంబకుండు విలంబఫ
లారుణాధరంబునంజఱునవ్వుచిగురుకొనందపస్వికిదివ్యదృష్టియొసంగి నంగృతార్థుండై
యతండు॥చ॥ చలుకన మేలుకన్నతొలుచూపునఁ జూచెబినాకపాణి దా। పలిదెసషోడశా
బ్దములప్రాయముమత్తచకోరనేత్రను। తృణదళధామకోమలవిభాకమనీయమనోజ్ఞగాత్రి
గుం। డలకటకాఁగదాదికకనత్ప్రహురత్నవిభూషణోజ్జ్వలన్॥వ॥ అయ్యవసరంబున॥చ॥
వకుళఫలానుకారులయివత్రువతైమెఱుగారుక్రొత్తమా। క్తికములపేరొకింతదుళికింపద
నిమ్నల హేమరత్నకర్ణికలు చలింపనందియలక్రేంకృతి గంకణమేఖలాధ్వనిం। బ్రపటము
నేయమందగతిభాస్వరనవ్యవిలాసమేర్పడన్॥గీ॥ అసమబాణునజీవనౌషధంబు। రాగ
జలధివిధూదయారంభవేళ। సకలజగదేకసౌభాగ్యజన్మభూమి। శంభుడాయంగవచ్చెనా
శైలతనయ॥వ॥ ఇవ్విధంబున డాయవచ్చి కాలోన్మీలితశిరీషకుసుమకేసరమాలాసకుమారం
బుకస్తూరికాస్థానకముద్రాభిముద్రితంబును నైనభుజంబుభుజగాభరణభూషితంబైన ఫాలి

లోచనుభుజంబొరయనట్లుగానిలిచినం జూచియాజ్ఞదత్తిచిత్తంబునందు॥సీ॥ ఎవ్వతెయొ
కొ। యీయొఱందువిభంబాననజగదేకసౌభాగ్యజన్మభూమి। కమలాయతాక్షినాకంటెనగ్గల
ముగానెటుచేసెనాకొ। తానీతపంబు। పరమేశుడీబింబఫలపాటలాధరనముద్దుగమన్నించి
నాడుమేలె। భాగ్యంబుగాకేమిబాలేందుశేఖరుకృపగాంచెనీరాజకీరవాణి। యనుమత్రేగం
టునీరసంబంకురింప। గిచుప్రకెలికించితమునాత్మఁగీలుకొనగ। సవతివీక్షించుప్రౌఢయోషయు
నుబోలె। బ్రాహ్మణుడుచూచెబర్వతరాజతనయ॥అప్పుడు॥సీ॥ కృత్యపంచకముసాగింపతే
డెయింతిప్రాపులేకకృతాంతభంజనుండు। నిండుజందురునిజంద్రికవోలెనేభామపంచబా
ణవిరోధిబాయకుండు। నేమలేశశివశాలికిచ్చాక్రియాజ్ఞానశక్తిమైకల్పించెసకలజగము। నే
గంధగజయానహృదయముల్లోదిగాభవునిమైజక్కసాబాలుగొనియె। మహితహృల్లేఖ
కామహామంత్రమునకు। నేవరారోహముఖ్యాధిదైవతంబు। సకలజగదధిష్ఠాత్రియా శైలపు
త్రి। విభునకిట్లనిమధురోక్తివిన్నవించె॥ఉ॥ త్ర్యంబకయాతడెవ్వఁడిపురాత్మునఁడీయవలక్షణం
బహాంగంబులనన్నుమాటికినిగన్గొనుచున్ బహుభంగులన్వికారంబులునూపెమందరత
రంబయబద్ధములాడెదున్ రహస్యంబుననీనికిట్టిచనువబ్బుటనీకృపపెంపునంజుమీ॥క॥ నా
రూపమునకు మదిలో। నీరసపడుమన్నవాడుహృదయేశ్వరని। ష్కారణమువీనిచందం। బా
రసిరెయెఱుగంగవలయుననిపలుకుటయున్॥వ॥ మందస్మితసుందరవదనారవిందుండైయిందు
ధరుండుధరాధరపుత్రికిట్లనియె॥చ॥ మనమునయందునీసెగులుమానుముపర్వతరాజపుత్రినీ
తనయుఁడునందనుల్ బహువిధంబులధైర్యములాచరించినన్। గనియుసెతల్లిభావమున
గీల్పరికించినదేవతావలం। బనరతిభావమైపరగుభావవిలాసములేవికారముల్॥క॥ ఈకాశీ
క్షేత్రమునన। నేకాబ్దములాచరించెనీతడుతపము। స్తోకగుణాయీపుణ్య। శ్లోకునిగరుణార్ద్ర
దృష్టిఁజూడగవలయున్॥క॥ ఏవరమిచ్చెదవీనికి। నీవునువరమిమ్ము నాకునీకును ఛేదం। బావి
ష్కరింపవచ్చునె। యేవారికినైనబర్వతేశ్వరతనయా॥వ॥ అనిపలికిపరమేశ్వరుండాయా
జ్ఞదత్తికేయక్షకిన్నరగుహ్యకలోకాధిపత్యంబునుసఖ్యంబునునిచ్చెభవానియు॥సీ॥ ఎడమ
లోచనము గ్రుడ్డైగసిగవ్వయు బోలెనుర్బూతలూగుచునుండుఁగాక। కుడికన్నుతారకాగో
ళంబుపల్లయైయొండులోచనములోనారయుఁగాక। యీశుండుగృపసేసియిచ్చినట్టివరం
బులట్లయగాకనియానతిచ్చె। నాయొప్పిదమునకసూయసేసితిగాననభిధఁగుబేరుండవ
గుముగాక। కాశియందీవునిలిపినకాలకంఠ। దివ్యలింగంబుసర్వసిద్ధిప్రదంబు। నఖిలలోకాభి
వర్ణనీయంబునిఖిల। పాపహరమునునగుఁగాకభవ్యచరిత॥వ॥ అనిపార్వతీదేవియతనిగా
రవించెనిదియాజ్ఞదత్తిపుణ్యచరితంబు॥మ॥ ధనవంతుండగుబుద్ధిమంతుఁడగువిద్యావంతు
డౌసాధునం। దనవంతుండగుభ్రాతృవంతుడగుగాంతావంతుడౌనిత్యశోభనవంతుండగుగీ
ర్తిమంతుడగుసత్ప్రాధాన్యవంతుండగున్। ధనదాధీశ్వరమానవోత్తముడుసందర్శించికా
శిస్థలిన్॥వ॥ విశ్వేశ్వరశ్రీమన్మహాదేవుదక్షిణభాగంబునగుబేరేశ్వరస్థానంబునందుగుబేరే
శ్వరుసేవించినవారికణిమాద్యష్టైశ్వర్యంబులుసిద్ధించుననియిట్లుయాజ్ఞదత్తికినభిమతం
బులుప్రసాదించిదేవుండుదేవీసహితుండైవిశ్వేశ్వరంబైనపదంబుప్రవేశించెనిప్రకారంబు
నశంభుతోజెలికారంబువడసిధనదుండు॥సీ॥ ఏపట్టణమునకువెలదోటనందనారామంబు

వెలిచైత్రరథవనంబు। క్రీడావిహారదీర్ఘికాకరయేపురమునకుమధురామృతాంబుపూర్ణమానసం
బు। మాణిక్యముకురబింబంబుకైలాసమేనగరివారవధూజనప్రతతికి। నెపతిపోలి మేరయిం
తయంతనర్గానిదవ్వునందున్నయుత్తరపుదిక్కు। పద్మినితోడనైనయప్పటుభేదనంబు। రాజ
ధానిగదారకారాజమాళి। రాజితంబైనకృపపెంపప్రాప్తగాగ। రాజరాజ శేరను నేలెరా
జసమున॥వ॥ఆరాజరాజు రాజీవభవహరిపురందరాదిబృందారకమకుటసంధానితమందా
రమాలామకరందబిందుధారాధౌత చరణారవిందుమందరాచలమంథాన మథ్యమాన
దుగ్ధజలధిగర్భాదిర్భూతకాలకూటకృపీటభవపిండగండూషాకళంకితకంఠమూలోపకం
ఠకంఠోక్తభువనరక్షాదాక్షిణ్యదాక్షాయణీకుచకలశపాళికేళికస్తూరికామకరికాముద్రా
భిముద్రితోరఃకవాటుబశ్వల్లలాటుగుటిలసుధామయూఖశకలపిచికిలకలికాకల్పితావతం
సుబాంసుక్రీడాపరిచయపేశలంబగు శైశవస్నేహానుబంధంబునంబోలె నిరభిసంస్నేహ
బాంధవంబునభజియించునదియక్షాధిపలోకసర్వరూపంబీయాఖ్యానంబు సర్వపాపహ
రంబింకనీశానలోకస్వరూపంబువివరించెదమూకర్ణింపుము॥ గీ॥ అలకయక్షులమహోద
యమనుపురంబు। బ్రాహ్మణోత్తముయీశానురాజధాని। యందునుండ్రు జటైకసాడాదులయి
న। పదురునాక్కుండ్రురుద్రులుపారిషదులు॥సీ॥ఫాలభాగములనంబకములందతికినినవతం
సశిరేఖలందతికిని । డమరుఖట్వాంగఖేటకములందతికినిహస్తిచర్మపుటంబులందతికిని।
శ్యామకంఠప్రదేశంబులందతికినినాపవాహ్యాత్యపంబులందతికిని। బవమానభుకృలాపం
బులందతికినినాపాండుదేహంబులందతికిని। నందతికినగ్నితాపతప్తారకూతు। పాటలచ్ఛా
యఘనజటాబంధనదులు। చేటగొనజాడుమీశానుదిక్కునందు। బ్రాహ్మణోత్తమరుద్రులు
పారిషదులు॥వ॥ ఇందు నానందకాననంబునందునీశానదేవుదివ్యలింగంబుప్రతిష్ఠించియా
రాధించితత్ప్రసాదంబుననీశానదిక్కునందుశాశ్వతంబైనయైశ్వర్యమొందువారు॥గీ॥ కా
శినీశానదేవుశ్రీకంఠుగొలిచి। కాంచుమనుజుడుహృదయసంకల్పసిద్ధి। కాశికాక్షేత్రమష్టది
క్పాలకులకు। గామనావాప్తిసంకల్పకల్పతరువు॥వ॥ అనినవినియనంతరంబకొంతదవ్వరిగిశి
వశర్మయిట్లనియె॥సీ॥ ఆవేశచూర్ణంబులఖిలేంద్రియములకుశృంగారరససముజ్జీవన
ములు। శంబరాంతకభుజాజయకీర్తిమహిమలుకోకదంపతికిదృక్కూలశిఖలు। బ్రహ్మాండపు
రవీధిరత్నతోరణములుయామినీకర్పూరహారలతలు। నీరదాధ్వాంభోజనీబిసాంకురము
లుకుముదకాననములకూర్చుచెలులు। గరళకంఠాట్టహాసంబుగర్వరేఖ। కైటభారాతినవ
నాభికమలశోభ। చంద్రికలుగాయుచున్నదిసాంద్రలీల। భువనమిదియెద్దిపరమభాగవతు
లార॥వ॥అనినబుణ్యశీలసుశీలురిట్లనిరి॥చ॥మధురాపట్టణవిప్రముఖ్యశివశర్మాదేవశాస్త్రా
గమాం।బుధిచంద్రోదయచంద్రలోకమిదియాప్రోతేలుచుండుంగళా। నిధియాత్మీయమ
యూఖకందళశిఖానిష్ఠ్యూతధారాసుధా।విధులక్షానుగభస్తితప్రమగు నీవిశ్వంబురక్షిం
చుచుఁ॥వ॥సర్గాదియందుశతానందుండు నేత్రంబులనుమరీచిహృదయంబునభృగువుశిరం
బుననంగిరసునుదానంబునబులస్త్యవ్యానంబునబులహునపానంబునగ్రతువుప్రాణంబునద
క్షుశ్రోత్రంబునఁత్రిసమానంబునవశిష్ఠుసంకల్పంబునధర్ముసృజియించెనందునత్రియనుమ
నీశ్వరుండు॥క॥త్రిసహస్రదివ్యవర్షము।లిసవృశధృతినాచరించెనాతప్పుడవముఁ।విను

మానమతనితేజో।రసపూరము నెగసెబ్రహ్మరంధ్రిమమొవఁ॥సీ॥ బ్రహ్మరంధ్రిమమొవ
చారియయ్యింద్రియద్రవమోశీగ్లైనేత్రములలోన। నేత్రగోళంబులునిండంగబర్వియావీ
ర్యంబుగలధౌతవిమలకాంతి। దిధారలైపాతెపదిదిక్కులంపూనుసవరాపగానిర్ఝరము
నుబోలె। స్రవియించుచున్నయాపరమధాతురసంబుధరియించిచూలయ్యెవశోదిశలును।
నెలలుతొమ్మిదిమోచికాష్ఠలుగఠోర।గర్భలైకూతిమాసంబుగదియుటయును।సర్వధారం
బుభరియింపశక్తిలేక।ప్రాలెభూమండలంబుపైవడకెవడకె॥వ॥ఆదిగ్దేవతలగర్భంబునసంభ
వించినతేజంబేకీభవించిచందురుండైయఖిలజగద్ధితార్థంబయ్యాసనంపభవు సాజ్ఞసతని
వ్యస్యందనంబెక్కి యష్టావశద్వీపంబులంజరియించితనకుందానవృద్ధిబొందెనతనితేజోని
స్పురణంబున సకలజగదుపకారంబగునదీనివహంబుద్భవించెనట్లు వతిరంచియాసుధాక
రుండవిముక్తస్థానంబుననమృతలింగమయనీశ్వరుజంద్రశరాళింబ్రతిష్ఠించియమృతోదంబ
నుకుండంబునిమిరాంచితత్సమీపంబునబహుదివ్యవర్షంబులుదపంబుచేసియద్దేవునిప్రసా
దంబుననోషధీతోయంబులకునగ్రజన్ములకురాజయ్యెనమ్మహాదేవునసుగ్రహంబునన వెండి
యునాజైవాతృకుండు॥ఉ॥వీటికిదానకంబయినయత్తుశరాసనవైరిజూటికా। కోటికిమల్లి
కాకుసుమగుచ్ఛముదేపవహించుశైకొనుఁ। చాటలిమంబుమానసపరిపాకవినోదసాళబా
ర్వతీ।పాటలగంధిచారుపదపద్మనఖంబులకొత్తలత్తుకఁ॥గీ॥ రాజరాజయిపాలించెరాజస
మున।వసుధయెల్లనేకాతపవారణముగ।గాశికాక్షేత్రమునబెద్దగాలమేని।దపము చేసెనాబ
హులఖేదంబువాయ॥వ॥అతడుహిరణ్యగర్భబ్రహ్మత్రిభృగువులుద్విజులుగాహరిసదస్యుం
డుగారజనీకుహూమ్యాప్తిపుష్టిప్రభావసుకీర్తిధృతిలక్ష్ములసంభోమ్మంద్రుధర్మపత్నులతో
డంగూడియుమామహేశ్వరప్రీత్యర్థంబురాజసూయాధ్వరంబునానర్చియపార్యంబైనయౌ
దార్యంబున॥ఉ॥దక్షిణయిచ్చెముజ్జగముదానగుణప్రవరుండతండుషా।లాక్షునిసన్నిధిక్షి
మఖసమాపనకాలమునందుదారకా।ధ్యక్షుపుకాశికాపురమునందుసదస్యులకుఁబ్రసా
దసం।రక్షితసర్వవిష్టపుడురాజుప్రతాపవిరాజమానుడై॥గీ॥ఇందుకుండంబుకెలవజంద్రేశు
నొద్ద।గాశిలోపలనవిముక్తకంఠసీమ।దపము చేసినచోటనధవళకిరణు।డాచరించెనురా
జసూయాధ్వరంబు॥వ॥ఇట్లురాజసూయాధర్వంబుచేసిసుధాకరునభృథస్నానానంతర
మున॥సీ॥సకలలోకాహ్లాదసంధానహేతువైవెలయునీకౌముదీవిభ్రమంబు।వర్తింతునీవునా
మూర్తిభేదంబులందొకమూర్తివైసమగ్రోదయమున।శ్రీకాశిలోబ్రతిష్ఠించినాడవునన్ను
జంద్రేశ్వరుండనుసంజ్ఞగూర్చి। బ్రహ్మదత్తంబైనరథమెక్కియవలీలదిరిగియష్టాదశద్వీపము
లను।నాహరించితిరాజసూయాధ్వరంబు।దత్పరతమీఅద్వైలోక్యదక్షిణముగ।జంద్రనీయ
ట్టిధన్యుండుజగతిగలడె।యనుచువర్ణించెరాజుఖట్వాంగపాణి॥వ॥ ప్రతిమాసంబునమా
ర్గమాదివసంబునజపహోమార్చనధ్యానదానబ్రాహ్మణభోజనంబులుచంద్రేశ్వరసాన
మునజేసిననంతఫలమునొసంగుసెవ్వండేనిమత్కులంబునగుహూయోగంబునజంద్రోద
యవారినభిషిక్తుండైచంద్రేశ్వరుసందర్శించివసురుద్రాదిత్యతర్పణంబొనర్చునన్నరుండుపి
తృప్రసాదంబువడయుననిపితృపితామహులాస్ఫోటింతురసవెండియు॥సీ॥ప్రత్యష్టమితిథి
బ్రబలిచతుర్దశిసిద్ధయోగీశ్వరీదేవియోగపీఠి। కాధిరూఢభవానిసకఠోరశశిమౌళిహాటక

తాటంకహారకటక। కేయూరమేఖలాకింకిణీకంకణాద్యఖిలదివ్యాభరణాభిరామ। బింగళాహ్వాయానమద్బృందారకశ్రేణి నాదిభైరవశక్తినఖిలజనని। గాళిజంద్రేశదేవోపకంఠనిలయ।జంద్రకుండోదకంబునజలకమాచిరి।గంధపుష్పోపహారాదికల్పనములు। నేవసేసినవిఘ్నంబుచేరకుండు॥వ॥ఇది చంద్రలోకమాహాత్మ్యంబీయుపాఖ్యానంబువిన్నఖుబరియించినను జనులనకాయురారోగ్యైశ్వర్యంబులుసమగ్రంబులైసంభవించుననినవిని శివశర్మహాశీలసుశీలురకిట్లనియె॥గీ॥భాగవతులారభాగ్యసంపన్నులార।యింతయొప్పనెయుండు లోకమెట్టియెదుర।గగనలక్ష్మిలతాతన్వికబరిమీద।సంతరించినముత్యాలజల్లివోలె॥వ॥ ఈలోకవృత్తాంతంబువినవలతుంజెప్పుండనినతనికివారలిట్లనిరి॥సీ॥ సర్గాదిబరమేష్ఠిచరణంబుపెనుద్రేలదక్షుండుపుట్టె నాతనికిబుట్టె।రజువంద్రుకన్యకలాకన్నియలురూపలావణ్యలీలావిలాసవతులు। రోహిణీప్రముఖలారుక్మగౌరాంగులుశివుగూర్చియాచరించిరితపంబు।గాశిలోదివ్యలింగంబునక్షత్రేశసంజ్ఞంబునాకప్రదేశమునవిలిపి।చరణదరియందుసంగమేశ్వరునియొద్ద।దివ్యవర్షసహస్రంబుద్రిపురవైరి। మెచ్చిపొడచూపియడుగుండుమీరువరములనినవారలిట్లనిరిగాలాంతకునకు॥క॥నీయట్టివాడుపురుషుండౌయెడుమాకభవయనినట్టిదమీకున్।నాయకుడయ్యెడుననిదా। ఙాయణులకువరమానీలకంఠుండొసగెన్॥వ॥ వెండియుసమస్తజ్యోతిశ్చక్రంబునందుమనగ్రగణ్యలయ్యెదరుమేషాదరాసులకుం గారణంబులయ్యెదరోషధీశ్వరుండుబ్రాహ్మణాధిపతియైనతారకాపతికింబత్నులయ్యెదరుమీచేతంబ్రతిష్ఠితంబైన నక్షత్రేశలింగంబుభజించువారలకు భోగమోక్షపదంబయ్యెడుమవ్వాంకలోకంబునకుమీలోకంబూర్ధ్వలోకంబుగాగలయదిసర్వతారకామధ్యంబున మీరుమాన్యలయ్యెదరనియానతిచ్చిశివుండంతర్హితుండయ్యెనిదితారకాలోకవృత్తాంతంబనినవినియనంతరంబమ్ముందటబుధలోకంబుగనుంగొని॥సీ॥ ప్రతిబింబమోకానిరజనివల్లభువకధ్యాహారమోగాని యమృతరుచికి।వినిమయంబోకానివిధునక్షత్రాదేశమోకాని యత్రినేత్రోద్భవునకు।వీప్సయోకానిపూవిలుకానిసఖునకునామ్రేడితమొకానియబ్ధిజునకు। నభిధాంతరమొకానియరవిందవైరికిసారూప్యమోకానిచందురునకు।ద్రుమికయాడ్చినవాడుభర్గునికిరీటు।కోటికాభరణంబైనకువలయాప్తు।మిగులజక్కనికొడుకంద్రుమింటినడుమ।గ్రహములందీతడెవ్వండొగణములార॥వ॥ ఈతడీలోకంబుసంభ్రమమయంబు విలాసమయంబురాగమయంబుశృంగారమయంబునుగావించుచుజత్తురాకర్షణ సిద్ధాంజనంబుమనోవశీకరణమంత్రంబునఇంద్రియావేశచూర్ణంబునగౌతుకంబునకు సంతోషంబునుసౌభాగ్యంబునకుసిద్ధయోగంబునుమన్మధునకుజన్మాంతరంబునుయౌవనంబునకు సామ్రాజ్యంబునుగల్పించుచున్నవాడు షోడశవర్షదేశీయుండీగ్రహగ్రామణియెవ్వండనిన బుధ్యాశీలసుశీలురుశివశర్మకిట్లనిరి॥మ॥వినుమధురామహానగరవిప్రకులోత్తమబ్రహ్మవంశవర్ధనశివశర్మపుణ్యకర్మకథల్ పరిపాటిజెప్పగా।వినవతిమాత్రదూరమగువిష్ణుపదంబునతోగుచున్నచో।మనకుబథప్రయాసములుమానెడువిఘ్నములుండవెలంగెడున్॥వ॥ఇదిబుధలోకంబు॥సీ॥రాజసూయమహాధ్వరంబెవ్వడొనరించెద్వైరిలోకక్షయాంతకార్యంబుగాగ। వ్వాని ప్రియభామలిరువదేడ్వురునలధవళాయతాక్షులుదక్షసుతలు।మన్మథాతంకజటా

మకుటకోటికినెవ్వడవతంసకుసుమాల్యతవహించె। నెవ్వడునలువనేరెక్కయేష్టాదశద్వీపాలినసిహారుదిరిగెలీల।జంద్రికాపాండుకౌశేయశాటియైన।యతనుజగజంపుగొడుకెవ్వడవ్విభుండు।పెద్దగాలంబుముత్యాలగద్దెయెక్కి।వసుధబాలించెనేకోష్ణవారణముగ॥గీ॥శైశవంబునశాస్త్రంబుజదువవచ్చి।గురునిప్రియభామయనిచేయుబరమభక్తి।యెవ్వతెకునట్టితారపూర్ణేందువదన।నాటనుండియుగామించెనలినవైరి॥మ॥ జడచొల్లెంబునుబట్టుదట్టియునురత్నహాటకాలంకృతుల్। మెడహారంబునుమట్టెవన్నెయగుచున్లీలావిలాసంబులుం।పడరంజేయుచునయ్యామినీధవుడువిద్యాభ్యాసకాలంబులన్ । నిడువాల్గన్నులకుంబ్రమోదమొసగున్నిత్యంబునుందారకున్॥సీ॥ఆచార్యుప్రియభామయనికొన్నిదివసంబులిచ్చగింపదుతెప్పలిక్తిచూచు।నుల్లమువ్విళ్లూరనాకకొన్నిదినములువీక్షించుజూడనివేళయందు।నాకకొన్నితిథులుగర్భోక్తిచాతుర్యంబుమెఱయనేకాంతంబమేలమాడు।నాకకొన్నిఘస్రంబులోక్కొక్కనెపమునననంగాంగసంస్పర్శమాచరించు।వలచిపైబడునాకకొన్నివాసరములు।హృదయమునరాగసంపతలిగురుకొలిపి। కవయదొడగినయదియాదిగాగనునిచె।జందురుడుతారశుద్ధాంతసదనభూమి॥గీ॥చదివెగురునొద్దధర్మశాస్త్రంబుదొలుత। బరమవిశ్వాసతాత్పర్యభక్తిగరిమ।జదివెజంద్రుండుకామశాస్త్రంబుపిదప। వవిరుపాన్పుననసురక్తిదారయొద్ద॥గీ॥ఆదిగర్భేశ్వరుండౌటయనుచితంబు।మిగులజక్కనివాడౌటమేలుగాదు।పాపమభినవయౌవనోద్భాసియగుట।యరయమంచిగుణంబులయవగుణములు॥వ॥ అనినయనిదానంబైనస్వాతంత్ర్యంబునసనుగుతూహలబహుళంబైనస్వభావంబునను దైన్యప్రతిరక్షంబైనయౌవనసారంభంబుననునెవ్వనికేమనోకారంబుపుట్టకుండునెయదియునుంగాక॥సీ॥ఘనతరాహంకారకాలకూటవిషానలాభీలములుయుగటాక్షాంచలములు।దుర్వారతరతీవ్రగర్వగళగ్రహాకలితగాఢదవ్యఘుర్ఘురమూమాటు। యస్మితాసంప్రభూతస్తయూపస్మారవిస్మృతధైర్యంబువినయగరిమ।యుద్దామదర్పభారోష్ణదాహజ్వరారంభసంభృతవికారంబుమనసు।చరణచంక్రమభిరామసన్నిపాత।సరణిసర్వాంగభంగంబుజనపతులకు।భూభుజలతప్పెయ్యదివారిబొందియున్న।ధరణిసామ్రాజ్యభూతంబుతప్పగాక॥సీ॥ భువనైకధన్వి చేబుష్పాయుధునిచేతబ్రసవాస్త్రమునవేటువడనివాడు। నతిగాఢమైనక్రోధాంధకారంబునఁగన్నులనంధుండుగానివాఁడు । నిర్ణిబంధనలోభనిద్రాభరంబునఁబారవశ్యంబుచేఁబడనివాఁడు।లక్ష్మీకటాక్షవిలాసదుర్మదమునమనములోపలనన్నుకొనినవాఁడు।లేడుభూపతిగలిగెనేవాడునృపుడె।విశ్వధాత్రీజనులపాలివేల్పుగాక।బాహ్యశత్రులబరిహరింపంగవచ్చు।నంతరరులనువర్జింపనలవిగాదు॥వ॥అదియట్లుండెదదీయవృత్తాంతంబువినుమనియిట్లనియె॥గీ॥తాల్చెగర్భంబుదారసుధాకరునకు।గువలయేక్షణరాగంబుగ్రొత్తలుసాగ।జంభరిపుదిక్కుప్రత్యూషసమయముననుదామరసబంధుగర్భంబుదాల్చినట్లు॥గీ॥గర్భసంస్థితుడగుగ్రహాగ్రణివిశుద్ధస్థితయశస్ఫూర్తివెలిబ్రకాశించెననగ।దారమైదీగనికచలోధ్రప్రసూన।పాండురచ్ఛాయనొయ్యొయ్యబలుకబాఱె॥గీ॥గర్భసంస్థితసద్గుణగౌరవమున।బోలెగాత్రంబుభరియింపజాలదయ్యె।నమృతధారారసాస్వాదసముపజాతతృప్తియనుబోలెనాహారతృష్ణవదలె॥శా॥ప్రత్యుత్థానముసేయపెద్దలకునాప్రౌఢేందుబింబా

స్వామి। ప్రత్యూహస్థిరభక్తిభారమున దోరంబయిన గర్వంబుచే। నత్యంతాలసయయ్యె నగ్గు
రుజనంబం దంబహింపగా। బ్రహ్మణ్యాసన్న సఖీసమర్పితకరాబ్జాతావలంబంబునన్॥క॥అంగ
నయొక్క్రాకమణియు। తుంగమణిస్తంభయష్టితోఁ జొత్తగిలున్। మంగళభవనాంతరమున।
బంగారుబొమ్మంగు సాలభంజికపోలెన్॥ఉ॥ బింబఫలాధరోష్ఠి మణిభిత్తిప్రటంబులయందు
సాత్మబింబంబుగ రావలంబన సమర్థము గాఁ దిగోరు గేలిసో। ధంబుపయిన్ సమున్నతని
తంబపయోధర భారగర్భభారంబున గోమలాంగకము రాట్పడ గేళివిహార వేళలన్॥గీ॥భ
వనశృంగారవనలతాపల్లవములు। నబలకైసండ పట్టుటయప్పటంబె। విహృతసౌధమణిస్తం
భవిస్ఫురంపు। కంపళులనూతగొనఁబోవు గర్భగరిమ॥గీ॥పనులు వంపంగజాలదు ప్రాణ
సఖులు। భవనకార్యప్రవృత్తికై పద్మనయన। తానుగర్భభరాలసత్వంబుకతన। జేయజాలదు
మటి వేఱచెప్ప నేల॥వ॥అటమున్నెక్కుడు కేలిశైలమున నత్యాగోహణంబాచరించు టక్కై
నెప్పలికతియలే నగుచు సంసూచించిన న్గాంతయొక్కటు సంత్రాసమునొందు జన్నుగ
వయూకంపింపగా నిండుపే। కటితీభారంబున జేసి ధీరహృదయలే గారాదిగర్భేశ్వరలే॥వ॥
అంతనట బృహస్పతి పత్నీవియోగవేదనాదూయమానమానసుండై చంద్రుండు చేసిన యప
రాధంబు హరిహర హిరణ్యగర్భులకు నింద్రాది సురులకు నెఱింగించిన॥సీ॥తగవుగావని యొ
మంత్రము శివ్రత్రాతయును చితంబనియొహలు తారనుండు। పాతకంబని చెప్పిపలికె దండధ
రుండు దౌరాత్మ్యమనియెను దానవుండు। ముష్కరుడతని చెప్పెనోయాధినాయకుడ వక్కీ
తిగనునితోడు నాడె గాలి। యన్యాయమనియె గుహ్యకసార్వభౌముండు గాదుగావనియొ
శాక్కరగమనుడు। హేతువృత్తాంతములు చూపిరెల్లసురలు। నన్వయవ్యతిరేకమార్గాను
వృత్తి। యుక్తి చెప్పిరిమొత్వర్థమువకళత్రాంతు। నమరగురునకు సుగుడనిడ యొద్దార॥ అంత॥చ॥
ప్రముఖులతోడగూడ ననత్రుత్థైర నమోరత్రరాట్పహాసుడై। శమననిరోధిబాకుటయు జంద్రుడు వే
ల్పులతో నెనిచ్చిన। న్నను నముదార కాముయమనంగనభోంగణభూమి దారకా। సముదయ
భీతిహేతువయి సాగెబు దారికి నబ్బవైరికిన్॥గీ॥ ఈశ్వరునితోడ నని సేయ నెట్లువచ్చు। నన్యుల
కునెంతవారికి నాగ్రహమున। నీశ్వరుని మాతిఁగావున నెది రినిల్చి। యుద్ధమొనరించె గాక
యనుష్ఠకరుడు॥అప్పుడు॥శా॥చండీశుంబాదివెన్ని శాకరుడ నష్టంభంబు జృంభింప బ్రహ్మాండ
క్రోడము శింజినీధ్వనులచే నాఘూర్ణనం బొందను। చ్చండాటోపభుజాపలేపకలనాసం
రంభ నత్రిభవ। గ్గాండీవప్రవిముక్తనిశితమహాకాండప్రకాండంబులన్॥వ॥ఇవ్విధంబునం
బ్రతిఘటించి కొంతింపరానిమగంటిమిం జెచ్చు వెరిగికలువలనెచ్చెలి చిచ్చుబుమియు శిలీము
ఖంబులపాడల గ్రుచ్చియూర్ధ్వ శంఖంబు పూరించి సింహనాదంబు సేసి గాండీవజ్యారావంబు
రోదసీకుహరంబు నిండ చండమహాకాళ నికుంభ కుంభోదర వీరభద్రాది ప్రమథవర్గంబుతో
డంగూడ దన్ను నొప్పించిన గగోపించి కించిదారజ్యమానలోచనాంచలుండై లలాటలోచ
నుండు ప్రవనిశాటతాటంకినీకపోలకస్తూరికాకరముకరికాముద్రాద్రోహియు జలంధర హృ
దయగర్వసర్వంకషంబును సింధురాసుర శిరఃకూటపాకళంబును దక్షాధ్వరమృగధ్వంసనక్రీ
డాన్వంసంబును దుషారగిరికన్యకాఘూర్ణవల్లిలాసరేఖాలలితశృంగంబును నగు నజగవం
బువ బ్రహ్మశిరో నామకంబయిన దివ్యాస్త్రంబు సంధించిన॥శా॥ఆకంపించె జగత్త్రయంబు దెస
లల్లాడన్ సముద్రంబులు। ద్రేకించెన్ భయమందె భూతలము భేదిల్లెన్ మహీధ్రంబులున్। శ్రీ
కంఠుండవికుంఠవిక్రమమునన్ దివ్యాస్త్రముం గూర్చి నా విల్లాకర్ణాంతముగా వెసందివిచి
శీతాంశున్నిరీక్షించు నంతన్॥గీ॥అప్పుడడ్డంబు సొచ్చి పద్మాసనుండు। ప్రమథనాథుని దోషసం

హరిమ మమాన్చి। చంద్రునికి బుద్ధిఁ జెప్పి మాత్సర్యము డిపి। యాలినిప్పించె నయ్యె చ ధ్యాను
జునకు॥చ॥ అమృతమయుండుగావున సుధాంశునితోడి సమాగమంబునన్। రమణికశుద్ధితే
దనుచు బ్రహ్మహరీశులు సంఘటింపగా। నమరగురుండు గైకొనియె నంబుజలోచనఁ దారఁదా
రకా। రమణముఖిం దృజించెను దురాజును భామిని నెట్టకేలకున్॥వ॥ అనంతరంబ గర్భ౦
బాలోకించి గురుండు దానికిట్లనియె॥గీ॥అతివ యీగర్భమెవ్వరికై తిపోప్రమ। చంద్రునికొ
నాకొయని రహస్యమునడిగె। సిగ్గుపడి యెంతయడిగినఁ జెప్పదయ్యె। నాంగీరసునకుఁ దా
రతారాధిపాస్య॥గీ॥ చెప్పకున్నఁ గోపించియిషీకయొత్తి। చూలుగరగంగవైవంగఁ జూచెగు
రుడు। వేల్పు రాయిందుముఖి చూచి వెఱక చెప్పు। నిజము చెప్పిన నీకు నే నెగులు లేదు॥ఉ॥ న్నావు
డు దారయొక్కవచనంబును బల్కకయూరకుండెల। జ్జావనతాస్యయై సరసిజాసనుడప్పు
డు చేరవచ్చియో। దేవినిజంబు చెప్పు హిమదీధితి సంగతినైన గర్భమో। జీవుడు దొంటికాల
మున జేసిన గర్భమొ యంచు బల్కినన్॥గీ॥తోయజాతదళాక్షి కేల్దోయిమొగిచి। పలికె నె
త్తమ్మిచూలితో బ్రస్ఫుటముగ। వనజసంభవ తారకావల్లభుండు। చూలు చేసినవాడంచు సూ
త్రఘణతి॥వ॥గురుండును దారకు జన్మించిన కుమారుని జంద్రునికిచ్చె జంద్రుండు నిజనందను
నకు బుధుండను పేరు పెట్టె బుధుండును దండ్రియనుమతి వడసి కాశికరిగి బుధేశ్వరుండను లిం
గంబు ప్రతిష్ఠించి పెద్దగాలంబు తపంబు చేసి యా బుధేశ్వరలింగంబునందు సాక్షాత్కరించిన
విరూపాక్షుం బ్రస్తుతించి యమ్మహేశ్వరువలన నక్షత్రలోకంబునకు నూర్ధ్వంబుననున్న యీ
లోకంబునక ధీశ్వరుల డయ్యె॥గీ॥చంద్రకుండ చంద్రేశ్వర స్థానమునకు। బ్రాగ్దిశాభాగమున
యందు భక్తినరుడు। గాశికాక్షేత్రసీమ బుధేశు గొలిచి। పరమరోధంబు దప్పడు ప్రాణవిరతి॥
గీ॥అనుచు గోవిందకింకరు లనఘమతులు। బుధుని కథ చెప్పుచుండ నంభోదవీధి। బోయె దివ్యవి
మానంబు పుణ్యకర్మ। కరుల నెలవైన శుక్రలోకంబుడాయ॥వ॥అప్పుడయిద్దఱు శివశర్మకిట్లనిరి
నిశితశతక్రతుప్రయోగ ప్రక్రియాక్రమసమర్థ శుక్రలోకంబిదియిందు దానవగురుండు గా
వ్యుండధివసియించు నా భార్గవుండు భర్గువలన వర్షసహస్రంబు కణధూమంబాహారంబుగా
దుస్సహంబైన తపంబాచరించి మృతసంజీవనీవిద్యారహస్యంబును నఖిలంబుగా నెఱింగినాడు
గీ॥ఎఱుగరీవిద్య నెవ్వారు నిజ్జగమున। బ్రహ్మవంశాగ్రగణ్య వాక్పతి మొదలుగ। గుహుడుద
క్కంగ గరటివక్త్రుండు దక్క। బార్వతీదేవి దక్కంగ భవుడు దక్క॥గీ॥ హరునితోడ విరో
ధించి యంధకుండు। యుద్ధమొనరించు చోక్కనాడోహటించె। నజగవాస్త్రముత్తఘునని శాతా
ర్థచంద్ర। బాణనిర్భిన్నవక్షః ప్రపాతుడగుచు॥వ॥ కాలకంధరునకు నంధకాసురునకు నైనయ
మ్మహాయుద్ధంబున నీల్గిన రాక్షసుల నమృతసంజీవనీ విద్యాప్రభావంబున భార్గవుండు బ్రతికిం
చుచుండె దండనికుంభ కుంభోదర ప్రముఖులగు ప్రమథులు పరమేశ్వరునకిట్లనిరి॥సీ॥ దేవ
మహాదేవ త్రిపుర దైత్యధ్వంస యభవ మా విన్నపము వధరింపు। మీ చేత బడసిన మృతజీవనీవిద్య
బ్రతికించుచున్నాడు భార్గవుండు। దైత్యవర్గము నెవ్విధంబున మాకెట్లు జయము సిద్ధించునా।
జంద్రమౌళి। నందికేశ్వరు బంచి బంధి గ్రహణలీలగావ్యు దెప్పించి శ్రీకంఠరుండు। గరతలము
న బడదిఫండు కాంతి నతని। దాల్చి దధితోడి చలిదిముద్దయును బోలె। విషము మ్రింగిన పెన్ను
ద్ది వేల్పు తేఁడు। మనసిజారాతి మ్రింగిగట్టినగ ద్రేప॥వ॥అంధకాసురుండును భార్గవుండు లేని

పిమ్మటంగొంత కాలంబునకుం గృతాంతవమను చేతహతుండయ్యెబహుకాలంబు కాలకంతు
జఠరగోళంబునం దుండి కావ్యుండును॥ మ॥ ప్రవియించెన్ దుహినాంశుశేఖరుని మేఢ్రద్వార
మార్గంబునన్। గవిశుక్లంబై శత్రుణంబున నిజాకారంబు దాల్చెన్నన్। భవవిద్వేషిని జాత్మసం
భవుని గాభావించి పీడొక్కట్లెభా। గణవునాతండుదపంబు సేయనరిగెన్ గాశీపురీసీమకున్॥
వ॥ అరిగి యానందకాననంబున లింగప్రతిష్ఠ సేసి యాలింగంబునందు విశ్వేశ్వర శ్రీమన్మహా
దేవుభావించుచుం జంపకదుత్తూరకరవీరకుశేశయమాలతీకర్ణికారకదంబవకుళోత్పలమల్లి
కాశతపత్రసిందువారకింశుకాశోకపున్నాగనాగకేసరతులద్రామాధవీపాటలా బిల్వామం
దారద్రోణగ్రంధిపర్ణదమనచూతపల్లవదర్భతులసీనంద్యావర్త దేవదారుకాంచన
మార్వాంకురాదుల శంకరుననేక కాలంబారాధించి శుక్రుండీలోకంబునకధీశ్వరుండయ్యె॥
క॥ వారాణశి శుక్రేశ్వరు। నారాధించిన నరుండు ప్రాపించు సమ। గ్రారోగ్యాయుఃపుత్ర। శ్రీ
రాజ్యైశ్వర్యశౌర్యచిరసౌఖ్యంబుల్॥ వ॥ అటనూర్ధ్వంబున నున్నయది లోహితాంగలోకం
బు॥ సీ॥ తొల్లి దాక్షాయణిలోఁ బాసి శంభుండు విరహసంతాపాగ్ని వేగుచుండె। నావేళనా
క్కానాడ భవు ఫాలంబునం బ్రస్వేదబిందువుత్పన్నమయ్యె। బరిపక్వకూష్మాండఫలసన్నిభం
బై సయాఘుర్ఘరాజలకణంబవని వ్రాలె। ప్రాలితత్క్షణమయవ్వసుమతీస్థలమునం బద్మరాగోప
ల ప్రతిమ కాంతి। నొక్కదివ్యకుమారుండై యుండెనెదుర। నతనినందనుం గా శంభుండాదరిం
చె। ధాత్రియును వానిభావించె బుత్రుగాంగ। నతండు ప్రీతిని తపము సేయంగగోరి॥ సీ॥ భాగీర
థీగంగ ప్రవహించు నేపీటి పరిసరంబు ననుదగ్భాగమునను। కరుణాతరంగిణి వార్నిర్ఝరము
లతోనలివేణియే పీటియవధిగూడెం। దత్తంబుహుతమును దత్తంబు నేపీటయైదుగ్రోసులని
త్యనమృతలక్ష్మి। వలచు నేసీటికవ్యాజరాగస్ఫూర్తి శైలకన్యకకంటెం జంద్రమౌళి। యట్టి
కాశికి గుర్వాజ్ఞ నరుగుదెంచి। పరమనైష్ఠికుడగుచు దపంబొనర్చె। గలుషసంతానకాననాం
గారకుండు। దారకుండుభూతధాత్రికంగారకుండు॥ గీ॥ పాంచముద్రమహాస్థానపదమునం
దుగంబళాశ్వతజేశోపకంఠభూమి। నిష్ఠనంగారకేశు బ్రతిష్ఠ సేసి। కాంచెనీలోకమేలనం
గారకుండు॥ వ॥ ఇది యంగారకలోకవృత్తాంతంబు॥ క॥ అడవీక్షింపుబృహస్పతి। పదముధ
రామరవరేణ్యబహువిధశుభసం। పదలకునాస్పదమీతండు। చదివినవాడర్థశబ్దశాస్త్ర
మఖిలమున్॥ వ॥ అయ్యాంగీరసుండు గాశీక్షేత్రమునకరిగి యందు దన పేర శంభులింగంబు ప్ర
తిష్ఠించి తత్సమీపంబున బహుదివ్యవర్షంబులు దపంబు సేసి తనకుం బ్రత్యక్షుండైన విరూపా
క్షునిట్లని సంస్తుతించె॥ తోటకవృత్తము॥ జయశంకర శాశ్వత చంద్రధరా। భయనాశ గిరీశ్వ
రభక్తిపరా। నయనత్రయభాస్వర నాగహరా। యయవర్ధనశాంతదయామధురా॥ తోట
కవృత్తము॥ భువనాననపావనభూతపతీ। భవపన్నగభూషణభద్రకృతీ। శివదేవమహేశవి
శిష్టమతీ। భవభంగఫలప్రదపాపహృతీ॥ తోటకవృత్తము॥ శ్రితపాపవిభంజనసిద్ధనతా। శు
భకృత్తనయాధరచిద్విదితా। మృతిజన్మనిధూతహరిప్రణుతా। సతతప్రణవధ్వనిసాధరతా।
క॥ చాటుకపితాకభాఫరి। పాటించి బాటించి యారభటిభక్త్యాపే। శాటోపంబున గీష్పతి। తో
టకవృత్తములబాగడె నహిమాంశుధరున్॥ శా॥ ఆటోపాలభటిన్మహేశ్వరుదుదన్నందర్శితో
త్కంపద। చ్చాటు ప్రౌఢికిజేసె ధూర్జటి మహాశ్లాఘాశిరఃకంపమున్। జూటీకూటరప్రతిష్ఠి

కోటివిలుఠత్స్రోతస్వినీవిచికా। కోటీధాటీరటత్కరోటికుహరక్రోడావకాశంబుగాన్॥
వ॥ ఇట్లు ప్రీతుండై॥ సీ॥ బృహదుగ్రతపము సంభృతనిష్ఠ జేసిన సామర్థ్యమున బృహస్పతివిగ
మ్ము। ప్రాణంబు ప్రాణమైభక్తి జేసితి గాన జీవాహ్వయము నీకు జెల్లుగాక। వాగ్డంబరంబున గైవా
గంబు సేసితిద గుదువాచస్పతిత్వమునకీవు। పఠియించువారికి బ్రాతిభస్ఫురణంబు దొరకించు
నీచాటు తోటకములు। లోహితాంగుడు పాలించులోకమునకు। నూర్ధ్వమైన పదంబునను
డువత్స। యనుచు వరములు గృపజేసియ సితగళుడు। బ్రహ్మదల చెను దేవతా ప్రతతితోడ॥ వ॥
సంస్మరణమాత్రంబున నేగుదెంచిన బ్రహ్మాదిదేవతల చేతన వాచస్పతికి దేవతాచార్యపదవీ
సామ్రాజ్యంబునకుం బట్టాభిషేకంబు చేయించి యప్పంచాననుండు చంద్రేశ్వరుని దక్షిణభా
గంబున విశ్వేశ్వరునికి నిరృతిభాగంబున ధిషణుండు ప్రతిష్ఠించిన ధిషణేశ్వరుని యందు సంక్ర
మించె గురుండును నీలోకంబునకధీశ్వరుండయ్యె నిది బృహస్పతిలోకవృత్తాంతంబు॥ గీ॥ దివి
జగురువిష్టపంబున తిక్రమించి। సౌరిభువనంబు గాంచి యాశ్చర్యమంది। పుణ్యశీలుండు శివశ
ర్మపుణ్యశీలు। నకు సుశీలునకిట్లనె బ్రకటఫణితి॥ ఉ॥ పాండురపద్మలోచనుని పార్శ్వగులా
రమహాత్ములార మా। ర్తాండసమానులారయి దె ప్రాంతమునందు సముజ్జ్వలప్రభా। మండలమ
ధ్యవర్తియు సమగ్రవిలాససమన్వితంబునై। రెండవనాకలోకమన దృష్టికి నింపొనరించె నెం
తయున్॥ వ॥ ఇది యెవ్వరిలోకంబనిన వారలిట్లనిరి॥ గీ॥ సంశితవ్రతయుదిశ నైశ్చరునిలోక। మి
తడు గ్రహములలో నెల్లనతిబలిష్ఠు। డిమ్మహాత్ముని శుభచరిత్రమ్ము వినుము। విశదముగ జెప్పెద
మునీకు వి స్తరించి॥ సీ॥ నారాయణుని నాభినలినమధ్యంబున జనియించె బ్రహ్మయావనజజునకు
సంభవించె మరీచి సంయమిగ్రామణిగలిగెన మ్మౌనికి గశ్యపుండు। ప్రభవించె నాకశ్యపప్ర
జాపతికి మార్తాండుడబ్జానుండు త్వష్టకూతు। సంజ్ఞాభిధాన రాజని భాస్వపరియించె దరర
ణికిన దియపత్యత్రయంబు। గాంచెమనువనయముడనగాదనయుల। యమునయనుకన్యన
క్కాలమప్పురంధ్రి। యోర్వలేదయ్యెమగనియత్యుష్ణమైన। తేజమునకలివకోమలదేహయ
గుట॥ గీ॥ ఛాయయనుదాని సృజియించె సంజ్ఞయొక్క। మానినీమణి నాత్మసమానమూర్తి।
నగ్రమునయందు బ్రాంజలియగుచునుండె। నది ప్రతిచ్ఛాయలలితమాయాస్వరూప॥ వ॥ సం
జ్ఞాదేవి సువర్ణయగు నాఛాయకిట్లనుం గల్యాణి యేబుట్టినింటికింబోయివచ్చెద నామాటసే
నీవు మదీయాజ్ఞ సూర్యునికిం బరిచర్య నేయుము మనువును యముండును యమునయు నను నప
త్యత్రయంబు నీయది గాదలంపుమీరహస్యంబు కచగ్రహణ శాపపర్యంతం బెవ్వరికిం జెప్పకు
మనియప్పగించి పితృగృహంబునకుం బోయెనిట్లు సువర్ణయు॥ గీ॥ అష్టముండగు సావర్ణియ
నెడు మనువు। మఱి శనైశ్చరు భద్రాసమాఖ్యగన్య। గాంచెనుష్ణాంశువలన నక్కలువకంఠి। త
రణియును దానిసంజ్ఞగాదలచియుండె॥ వ॥ ఆ సువర్ణయు సర్వస్త్రీస్వభావంబగు సాప
త్న్యగుణంబున సంజ్ఞా సంతానముకంటెం దన సంతతియందు నత్యంతవాత్సల్యంబు వాటించి
భోజనాలంకారలాలనంబుల పట్టున వైషమ్యంబు గలిగియుండ నొక్కనాడు భవితవ్యతావ
శంబుననో బాల్యచాపలంబుననో మమతాస్వాతంత్ర్యంబుననో జముండు సంజ్ఞాస్వరూపి
ణి పినతల్లి ఛాయాదేవింగోపించి తన్నుం దలంచి పాదంబెత్తిన॥ సీ॥ తనకుసంజ్ఞా దేవిమన
సమ్మియుల్లడవెట్టుటయెట్లు మఱచె। బసిబిడ్డ నేరమి పట్టి పాలాపర్ణంగి పగవు గా

వనియేలతలవడయ్యె। దావేమిబిడ్డలగానదాసవతాలికొడుకుతప్పొకటిలోఁగొన్న నేమి।
యల్పదోషంబునకననురూపంబైనప్రబలదండంబొనర్పంగదగదె। జముఁడుదనమీఁదబాదం
బుచాచినపుడు। కనికరంబింత లేకయక్కఁలువకంటి। కంటికొనఁగెంపుగదురంగగసలిచూచి
పదముదెగిపడశపియించెబాలునతవి॥ వ॥ అవ్విధంబెఱింగిభానుండుఛాయాదేవింజూచి
యిట్లనియె॥గీ॥ఎట్టియపరాధమొనరించునేనిదల్లి। కొడుకుశపియింపదిబ్భంగిఁగ్రూరబుద్ధి।
నతివసత్యంబుచెప్పుమెవ్వతెవునీవు। నావుడునుశాపభీతినన్నలిననేత్ర॥వ॥ తనవృత్తాంతం
బుచెప్పినదానియందపరాధంబు పొడగానకయమునింజూచి మాతృశాపంబునివర్తింపశ
క్యంబుగాదు నీచరణంబునంగలమాంసంబుక్రిమికీటంబులుదొలిచిభక్షింప భూమిపైఁబడఁ
రెడునని పలికికొడుకునూఱడించిత్వష్టృప్రజాపతిభవనంబునకుంబోయియతనివలననిజ
భార్యదపంబుసేయంజనుటయునున్న గుఱుతునుసెఱింగియగ్రభాగంబున॥సీ॥కఠినరింఖాపు
టీఘట్టనంబునభూమిపటహనిర్ధ్వానంబుప్రస్తరింప। ధవళలాంగూలపల్లవచాలనంబులుగొ
మదీఛాయలఁగ్రాసియుమియ। వెలిదామరలఁబోలు వెడఁదకన్నులయందుఁదారంబులల
చందమువహింపఁ। ప్రోథసంపుటపరిస్ఫురణావసరములదంతకోరకకాంతివెలుఁగుచూప।
గొదమగోడిగయైయెకురుక్షోణియందు। విపినవీథులనేకాంతవృత్తిఁదిరుగు। పరమపుణ్యాంగ
నాజనప్రథమగణ్య। సంజఁబోడఁగాంచెదవ్వులజండకరుడు॥ఉ॥ ఘోటికయైచరించుతేన
కూరిమిభామినిజూచిదవ్వులన్। ఘోటకరూపుఁడైయతఁడుక్రొవ్వెసలారెడుకావరంబుపై
పాటునడాయవచ్చెనిరుపాధికసాహ్యదవిభ్రమంబునన్। జేటికిమాటికిన్ దెసలుచిల్లులు
వోవగఁజేసెహేషలన్॥గీ॥అశ్వరూపుఁడైనయరవిందబాంధవు। డశ్వయైనసంజ్ఞనల్లఁజేరి। కా
వరంబుతోడికందర్పవిక్రియ। మోరమోరమోవిమూరుకొనియె॥ వ॥ ఇవ్విధంబునసాక్షా
త్కరించినతపోలక్ష్మియుంబోలెనబ్బడబబడబానలజ్వాలాజాలలీలాక్రీడావహమహఃపట
లపాటలిమపల్లవితదశదిశాభోగభోగింపందలంచిపూషవిషమబాణుచిట్టంబుననకఠోర
దూర్వాంకురచర్వణక్రియాసమభిహారహరితఫేనచ్ఛటాచ్ఛటపిచ్ఛిలంబునుదారుణ్యావర్వ
భర్మకవోష్ణనిశ్వాసధారాధురంధరంబును జలాచలప్రోథదళసంపుటంబునునగునఘ్రోటివ
దనంబుచుంబించెసంజ్ఞయునిజాంతఃకరణప్రవృత్తియప్రమాణంబుగానతిప్రమాణమూర్తి
స్ఫూర్తిఁయగునత్తురంగంబుబతంగునకాదలంచియిచ్చగించెనత్తుళువైనయమ్మత్తకాశినిగిం
చిదున్నిద్రపారిభద్రకలికాచ్ఛాయామద్రకుద్ధియగుమద్రవిరియించుచుమొగుచుచుంగ
వలకుండెమోరమోరతోమోపియుగండంబుగఅదియుడాసియుబాసియుఅవళిచేసియు
గొంతవడవువినోదించియునక్కుహనాహయంబగ్గోడిగడగ్గఱియుండెనప్పుడమ్మానవునకు
ముకుగ్రోళ్లనెక్కి చరమధాతుద్రవంబుగదంబకుసుమకేసరపరాగగంధప్రాణింధమంబై
స్రవించెనయ్యింద్రియంబునజంద్రబింబాననకునిద్దఱుగవలవారునాసత్యులనంభవించి
రకుఁమారద్వయంబు॥గీ॥ విబుధవైద్యద్వయంబయ్యెవిమలచరిత। యంతనిజమూర్తిఁధరి
యించెనబ్జహితుండు। సంజయునుదాల్చెనిజమూర్తిఁసంతసించి। దంపతులుచనిరాత్మస
స్థానమునకు॥వ॥ అంతనక్కడశనైశ్చరుండువారాణశికింజనిలింగస్థాపనంబుచేసెనా
శ్చరేశ్వరుండు విశ్వేశ్వరదేవునకుదక్షిణభాగంబున శుక్రేశ్వరునకుత్తరంబునసంప

ధ్రువమైనపదముగలుగు। బంచజనునకునిదిసిద్ధభాషితంబు। సమధికస్తోత్రశుభకమఠశం
భుశమఠ॥వ॥అనిచెప్పిరంతనవ్విమానంబుధ్రువలోకంబుగడచిక్రమంబునమహర్లోకజ
నలోకతపోలోకంబులతిక్రమించిసత్యలోకంబుగదిసెనప్పుడవ్విష్ణుకింకరులుశివశర్మకిట్ల
నిరి॥క॥ ముందటిదిబ్రహ్మలోకము। సందర్శింపుము త్రినేత్రశర్మఁధరిత్రీ। బృందారకయిది
రమా। నందస్థానంబుద్రుహిణునకునెలవగుటన్॥వ॥అనుచునతనిబద్ధ్మగర్భసమ్ముఖంబున
కుంగొనిపోయిరవ్విభుండునువారలంబ్రసాదబహుమానంబులందనిపిప్రసంగవశంబునన
మ్మహాశ్మశానంబున మృతుండుగానివానికిముక్తిసిద్ధింపదనిసముచితప్రకారంబుగా పేదు
కొలిపెశివశర్మయనమ్మాటకుసంశయాకులుండగుచు దదూర్ధ్వంబుగాజనిచనిప్పుణ్యశీల
సుశీలురంజూచిమనకింకనెంతదవ్వరుగవలయునెఱుంగింపుండనప్పుడుపితామహలంపుగాశి
యందుశరీరంబువిడువకమోక్షంబులేదనియెనాకునిశ్శ్రేయసప్రాప్తియెట్లగునవ్విధంబునువి
వరింపుండనినవారలిట్లనిరి॥గీ॥ఉర్వికెనిమిదికోటులయోజనముల। పొడవునందుండునీధా
తృభువనమనఘ। యీప్రమాణంబుననయుండునిందుమీఁద। విష్ణులోకంబుసతతవర్ధిష్ణువ
గుచు॥వ॥ అవ్వైకుంఠంబునకుమీఁదబదాఱుకోట్లయోజనంబులపొడవునశివలోకంబుకైలా
సాహ్వయంబనందనచుఁదానికింబరమంబగులోకంబులేదు॥గీ॥సంశితాచారపరధానిసం
స్తుతింప। మాకకాదచ్యుతునకుదామరసభవున। కైనశంభునకైననునహివిభునకు। నైనగీష్ప
తికైననునలవిగాదు॥వ॥అప్పరమస్థానంబునందునిందుధరుండుగిరినందనాసహాయుండైగ
ణాధిపతిస్కందనందికేశ్వరాదులుగొలువనుదారవిహారంబులంబ్రవర్తిల్లుచుండు నవ్వి
శ్వేశ్వరుండువిశ్వరక్షణార్థంబుగాజతుర్భుజజతుర్దశభువనాధిపత్యంబునకుంబట్టా
భిషిక్తుంజేసియనంతరంబ॥సీ॥ మండువేసవినాటిమార్తాండబింబంబుగొడగించుపసిండి
గుబ్బతోడ। దొలుకారుక్రొమ్మెఱుంగులధాళధళ్యంబువర్ణించురత్నదండంబుతోడ। నచ్చు
వెన్నెలచాయహెచ్చుకుందాడెడువెలిపట్టుజగజంపువలువతోడ। గడలియందేకోదకము
వేళబుట్టినపవడంపుదీగలపంజుతోడ। వేనవేల్యోజనంబులవిరివినొప్పు। లక్షకోటిశలాకికా
లంకృతంబు। తారకాస్థూలమౌక్తికస్థాపితంబు। విష్ణునకుబట్టెవెనకయ్యవెల్లగొడుగు॥ గీ॥
పార్వతీదేవికైసేసెబహువిధముల। బలుకుదొయ్యలిరత్నదర్పణముచూపె। శనినివాళించె
మణిదీపసంచయమున। శేషశయనునిబట్టాభిషేకవేళ॥సీ॥ చాముండియొసరించుజంపెతా
ళమునకుభృంగీశ్వరుండాడెబేరణంబు। వెనుకదిక్కుననుండికనకభూషలుమ్రోయసూ
ర్యుండుశశియువీచోపులిడిరి। వెండికట్టులతోడివేత్రదండముపూనిసందడిసెషగల్గజడిసె
యముడు। గాలోచితంబుగాగైవారమొనరించెబలుకుదొయ్యలిగద్యపద్యసరణి। నఖిలలో
కములకుబ్రహ్మాండమఃలకు। నాధిపత్యంబుపూనిసింహాసనమున। మునులచేవేలుపులచేతమ్రొ
క్కుగొనుచు। నచ్యుతుండోలగంబున్నయవసరమున॥లయగ్రాహి॥ మ్రొక్కిరిగణేశ్వరులు
మ్రొక్కెజలజాసనుడు। మ్రొక్కెమునిమండలముమ్రొక్కిరిదిగీశుల్। మ్రొక్కెనుమరుద్గ
ణముమ్రొక్కెనుసురవ్రజము। మ్రొక్కెదనుజావళియుమ్రొక్కిరురగేంద్రుల్। మ్రొక్కె
ఖగమప్రతతిమ్రొక్కెమనుయూథములు। మ్రొక్కెనితిహాసములుమ్రొక్కెనచలంబుల్।
మ్రొక్కెదటినీకులముమ్రొక్కెజతురంబుధులు। నక్కమలనేత్రునకునక్కజపుభక్తిన్॥వ॥

తుండై భజియించువారికి భోగమోక్షంబులు ప్రసాదించు శనైశ్చరునకు దత్ప్రసాదలబ్ధం
లోకంబిది శనైశ్చరలోకవృత్తాంతంబు॥ క॥ సప్తమహామునిలోకము। సప్తార్చిప్రతిమతేజస
కథైశ్వర్య। వ్యాప్తిం గరంబిది చూడుము ప్రాప్తాఖిలదివ్యభూసుపర్వవరేణ్యా॥ వ॥ మరీచియ
త్రిపులస్త్యుండు పులహుండు గ్రతువంగిరసుండు వసిష్ఠుండు వీరు బ్రహ్మమానసపుత్రులు సప్త
బ్రహ్మలు వీరికి ధర్మపత్నులు క్రమంబున సంభూతియు ననసూయ క్షమ ప్రీతి సన్నతి స్మృతియు
షు వీరివలన నానాప్రజాతులు నానారూపప్రజల సృజియించి బ్రహ్మదేశంబున నీయవిముక్తక్షే
త్రంబున దపంబుచేసి మరీచ్యత్రీశ్వరాదిలింగంబులం బ్రతిష్ఠించిరి సంభూత్యనసూయాదుల
గు పతివ్రతలు తమపేళ్ల శివలింగంబులం బ్రతిష్ఠ చేసిరి తత్ప్రసాదలబ్ధంబైన యీలోకంబున
సప్తమహామునులు బరమసుఖంబులనుభవించుచున్నవారిది సప్తమహామునివృత్తాంతం బీలో
కంబునకునూర్ధ్వంబున॥ సీ॥ త్రైలోక్యమంటపస్తంభసంభారంబుగ గీనలక్ష్మీకంఠకనకభూ
ష। బ్రహ్మాండకేతకీపాదపప్రసవంబు గంగాతరంగిణీక్రౌంచఖగము। బలిదైత్యమథనాంఘ్రి
పంకేజనఖరంబు దారకావళితులావండయష్టి। ధాతృలోకద్వారదంతకవాటంబు గ్రహామం
డలీపశుగ్రామవేది। తారకాశింశుమారకాకారుడైన। యాదినారాయణుని తోకయలతిచి
ప్ప। దప్పకేక్షింపుధరణిబృందారకేంద్ర। వివిధకల్పపరంపరాధ్రువుని ధ్రువుని॥ వ॥ ఈతని
లోకవృత్తాంతంబు వినుము॥ క॥ స్వాయంభువమనుధాత్రీ। నాయకసుతుఁడుత్తానపదుఁడనంగాంచె
సుతుల। దోయజనేత్రలు గేహిను। లాయయ్యకు నిరువురంబుజాసనవంశా॥ గీ॥ కాంతయొ
క్కతె సురుచియొక్కతె సునీతి। సురుచికుత్తముఁడను పేరిసుతుఁడుపుట్టె। ధ్రువుఁడుపుట్టెను సునీతి
కా ధ్రువునికంటె। నుత్తమాహ్వాయుమన్నించుచుండు దండ్రి॥ గీ॥ ఒక్కనాఁడోలగంబున ను
న్నవేళ। గురునితోడమీఁదగూర్చుండె సురుచికొడుకు। ధ్రువుఁడు నేతెంచివాఁడున్నతొడయ
యొక్క। సురుచివారించె భూపతిచూచుచుండ॥ వ॥ అప్పుడు మరలి వాఁడంతఃపురంబునకరిగి
యావృత్తాంతంబు తల్లికెఱింగించ పిన్నయయ్యనుత్తమక్షత్రియతేజోవిశేషంబునం బరిభ
వంబు సహింపంజాలక తల్లియనుజ్ఞ వడసి తపంబు సేయంజనువాఁడు యదృచ్ఛాగతులగు సప్త
ఋషులం గాంచి సముచితప్రకారంబునం దనవృత్తాంతంబు వారికెఱింగించి వారివలన ద్వాద
శాక్షరమంత్రోపదేశంబుగొని పరమభక్తిపరాయణుండై నారాయణు మధువన ప్రాంతం
బునయమునాతటంబునం బెద్దగాలంబు పెక్కువిఘ్నంబులకు మనంబు చరింపనీక యారాధిం
చిన సాక్షాత్కరించిన యప్పుండరీకాక్షువలన విశ్వోత్తరంబైన యిప్పదంబుగాంచె॥ గీ॥ ధ్రు
వునకిచ్చిన మహిమంబు ధ్రువముగాగ। నతఁడు దానువారాశికరిగి శౌరి। వానిదనవెన్కఁ దీ
క్కనవైన తేయు। మీఁదనెక్కించుకొని చిట్టుమిడిచె నంత॥ మ॥ శివుఁ గాశీపతి విశ్వనాయకుని సం
సేవించి యప్పార్వతీ। ధవునాజ్ఞం గ్రహచక్రవాళమునకూర్ధ్వంబైన లోకంబున। ధ్రువపద
తిం బ్రపునేకకాలమనుచున్ బొదించి యేగె ఱామనో। జవనుండైన ఖగేంద్రు వేగమున విష్వక్సే
నుఁ డొండేనియుఁ॥ ధ్రువుండును॥ సీ॥ మణికర్ణికావారిమజ్జనం బొనరించి యవిముక్తమున
యందు శివుని నిల్పి। యాశివలింగంబున నిశంబు సేవించియం దువిశ్వేశ్వరునావహించి। పంచా
క్షరీమంత్రపారాయణంబును బ్రణవమంత్రంబును బరిపఠించి। విశ్వనాయకుకృపాసంభవంబు
పెంపున బరమోన్నతంబైన పదముగాంచె. గాశిలో ధ్రువేశ్వరుగొల్చు కంతు। భక్తి సేవింప

ఇవ్విధంబున జతుర్భుజనిర్భరస్నేహంబున భూర్భువస్స్వర్భువంబుల సామ్రాజ్యభారభర
ణంబునకుం బట్టాభిషేకంబు నేసి ఘాలలోచనుండు ప్రావృషేణ్యాపాథోధరధ్వానగంభీరం
బగు నెలుంగున స్వయంభూజంభారిప్రముఖులగు బర్హిర్ముఖులాకర్ణింప విష్ణుండయేనని
యును నేను విష్ణుండనియును నాకు విష్ణునకు భేదంబు లేదనియును హరిమంగళాయతనంబని
యును విష్వక్సేనుం డుమామానసీయుండనియును నారాయణుండు జగద్రక్షాపరాయణుండని
యును నచ్యుతుం డనాదినిధనుండనియును నరవిందలోచనుండాదిపురుషుండనియును హరి
సర్వపాపహరుండనియును నానతిచ్చితనయిచ్చ నెచ్చోటికేనియు విచ్చేసె నీయాఖ్యానం
బు చతుర్భుజాభిషేకంబం ద్రుదీనింబఠియించినను వినినను వ్రాసినను నరులకాయురారో
గ్యైశ్వర్యంబులు సంభవించు శివశర్మ నీపిరహాస్యధర్మం బెఱింగి హరిహరత్వంబులయం
దుభేదంబు సేయకుండుమని చెప్పిరంత నవ్విమానంబు విష్ణులోకంబు గడియుటయు నాతనిం
జూచి యిది వైకుంఠలోకంబిందు లక్ష్మీసహాయుండై వైకుంఠుండుండు నీవిందు బరమానందంబు
నశతానందపరివత్సరపర్యంతంబు నసియింపుమిటు మీదివృత్తాంతంబు చెప్పెదము పుణ్యతీర్థ
మరణోపాత్తంబయిన ఫలంబు నను భూతసుకృతశేషంబున భూమండలంబునకు నగ్గినందివ
ర్ధననగరంబున వృద్ధకాలుండను పేరిరాజవై పెద్దగాలంబు రాజ్యంబు సేయంగలవు నీరా
జ్యంబునందు॥ క॥ కురియు నెలమూఁడువానలు। సురభులు చన్నవిసిపితుకు సుకృతము జరు
గు। దరగోంద్రవేలుపందుల। బరగుం బురుషాయుషములు ప్రజలకు నెల్లన్॥ వ॥ ఇవ్విధం
బునం బెద్దగాలంబు రాజ్యంబు చేసి సుతవిన్యస్తరాజ్యభారుండవై కాశికరిగి యయోధ్యావంతీ
మధురామాయాద్వారవతీకాంచ్యుజ్జయనీతీర్థసేవాఫలంబున విశ్వనాథప్రసాదంబున
నపవర్గంబుగాంచెదవని పలికి విష్ణుకింకరులతని దివ్యవిమానంబువలన డించి నారాయణదే
వుసమ్ముఖంబునం బెట్టిరప్పుణ్యశ్లోకుండును విష్ణులోకంబునం బెద్దగాలంబు సుఖంబనుభవించి
పుణ్యశీలసుశీలురు చెప్పిన ప్రకారంబున మోక్షంబువడసె ననిలోపాముద్రకు గుంభసంభవుం
డు శ్రీశైలకటకంబునందు సకలతీర్థంబులుం గాశీప్రాపణద్వారంబున నారాదుపకారంబులై
మోక్షంబులిచ్చుఁ గాశియవ్యవధానంబున ముక్తినిచ్చు ననుసర్థంబు దేటపడఁ జెనిదిశివశ
ర్మనిర్వాపణంబను నుపాఖ్యానంబు దీని విన్నను బఠియించినను వ్రాసినను నరులకాయురా
రోగ్యైశ్వర్యములు సంభవించునని చెప్పి॥ ఉ॥ చేసెం బ్రదక్షిణంబుగ లశీసుతుఁడద్రికిమల్లికా
ర్జునా। వాసశిఖాంతరంబునకు వామవిలోచనతోడ గూడవి। శ్వాసము భక్తియుక్తి హిత
ము శాంతియు దాంతియునొప్పనంతరా। ధ్యాసితశంభులింగసదనాదాయము వారక సంభజిం
చుచున్॥ వ॥ చేసి కతిపయప్రయాణంబుల॥ లయగ్రాహి॥ స్వామిహితకుంజనిమహామునిఘ
టోద్భవుఁడు భామయును దానుగదు నేమమునబుద్ధ్యా। రామతరువాటి మణిధామమున నున్న
యభిరామసుకుమారతరహేమనిభగాత్రుఁ। సామజముఖానుజసుధామధురమందహసి
తామలకపోలవదనామృతమయూఖుఁ। హైమవతిపట్టి నఖిలామరశరణ్యు నతకామితకృ
తుఁ గామరసామి భజియించెన్॥ వ॥ అనిన విని నైమిశారణ్యవాసులగు వాచంయములు కుం
భసంభవుఁడు కుమారస్వామి దర్శించినయటమీఁది వృత్తాంతం బెయ్యదియని యడిగిన॥ శా॥
వేమ శివరాను సంభవదిశాపేదండగండస్థలీ। సీమాపిచ్ఛిలదానగంధలహరీశ్లేషానుభూ

తిక్రియాసామగ్రీపటుకీర్తిసౌరభకుభృచ్ఛాదూలసౌభాగ్యరే। భూమత్స్యధ్వజమత్స్యవంశనృపరక్షాకేళిపద్మేక్షణా॥క॥ అరిరాడ్గజకంఠీరవ।బిరుదాలంకారపృథులభీషణబాహా।కరవాలనిశితధారా।పరిఖండితమదాంధపరిపంథినృపా॥ ఉత్సాహ॥ అసమబాణనిభవిలాసయాజిగాండివాయుధా।బసవశంకరావిశుద్ధపంటవంశశేఖరా। కసిమికోటవేంకటాయుకప్పకొండకిల్లెడా।ధ్యసుహృదవనిపాంతరంగహాలహాలవిమానలా॥

గద్య॥ఇది శ్రీమత్కమలనాభపౌత్రమారయామాత్యపుత్రసుకవిజనవిధేయ శ్రీనాథనామధేయప్రణీతంబైన కాశీఖండంబనుమహాప్రబంధంబునందు॥

చతుర్థాశ్వాసము - సంపూర్ణము.

కాశీఖండము - పంచమాశ్వాసము.

శ్రీమార్కండేయేశ।స్వామికృపాలబ్ధధరణిసామ్రాజ్యరమా। హేమాద్రిదానదీక్షితవేమాంబాప్రియకుమారవీరనృపాలా॥వ॥ అక్కథకుండు శౌనకాదిమహామునులకిట్లనియెకుమారస్వామిపత్నీసహితుండైనమహామునినగస్త్యునాదరించికుశలంబడిగికార్యంబనియమిందువచ్చినప్రయోజనంబు దెలిసివారాణశీమాహాత్మ్యంబువినిపించువాడైయకుంభసంభవునికిట్లనియె॥గీ॥ఆఱుముఖములుగలవాడనౌదుగాని।నిగమశాస్త్రార్థములు గాననేర్తుగాని।యధికవైదగ్ధ్యవంతుండనగుదుగాని।కడగివర్ణింపనోప శ్రీకాశిమహిమ॥వ॥ అయినను నానేర్చుభంగిం గాశికామాహాత్మ్యంబువినిపించెదననుగవలసినయర్థంబు లడుగుము కొల్లాపురము మహాలక్ష్మీప్రుత్తేర నేతదర్థంబునీవు వచ్చుటయెఱుంగుదునని పలికిన గుంభసంభవుండు గుమారస్వామిపాదాంభోజంబులకెరఁగియిట్లనియె మహాత్మా యవిముక్తంబు మోక్షస్థానంబనియును మణికర్ణికాతీర్థంబుతీర్థరాజంబనియు మనప్పుణ్యక్షేత్రంబవిముక్తంబానందకాననంబు మహాశ్మశానంబు రుద్రావాసంబు వారాణశి గాశియను నామధేయంబులుధరియించుననియును జెప్పుదురన్నియుం బరిపాటి వినవలతుం దేటపడ నానతిమ్ము॥గీ॥ అనినబర్హత్రరాజకన్యాసుతుండు।కలశసూతికి నిట్లను గౌరవమున।నిల్వలారిభవత్సముదీరితమగు।ప్రశ్నభాగంబు విస్తరింపంగభరము॥వ॥ ఈయర్థంబుమాతల్లి పార్వతీదేవి మజ్జనకుహరు నినడిగె నాసర్వజ్ఞుండాజగన్మాత కునానతిచ్చిన ప్రకారంబు నీకుం జెప్పెద సావధానమతివై యాకర్ణింపుము॥సీ॥అంబుజాసనునాయురవసానమునయందు।గ్రస్తసమస్తలోకప్రపంచ।దైయుమాయనిర్వికల్పాకారమునదనునాశ్రయింపగంబరమాత్మయుండె। నిస్తరంగసముద్రనిభమైనిరస్తసమస్తావధికమయుప్రాణికర్మ। పరిపాకకాలంబుప్రాప్తమయ్యెడునంతదాకనెవ్వేళవిధాతృసృష్టి। గగనమొక్కండచిక్కంగగ్రాగిపోవ। నంధకారంబునీరంధ్రమగుచుబ్రబలె। సత్తుమనసత్తుసదసత్తు త్రితయమయ్యె। నెఱుకపడదయ్యె నేమియు నేమిసెప్ప॥వ॥ అనర్కచంద్రగ్రహతారకానక్షత్రంబన హోరాత్రంబ నగ్నిభూసలిలమారుతంబ ప్రధానం బశబ్దస్పర్శ గంధరూపం బదిఙ్ముఖంబై భువన ప్రపంచం బంధకారావ శేషంబైయుండ బ్రహ్మాండంబు నిష్పచ్చరంబై కేవలత్వంబు భజింపన నామరూపవర్ణంబు నస్థూలంబున కృశంబున హ్రస్వంబున దీర్ఘంబున లఘువున గురువున పనయంబునను వ[?]నంబులు వాఙ్మన సగోచరంబు సత్యజ్ఞానానందరూపంబున ప్రమేయంబున నాధారంబునవికా

రంబు నిర్గుణంబు నిర్వికల్పంబు నిరాలంబంబు నిర్మాయంబు నిరుపద్రవంబునయిపరబ్రహ్మంబు తూష్ణీంభావంబు గైకొని నిష్కళంకంబై విహరించుచు లీలాకైవల్యంబున లోకమర్యాదనాదరించి నిజశరీరంబున నొకశక్తిం గల్పించె నాశక్తి ప్రకృతిరూపంబవగు శివయాపరబ్రహ్మంబు పురుషరూపుండై నయేను గల్యాణియాదికాలంబునందు॥గీ॥ ఉండఁజో టెవ్వటను లేకయుత్పలాక్షి। మనముచేరితిమవిముక్తమంటపంబు। నాఁడుమొదలుగనిపుడును న్నారమంచు। గాశికానగరిపంజ్ఞకంబువంచు॥సీ॥ అపిశంబుమనచేత నవిముక్తమైయుండి కాముద్గాక్షి యవిముక్తమయ్యె। మనకు నానందంబునొనరించుఁ గావున నానంద విపినాభిధానమయ్యె। పంవసింతుమహాశ్మశానభూములఁ గాన నేనిటను మహాశ్మశానమయ్యె। నొరంతప్రొద్దుమనమందు రుద్రుండనేనటుగాన రుద్రగేహాఖ్యమయ్యె నశియువరుణయుగూడుదుర్గములసమతి। సామిసమితవారాణశిసంజ్ఞయయ్యె గాశ్యసీప్తావనంగవిఖ్యాతమైన।ధాతువునగాశియయ్యెహూతలమునందు॥ శా॥ నక్షత్రగ్రహతా క బుబునరణ్యాంబులన్నకల్పాన్తిని।స్వర్లోకధరిత్రులు నదిశావసుమతీచక్రంబుగాలంబుచే। బ్రక్షీణత్వముబొందియున్నయొకవిగ్రాంతిన్ సుఖబుందగా।శీక్షేత్రంభిదియంబుజాక్షిమనకుక్ సిద్ధించె నేకాలముక్॥ గీ॥ ఈరహస్యంబు చెప్పకుమెవ్వరికిని।శంభుభక్తునకత్యంతశాంతమతికి। శ్రద్ధధానునకధికవిశ్వాసమతికి।నఘమానసునకుముముక్షువకుదక్క॥ వ॥ అంభవుండు భవానికానతిచ్చెమణికర్ణికామాహాత్మ్యంబు వినుము॥ఉ॥ నిండుమనంబుతోడధరణీధరకన్యకు దానుగాశిగా। వుంతికుటుంబభారముమ హోన్నతిఁబొందుటకాశివిశ్వనా।ధుండొకవాడు శైలసుతతోడ విచారముచేసె నత్తుడొకరుండుమహాతుండుభారకుడుగావలదా మనయింతయింటికిక్॥ గీ॥ అనివిచారంబుచేసికాలాంతకుండు।మాచెనరగంటగిరిరాజసుతముగంబు। ప్రభవమొందెనాచూపువబ్రాపృష్ణ్యాముచిరసిలాంగుడనొక్కముద్దుగోడుకు॥వ॥ఆచ్చాలుండుబాచిబాతేందుధరుంకు॥సీ॥పుండరీకేక్షణుఁ బురుషోత్తమాహ్వాయు శిఖిపింఛసంఛన్నచికురభార।యాజానుదీర్ఘదాహార్గళద్వయుయుగ్మ హరినీలసింహాసనా సనకాంతిని।గంభీరతరనాభికాసారభవపద్మ శ్యామాపిశంగవాసకటీరు।శంఖచక్రగదాసిశార్ఙ్గదివ్యాయుధకందర్పకోటిరేఖావిలాసు। కాశిపట్టణమున నైదుక్రోశములను।పటుతరక్షేత్రమిది రాజ్యపదవినాకు।బరమపుణ్యాత్మయో కుటుంబభరింపు।తత్పరతమీరభారకత్వంబుపూని॥వ॥అనిపలికి మహేశానుండు బుద్ధితత్త్వస్వరూపి యగువిష్వక్సేనునుం గాశికాపురీసామ్రాజ్య భారంబు భరియింప నియోగించిపవనార్ధనుండను॥గీ॥చక్రము న్రద్రివ్వె యొక్క పుష్కరిణి సేసి। తనవే

శా ప్రయాససంజనితమైన। ఘర్మజలకణజాలములకున్ బోనికాని। సమస్తపాపవ్యాపారకాంతారముల॥ క॥ పేయును వేనమిది గొండ్ల। త్రోయజలోద్భవుడు చేసె పుష్పహృతపను। త్రోయజాధారమౌదరిగా। త్యాయన్యధిపతి గురించి యమునిశభ క్తిక॥ వ॥ అనంతరంబ॥ నా॥ ఇట్లు త్రైంసుడు కాశీకాధిపతి విశ్వేశుండు ప్రత్యక్షమై। కందర్పాదిమునులందఱు మౌనులు హా కాసాంగమునంజాబియా। నందంబొందిదివ్యనక్షత్రంబులను గాంచి యానందము గాంచెదా। నుందాంగోళి తమౌళిమై యెవ్వధశిరోమాల్యానఖిల్ ప్రమోదగాక॥ క॥ ఫణిభూషణుండుసవాపీ। ప్రణుతిస్తోత్ర భూపరంపరలనొనరింపక। ద్రిణాయునునిగమ్మీరశ్రుతి। మణికర్ణికమింట్టిసరసి మధ్యమునబకీ॥ వ॥ పరమేశ్వర శ్రవణమణికర్ణికా ప్రపతనస్థలంబగుటం జేసియప్పుష్కరిణీమణికర్ణికాహ్వయంబై యుండు॥ గీ॥ చక్రపుష్కరిణీతీర్థసన్నిధమున। శంఖచక్రగదాబ్జపాణి నిశేషమింగి। గాశికాతీర్థమాహాత్మ్యగౌరవంబు। శివుడు నాకతినియిచ్చె నత్యంతకరుణ॥ వ॥ ఇది వివరించెద నాకర్ణింపుము మణికర్ణికాతీర్థంబున నంధ్యాస్నానజపహోమాదు వేదాధ్యయనంబులు ప్రతోత్సర్గన్యాసోత్సర్గంబులు లింగస్థాపనంబులును నిత్యయమోక్షఫలంబు నొసంగునూతభావిభవ తీర్థంబులీతీర్థరాజంబుతో సరిరావు సాంఖ్యయోగంబాస్థావలోకనంబు నైతతపో దానంబులు తీర్థస్నానంబునకు సమానంబులుగావు శశమశకకీటపతంగ ఘోరగంబులు పంచక్రోశియందు జంతత్వంబునొందినిర్వాణలక్ష్మినొందు గాశీక్షేత్రము నందె స్పదుగృహంబు గంబెప్పుడును త్రాయణంబెప్పుడును హోమదయంబు వేదాధ్యయనంబు చేసినపుణ్యంబు గాశింబరాబాహుగాత్రంబులు నసియించిన వారికింగలుగు నశ్వమేధరాజసూయాద్యంబులకు ప్రాప్తించునట్టి సఫలంబులు గాశిం ద్రిరాత్ర శయనంబున సమకూడు నుపల్పకులకు దానఫలంబు గాశీదర్శనమాత్రంబునకలుగు గాశీస్థానంబున నాయాదక్షిణితరులయాజ్ఞ చెల్లదు యోజనశత దూరస్థుండయినను గాశీస్మరణంబున నంపయ్యవలనం బాయుబంచక్రోశప్రవేశసమయంబున బాపనమునిపాప ప్రపంచంబు బహిరంగస్థలంబున వసియించు గాశింబెద్దగాలంబుండి దైవయోగంబున బరస్థలంబున కరిగిన్నపుండైనను జనకుం గాశీమరణఫలంబు సంభవించునది ముక్తక్షేత్ర వాసంబు గస్సిస్థానలక్షణంబు మణికర్ణికంగ్పతాభిషేకుడను మారుతిలప్తపిండంబులు బిత్రాదితర్పణం బొనర్చినవరుండు సర్వజ్ఞఫలంబున నంత్రాపించుమణికర్ణికాస్నానంతరంబున మౌనంబు నంజితేంద్రియుండై విశ్వేశ్వరశ్రీమన్మహాదేవు వర్ణించుచున్నవాండు నాండు సర్వవ్రతంబులుం జేకొనుస్నానదేవార్చనాజపహోమమాత్రవిసర్జనసమయంబుల దంతధావనహోమకాలంబుల వాచంయముండై విశ్వేశ్వరుసర్చించిన వరుండేకవాసరంబున నయ్యాశ్వమేధఫలమునొందు విశ్వేశ్వరప్రీణనార్థంబుగాశియందు నిధనంబునొందు మానవుండు కైవల్యభవనాభోగంబులంగీకరించు నిమ్మహీమ్యమహత్తైనయోగంబున నానాజన్మోపార్జితంబైనఫలంబుగాశియందుగనుత్యాగంబు సేసినవరునకు సిద్ధించుంగాయంబు నాపాయంబని యను ప్రసూతిమగతనైకంబులనుసన్నాంబులనియమంబుల పత్రిస్పంచినవరుండాయురవసానపర్యంతంబు గాశియందుండునక॥ శా॥ అన్నో గౌరీపతీశభూభవనను ద్యస్వర్గభంగంబు సం। పూర్ణైశ్వర్యసమృద్ధిగాశికృతసాఫల్యండైనదస్పట్టకా। భ్యర్చ్యబోధింయిసైనుకోశమున ప్రాణాంతంబునక్షుమ్న్యాదా। కర్ణింపండుకృతాంతవాహనముమాహాత్మ్యనశ్వాశల్॥ వ॥ అనిశంభుండు విశ్వంభరునికిం జెప్పియుం గొంక్కవిశేషంబు కర్ణింపుము భగీరథుండు దగరాజన్యులంగగ దివిచెకుని ప్రవీసశరపాపులదగ్ధులగు సాగరులని రయంబున నుద్ధరించుటకై తపోవిశేషంబుననమునకునింగొనివచ్చి సమ్మాననదీయుభుతి కర్ణికల్కంప్రవహించినది మొదలు నాస్తి తీర్థంబు

సురాసురులపవిత్రింపనకక్యంబై విలసిల్లుచుండు॥ సీ॥ భాగీరథస్నానపరతం బోలంగలేదామ్నాయశాస్త్రాగమాధ్యయనము। హాలాయమునునునోహాక్కాదురితాళి పదలించుగంగాభిషేకణంబు। శ్రీకంఠుకృపచేతసిద్ధింపదేరమతి దక్షిణగంగాతీరవసతి। బ్రహ్మవిజ్ఞానసంపత్తి ప్రాప్తిహేతువు జహ్నుకన్యాసేవనసలిలసేవ। కలియుగంబునగలుషకత్తునరకముం। కన్యవిత్తాపహారులకనియతులకు। నాత్మయందు బాప్యయస్థితిమాచరింపక। గంగకలయుటదునరుసకుగంగదవ్యు॥ గీ॥ అవియుగము దీర్ఘంబులఖిలములను। త్రేతద్వాపరములయందు దివ్యములు। బుద్ధ్యరంబును గుణక్షేత్రములు పర్వ। సమ్మగమదీర్థములు బ్రహ్మనిర్మితములు॥ గీ॥ కృతయుగంబున ధ్యానంబుగేవలంబు। తపము త్రేతాయుగంబున ద్వాపరమున। సత్త్వరంబులుగలిపెరయంబు గంగ। జనులకిష్టఫలసంసిద్ధిసాధనములు॥ శా॥ స్వారాజ్యావరజాతసారమగుప్రాగ్జన్మాంతరాభ్యాససం। స్కారంబున్మదనగ్రహంబు వెలిగాస్నేహంబుసిద్ధించునే। హరాజ్ఞస్యపకంఠదేశవిలుతద్వాక్యేణపెదిఘటా। దిక్తీర్థావసరంపరాకలనకలోద్వ్యగ్నుఖభాగీరథిక॥ క॥ అంకంతకరటిపుంతి। శ్రీకంఠజగంధమదమషి చంద్రకళా। సేకప్రవాహజాహ్నవి వైకుంఠాయి దట్టిపాటివారికిగలుగుక॥ క॥ గంగానదిగంగానదిగంగానదియనుచు తెవకడమేల్కనుచుబో గంగగొనియాడు నెప్పుడు। భంగించునతండు ఘోరపాతకచయముల్॥ ఉ॥ పాయునలక్ష్మివాయునకు భాగ్యములు వాయునుదుమ్నముత్తముల్। వాయునకీర్తివాయు ప్రతిబంధము వాయుమహాఘసంఘముల్। డాయుశుభంబు డాయుగుశలంబులు మాయుమనోరథాధ్యముల్। వాయుకకాశికప్పెట్టురబావు వియన్నదిదీర్ఘమాడినక॥ క॥ విహాయుపహసప్రతి। మలాయుసాంగయోగమైలాజ్ఞం। జేలాత పంచుగంగా। కూలంకషదీర్ఘమాడ గూడిసయుండక॥ క॥ శ్రద్ధాపురస్సరంబుగ। సిద్ధస్రోతోపహాబుసీపాశానం। బద్ధహత్యయండగువారికి। సిద్ధించును ముక్తిలక్ష్మి చేరువనహరీ॥ ఉ॥ వానికులంబునంగులమెహాని తపంబు నునుండపంబు లీ। వానికృతంబుసంగృతమె హానికృతంబు కృతంబు కృష్ణమై। వనిముసంబు పక్వమై ప్రాలకయంబు పుష్పనాయకా। స్నానము హాళిశానదివిమత్తరటినీముఖతీర్థసేవకుక॥ క॥ విస్మయమెలమరుట్నది। యస్మద్దర్శనగృహస్తటుగాక్యున్నక। భస్మమునేయుపనైతెభ ఘనరసమునమును సకలకళికలుమమలక॥ చ॥ నదిమునుచు గూరుచుండుచు నునవ్యమనిల్కుబొందయుండుచుం। గుడుచుచుచుప్పవలించుచునుగూర్చుచు మేల్కను చుగ్రమించుచుం జలమును తేచుచున్నదు భావమునం పదిమొక్తిసుసం। గదిబ్రవహింప శ్రీగగగగంగ యలంపత్యపించు బాపముల్॥ క॥ జిహ్వాగ్రవిరోధహానన। జిహ్వామత్తలెలియు బారెచిరకాలమునక। బంహారంతమునడుమపరబ్రహ్మమునుపయి। ప్రపూర్వభరసుత తటినిక॥ క॥ అంగీకరించుమద జాడు। సాంగోపాంగాధ్వరక్రియాఫలమువియ। ద్గంగాపులినంబునశివ। లింగార్చనమాచరించలేస్సగశారీ॥ ఉ॥ రోవనమాచరించువగ్రోధము నోభవకామలోభమో। హాదులగూడి కర్మములయందునుడుంచలబెట్టి। ట్టినే। డాదిగదీనబాయబుడేనాపసకించుము గాశికానసు। ద్యాద్యమునస్వయ తటినిసాంగ మద్యుఁడుగిట్టడిగ్గుచోటగీ॥ గంగకరుగంగదలపమ్ము ములుసేయు। త్రేతకంపిశాచకాఘాతతలును। గంగదాసీనపిదపక్షములుసేయు। వాసవుడు తేమనరునకువానితరమె॥ మ॥ అనుమేంగంబుననొండె గొండెనువిహారాపేక్షనొండే ఘోర్ణనిరాసంబుననొండె దీప్రభమునంత్రాసార్థమొండేని నొక్కనియోగంబునపెప్పడమునుగు గంగాంభఃప్రవాహంబునక। జనుడాతింపునుబుదడికిక నిలయనాశాసంబు పాపౌఘముల్॥ గీ॥ ఇచ్చవెకుండిసనున్నెగ్నియొట్లుగాల్చు। దన్నునంటనవాతనద్వాహకత్తీనిచ్చలకప్పంకెస్మరణముచిన్ముత్యులు। తైర్థికాదునిబొందియున్న పాతక

ము గంగ॥ క॥ కంసాంతకనరుఁడంతకు। సంసారక్లేశములవిషాదమునొందక్ । సంసేవించుం గాశ్యవ। తంసాభరణంబు గంగ దానవుఁ డేఁడ॥ వ॥ తెరలక కాశీ కానగరి దేవతరంగిణీ తీర్థమాటుకై। యరుగుచు నెవ్వఁడేని బృతుఁడౌ భవితవ్యత గారణంబుగా। దైరుపున సామనుష్యుఁడును దీర్ఘకాలంబఖిలంబు గాంనియుం। బురుహూతకౌతుక పాపములబోక డపెట్టుబరాగ్రితంబులక్॥ సీ॥ అసురాంతకుంకలంబంధకారము బోలెఁ దంభోళి వసువుఁ తీధ్రములబోలె। ఖగసార్వభౌముండు కాద్రవేయుల బోలె। గంఠీరవము గంధకరుల బోలె। దివ్యౌషధంబు వ్యాధినికాయముల బోలె మంచు వేసవిఁ గండుమడుపు బోలె। ఝంఝూసమీరంబు జలధరంబుల బోలె మానదంభంబు ధర్మంబు బోలె। భక్తి సేవించువారి పాపములడంచు। దురితతరుషండశతఖండపరశుధార। మదనవైరిజటాటవీ మల్లికలకు। నభ్రిరోధిపయోభంగయమరగంగ॥ క॥ యావజ్జీవము గంగా। ప్లావంబొనరించు నరుఁడు పంకజనయనా। జీవన్ముక్తుఁడు త్రిజగ। త్పావనుఁడని చెప్పుదురు తపస్విప్రవరుల్॥ గీ॥ వలనతిథివారనక్షత్రవర్గణంబు। దీరసంహాసజనులకు వారిజాక్ష। సంచితములయిన నిఖిలదోషములు వాయు। నాకవాహినిసేకాభిషేకమునను॥ సీ॥ వలుదచన్నులమీఁది పలుపచ్చిగంధంబు కమఁదావులు డజ్ ముఖముల బోదువ, శశికాంతమణిశిలాశకలపాండుగమైన మెయిచాయ చంద్రికామృతముఁ గురియ। జలదేవతాహస్తచామరానిలములు కుటిలాలకములకుఁ గొండ్లిగఁ [illegible]। ధవళాతపత్రముక్తాదామకంబులు గురుసువర్ణకిరీటకోటి మెఱయ। బూర్ణకుంభంబుతో సితాంబుజముతోడ। దరముతోడ నభీతితో గరములలర। నదనదీపల్వలంబులు గదిసికొల్వ। గాశిఁ జేరోలగంబుండు గగనగంగ॥ క॥ మండూకమకరకచ్ఛప। గండూపదఝుళీకుళీరకలహంసకకా। దండవబకముల వెండి బసిండిని గావించి గంగ జిమ్ముదురు వ్రతుల్॥ వ॥ అని యింద్రుధరుండు ముకుందునకానతిచ్చె గంగయు నీశ్వరోక్తప్రకారంబున నయురుగుడెంచి కాశీస్థానంబున కపూర్వాలంకరణంబయ్యె నింక గుంభినిధరపుత్రికిన దేవుండానతిచ్చిన ప్రకారంబున గాశీమాహాత్మ్యంబు చెప్పెద కుంభసంభవ యవధానపరుండవై యాకర్ణింపుము॥ గీ॥ పరిహసించును వేదాంతభాగమన్న। నుపనిషత్తన్న పీనులనోకిలించు। గంటగించును సాంఖ్యయోగంబులన్న। గాశినున్న నరుండు మోక్షమునదనిసి॥ క॥ దేహత్యాగము దానము। దేహనిపాతంబు దపము ధృతి బరికింపఁగ। దేహవియోగమ యోగం। బాహా కాశీపురికృతావాసులకుఁ॥ గీ॥ విశ్వనాథుండు దేహళీవిఘ్నరాజు। గవని మొగసాలనధికారిగా నానర్చె। గాశిఁ జొరఁ దుతనముద్రగాని యట్టి। ముక్తిసిద్ధ నెవ్వఁడొందుచునో మోసమనుచు॥ క॥ వరుణాసికిరెండు దిక్కుల। దగుశేంధుఁ గండుని లిపదలవరులంగా। బనులెవ్వరిధారెఱుఁగక। చోరనికుండను చుముక్తిజోరరిశంకక॥ వ॥ ఈశ్వరాదేశంబునం గాని కాశీనగరంబెవ్వరికిఁ జొరరాదీయర్థంబు దేటపడ నొక్కయితిహాసంబుగలదాకర్ణింపుము దక్షిణాబ్ధితటంబున సేతుబంధసమీపంబున నొక్క గ్రామంబున ధనంజయుండను నొక్కవైశ్యోత్తముండు గలండతండు మాతృభక్తుండు తల్లి జరాభారంబునం బెద్దకాలంబునకు గాలధర్మంబునొందిన॥ గీ॥ గాసిపడి గంగ నస్థులు గలపకున్న। దల్లి ఋణ మెట్లు వాయు బుత్రకునకనుచు। గవలె గోమటి యానందకాననమున। కంబకీకసశకలసంహతులు పూని॥ సీ॥ పంచగవ్యమున నాప్లవనంబు గావించి పంచామృతమున నభ్యంగమార్చి। యక్షకర్దమమున ననులేపమొనరించి పుష్పమాల్యంబులఁ బూజసేసి। పట్టువస్త్రంబునఁ బరివేష్టనమొనర్చి యానూటయంది త్రితోనదిమితతిమి। పుడవిగా గంబళంబున దృఢంబుగఁ గట్టి ముద్ద గామన్న దిముద్రవెట్టి। జతనమున రాగిపెట్టెలో సంగ్రహించి। యటుతఁ దాళంబు మునిచి చిటక్కులవరిఁచి। యంబయస్థులకుపచారమాచరించె। నాథ మెసను బోలె గురుభక్తిఁ దమారు భానుఁడు॥ వ॥ అయస్థిపేటిక యుబోపం

డియుఁ దండులంబులు గంబళంబులుం దగిన సంబడంబు నువహించి యొక్కరుండును దెగువతోడు సంబెక్కుదేశంబులు గడచి మహావిష్యాశనుండును స్థండిలశయనుండును నైపధ్రకాంతి నభిఘాతజ్వరంబు సోఁకిన లెక్కసేయక తత్తిమి నడచి మార్గమధ్యంబున నొక్కపేటపల్లె నొక్కయూటవికునికి భృతియిచ్చి మూట మోపించుకొని యెట్టకేలకుం గాశీపట్టణంబు చేరి॥ క॥ ఆనందవనమునందొక। వానవణిజునింటనుండి వైశ్యుండుపవా। ర్థానయనార్థము పోయెం డా నొక్కఁడు హట్టమునకుఁ దదవసరమునక్॥ వ॥ మూటయో ధామ్రసంపుటకంబున ధనంబున్నయుదియని చెంచు వంచనాపరుండై బొక్కసం బెత్తుకొని తప్పతెరువునం గాఁ దనపల్లెకుం బోయె నిటఁ గోమటియును॥ ఉ॥ అంగడినుండి బియ్యము పదార్థములుం గొని వచ్చి దప్పిమై। నంగము దూలను హూనుచు నల్లన కోమటిసెట్టి మందిర। ప్రాంగణసీమ వేదిపయి బందఁ నీడను విశ్రమింపఁబి। ల్చెంగటముం బ్రసేనమును జెచ్చెర దెం మనిబంటు మెచ్చఁగక్॥ క॥ పిలిఁచ ప్రతివచనమొదవమి। గళవళమున నిల్లుసొచ్చి కానక చేర్వక్। నెలవున గానక వైశ్యుఁడు। నలుమూలలు వెదకి సెంమనసముపలకొందక్॥ గీ॥ అస్థిగర్భితతామ్రపేటీస్వితమగు। బొక్కసంబెత్తికొనిపోయె బోయెయనుచు। జననిఁ దలఁచి ప్రయాసంబు సంస్మరించి। మోసదర్కించి యువైశ్యముఖ్యుఁ డేడ్చె॥ సీ॥ మధ్యాహ్నకాలంబు మందాకినీవారి నభిషేకమొనరింపనబ్బదయ్యె। శివుని విశ్వేశ్వర శ్రీమన్మహాదేవు మదనారిపీఠింపనాదవయ్యె। దండపాణిని దుంఢిఁ [illegible] పూర్నిగాలభైరవుఁ గొల్వఁగలుగదయ్యె। శ్రీవిశాలాక్షికిఁ జేమోయి మ్రొగడించి శిరసుపైఁ గూర్పంగ దొరకదయ్యె। గోమటికి దల్లియస్థులకోకమూట। పాపకర్ముండు చెంచు [illegible] భారమనుచు। వంచనాపాటవంబున గొంచుబోయి। యారిపేరంబు చేసిన కారణమున॥ శా॥ జాలింబొందియు దప్పిజెందియు బుభుక్షావేదనం గుందియుక్। వ్యాళాభీలకరాళతీవ్రతర మధ్యాహ్నార్కరోచిష్పటక్। జాలంగందియునుం గిరాటుడరిగెక్ సంరంభశుంభద్గతిక్। శైలంబ్య బున జెంచు వెంటఁబననీవాత్సల్యనిఘ్నాత్మతక్॥ వ॥ అంతకమున్న యొక్క కాంతారాంతంబునన మ్రాటువిడిచి మాయాటవికుండు పెట్టె దెఱచి యస్థిశకలంబులు చూచి తనవృథాప్రయాసకుం జిన్నబోయి యవియచ్చోట నపారంజల్లి తనపల్లెకుం బోయి మఱుగుపడియుండె ధనంజయుండును నప్పక్కణంబునకే తెంచి॥ గీ॥ చెంచునింటికిబోయి చెంచెతకుఁ బ్రియము। చెప్పి నమ్మించి చెలమీఁద జెయ్యివెట్టి। వెఱకుమని తన్ముఖంబున నెఱుకుతెచి। గాంచి యాతని తోడ సఖ్యంబు సేసి॥ వ॥ అతఁడుం దానునుం గూడి యస్థిశకలంబులు పారంజల్లిన కాంతారప్రదేశంబునకే తెంచినప్పుడు॥ గీ॥ ఎమ్ముకలు చల్లినట్టి చోటెఱుఁగఁడయ్యె। దైవవశమున నాభిల్లతస్కరుండు। దిగ్భ్రమం బెత్తి యందంద తిరుగుచుండె। గానలో పలనచ్చోటు గానలేక॥ క॥ వచ్చినచోటికి వచ్చుం। జొచ్చిన కాననము చొచ్చు జోరవుఁ లిందుం। డెచ్చో వస్థులు గానక। యచ్చెరువుపడఁ జొ దైవమతములవి యల్పములే॥ వ॥ అయ్యాటవికుం దప్పనడచుకొని తిరాటుండు బహుళత్తుష్ణపిపాసాపరవశుండయి హాహాకారంబు సేయుచు। గ్రమ్మఱం గాశీపురంబునకరిగి తనమందభాగ్యత్వంబు ప్రకటించుచు మందాకినీస్నానంబు సేసి మరలి నిజస్థానంబునకుం బోయెం గావున॥ గీ॥ అనఘ చారిత్ర విశ్వేశ్వరాజ్ఞ గాని। రాదు వారాణశీనగరంబు జొరగ। బలిమిఁ జొచ్చిన రయుని నప్పంచజనుఁడు। పటని పాటులబడు విఘ్నపంక్తిచేత॥ అనుటయు॥ గీ॥ కార్తికేయ కృపాబుద్ధిగలిగెనని। శ్రవణయోగ్యుండనేను మన పుడునేని। నాపతీంద్రగు నానందకాననమున। బ్రతివసించిన క్రోధభైరవుని మహిమ॥ వ॥ అనినం గుమారుండు మైత్రావరుణికిట్లనియె॥ క॥ వారాణసికథాశ్రుతి। పారాయణుడైన పుణ్యపురుషునికు। స్సారి నభంగి జెప్పెద। భైరవచరితంబు వినుము పద్మమునీంద్రా॥ గీ॥ హస్తములరెండు నంద [illegible] తాటిపండారగించెడు

చీటుకమున। నత్యయంబు బ్రహ్మాండమాస్పదించు। భయిరవు డిచ్చ్చగాత్రశోభనము మన
కు॥ మ॥ ప్రళయకాలంబున సింధుసాగరరసాస్వాదాతిరేకంబునన్। నయనాబ్జంబులు ఘూర్ణి
తంబులుగ సంధ్యాకాలరాత్రికరద్వయతాళానుగతిప్రకారమున వ్యాకృష్టనృత్తము
బ్రియమీపారగ నాడు భయిరవుడు గల్పించునన్మహైశ్వర్యములన్॥ వ॥ అనితత్క్షణాకర్ణనప్ర
హీణహృదయంబున నస్మరల నిట్లనియె॥ క॥ హాటకవసుంధరాభృ। త్కూటస్థలియందు దొల్లి గా
లువుండెదిరా। ఘూటవిభవాక్షిజృంభిత। హాటకగర్భుండు జగములన్నియు గాలువక॥ వ॥ అ
య్యవసరంబున దత్సభాసదులగు మునీంద్రులప్పరమేష్ఠికిం బ్రణమిల్లి యిట్లనిరి॥ గీ॥ పరదవా
గ్వధూవల్లభ వనజగర్భ। యిపుడు గలకొక్క సంశయితార్థ మిప్పు। డవ్యయంబగు తత్త్వమె
య్యదియొ తెలియ। నంతవట్టును నీవు మాకానతిమ్ము॥ వ॥ అనిన పనిభారతీశ్వరుండు శ్రీమహా
దేవమాయామోహవశంబున నంబరమాత్ర వివేకంబు లేకవారిం జూచి జగద్యోనియగు నేనొ
క్కరుండ నయిశ్వరుండ నాకధీశ్వరుండు లేడు మీరిత్తెఱంగు దెలిసియు వ్యయవ్యయ తత్త్వం
బు నన్నకా భావింపుండని యొనయ్యహంకారంబు సహింపక తత్సమీపంబున నున్న విశ్వంభ
రాంశసంభవుండగు క్రతుపురుషుండు కుటిలభ్రుకుటి దుర్నిరీక్ష్యుండుం గ్రోధతామ్రా
క్షుండు నగుచు నతని కిట్లనియె॥ క॥ పరతత్త్వమెఱుగక ఊరక। పరమహంసులతోడ నేనపర
ము నేననుచున్। సురలెల్ల గాకు సేయగ। మురహరకృతిబలుక దగునె తోయజగర్భా॥ వ॥ వి ను
మీను సాక్షాన్నారాయణుండ నుయజ్ఞపురుషుండ జగత్పతి యుండ నవ్యయతత్త్వశబ్దవాచ్య
త్వంబు నాయందు సంప్రతిష్ఠితంబు నీవీటవలని పెద్దరికంబాన నడచి పడకుండుమనియె నట్లద్ద
ము పరస్పరజయార్థులగుచు వాదడచియున్న చితమతార తమ్మంబామ్నాయంబు లనడిగిరప్పు
డు ఋగ్వేదంబిట్లనియె॥ సీ॥ సవరించునెవ్వడు జఠరగోళంబున బొడవడంగక యండభూత
గణము। నేరయించు నెవ్వడు నిజసనాతనమాయ సకలప్రపంచంబు సంతతముగ। నివసించు
నెవ్వడు వివిధోపనిషదర్థహర్మ్యాగ్రములయందు మనహరహంబు। చరియించు నెవ్వడు శాశ్వత
మంగళప్రోద్దండ తురార్భటి నొక్కరుండు। నహాహయియ్యాదిదేవుడనామయుండు। రుద్రు
డవిచింత్యుడాద్యుడరూపుడుండ। నవ్యయంబగు తత్త్వమే నసవశంబె। యన్యునకు నెట్టివానికి
ననఘులార॥ వ॥ అనవుడు యజుర్వేదంబిట్లనియె॥ సీ॥ సకలాధ్వరక్రియాసంచయంబుల జేసి
యిజ్యమానుండగు చెప్పడలడు। నధ్యాత్మవిద్యారహస్యమార్గంబున దక్క నెవ్వడు గానవర
ఱుగాడు। మాయం మగిరము ప్రామాణ్యవిశేషంబు లెవపకుండగ జేయు నెవ్వడిపుడు। ప్రక
టకూటస్థస్వభావతనఖిలంబు గడల కెవ్వడు సమీక్షణము నొనర్చు। నట్టి శివుడొక్కరుండు గా
కర్హుడగునె। యవ్యయపుదత్వమను సమాహ్వయము దాల్ప। నితరు డెంతటివాడగునే తదర్థ।
మాత్మ సంశయింపకు ధర్మాత్ములార॥ వ॥ అనిన సామవేదంబిట్లనియె॥ సీ॥ విశ్వంబు నెవ్వనివి
ఘ్రలక్రియాశక్తి దిరుగుచున్నది తిగతెంపుగాగ। యంతింతు రెవ్వని జిత్పరికాశాత్మకు పరమా
ర్థవిదులు తాత్పర్యమొప్ప। రవిసుధాకరశిఖిగ్రహముఖ్యములకెల్ల భాసకం బెవ్వనిభవ్యతేజ।
మితరదుర్ధరమగు నీశ్వరశబ్దంబు దలచి యెవ్వనిబాయరలఘులీల। నతిసుమరణోద్భవవ్యవహా
రములు। డజాడు ఫాలాక్షుడింక రేఖాపతంసు। డవ్యయపుదత్వమగుగాక యల్పులొరుల। క
మ్మహత్త్వంబు గలుగునే యనఘులార॥ వ॥ అనిన నథర్వవేదం బిట్లనియె॥ సీ॥ ఎవ్వడు తపశీల్లు నె
ల్ల జీవులయందు మానసలలోనున్న బొందుపోలె। నెవ్వని బొడగం దురు హృత్పదవీథుల భక్తియు
గ్రహమున భవ్యజనము। లెవ్వనిపదసేవ్యులు … యుదాసయ్యనేమియు దాగా … ।
నెవ్వని సద్భావమిదమిత్థమని చెప్పజాల … లతులకైవల్యముగ రా
యుల నపభవు। డప్రతర్క్యుండ … అవ్యయంపగు తత్త్వమనుచు

మ్మువుడోం మతలంపు మమహితులార॥ వ॥ అనియిట్లు వరుసన్ శ్రుతులుపన్యసిం
చిన విని హరించి ముఖపురుషులాలాప గేతసిలయంబు నెఱిగించి … వశుండైయు
న్ను ప్రమథనాథుం డొక్కడనవ్యయుండనవ్యుండొక్కడబొ బ్రహ్మాభావంబుననిట్లను స
మహాఋమీపాట … సంగవను వసరంబున ప్రణవంబు మూర్తిమంతంబై వారి
కిట్లనియె॥ క॥ శశికందు కలఘులీలా। ధృతి విగ్రహుండు … గానదెల్లంబాత్మ। వ్యాప్తి
క్తయగుసరోజా। యుతలోచ తోడగూడడత డెన్నండున్। గీ॥ అర్ధశశిభూషణుం
డు స్వయంప్రబుద్ధుడున్నతుండు నిత్యజ్యోతిజ్యోతియతని। సంతతానందశక్తి
యాసరసిజాక్షి। విశ్వజనయిత్రి వారికి వేఱు లేదు॥ వ॥ అనియివ్విధంబున నెంత సె
ప్పిన విధాతృ మఖమూర్తులం జుట్టుకొన్న యజ్ఞానతిమిరంబు వోలి గదయ్యె నప్పు
డు దశదిశావకాశపరిపూర్ణంబగు నొక్క యఖండదివ్యతేజంబు … రబనడు
మరుద్భవించె నవంతరంబ తన్మధ్యంబున నంత॥ సీ॥ కటిభాగమున గంధకరటిరా
ట్చర్మంబు పటంపు జమ్ము చీకట్లనీన। వక్షస్థలంబున జటిలగ్రైవోభర్తృ తారహార
ము తేవదళుకుజూప। గేలు జామరయందు శూలమద్భటనటజ్జ్వాలకీలములవ
సంతమాడ। జూటకూటమునందు సొబగు తేజందు కుడ … రసార చంద్రికలు
గాగ। కుటిలనిర్ఘాతఘర్ఘరి ఘోరఘోష। సరణిడమరుఘనాదంబు సర్వదిక్కుల్।
… రనిశాటవిపాటనస్ఫుటవిహార। ధూర్తుడగు హరుడు ప్రాదుర్భవించె॥
వ॥ ఇట్లావిర్భవించిన యప్పురహారు నీక్షించి యు విరించి దురహంకారంబు
డుపనేరక పంచమవదనంబున నిట్లనియె॥ గీ॥ డమరుధర నీవు ఫాలలాటస్థలమున।
దొల్లి జనియించితిది తేటతెల్లగాగ। రోదనము సేయుటవు నీకు రుద్రనామ। మను వు
డు ఘటియించినాడ నేనలఘుమహిమ॥ వ॥ అట్లుగావున నీవు నాకుం బుత్రుండవు
నన్ను శరణంబుజొచ్చినావలనంబరిరక్షించి బ్రదుకుమనుచు నధురాలాపం
బులు పలికె భర్గుండునునఖండంబగు తదీయగర్వంబు సహింపక నిశాంత రోష
సంరంభంబున విజృంభించిన॥ సీ॥ ఢమఢమార్భటిసముద్దమరుడక్కాధ్వని పదిదిక్కు
లందును భరియింపరా। గళమాలపిర్గళితా చెలకూటచ్ఛవి యర్కబింబంబు మా
యంబు సేయు। ఫాలదృష్ట్ప సముద్భటశిఖాజాలంబు దధులనిన్నంటనుమ కడ
ట్టు। కుటిలపాటలజటాంకురుకట్టంబులు జగదండపు బెజ్జములు వుచ్చ। సంభవ
మునొంద దేహరునవష్టంభరభస। తుంభదవగాఢరోషవిస్ఫురణవలన। విశ్వ
సంహారసన్నాహవిషమసుషమ। పరుషదుర్నిభవుండగు భైరవుండు॥ వ॥ ఇట్లు
ద్భవించి యుద్భటప్రతాపదుర్నిరీక్ష్యుండగు వానిం బవిరూపాక్షు నాజ్ఞాపనం
బునం బద్మగర్భునిం గవిసి॥ గీ॥ గంధకరటిరూత్నకమలంబు బోలెన। ప్పురుషవల
సలీల ఘాటకరింప। ద్రుంచెనవ్విరించి పంచమవదనంబు। ప్రఖరదీర్ఘహస్తనఖర

ధార॥ గీ॥ ద్రోహియై యుంగమట్టిదీరూపడంప। దగవుగావున దూషకత్వంబు దె
లిసి। తునిమెబర మేష్టిపంచమాననము ద్రేర్చి। భైరవుండింతయు పైపైన పాడిగల
డె॥ వ॥ అట్టియెడ నారాయణాంశజుండైన క్రతుమూర్తి శైవంబులైన స్తోత్రం
బులు పఠించె హిరణ్యగర్భుండును నహంకారంబుడిగి భీతివశంబున శతరుద్రీయం
బు జపించెనంతశశాంకాగతవత్సలుండగు నయ్యీశ్వరుండు వారినిద్దఱింగరుణావి
లోకనంబుల మన్నించి నిజరూపాంతరంబైన భయిరవ దేవుం జూచి యీయధ్వ
రపురుషనిధాతలు నీకు మాననీయులు వీరలయెడ నింక గోపాటోపంబులు చాలు
నీవు వైధసంబైన కపాలంబు దాల్చి లోకాచారప్రకటనార్థంబు భిక్షాశనంబు
గొనుచు గాపాలికవ్రతంబు తోడ లోకంబులం జరియింపుమని చెప్పియనంతరంబ
సీ॥ మోకాళ్ళు నిగ్గ కుంకుముడి దికట్టిన ధాతుకోటంబుగల కటిస్థలము తోడ। దట్ట
ముగాచి జడదన పంకమాలదిన యసంణంపు వికట దేహంబుతోడ। బిల్లి కన్నులబో
లు పింగళాక్షములందు గ్రూరంబులగు మిడిగ్రుడ్లతోడ। బొందగట్టువడు జపాపు
ష్పంబు జెరివిన చికిచికి పల్లవెంట్రుకలతోడ। కఠినదంష్ట్రికాభీల వక్త్రంబుతోడ।
జిహ్మానటనత్వరోల్లలజిహ్వతోడ। కత్తితో బట్టితో మహోగ్రత్వమొంద। ఘాల
డు సృజియించె బ్రహ్మహత్య॥ వ॥ ఇట్లు సృజియించి దానిం జూచి గాశికానగరంబు
దక్క నితరస్థలంబులెవ్వియు నీకు దుష్ప్రవేశంబులు గావునని వితని పజ్జవత్తిల్లు
మనుచు బుండరీకభవశిరఃఖండనుండైన భయిరవుం జూపియంత శాంతకుండంత
ర్ధానంబు సేసెనతండును నిశ్వోక్తప్రకారంబున సకలజగమ్ములు గ్రుమ్మరుచు
నొక్కనాడు వైకుంఠపురంబు జొచ్చి వైకుంఠనికేతనంబున కేగిన॥ సీ॥ పదపల్ల
వంబున బ్రకటిల్లు చదలేఱుకడలె త్తిధాత్రి వెల్లువడిచి పాఱ। గటియందు రంజిల్లు
కనకశాటి బెడంగు గెళవుల రేమెండతళుకులీన। బాక్కటిని త్తమ్మి పూవున ము
సరెడు నళులు ఝుమ్మను దుసంకులతదిరుగ। తులసీఫలాశ మంజుల దామకంబులు
గౌస్తుభ పదకంబు గ్రందుపఱుప। సంభ్రమము విస్మయంబును సమ్మదంబు। భక్తి
యుభావవీధిలో బరిఢవిల్ల। నిందిరయుదాను బద్మాక్షుడెదురువచ్చె। భర్గమూ
ర్తికి నయ్యాదిభయిరవునకు॥ వ॥ ఇట్లు వచ్చి యాలక్ష్మీశ్వరుండగ్రభాగంబున॥
మ॥ కనియెం గుంకలిరాజకుండలు మహాకాలుం గలలాటస్థలీ। జనితానల్పకృపీట
సంభవ పటుజ్వాలాకరాళాత్ముచా। వసునిం బ్రహ్మకపాలహస్తు నిజటావ్యాలో
కన ప్రౌఢది। వ్యనలీవార్ల హరీపరస్పర మాతివ్యగ్ర గారవుడై రవుడ॥ వ॥ కని జయ
జయశబ్దముఖరుండగుచుం గదిసి ప్రణమిల్లి యంజలిపుటంబు నిటలంబున గదియి
ర్చి తత్ప్రభావవర్ణనాకుతూహలంబున నిందిరాదేవికిట్లనియె॥ సీ॥ జలజాక్షి యి
తడు వో సకలయోగీంద్రులు భావవీథుల గాంచు పరమతత్త్వ। మలివేణి యితడు వో

యఖిలభూతములకు నాధారమగు మనింపారు వేల్పు। కలకంఠి యితడు వో విల
యకాలమునందు నడివోని శుభమూర్తి నుండు పెద్ద। లలితాంగి యితడు వో య
లఘుతేజంబున విశ్వంబు వెలిగించు విశ్వనాథు। డబ్ధిసంభవ యితడు వో హాలహా
లంపు విషము పుక్కిటదాల్చిన జంగలీడు। పాటలీగంధి యితడు వో భక్తతతికి। శా
శ్వతానందకరుడగు నీశ్వరుండు॥ క॥ మన మెట్టి భాగ్యము నేరించినవార మొ నేడు
పూర్ణశీతాంశునిభా। ననయట్లు గాకశంభుడు। వినన చ్చెరు విచటికిట్లు విజయము
సేసెన్॥ వ॥ అనిపలికి యప్పరమేశ్వరుం బువేఁడి యనేకప్రకారంబులం బ్రస్తు
తించి యతని వలన నదీయభిక్షాటనవృత్తాంతంబంతయు నెఱింగి యాశ్చర్య వ్యా
దయుండగుచుం బద్మమందిరకు సంజ్ఞ సేసిన నాజగన్మాతయు సంతోషపూరంబున
ముంజరియనంతరంబ॥ సీ॥ అడుగుదమ్ములయందు నడకనున్న నిడాలుకపట సం
ధ్యాస్ఫుటి గ్రమ్మతింప। గాంచీమతల్లి కాకలకలారవము చేయుచు కేతునట్టహా
సములనవ్వ గుదకుంభయుగళి క్రేఁగునఁదొట్టు పడి పేదకౌఁదిగజవజ వగంప
మొందఁ। గ్రుమ్మలెక్క జాతిసరిక్రొమ్ముడిలో పలివిరులు తుమ్మెదలకు విందువెట్ట
సహజసంభ్రమ తాత్పర్యసమ్మదములు। దళుకుదూపంగఁ బరత్న దర్విగొను
చు। నిందిరాదేవి యేతెంచి యిందుధరుని। హస్తపాత్రికసమ్మృతభిక్షాన్నమిడి
రెు॥ వ॥ ఇట్లు మహాలక్ష్మీదేవి చేత మనోరథఫలితయను పేరఁ బ్రసిద్ధియగు భిక్షఁగొ
ని పద్మాక్షునందలిభయ భక్తివిశ్వాసంబులకు మెచ్చి యాతనికోరిన వరంబులొసం
గి యప్పటి యట్ల బ్రహ్మహత్యతోడన యేగుదేర జగంబుల జరియించుచు నొక్క
నాఁడు॥ సీ॥ జననియే తీర్థంబు సకలదుఃఖావళీహరణప్రభావవిస్ఫురణమునకు। గృ
హిణియే తీర్థంబు మహితహాలాహలగరళచ్ఛవిచ్ఛన్నకంధరునకు। నావాలమే తీ
ర్థమభిమతప్రదకళాకరవిశాలాక్ష్యాఖ్యకల్పలతకు। నావాసమే తీర్థమఖిలతీర్థాల
భ్యముఖ్యసౌఖ్యావహమోక్షమునకు। నట్టితీర్థంబునకు నెమ్మి నరుగుదెంచె। గా
శినగరికి కటభాగప్రకీర్ణ। గగనగంగాతరంగిణీ నకకమల। మరిమళోద్ధారుణీ
కిమహాభయిరవుండు॥ వ॥ ఇట్లు దేవుండు విశ్వేశ్వరనివాసంబు సొచ్చినంతన బహి
ర్భాగంబుననుండి యాహాకారంబున మొఱవెట్టుచు బ్రహ్మహత్య పాతాళంబు
నం బడియెనతని హస్తంబుననున్న కపాలంబును నూడి ధాత్రీతలంబునం బడియె
నది మొదలుగా నవ్వటుకనాథుం డానందంబున నయ్యానందవనంబు నొందవసి
యించె గపాలమోచనతీర్థంబు దన్ను భజించువారికిం బాపభంజనంబు సేయు
చుం బుణ్యప్రదాయకంబయ్యె నియ్యాఖ్యానంబు విన్నను బఠించినను మహాపాత
కంబు దొలంగునని చెప్పి కుమారస్వామి వెండియు నగస్త్యునకిట్లనియె॥ సీ॥ అజు
డు దానధికుండనను చుగర్వించిన గరనఖాగ్రమున దచ్చిగ ముద్రించె। సాకార

మగు బ్రహ్మహత్యతోఁ జెఱకుదేర సకలలోకంబులు సంచరించె। వైకుంఠమున రమావల్లభుం డుల
ర్పింపనమృతభిక్షాశనం బారగించెఁ। గాశికానగరోపకంఠదేశంబున బగలవై చెఁ గరంబు
బ్రహ్మవునుక। యాధిపత్యంబు వడసెఁ గౌమారిచేత। బలియవై చినచోనకాపురము సేసె।
గాశికాస్థానమున కేడుగడయై జూట। క్రోధభైరవదేవుండు కుంభజన్మ॥ వ॥ దురితభక్షణం
బునం బాపభక్షకుండును గలుషమర్దనంబున నామర్దకుండును గాలకలనంబునఁ గాలనా
భుం డనునుపృజిన భైరవుండు గుట భైరవుండును నైయద్దేవుండు భజించువారికి సాణ్మాససిద్ధి
కరుండగు॥ గీ॥ క॥ కలశయోని యప్పీటికి బలుతలారి। పాపభక్షకుండు క్రోధభైరవుండు।
గాశికాపట్టణంబెదు క్రోశములను। సవసహితుండైయతండు చేటచ్చి కాచు॥ వ॥ అనిన విని కుం
భసంభవుండు హరికేశుం డనుయక్షుండు దేవదేవునకుం బ్రేమపాత్రంబై వారాణసీపట్టణ
మ్మునం బ్రమథపరివారంబునకు దండనాయకుండయి యుండు నని విందు నతనిచరిత్రంబు వి
నవలతు నానతిమ్మనిన గుమారస్వామి యాతని కిట్లనియె॥ సీ॥ యక్షుండు రత్నభద్రాభిధాను
డు గంధమాదనంబున నుండు మహితకీర్తి। పూర్ణభద్రుండు తత్పుత్రుఁ డాతని భాగ్య కనక
మందనగంధకరటియాన। యాలేమ తనయుండు హరికేశుఁ డతఁ డుశ్రీ యానందకాననా
భ్యంతరమున। దపమాచరింప నాతని శరీరము నుంచి పుట్టెవల్మీకంబు పొదలు వొదలె। నభవు
డు మతో డగూడి లీలార్ధ్యచటి। కరుగుదెంచి ప్రసన్నుఁడై వరము నొసగె। దండనాయకపద
వియాతండు గాశి। చక్రరక్షకుడైయుండు జనువుగలిగి॥ సీ॥ భరియించు నాతండు పాణిపల్ల
వమున వెండికట్టులతోటి దండయష్టి। వసియించు నాతండు వారాణసీపురప్రాకారగోపుర
ప్రాంతభూమి। ధరియించు నాతండు దప్తాకకూటరుక్పరిపాటలచ్ఛాయ బ్రబలజటలు। సవ
రించు నాతండు సతతంబు రుద్రాక్షభూషావిభూతి త్రిపుండ్రకములు। సౌమ్యరూపంబువహి
యించు సజ్జనులకు। బాపకులకు విశ్రుతరూపుఁ దాల్చు। బింగళాక్షుండు దీర్ఘగంభీర
మూర్తి। చండికాపతిప్రమథుండు దండపాణి॥ వ॥ అనిన నగస్త్యుండు మహాత్మా జ్ఞానవాపి
కాతీర్థమాహాత్మ్యంబు వినవలతుం జెప్పవే యనినం గార్తికేయుండు॥ సీ॥ పాదాభిహతి సప్త
పాతాళములతోడ నుర్వీకటాహము బ్రూతలూఁగ। నిబిడెనతతజటానికురుంబకంబులు చెదరి
బ్రహ్మాండంబు చెంపవెట్ట। బాహార్గళాస్తంభపరివర్తనంబుల దిక్చక్రవాళంబు ద్రెళ్లిపడగ।
వితతనిశ్వాసమారుతఘట్టనంబున బృథ్వీధరంబులు పెల్లగిల్ల। డమరుధ్వానాదములసముద్ర
ముగలంగ। నారభటివృత్తి దాండవం బవధరించె। బ్రళయవేళ మహాకాలభైరవుండు। కాళ
రాత్రికుచంబులుగ గురుపొడువ॥ గీ॥ అభవుడిబ్భంగి దాండవం బాడి డస్సి। డప్పిగొని యార
గింపగాండంబు వెదకి। గాన దయ్యెను సప్తలోకంబులందు। దియ్యనైజిహ్వకింపైన తేటనీరు॥
గీ॥ ప్రళయకాలంబునందును బసిమి చెడక। నిలిచినది కాశిపురము గానిశ్చయించి। యరిగెనీ
శానుఁ డనుసమాహ్వయము దాల్చి। ఘనపిపాసార్తి నంధకదనుజవైరి॥ క॥ కన్నవారెవ్వరును
లేదు కన్నె మెఱుగు। గర్జితంబను వచనంబు గథలనిలిచె। శశవిషాణప్రరోహంబు జలదవార్త।
యంబులెబ్బంగి గలుగునయ్యవసరమున॥ వ॥ అప్పు డీశానుండు॥ సీ॥ సంసారసస్యబీజముల
కూసరభూమి నిర్వాణలక్ష్మికి నిలువనీడ। యల్లనెరుడుదీవికవతంసకుసుమంబు కామధేనువు
ముక్తికాములకును। విహరణస్థానంబు విశ్వనాయకునకు గల్యాణముఖాదికారణంబు। క
ల్లొగంబముముక్తిగంధద్వీపమునకు బ్రణవాక్షరముపఁ గ్రబ్బమునకు నెదియ కాశికాపురి
కేగుదెంచె। బసిడిలాతాప్రకోలయుబల్ల జడలు। నసితగళముల మను ద్రిశూలాయుధంబు।
దాలనొప్పంగ దబిసి వేవమున హరుఁడు॥ వ॥ ఇట్లు కాశికానగరంబు ప్రవేశించి యీశానుండు
విశ్వేశ్వరశ్రీమహాదేవునిర్మలజ్యోతిర్మయలింగాకారు సహస్రకలశాభిషేకంబు సేయనుద

శ్వదతీర్థప్రసాదోదకంబులా స్వాదింపను దలంచి॥ శా॥ చేతోజాతవిరోధి గాశినగరీషే
త్రోపకంఠంబునన్। శాతాగ్రంబగుశూలముఁ దివిధరణీచక్రంబు భేదించుచున్। బాతాళంబు
లు గ్రొచ్చుచున్నగుడై నాభవ్యాయుధం బావృత। స్రోతోధారము సోకుసట్లుగ బృథస్ఫూర్తి
ప్రభావంబునన్॥ గీ॥ దృఢముగా సూదిశూలంబు దివిసెహరుఁడు। దివిసినప్పుడ తన్మహావివరస
రణి। నేడుపాతాళములు దాటి యిలయు దాటి। యంబరము దాకె నవ్వారుణాంబుధార॥
వ॥ భూప్రమాణంబునకు దశగుణప్రమాణంబై శుద్ధస్ఫటికనిర్మలంబును శరజ్యోత్స్నాస్వ
చ్ఛంబును నాకాశఖణ్డసంకాశంబును సుధాధారామధురంబును బాటలాకుసుమసురభియు
నయియవ్వారిపూరంబు వెండితీగయుం బోలె సాగసిననీశానుండు సహస్రధారాకలశంబుల
సహస్రవారంబులు పంచాక్షరీపంచబ్రహ్మశతరుద్రీయప్రణవఘోరపాశుపతాదిమంత్రం
బులుచ్చరించుచు విశ్వేశ్వర శ్రీమన్మహాదేవుదివ్యలింగంబు నభిషేకించి॥ క॥ భువనావరణో
దకమున। భవు నభిషేకంబు సేయబాసెను లయతాం। డవకేళీసమయసముం। ద్భవమగు నిర్వ
టుగ గపటపాశుపతునకున్॥ వ॥ అప్పుడు విశ్వేశ్వరుండు ప్రసన్నుండై యీశానున కోరినప్రకా
రంబు॥ సీ॥ జ్ఞానోదమన శివజ్ఞానంబు నా శివతీర్థంబు నాజ్ఞానతీర్థ మనగ। జ్ఞానవాపిక నాగ సం
జ్ఞాంతరంబులు గలిగి పానాభిషేక క్రియలను। సంస్పర్శనామాభిసంకీర్తనధ్యాన సందర్శ
నంబుల సప్తతంతు। ఫలమనీజాల ప్రభావంబు కైవల్యసంపత్ప్రదానైకచతురతయును। స
న్నిహత్యాదిఫల్గ్వాదిసకలతీర్థ। సమధికత్వంబు బ్రహ్మరాక్షసపిశాచ। శాకినీగ్రహకూశ్మాం
డశాంతివిధియు। నిచ్చెనీశానుకుం శికకీశ్వరుండు॥ వ॥ అనియానతిచ్చి శంభుండంతర్హితుండ
య్యె నీశానవాపికాసమీపంబున నీశానుండు కృతావాసుండయ్యెఁ గలశోద్భవ చిత్రార్థంబగు
నితిహాసంబు శివతీర్థమాహాత్మ్యప్రకారంబు సెప్పెద నాకర్ణింపుము హరిస్వామి యనఁగ నొక
విప్రుండు కాశీనగరంబున నుండు నతనికూతురు సుశీలయనునది రూపరేఖావిలాసంబులందు
భువనంబులయందు నుంబోఁగ డందగియుండునట్టి బాలారత్నంబు॥ చ॥ బలబల వేగి తేపకడ
బంకజదీర్ఘికదీర్ఘమాడి నె। చ్చెలులును దానునిండుముఖశేఖరభూషణు బూజసేయుని। చ్చలు
జెలికన్నులున్ స్తనకచన్నులుం బామ్ముమీదవ్రాలుగుం। తలములుఁ జూచి పౌరులుమనంబులనువ్వి
ళులూరుచుండగన్॥ గీ॥ లలనసాక్షాత్కరించినలక్ష్మివోలె। గంకణంబులతోడ నూడిగములు
రాయ। విశ్వనాథునికల్యాణవేదియందు। ముగ్గుపెట్టంగ మోహించుముజ్జగంబు॥ గీ॥ బహుళ
సౌభాగ్యలక్ష్మి నిబద్ధముఖికి। ముజ్జగంబులసరిలేరు ముదితలనుచు। బ్రహ్మసంకేతరేఖలం
వ్రాసెననగ। గంఠగళమున నొప్పు రేఖాత్రయంబు॥ గీ॥ కదుపు ల్మూడు శంభులింగంబు
లుండు। దొయ్యలికి జ్ఞానవాపికాతోయసేవ। గలశసంభవ కేదారసలిలములును। గాశిశివతీ
ర్థజలములింగత్వమొందు॥ వ॥ ఒక్కనాఁ డొక్క విద్యాధరుండు రూపలావణ్య మోహితుం
డైయర్ధరాత్రంబం వచ్చి కంటిమిఁ గింటబిండి చల్లినవిధంబున వెన్నెలలు గాయ జంద్రికా
పాండుతల్పంబున నిద్రించియుండ నిద్రాభంగంబు గాకుండ మెత్తమెత్తన నెత్తుంబీ పేకుల
కం జెను సుకుమారంబులైన తననాస్తపల్లవంబు నెత్తి గగనమార్గంబున మలయాద్రికిం
గొనిపోయెనయ్యవసరంబున॥ శా॥ విద్యున్మాలియనంగ నొక్కదివిజద్విద్వేషి రక్కసుండొకన్।
విద్యుత్సన్నిభగాత్రజూచి మదనావేశంబునం బట్టుకో। నుద్యోగించిన నాలతాంగి నాకచో
యోజించి విద్యాధరుం। డుద్యద్బాహుపరాక్రమస్ఫురణదైత్యుం డాకనయ్యుద్ధమున్॥
క॥ ఆహవము దేసిరంగజ। మోహాంధులు గడిమి మెఱసి ముష్టాముష్టిన్। బాహాబాహిం గచాక
చి। సాహసము జలంబు దివిజసంఘము వొగడన్॥ అప్పుడు॥ గీ॥ అప్సరస్త్రీతిలోత్తమయసుర
సురులు। తనకు నైపోరఁ జూచు చందంబు దోఁప। జావవిద్యాధరుఁడు రాక్షసుండుగడిమిఁ।

వనకుసైపోరుచుండంగఁదలిరుఁబోఁడి॥ వ॥ అప్పుడు ంబున యుద్ధంబు సేసి యన్యోన్య మస్త్రప్ర
హారంబులనిద్దఱు నాసమయంబున నిధనంబొందిరందు॥ గీ॥ ప్రాణనిర్యాణవేళ విద్యాధరుం
డు ప్రుడ్డబిరుగంగఁ బడివిప్రకుఁ జిఁబాడి । కటకటా నిన్ను ననుచు గద్గదిక కతన మాటనా
ల్కనయుండంగ మరణమయ్యె॥ వ॥ అంతనక్కాంత నిజాంతగతంబున॥ క॥ ఆలింగనంబు
సేసెం బాలిం దన్నుమట్టి వదనపద్మము తావుల్ గ్రోలె మెగండనవ్వుం దాలసఁగా నేది
భర్తయతఁడే నాలకు॥ వ॥ అని విద్యాధరుతోడ ననుగమనంబు సేయందలంచి యమ్మిఱ్ఱం
మెఱుంగుబోఁడి మలయాచలోపాంతంబున॥ ఉ॥ వెగ్గలమైనకూర్మి నరవిందగళాయత నే
త్రకొండకా రగ్గి పటీర శాఖ్యములయందమరళ్ళ లొక్కసఁ జేసి కంమపూ । మొగ్గలదండదాల్చి
మదిమున్కడఁగా శినివిశ్వనాయకు స్నిగ్ధ ననంస్మరించి జననింజనకుందలఁచెక్ గ్రమంబు
నక్॥ పతియు నాత్మగతంబున॥ క॥ ఏమింటఁదప్పితినో కా నా । స్వామిడి విశ్వేశ్వరుననవాశాం
శిలో । సేవ మున నెల్లరులు నుదమ । ధామంబుల నుండనిట్టి దశ నాకొదవెన్॥ సీ॥ జ్ఞానాఖ్యయ
స్సన్నక్రియావేళఁ జెలికత్తెయులు నన్నుఁదలఁతురో॥ మదతోన సభంగిమ తుగుచుం
డుదురొక్కొ తల్లిదండ్రులు సతతంబు నాకు । హరిశాంకురంబులేకందికకాయని హరిణశా
బము నెవ్వరరయువారు । సేవసేయించుకోఁజితగింపడు సుమీ నాచేత శ్రీవిశ్వనాయకుండు ।
కాశిలోలార్కకేశవ కాళనాథ । దండనాయకదుంఠి వేదండవదన । సంభరిమోద్య శ్రీమ
లారయాజహ్నుకన్య । కానవచ్చెదమింటుముంగలిభవనమున॥ గీ॥ విధవనైజన్మమెల్లను వేఁ
గఁజాల । నాకసిచేపడియోఁప నొండొకని పెదుక । నితనితోడిదలోకమైయే గుదాన । ననల
ముఖమాననిమిప వేదనకునోర్తు॥ ఉ॥ ఇంకొకఁడెవ్వఁడేని ననునెక్కటినుండఁగఁ జూచి వ
ట్టునో । కింక్షమహాటవింగరటికేసరిదంష్ట్రితరక్షుయూథముల్ । సంకటపెట్టునో యతిన్ప
తంపతనింతులఁ జేసినట్టియా । పంకజసూతిపై నేరయబ్రయ్యుడివేగమయగ్ని జొచ్చెదన్॥
క॥ పాపవుదైవము సర్పన(?) యీపరిభవవహ్నికంటె నెక్కుడు పటుసం । తాపము నజితా
శాప్తో । దీపితమగు వహ్నియేలధృతిదొఁబగంగన్॥ ఉ॥ భూధరరాటుసన్నిభుఁడు ప్రద్వశరా
సనుతోడిదోడువి । ద్యాధర చక్రవర్తి నను నమ్మిక లిచ్చిన వాఁడు నాకు గా । నీధరనాథ
కట్టెదుర నీదశనుండగ విశ్వనాథకా । శీధరయంచి కారవమణ జీవితమేను ధరించుదానకే॥ అ
ని దుఃఖావేశంబున॥ చ॥ కోసరివసంతకాలమున గోయిల గ్రోల్చినభంగి నేడ్చెన । బ్బిసరుహ
నేత్రకాంతపటి బెద్దయెలుంగున వెక్కివెక్కివె । క్కసమగుమన్యువేగమున గాటుక కన్నుల
నీరుసోనలై । యుసిరికకాయలంతలు పయోధరముల్ దిగుబారునట్లుగన్॥ మ॥ మలయంబె
క్కడ గాశి యెక్కడ ననన్నాగంబు పాలించిలె । క్కలిదైవంబిటు నాకు నీయుహితమౌంగా
వించు నేయంచు వే । తలయూ షెంగలకఁతియుచ్చెరువునందాటంకరత్నప్రభల్ । పలుకంబా
తినచెక్కుటద్దములపై పై పైకిలంఘింపగాన్॥ వ॥ వెండియు నక్కన్యక కర్పూర కదళికాద్రు
మనిర్యన్నిర్యాసధారాద్రవవాసనాసుగంధంబులగు గంధసారగిరినితంబనిర్ఝరాంభః
ప్రవాహంబుల ముఖక్షాళనంబాచరించి విద్యాధరోపరిపిరచిత చితాగంధ సారకాష్ఠంబుల
రవులొక్కనివనగంధకరటికర్ణతాళవృంత తాండవప్రస్తారవిస్తారితంబులగు మారుతం
బులవలనం బెచ్చువెరిగి విచ్చలవిడిగ మండుచిచ్చునకుం బ్రదక్షిణంబు వచ్చి నిసర్గకాతరం
బులగు కటాక్షవీక్షణంబులు పుష్పాంజలివిక్షేపభంగి నంగీకరింపజరిపుడు గట్టియగు శిలాప
ట్టంబుమెట్టి నిలిచి సంతతస్వాధ్యాయాధ్యయనధ్వని ముఖరంబును నగ్నిహోత్రధూమ ధర
ఘురవలయాచంద్రకితాజిరంబును ద్రికాలశంభుపూజాసమారంభవిజృంభమాణశం
ఖకాహళబహుళకోలాహలాకులంబును నగు నయ్యానందకాననంబునందు బ్రహ్మపురికా

వరుంబూడారత్నంబైన నాకృట్టీల్లఖివృద్ధిం బొందియుండుంగాక । కాశీక్షేత్ర ఘటకవిప్రకు
టుంబినీశ్లాఘనీయచరిత్రయగు నాజనయిత్రి ప్రియంవదము త్తైదువయగుంగాక । యష్టాదశ
మహావిద్యాస్థాన సామ్రాజ్యభద్రాసనాసింధురుద్రావాస విద్వత్సింహంబు నాతండ్రి మారి
స్వామిసమానులయందు త్తమశ్లోకుండగుంగాక మహాశ్మశానంబునం దనూచానం బగు నా
బంధువర్గంబు బంధువర్గపు తీగయుంబోలె గొనసాగి బ్రతుకుంగాక యని యాశీర్వదించి॥
సీ॥ ప్రప్రభాతంబుల నీశాన వాపికననిశంబు తీర్థమాడినఫలంబు । వివిధభంగుల నేను విశ్వేశ్వర
స్వామిము త్తిమంటు పినిష్ఠ్రముగ్గుఫలము । ప్రతిచతుర్థిని డుంఠిభద్రేభవక్త్రుసేనారాధన
ము సేయనట్టిఫలము । నానందకాననాభ్యంతరక్షేత్రంబునం దేను జన్మించినట్టిఫలము । సర్వ
మును గూడి మీదటి జన్మవేళ । నితనికే భార్యగా నన్ను నిచ్చుగాత । యనుచు హరిణాంకమౌళి
లీబ్రాంతుబోలె । గొసరకగ్ని బ్రవేశించె గువలయాక్షి॥ క॥ లింగత్రయగర్భిణియగు । గంగ
నసాన్నిధ్యమున నిశాటుండునుడ । త్సంగతి విద్యాధరరాజుంగాంచిరి త్రిదశపదము సుకృత
స్ఫురణన్॥ వ॥ అంతకొంతకాలంబునం బ్రియాస్మరవంబు సేసెంగావున విద్యాధర కుమా
రుండు మలయకేతుండను నామంబుననునగ్ని ప్రవేశసమయంబున నవ్విద్యాధరకుమారుండు
తనకుం బతికావలయునని కోరెంగావున సుశీలకళావతియను పేర ధాత్రీతలంబున జన్మించి వ
ధూవరులైరా దంపతులయందు గళావతీదేవి పూర్వజన్మవాసనావశంబున॥ మ॥ అళినీలాల
కవాల్భుజన్నుగవ రుద్రాక్షావళీదామకం । బులు ముక్తామణిభూషణోల్లదసితాంభోజాత.
పత్రాక్షిమై । నలదున్ భస్మమలందనొల్లదొక నాడైనం బటీరద్రవం । బులు బన్నీరు కురంగనా
భియు నుగర్పూరంబు గాశ్మీరమున్॥ గీ॥ కడుపుచల్లంగగాంచె నక్కలువకంటి, మలయకే
తుమహీపాలమన్మథునకు । భాగ్యసౌభాగ్యవైభవప్రాభవాది । శుభగుణశ్రీ సమృద్ధుల సుతు
లముగుర॥ వ॥ అంతనొక్కనాడొక్కచిత్రకరుడు వారణాసీస్థానవృత్తాంతంబు చిత్రపటం
బున లిఖియించి తెచ్చి కళావతీసహితుండైన మలయకేతు సన్నిధిం బెట్టిన నవ్విలాసవతి పటం
బుచూచి ప్రాగ్జన్మవాసనావశంబున దన్నుమఱచి సమాధిస్థయుంబోలె లోచనంబులు మోడ్చి
చి ముహూర్తమాత్రంబూరకుండి కన్నులు దెఱచి చిత్రపటంబునం గలయశేష విశేషంబులు
గ్రమంబునం బోసగ్రుచ్చిన తెఱంగునం గరతలంబునం జూపి చూపి ప్రియునికిం జెప్ప నొడం
గె నాప్రకారంబు గుంభసంభవ వినుం జెప్పెద నాకర్ణింపుము॥ గీ॥ గాశినగరి ధనుర్వల్లి
గంగనాఁరి । కోటియుగ్మంబు లోలార్కకుధరధరులు । నృపముచాణంబులత్యంబువృథినదా
శి । విశ్వనాధుండు ధన్వియుగ్వీక కళత్ర॥ సీ॥ ఇదివియద్వాహినియిదె మణికర్ణికయదె కాశినిఖిల
కల్యాణరాశి । యదె విధాతృకపాలమవని వ్రాలినచోటు వాఁడె శ్రీమత్కాలవటుక రాజు ।
పంచతీర్థంబిదె ప్రణవమంత్రాకృతిమత్స్యపరిస్థానమండలమిదె । కామేశ్వరుడు వాడె
స్కందేశ్వరుడు వాడె వాడె వినాయకేశ్వరుడు మారుడు । శశికిరీటుండు పార్వతీశ్వరుడు వా
డె । కాడె భృంగీశదశ్వరేశ్వరుడు వాడె । వాడె యష్టాంగులేశ్వరుడు శివుడు । ధర్మశాస్త్రే
శ్వరుడు వాడె ధరణినాథ॥ గీ॥ ఇతడు సారస్వతేశ్వరుండిందుమౌళి । యితడు రత్నజాలేశ్వరు
డిభవిరోధి । యతడు శైలేశ్వరుడు భుజగాభరణుడు । సప్తజలధీశ్వరుడు వాడె శంకరుం
డు॥ సీ॥ సప్తకోటిమహావార్ణసన్మంత్రములకు నధీశ్వరుండితడు మంత్రేశ్వరుండు । త్రిపురే
శ్వరుడు వీడె త్రిపురదానవులకు సాన్నిధ్యమై పూజగొన్న వేల్పు । బాణేశ్వరుడు వీడె బాణాసు
రునకు వేభుజములిచ్చిన చంద్రభూషణుండు । వైరోచనేశుండు వాడె ప్రహ్లాదేశ నారదేశ్వ
రులల్ల వారె చూడు । ధరణినాయక యాదిగదాధరేశ । క్షేమకేశ భృగ్వీశ గోమకుంద । నా
రసింహాశ్వరాజ్రేయనాథ శేష । విఘ్నరాజేశ్వరుఁ జూడు వేయువేలు॥ గీ॥ బిందుమాధవ దేవు

డానందవిపినీ! పీఠికా కేళికలకంఠవిష్కారంబు! పంచనదతీర్థరాజంబు పార్థివేంద్ర! కాశికా ఫాలకస్తూరికాతిలకము॥ క॥ ఇదె మంగళకాత్యాయని! యిదె మార్కండేయనాయకేశ్వరలింగం! బిదె ధౌతపాతకేశ్వర! పదమిది గిరిజేశునునికిపట్టు మహాత్మా॥ గీ॥ వేయు నేటికి నానందవిపినభూమి! నడుమ శశిఖండకోటీరనాగకటక! నిటలలోచన గిరిశ ధూర్జటులు హరులు! నారు బోసినచందాన నాటియుండ్రు॥ వ॥ అని చెప్పి కళావతి జ్ఞానవాపికా తీర్థంబు జూపి॥ సీ॥ స్తంభరోమాంచాది సాత్త్వికభావంబులందందదోపంగ నవ్వధూటి! మూర్ఛిల్లె నద్భుతంబు నబొంది భూపతి శిశిరోపచారంబు సేయుచుండె! బుద్ధశరీరిణీపువ్యత్ప్రగల్భయాధవళాక్షి బొందిన దానమెతీగి! చిత్రపటంబుమై నేర్చికణముజేర్చిజ్ఞానోదనునియుతజ్ఞానవాపి! యనియు శివతీర్థమనియు దృఢాత్మగముగ! బలికె ముమ్మారు చేత నాప్రాప్తినొందె! సరసిజాతాయతాక్షి తచ్ఛబ్దమాత్ర! వాడబారిన సస్యంబు వానబోలె॥ వ॥ మలయకేతుండును గళావతీ ప్రేరణంబున నంబుత్రసంక్రాంత రాజ్యభారుండయి వారాణశీపురంబున కరిగి జ్ఞానవాపికా తీర్థంబున నవపంబాచరించి ముక్తుండయ్యె నిది శివతీర్థమాహాత్మ్యంబు కుంభసంభవ యయింకేమియడుగం దలంచెద వడుగు మనుటయు॥ గీ॥ అనఘ నాకు సదాచారమానతింపు! ధరణిసురుడు సదాచారపరతగాని! యాత్మసంశుద్ధి వడయలేదాత్మశుద్ధి! గాని సిద్ధింప నేరదు కాశివసతి॥ వ॥ అనిన కుమారస్వామి యతనికిట్లనియె మన్వత్రిభృగుభరద్వాజయాజ్ఞవల్క్యశనోంగిరసయమాపస్తంబసంవర్తకాత్యాయనబృహస్పతి శాతాతపశంఖలిఖిత పరాశరాదులమార్గంబుల సదాచారంబు ప్రసంగానుప్రసంగంబున వివరింపవచ్చిన నచారంబై యుండుగావున కుంభసంభవ నీకు దిజ్మాత్రంబు వివరించెద సావధానమతివై యాకర్ణింపుము॥ గీ॥ చాతురాశ్రమ్యమును జతుష్కవిధమశ్వ్య! మొదట స్కంధత్రయము ధర్మములు వహించు! నగ్రిమస్కంధమెల్ల వింధ్యాద్రిదమన! జ్ఞానసంపద్విభూతికి దానకంబు॥ శా॥ ఓరాత్రింగను రెప్పవేయక మహోద్యోగంబున న్ధీరతా! ధౌరంధర్యము పూనుమానవునకుం దాత్పర్యవృత్తిన్సదా! చారంబెట్లొనరింపవచ్చు గలశీసంజాత కాశీశ్వరున్! గౌరీవల్లభు సంస్మరించి బ్రతుకంగా కాతడప్రచ్యుతిన్॥ గీ॥ ద్విజుడు వేకువమేల్కాంచి దినదినంబు! ప్రత్యవాయపరీహారపరత జేసి! సంస్కరింపంగవగు భక్తిసౌష్ఠవమున! మంగళాస్పదమగువస్తుమండలంబు॥ వ॥ బ్రాహ్మముహూర్తంబున మేల్కాంచి కృతాచమనుండయి వివిక్తప్రదేశంబున భస్మోద్ధూళనంబును భసితత్రిపుండ్రధారణంబును బొనర్చి రుద్రాక్షమాలికలుధరియించి పద్మాసనాసీనుండయి హృదయంబున నంబికాసహాయుం ద్ర్యంబకు లక్ష్మీసమేతు బుండరీకాక్షు భారతీసహితుం బరమేష్ఠిం బాకశాసన పావకపరేతరాజపలలాశి పాశి పవనపౌలస్త్యపశుపతులను వసిష్ఠాదిమునుల గంగాదిపుణ్యవాహినుల బ్రయాగాదితీర్థంబుల శ్రీశైలాదిపుణ్యపర్వతంబుల దుగ్ధోదాదిసముద్రంబుల మానసాదిసరోవరంబుల జ్ఞానవాప్యాదిదీర్ఘికల నందనాదివనంబుల బుష్కరాదిద్వీపంబుల నార్యావర్తాది జనపదంబులం గామధుగ్ధేన్వాదిధేనువుల గల్పవృక్షాది వృక్షంబుల గాంచనాదిధాతువుల లక్ష్మ్యాదిపుణ్యాంగనల గరుడాది పతంగంబుల శేషాదిమహానాగంబుల నైరావణాది వారణంబులనుచ్చైశ్శ్రవాదితురంగంబుల గౌస్తుభాదిమణుల నరుంధత్యాదిపతివ్రతల రంభాద్యప్సరసల నైమిశారణ్యాదిపుణ్యారణ్యంబుల వారణాస్యాదిపట్టణంబుల విశ్వేశ్వరాదిలింగంబులం బాంచజన్యాదిశంఖంబుల సుదర్శనాది దివ్యాయుధంబుల వేదాదివిద్యల బ్రహ్మాది పురాణంబుల మానవాదిస్మృతుల గాయత్ర్యాది మంత్రంబుల సనకాది యోగీంద్రుల నోంకారాది బీజాక్షరంబుల వ్రీహ్యాదిధాన్యంబుల నారదాది వైష్ణవుల బాణాదిశివభక్తుల బ్రహ్మోదాదిభా

గవతుల మహాకాళాదిప్రమథుల బద్మాదినిధుల దధీచ్యాదివదాన్యుల హరిశ్చంద్రాదిభూపతుల జననీజనకుల బితరుల గురులను సంస్మరించి యీయందరు నాస నాయురారోగ్యైశ్వర్యంబులు ప్రసాదింతురుగాక యనుచుం బ్రార్థించి ప్రణమిల్లి లేచి నిత్యనైమిత్తికాద్యర్హ స్థానంబుల నిష్ఠాపరుండయి ద్విజుండొనర్చునది॥ సీ॥ వెడలి యూరికి నూఱువిండ్ల నవ్వల నైరృత్యదెస బహిష్కారంబు దీర్పవలయు! నన్నూరువిండ్లమానమగు దూరమున బయలు కేగుట పాడి పట్టణమున! దలముసుంగిడి తృణంబులు గప్పి ధరిత్రి విణ్మూత్రజలములు విడువవలయు! జెవిబ్రహ్మసూత్రంబు దవిలింపనహాంబుదిట్ట్రి ప్రస్రావోత్సర్గవేళలందు! దివసముఖసంధ్యలందు దగ్దిజ్ముఖుండు! యామినులయందు శమనదిశాననుండు! నగుచు మౌనవ్రతంబున నవనిసురుడు! మలవిమోక్షంబు గావించు గలశజన్మ॥ సీ॥ నిలుచుండి కారాదు జలమధ్యమున గాదు కాదు దున్నిన నేలగాదు మంద! గాదు గోసన్నిధి గాదగ్ని కెదురిండి కాద గ్రజనముల కట్టెదురను! గాదు సస్యంబులో గాదు రథ్యాభూమి గాదెదురుగాలికి గాదు గాట! గాదు తారాదినక్షత్రగ్రహంబుల గనుగొంచు మలవిమోక్షంబొనర్ప! శిశ్నమొకచేతగబట్టిదిచెదలు సీము! లేక శర్కరగాక వల్మీకజంబు! నెలుకకలుగుమ గానిమన్నెమకెపట్టి! యరుగునదిశౌచమొనరింపనవనిసురుడు॥ గీ॥ మునుగుగవియగదిగిచి నెంమొగము వాంచి! యంగుళీయగ్మకమునకుల మిపట్టి! మలవిమోక్షణ మొనరించి తోలగునపుడు! కనుగొనంగగాద మేధ్యంబు కలశజన్మ॥ సీ॥ అయిదువారములపానాభ్యంతరంబున నొకమాఱుశిశ్నమస్తకమునందు! బదిమాఱు లపసవ్యపాణిపల్లవమున నిరుగేలులందును నేడుతూరు! లంఘ్రిద్వయంబునయందొక్కమారు ద్రివారి గ్రంమఊహ స్తవనరుహముల! నంతరాంతరములయందు నిశ్శబ్దంబుగాబ్రకృత్యంబు సంక్షాళనంబు! గలుగునట్లుగ నామలక ప్రమాణ! మృదులమృత్పిండఖండంబు ప్రమేవిప్రమేవి! గంధలేశయుతయావధిగానొనర్ప! వలయు శౌచంబు మదికెక్కగలశజన్మ॥ వ॥ ఇది గృహస్థశౌచంబు దీనికి ద్విగుణంబు త్రిగుణంబు చతుర్గుణంబును బ్రహ్మచారివాన ప్రస్థయతులకు నియతంబయి యుండు॥ గీ॥ పగటిశౌచంబులోన సాబాలు రేయి! రాత్రిశౌచంబులోన నర్ధమారుగాతి! చోరబాధాదిదుష్టకాంతారమార్గ! మునదవర్ధంబు శౌచంబు మునివరేణ్య॥ క॥ స్త్రీశూద్రులశౌచములోనం! బరుణులకర్ధంబు శౌచతంత్రంబు మునీ! శ్వరనిష్కారణమింతికి! బుఖుషనకుందగదు శౌచ ముందలపంగన్॥ గీ॥ ధరణిధరమంత పాదపృమృద్రాశియైన! నంబునిధియంత జలమైన ననఘచరిత! భావశౌచంబు బోలదు బాహ్యశౌచ! మనిరి కౌచక్రియా వేదులయిన మునులు॥ గీ॥ అగ్నిహోత్రాహుతులకు జాంద్రాయణాన్న! పిండమునకును శౌచమ్ముప్పిండయునకు! గలశసంభవ యయుసిరికకాయయంత! మానమని చెప్పుదురు గమర్షమర్షవిదులు॥ వ॥ అనుష్ణంబులు నఫేనంబులు నబుద్బుదంబులు నక్షారంబులు నలవణంబులు నకలుషంబులు నదుర్గంధరసంబులు నయిన యుదకంబులు నగక నిలుచుండక మాటలాడక వెలిజూడక వంగక తేగుండక తోగిరపక యజ్ఞోపవీతంబు విడువక ప్రసారితపాదుండు గాక బహిర్జానుండు గాక చప్పుడుగాకుండ ముమ్మారు బ్రహ్మతీర్థంబున హృదయపర్యంతంబు డిగ్గ శుద్ధింబధ్యర్థంబు ప్రా

పించునదియనంతరంబయంగుష్ఠమూలదేశంబున ననుమారుగంకస్థలంబు నని
రియించిన యోష్ఠాధరంబులుమును మారుస్పృశించియనంతరంబకుడిచేతంబు
డిసిలించిన యుదకంబు వామహస్తసంపుటంబునసిలిచిదక్షిణవామపాదంబుల
యందుమూర్ధంబునందును బ్రోక్షించునదిమఱి మాటిమాటికి వామహ
స్తోదకంబుస్పృశించుచు నంగుళీత్రయంబున నాస్యంబును దర్జన్యంగుష్ఠం
బుల నాసికారంధ్రంబులు నంగుష్ఠానామికాగ్రంబులచక్షు శ్శ్రోత్రంబులుగని
ష్ఠాంగుష్ఠయోగంబున నాభిరంధ్రంబును హస్తతలంబున హృదయంబునునం
గుళ్యగ్రంబులమస్తకోభయస్కంధంబుల ముట్టునదికొందఱనుష్ఠానపరులీచ
తుర్వింశత్యాచమనక్రియలందు గేశవాది చతుర్వింశతినామంబు లుచ్చరింతువి
శమంబునను భాః ప్రాశనత్రయంబున గేశవ నారాయణ మాధవనామంబు
లుగపోల మార్జనద్వయంబున గోవిందవిష్ణు నామంబులు నంతరా ధరోష్ఠ
మార్జనత్రయంబున మధుసూదన త్రివిక్రమ నామంబులు వామహస్తోదకధా
రణంబున శ్రీధరనామంబును దక్షిణవామ పాదోదకప్రోక్షణంబున హృషీకేశ
పద్మనాభనామంబులు శిరఃప్రోక్షణంబున దామోదరనామంబును నంగుళీ
త్రయాస్యస్పర్శనంబున సంకర్షణనామంబును దర్జన్యంగుష్ఠనా సారం
ధ్రద్వయ స్పర్శనంబున వాసుదేవ ప్రద్యుమ్ననామంబులు ననామి కాంగుష్ఠ
చక్షుశ్శ్రోత్రస్పర్శచతుష్టయంబున ననిరుద్ధపురుషోత్తమాధోక్షజ నారసిం
హనామంబులు గనిష్ఠాంగుష్ఠనాభిరంధ్రస్పర్శనంబుల నచ్యుతనామంబును
హస్తతలంబున హృదయ స్పర్శనంబున జనార్దననామంబును గరాగ్రశిర
స్స్పర్శనంబున నుపేంద్రనామంబును నంగుళ్యగ్రస్కంధస్పర్శద్వయంబున
హరికృష్ణనామంబులుచ్చరింతు రిదియాచమనప్రకారంబు॥ గీ॥ శుద్ధుడగుహృ
ద్గతములభూసురుడునీళ్లు। గళగములభూమిపతితాలుగములవైశ్యు। డాస్య
గంబులశూద్రుడునాటవియును। నాచమనవేళయందు వింధ్యాద్రిదమన॥గీ॥ ము
క్తకేశుండుసంవృతమూర్ధగళుడు । గాకసంక్షాళితాంఘ్రియైత్మ్మసుతుం
డు।విమలజలములనాచార విధియొనర్పు। నహర్మమగువింధ్యశైలదర్పాపహారి॥
ఉ॥తుమ్మినయప్పుడుంబురముత్రోవజరించినయప్డువారిపా। నంబొనరించిన
పృష్ఠశనంబుబుజిచ్చినయప్డు వ్యవ।స్త్రంముధరిచ్చినవుడు దురితంబులుచూచిన
యప్డుపుణ్యకా।ర్యంములహోమములనంటినయప్పుడువారువన్నగుణ॥సీ॥చిటికి
నవ్రేలియంతటి పరిణాహంబు పదివేళ్లనిడుపున బరము గలిగి తొల్లగ్గితొ

అలేకతోమంగననువైనతరుకాష్ఠమునదంతధావనంబు।వదనసంశుద్ధికైవలయుఁగావింపం
గబ్రతిపద్దినంబునుబర్వతిథియు।షష్ఠియునవమియునపితృవాసరమునుబరిహార్యములుగాష్ఠ
భక్షణమున।కర్మదివసంబులేకయనర్హవేళ।బుద్ధునోమంగవలసినేఁబదియురెండు।స
లిలగండూషములుసేయసంవిశుద్ధి।గలుగువక్త్రంబునకుబ్రహ్మకర్మనిరత॥ గీ॥ దంతధావన
పూర్వంబుదానమాడి। ప్రాతరారంభవేళలబ్రాహ్మణుండు। సంధ్యనార్చంగవలయునిచ్చ
లునునిష్ఠ।నర్ఘ్యమిదగునరోదయంబునపుడు॥సీ॥సౌభాగ్యమేధాప్రసాదసంపన్న హేలా
త్సాహోదయములకుజన్మభూమి। నవరంధ్రములయందుస్రవియించరోతచేకుచిగానిమే
నికిశుద్ధికరము।తేజంబుగల్పింపదీర్ఘాయువొనరింపజాలువాసరముఖస్నానమనఘ । యరు
ణోదయమునమూర్ధాభిషేకమొనర్చితగునుజేయఁగమంత్రతంత్రవిధులు। స్నానమునకంగ
కములుమృత్సంచయంబు।నక్షతంబులుతిలలుదర్భాంకురములు। గోమయంబునుబావమానీ
ముఖంబు। లైనరుఙ్మంత్రములునువిన్థ్యాద్రిదమన॥వ॥విశుద్ధంబైనమృత్పిండంబుశుచిప్రదేశం
బునంబెట్టియుదఙ్ముఖుండునుబద్ధబ్రహ్మశిఖుండునునైయద్దేవతాకంబులైన మంత్రంబులుచ్చరి
న్చుచుసలిలావగాహనంబుచేసె॥క॥నేమంబొప్పగబ్రాణా।యామంబొనరిన్చునదిజలాంత
రమునలో।హాముద్రాధిపప్రాణా।యామంబుశ్రుతిప్రసూత్రయజపంబనఘా॥గీ॥మొదలితు
దియోంకృతులతోడమూర్ధమగుచు।వ్యాహృతులుమూటినాల్గింటినధిగమిన్చి।మంత్రరాజం
బుగాయత్రిమహిమనొప్పు।గడుపుచల్లంగశ్రుతివిద్యగన్నదల్లి॥వ॥ గాయత్రిత్రివారజపంబు
గాయత్రిప్రాణాయామంబు గాయత్రిదశవారజపంబుదపంబు జలాంతరమునగాయత్రీత్రి
వారజపంబొండెవిష్ణుసంస్మరణంబొండెఁజేయునదిస్నానానంతరంబకారుణ్యపితృప్రీతిక
రంబువస్త్రనిష్పీడనంబొనర్చునదియిదిస్నానవిధానంబు॥క॥ధౌతపరిధానపరుడై। ప్రాత
స్సంధ్యనుభజిన్చిబ్రాహ్మణుడుగుశా।స్థితకరాంగుడైప్ర। ద్యోతనునకునర్ఘ్యమిచ్చునుద
యింపంగ॥వ॥అనంతరంబగాయత్రీజపంబాచరించునది॥గీ॥ పగలునిలుచుండిజపియిం
చునిగమమాత।మాపుగూర్చుండిజపియిన్పుమహితభక్తి। బ్రాహ్మణుడుసంధ్యవార్వనిబ్రా
హ్మణుండు।గీతతక్కువశూద్రుండుగేవలంబు॥వ॥ఈప్రకారంబునమధ్యాహ్నకాలంబున
నుబ్రహ్మవిష్ణుమహేశ్వరులనింద్రాదిదిక్పాలకులమరీచ్యాదిమహర్షులమన్వాదిమనువుల సలి
లతర్పణంబులందృప్తింబొందించునదిచందనాగరుకర్పూరగంధమిశ్రితంబులగు జలంబులు
దర్పణార్హంబులు వేదంబాపర్ణంబుబ్రాహ్మ్యంబుపైతృకంబను తీర్థంబులవేదాదితర్పణం
బులు నాచరించుగది॥సీ॥ ఛందంబుత్రిష్టుపుచంద్రికాచ్ఛచ్ఛాయనభిరామమభినవయౌవ
నంబు।రుద్రుండుదేవతభద్రమాకారంబుగశ్యపుండుమహర్షిగన్నునొసలు। నాపాదమ
స్తకంబఖిలాంగకంబులునధ్వర్యుశాఖాక్షరాత్మకంబు । లాంబోతువాహనంబవతంసకుసు
మంబుతరుణనిర్మలసుధాధామరేఖ।తరణిబింబంబుగగనసౌధంబుమీఁదఁ। బసిఁడికుంభం
బుచందంబుపరిఢవింప।గానవచ్చినమధ్యాహ్నకాలసంధ్య। యందుసావిత్రికఖిలవిద్యాధి
నాథ॥గీ॥పచనపావకుబ్రజ్వలింపంగజేసి।వైశ్వదేవంబొనర్పంగవలయునిష్టఁ।జణకకోద్ర
వమాషనిష్పావకములు।తైలలవణంబులునుగావుతద్విధులకు॥గీ॥అగ్నికార్యంబొనర్చియ

సంతరంబ। హంతకారంబునిష్టు జేయునగ వలయు। హంతకారంబొనర్ప బ్రహ్మాదులైన। త్రిదశముఖ్యులు దృప్తిబొందుదురు సూవె॥ గీ॥ హంతకారంబనంగ బదాఱుగళ్లు। గలశభవ నాల్గుగళ్లు పుష్కరమనంగ। గ్రాసమాత్రంబు భిక్షయక్షయ్యమండ్రు। మౌనిబృందారక తదన్నదానఫలము॥ క॥ బలిహరణము సేయగదగు। గలశీసుత వైశ్వదేవకర్మాంతమునన్। నిలయబహిర్భాగంబున। జలధారాసంయుతముగ శ్రద్ధాపరతన్॥ సీ॥ కైసేసియంబు వైక్లబ్యంబునొందక యుచితపీఠికనంఘ్రిలోనర మోపి। యొండెనె బ్రాఙ్ముఖంబొండెనుదఙ్ముఖంబగుచు గూర్చుండి సాజ్యాభిఘార। మభ్యర్ణమగు విశుద్ధాన్నమాపోశనపూర్వంబుగా బ్రాణములు నపానములు నాదియగు ధాతువులకై దిటికి దృప్తియావహిల్లంగ స్వాహాంతముల్గను। బంచవాయునామంబుల బమరమనిష్ఠ। వేళ్ళు విప్రుడు దర్భలు ద్రేళ్లబూని। యశనకబళాహుతులు జఠరాగ్నియందు। గుణమునగుణంబు నెన్నెడు గుడుపునకును॥ గీ॥ కడుపుల్లో గాలికొకయింతయెడము విడిచి। యన్నపానీయముల దృప్తియావహిల్ల। నవనినిర్జరుండనుపానమనుభవించు। దక్రమైన నుశీతలోదకము లైన॥ గీ॥ ధరణినిర్జరుడమృతాభిధానశబ్ద। పూర్వమంత్రంబు సముచితంబుగ బఠించు। సగము ప్రాశించి యుదకంబు సగము భూమి। విడువవలయును హస్త బుగడిగికొనక॥ వ॥ అప్రక్షాళిత దక్షిణహస్తాంగుష్ఠమూలనిష్ఠ్యూతంబైన యాసలిలంబు పుణ్యానిలయంబైన రౌరవంబున నబ్దార్బుదనివాసులైన పితరులకుం దృప్తి నావహించుచుం జేతులకు వాచిన్ని యాచమనంబు సేసి శుచియైన కంకణసలిలంబువల కాలి పెనువ్రేలిమీద ధారయెత్తునదియద్ధారయయ్యంగుష్ఠంబు నాశ్రయించినయంగుష్ఠమాత్రుండగు పురుషుం బరితోషింపంగ జేయున నంతరంబు బొడ్డు నివిరికొనుచుం బ్రాణాపానసమానోదానవ్యానంబులు తృప్తిం బొన్ది నాకు నానందంబొసగుగాత యని యాశీర్వదించుకొను నది తాంబూలచర్వణంబులం బుణ్యకథాశ్రవణంబులం బ్రొద్దుపుచ్చునది॥ గీ॥ వర్ణములలోన బ్రాహ్మణవర్ణమెక్కు। డాశ్రమంబులలోన గార్హస్త్యమధిక। మనఘలక్షణవతియైన యాలు సూవె। తగినయవలంబనంబు తద్ధర్మమునకు॥ వ॥ పాదతలంబుల రేఖలంగుష్ఠాంగుళినఖంబులు మీగాళ్లు గుల్ఫంబులు పిక్కలు జంఘలు కోనుంబులు జానులూరులు కటినితంబంబు భగంబు జఘనంబు నాభికుక్షి పార్శ్వంబు మధ్యంబు వళులు రోమావళి హృదయంబు నక్షోజద్వయంబు చూచుకంబులు జత్రుస్కంధకక్షమణిబన్ధద్వయంబు మీజేతులర చెయ్యి కృకాటికకంఠంబు చిబుకంబు హనువులు కపోలంబు వక్త్రంబుత్తరోష్ఠాధరోష్ఠంబులు జిహ్వాతాలువులు హసితంబు నాసిక కన్నులు వక్షుంబు భ్రూకర్ణలలాటశిరోరుహంబులును నను వదియా అంగంబులు లక్షణాన్వితంబులు గావలయు నట్టిలక్షణవతియైన భార్య గృహలక్ష్మి యట్టిగృహిణికతంబునం గదా గృహస్థుండిహపరసౌఖ్యంబులకు భాజనంబగునని చెప్పి కుమారస్వామి కుంభసంభవునకిట్లనియె। గీ॥ ఇన్నిపాటులబడగ లేదిల్వలాస్మరారివర్ణాశ్రమస్థుల కలఘుమతుల। కూర్ధ్వలోకంబు ముక్కసనూర్పుగాలి। యుడిగినప్పుడె కాశియందొదవు ముక్తి॥ వ॥ అని సదాచారవర్ణనంబొనర్చి కుమారుండింక నేమియడిగెదవడుగుమనిన గుంభసంభవుండు జ్ఞానకారణంబు లెయ్యవియని యడిగినం గుమారుండు॥ గీ॥ అఖిలశేదానుపచనంబు యజ్ఞపరత। బ్రహ్మచర్యైకనిష్ఠ తపంబు దమము। శ్రద్ధ యుపవాసపరతంత్ర

శమంబు। కలశసంభవ। జ్ఞానకారణములు॥ గీ॥ ధర్మనిర్మలహృదయ శ్రోతవ్యయాత్మ। పారబ్రహ్మనిష్ఠ మంతవ్యమాత్మ। సర్వశాస్త్రప్రవీణ ద్రష్టవ్యమాత్మ। దంభరహిత నిదిధ్యాసితవ్యమాత్మ॥ వ॥ ఆత్మావలోకనంబునకు యోగాభ్యాసంబు పరమసాధనంబు॥ సీ॥ కుంభినీధర సహక్రోడాటవీకుజ్జగర్భవాసము గాదు కారణంబు। గ్రంథతాత్పర్యపర్యాలోచనక్రియార్మతత్వము గాదు కారణంబు। దానంబు వ్రతము నధ్వరములోనుగ గల్గు కర్మకాండము గాదు కారణంబు। నాసాగ్రసంవీక్షణంబు నాసనబంధకల్పనంబును గాదు కారణంబు। మౌనమును శౌచమును యంత్రమంత్రములును। గావు కారణములు యోగకలనమునకు। నిశ్చయంబును నధియోగనిశ్చలతయు। గడకయును నభ్యాసము గానికలశజన్మ॥ గీ॥ ఆత్మదప్పించియెయ్యుగిడవ్యంబు నెవ్వ। డాత్మ సంతుష్టుడెవ్వడహర్నిశంబు। నాత్మనాత్మవకను నెవ్వడాత్మ పెమకు। సిద్ధుడాతండు యోగలక్ష్మీశ్వరుండు॥ వ॥ కొందఱాత్మమనస్సమాయోగంబు యోగంబండ్రు కొందఱు ప్రాణాపానసమాయోగంబు యోగంబండ్రు కొందఱు పరమాత్మక్షేత్రజ్ఞసమాయోగంబు యోగంబండ్రు యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధులు గొన్దఱెనిమిది యోగాంగంబులండ్రు నామతంబాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధులాఱంగంబులయ్యె ప్రథమాంగంబైన యాసనంబు స్వస్తికాసనంబు గోముఖాసనంబు పద్మాసనంబు వీరాసనంబు సింహాసనంబు భద్రాసనంబు ముక్తాసనంబు మయూరాసనంబు సుఖాసనంబన బహుభేదంబులం గలిగియున్నది యందొక్కయాసనంబున నాసీనుండై యోగి యోగంబభ్యసించునది దంశమశకాకీర్ణంబుగాక కేశభస్మాంగారకీకసాదిప్రదూషితంబుగాక జీవసంకులంబుగాక సర్వబాధావిరహితంబై సర్వేంద్రియసుఖావహంబై మనఃప్రసాదజననంబై కుసుమప్రవాసనాధూపామోదమేదురంబైన ప్రదేశంబున సత్పృప్తుండును సతిక్షుధార్తుండును విణ్మూత్రబాధితుండును జితాత్ముడును గాక నిమీలితాక్షుండై విత్తంబుం గూర్పక యింద్రియగ్రామంబు నియమిన్చి ప్రాణాయామంబునకుపక్రమించునది॥ గీ॥ యోగి యెయ్యెయ్యమరి గిన్చియును పవలయు। గుక్షిగోళంబులోగాలి కుంభకమున। బలిమి నిలిపి నరోమకూపముల వెడలి। యదిప్రకల్పించు గుస్థాదులైన రుజల॥ ఉ॥ ఎంతయ ఘోరమైన విపిసేభ్యము మెల్లన మస్తరించి మా। వంతుడు గంఠపీఠిగుడవైచి సుఖంబున నెక్కునట్టుల। శ్రాన్తము యోగసాధకుడు ప్రాణసమీరణమున్ని సర్గము। ర్ధాన్తము మస్తినిచ్చియవధానము మైథరియుంపగాపగున్॥ గీ॥ కడగి సవ్యాపసవ్యమార్గముల వెలికి। యాన మొనరిన్చుగావున ప్రాణముయ్యె। జంద్రనాడిక బూరించు సాధకుండు। భానునాడిక విడుచు బ్రాణానిలంబు॥ సీ॥ నలినాసలినాసనాదినానావిధాసనముల గ్రమముమై దేహదార్ఢ్యము వహిన్చి। ప్రాణానిలాయామసుపరిపాటి నివహిన్చి నందందకలుషసంహతులనెల్ల। ప్రత్యాహృతిక్రియాపాటవంబున జేసి పావనత్వంబు చేపట్టుమేన। ధారణావిధి ధురంధరతా బలంబున జరమైన చిత్తంబు దిరము సేయు। ధ్యానమున నీశు జూచి సమాధియుక్తి। గర్మనిర్మూలనక్రియాకర్మశూర। మైన మోక్షంబుగాంచు విన్ధ్యాద్రిదమన। సాధకుండిది యోగాంగషట్కఫలము॥ గీ॥ దమనియన బ్రామణీయన గస్తంభనియన శమనియన బావనియనగ సంయమీంద్ర। ప్రాణపవమానధారణలైదు గిలు

గ। జెప్పెదు సుయోగసిద్ధాంతసిద్ధసుమతులు॥ గీ॥ ఉడ్డీయాణముద్రయును మహాముద్రయు। మూ
లబన్ధ గగనముద్రికలును। సాంతరవివేక జాలంధరంబును నన గ యోగముద్రలై పసన్ము॥ వ॥
నాడిశోధనంబునకుం జంద్రసూర్యసంఘటనంబునకు రసపోషణంబునకు మహాముద్రకపాల
కుహరంబున జిహ్వాప్రవేశంబు సేసి బ్రహ్మరంధ్రభ్రమ వేండవన్ద్రు సుధాధారానిష్యందనం బా
స్వాదించుటకు నభోముద్రయ దిసు ఖేచరీముద్రయు నుడ్డీనంబగు మహాఖగంబున పెహరా
త్రంబు నిలుప్రటకు నుడ్డీయాణముద్ర నాదిజలంబు ధరియించుటకు జాలంధరంబ పానమూల
బు బన్ధించుటకు మూలబంధంబీగ్గైమె ముద్రాబన్ధంబులు సమాధినిష్ఠాప్రతిష్ఠాకారణంబులు
గుప్తక్షయాపస్మారాదిరోగోపద్రవవిద్రావణంబులు బిన్దుస్థిరీకరణకారణంబులు గన్ధవహ
ధారణాధురంధరంబులు॥ గీ॥ ఊర్ధ్వమున నున్న ప్రాణంబు నాడిచితివుచు। గ్రిందనున్న యపా
నంబు ఁట్టిపట్టి। యూర్ధ్వమున నున్న ప్రాణంబు నాడిచితివుచు। గ్రిందకున్న యపానంబు గిట్టిప
ట్టు॥ క॥ మానక జీవుడు ప్రాణాపానంబుల చేత దివియబడు వెలుపలికిన్। లోనికి నెక్కుచు డి
గ్గుచు। బౌనఃపున్యమున బడని పాటులబడుచున్॥ వ॥ హంకారంబున బహిర్గమనంబును స
కారంబున నంతర్గమనంబును జేయుచు హంసహంసయను ప్రణవాక్షర మూలభూతంబగు న
జ్జపమంత్రంబున దివారాత్రంబులిరువదియొక్క వేయిన్నాఱునూఱువారంబులు శ్వాసని
శ్వాసరూపంబున జీవుండు జపించు నమ్మహామంత్రంబు సంకల్పమాత్రంబున॥ సీ॥ వినుదూరవా
ర్తలు పేక్షిన్మ్మదవ్వుగా నడుచును శతయోజనములగడియ। నశ్రుతంబగు శాస్త్రమైన వక్కా
ణించు గౌరనంబొన్దు లాఘవము జెంది। బరకాయములజొచ్చు బత్తికీటమ్ముగాది బహుజీవ
జాతులభాష లెఱుగు। దివ్యగంధంబును దివ్యతేజము దివ్యకర్మంబులును దివ్యకళయు దాల్చు।
మోక్షనగరీమహాద్వారముఖకవాట। విఘటనారోహకుంచికావిభ్రమమున। నల్లసిల్లెడు ష
డంగయోగవిద్య। యభ్యసించిన సాధకున్ద్రదిదమన॥ వ॥ ఇదియాభ్యంతరంబైన ముద్రాస
హితషడంగయోగంబింక బాహ్యంబైన షడంగంబు వినిపించెద॥ గీ॥ విశ్వభర్త విశాలాక్షి వి
బుధగంగ। దన్దపాణి చమూనాయకుండు డుంఠి। కాలభైరవదేవుండు కలశజన్మ। కాశినగరి
షడంగయోగముగ నెఱుగు॥ గీ॥ విశ్వనాయకదేవత్రివిష్టపేశ। వీరకేదారనాయకోంకార
కృత్తి। వాసులిల్వాల దైత్యవిధ్వంసిమణియు। గాశినగరిషడంగయోగముగ నెఱుగు॥ సీ॥ వా
రాణసీపురవాటిసంచారంబు ఖేచరీముద్రయక్లిష్టచరిత। వేగమైయానందవిపినంబునకు
రాకభద్రయ యుడ్డీయాణభద్రముద్ర। కాశికానికటగంగావాహినీవారితలధరించుట జలంధ
రముఘటజ। శివరాజధాని శేసిన మూలబంధంబు మూలబన్ధంబు సన్మునివరేణ్య। నహుషదమ
సమహాశ్మశానంబుమీద। భక్తిముద్ర మహాముద్ర పరమయోగ। విద్యను షడంగమా ద్రికాన్వి
తము గాంగ। నీకు జెప్పితి దృఢముగా నిలుపుమాత్మ॥ అనిన నగస్త్యుండు॥ క॥ ఆయురవసానకా
లం। బేయనువున దెలియవచ్చు నెటిగింపుము గాం। గేయ యరిష్టాగమనము। లేయవి శకునము
లు సూచియెఱుంగంగదగున్॥ వ॥ అనిన గుమారుండతనికిట్లనియె॥ గీ॥ వామనాసాపుటమున
నెవ్వానికేని। గాలియుచ్ఛ్వాసనిశ్వాసగతి జరించు। బింగళానాడి నదుపదు పెద్దయేని। వా
డు మూఁడబ్దములకు నిర్వాణమొన్దు॥ గీ॥ ఒండెమూడహోరాత్రంబులొన్దైనేని। రెండహో

రాత్రములు సంచరిన్చు పేళి। నతుని కెవ్వనికొక్కవత్సరము గాని। బ్రదుకడం బ్రసుధర్మిణి
ప్రాణనాథ॥ క॥ నాసాపుటయుగమున నని। శ్వాసోచ్ఛ్వాసానిలములు సరియైనపుడున్। వాస
రముతెవ్వనికిబది। మాసత్రితయమున వాడు మరణము బొందున్॥ క॥ ప్రాణానిల మెవ్వనికిని।
ఘ్రాణపుటీయుగ్మకమున బ్రవహింపక సం। క్షీణతైనోకవెడలు। బ్రాణమతడుదొలగు
వాసరత్రితయమునన్॥ గీ॥ అవరిపాళెవ్వడీక్షించు నాకసమున। హాటకప్రగ్యక్షపింగళుడైన
పురుషు। డాతనికివత్సరత్రయంబవధి సూవె। ప్రాణధారణమునకిల్వలాసురారి॥ ఉ॥ తమ్ము
నునింద్రియంబు నిజతోయమలంబులు నొండెనొండె మూ। త్రమ్ముమలమ్ము సమ్ముబలదార్ఢ్యము
శాలకయెవ్వడేనినా। క్షుమ్మడి నుత్స్రజించునతడుండడు ప్రాణముతోడగూడియే। కమ్మ
గుపత్సరమ్ముగడగాన్చిన పిమ్మట బాసరార్థమున్॥ ఉ॥ కానడరుంధతిన్ ధ్రువుని గానడు విష్ణు
పదత్రయంబునుం। గానడు మాతృమండలముగానడు గన్నులు గల్గియేనియే। మానవుడష్ట
సు ష్యునకు మాసములాఱు విరామమొందగా। గానగవచ్చు గుంభభవ కాలుని బంధుర సా
ధవీధికల్॥ గీ॥ ధృవవివేకయరుంధతి దేవిజిహ్వ। నాసికాగ్రంబు ధ్రువుడిల్వలాసురారి। విష్ణు
పదమదిభ్రూమధ్యవీధియనఘ। మాతృమండలమక్షిపద్మము మునీంద్ర॥ సీ॥ అసితాదివర్ణంబు
నామ్లాదిరసమును నన్యధాభావంబునందెసేని। దంతోష్ఠకంధరాతాలుజిహ్వాగ్రంబులొం
డొక్కవర్ణంబు నొన్దైనేని। గరజేంద్రియంబుల్గనుదోయి కొలుకులు ధూమధూమ్రత్వంబు
దొరసెనేని। నాఖండలీయకంబగు ధనుఃఖండంబు నభముపై రేయిగన్పట్టెనేని। నారుమాస
ములకు మర్త్యుడస్తమిన్చు। వేగనే తెచ్చియూసరవెల్లి తొండ। పాదములనుండి తలదాక బ్రా
కెనేని। నతడు షాణ్మాసముల జూచుయముని మొగము॥ గీ॥ జలకమాడిన పిమ్మట జరణములను।
హృదయమున సీల్లు వేగంబయిగురబారు। దర్పణమునీడ దోచు నాతామ్రకాంతి। నెవ్వనికి
వాడు నాళ్లెల్ల నేగుదివికి॥ వ॥ మతిచ్ఛాయా ప్రకంపంబు మతిభ్రంశంబు చంద్రద్వయ సూర్య
ద్వయదర్శనంబు పగలుతారకావీక్షణంబు రాత్రిదారకానవీక్షణంబు గంధర్వనగరావ
లోకనంబు పిశాచనృత్తవీక్షణంబు శ్రవణధ్వనిహానిస్వప్నంబున నున్న పిశాచఖరవాయసభూ
తప్రేతశునకగృధ్రగోమాయు బాధపాంసురాశియాపదన్దవల్లి కారోహంబు దైలాభ్యంగ
ముండనంబులు మరణసూచకంబులు॥ క॥ ఈ దుర్నిమిత్తములలో। నేదైనను నొకటిగాన్చి యెము
చలోనగడున్। ఖేదమున నొన్దక నరుడు ప్ర। మోదమ్మున గాశినగరమున కేగదగున్॥ వ॥ అని
చెప్పిన మహాత్మా నిప్రపంచంబు నిర్వికల్పంబు నిరాకారంబు నిరస్తసమస్తోపాధికంబు నిత్యం
బునగు పరబ్రహ్మంబె క్షేత్రంబునునాశ్రయించియున్న నాక్షేత్రంబునందలలాటనేత్రుండు తార
కబ్రహ్మవిద్యావర్ణకర్ణజపుండై కీటపతంగక్రిమిసరీసృపాదులగు నానావిధజన్తువులకుం బ్రా
ణాంతకాలంబున నభయంబొసంగు నక్షేత్రంబునకును త్తరవాహినియగు వియత్తటినియుప
కంఠంబున గంటమున్తాకలాపంబునుంబోలె బ్రవహిన్చు నక్షేత్రంబున కధ్యర్ణంబున మణికి
ర్ణికాతీర్థంబు తీర్థరాజంబు రజనీకరకిరణసందోహ సందేహదాన దీక్షాధురంధర వినిర్మలక
బంధకల్లోలమాలికాస్ఫాలితమహాదేవదివ్యలింగశతసహస్రలక్షకోట్యర్బుదన్యర్బుదంబై
మహోత్కర్షంబు గాన్చినట్టియవిముక్తక్షేత్రంబు మహిమయింకను వినవలతునానతిమ్మని

ప్రాశించిన సంగను గావశంవదుండై శిఖివాహనుండు తనికిట్లనియె॥గీ॥ బ్రాహ్మణోత్తమ పద్మకల్పంబునందు। మనువు స్వాయంభువుని కాలమున ధరిత్రి। యరువదేండ్లనావృష్టిమైన తన। దద్దనంపురికపుసుపద్రవము నొందె॥సీ॥ అంభోధితీరంబులందు కాననములు నాశ్రయించిరి పీవలనుచు మనుజు। లంగళ్లయందు మిట్టాశపమానిసి లేక గుడియు బాడును జిక్కు జడియనూసులు ద్యానములు వాపికోదకంబులు లేక వృక్షవాటంబులు వెల్లబోయె। వ్యాఘ్రాదులైన క్రవ్యాదహింస్రపశుగంబులెచ్చోటజూచిన నేపుమిగిలె। సంతతము దాను సృజియిన్పు జంతుకోటి।గ అవుపాల్పడి మోములు గాళ్లు వాచి। వన్న గాదిన్న బూరిలవరుసనడగ। భ్రామసిదిటడప్పనేప్వా అపడియె ధాత॥గీ॥ రాజు లేనికతంబున రాష్ట్రములకు। నన్నిటికి బాధగావచ్చియంతరమున। బ్రాహ్మణరుష్టి యేండ్లవగ్రహంబు। గాచె పెలిమిచ్ఛలోకమాత్ర గాకయున్న॥వ॥ అప్పుడు చిన్తాక్రాంతుండై జగద్యోని ప్రజాక్షయంబున యజ్ఞాదిక్రియలుత్పాదనంబొన్నె సమాధిక్రియానాశనంబున సద్వరఘుజులు భూప్రజలబో లెహవిర్భాగాద్యభావంబున బుభుక్షాక్షోభంబు వహించిరింక నేమి సేయుదునాక్కనింబట్టంబుగట్టని నాదు సర్వసర్వంసహామణ్డలంబును నాఖణ్డలున్దువర్షింపకన్దుటుం జేసియెన్ని బెండువడిపోవుచున్న యది నిఖిలక్షోణీచక్రరక్షణైకధురంధరుండైనయ నటివాడెక్కడగలుగునోయనియన్వేషించి మనువంశంబున రిపుంజయున్దనువాని నౌదార్యశౌర్యధైర్యాదిగుణగరిష్ఠుంగాన్చి సబహుమానంబుగానతనికిట్లనియె॥ సీ॥ మనువంశమకుటమణ్డనయో రిపుంజయ ధరయేలులవకాభిగరుసుగాగ। మత్ప్రసాదమునసామర్థ్యంబుతీంద్రంబు కలకాలమునునీకుగలుగగలదు। ఏర్వేర్పఖన్నేహపరిపూర్తిమైదివోదాసాఖ్యాతి ఖ్యాతి వాల్తువీవు। వాసుకితనయవిలాసినిరత్నమనంగమోహిని భార్యయగునునీకు। ననిననంజలిసేసి మహాప్రసాద। మనుచు బరమేష్ఠియానతి నాదరించి। యిట్టులనివిన్నవించె ధాత్రీశ్వరుండు। పద్మభవునకు గంభీరభాషణముల॥ఉ॥ నెట్టన నన్ను సత్కరుణనీరధివేష్టితమైన ధాత్రికెం। బట్టముగట్టె దేని నాకు బాసపితామహ యాత్మనెగ్గుగా। బట్టకవిన్మభోగిపసుపర్వులు గ్రిందనుమీదనుండుహా। రొట్టవుసత్యమౌ ధరణినాక్కరుడున్నను జేయరాజ్యమునకా॥వ॥ అనిన నట్లయగుంగాకయని బ్రహ్మ కాశీనగరంబునకేగి విశ్వనాయకునకర్తై అంగోటింగిన్చి తదనుమతి దివోదాసుం బట్టాభిషేకంబు నేసి సత్యలోకంబునకుంజనియెనన న్తరంబు॥శా॥ చాటించెకా మనువంశవర్ధనుసువిశ్వక్షోణినందందఘుం। టాటంకారముదున్దుభిధ్వనియుగూడ స్వర్గమై దేవతా। కోటుల్మేదినినున్నదప్పగుజుడోకోపంబు పాపంబుపా। త్తాటోపంబుమెయింగుటుంబసహితబయించేరుష్నోనాకముకా॥క॥ పాతాళమునకు జనరో। వాతాశను లేచటికేనివలసిన యెడకుకాభూతము లేగరాయనియ। త్యాతతగతిజాటిరవనినధిపతిదూతల్॥వ॥ ఇవ్విధంబున దివోదాసదాసులు కాశిశ్రీశైలకుంభకోణకోణార్కపుణ్డరీకపురపాణ్డురంగమహాకాళకాళహస్తికాంచీవేంకటశ్రీరంగవల్మీకరామేశ్వరాది దివ్యస్థానంబులఘుస్నాపనంబులఘుస్నాదిస్ని మధ్వనులతోడం గూడంజాటిన బ్రహ్మాదత్తపరానుభావంబునం గుటుంబసహితంబు త్ర్యంబక పీతాంబర హేరంబ భైరవ దుర్గావీరభద్రప్రధానులగు నిర్జరులుపమతనుకన్నంబులతోవస్థభిపేణుమృదఙ్గకాంస్యకాహళధక్కాహుడుక్కానకంబుల

మోతదిక్తటంబులదీటుకొనం గిరీటకోటిఘటితమణిమయూఖరేఖాపుంజంబుగల్గి యరసంజపాదపు వేదబంబువిడంబింపవెల్ల జగజంపుగొడుగుల వెల్లును జెక్కుయంబుల పెక్కువయు నాలవట్టంబులడాలును సీవిరుల తేవయు చాలవృన్తంబుల డంబును దాంబూలకరంకంబుల పొంకంబును గర్కరికళాచికాపీఠగన్డోపధానమణిముకురశయ్యాకటాహంబులకల్మియు మహైశ్వర్యంబు ప్రకటింపనిలింపమార్గంబున సవాహనులు సాయుధులు సపరివారులు సశక్తులు సాలంకారులునై కాశీపట్టణంబునకే తెచ్చి విశ్వేశ్వరాదేశంబున నెచ్చోటికైనను న్జయవారై గఙ్గాతీరంబున విడిసి కాశీశ్వరుండును నేకక్రియాఫలంబునీజాలునట్టి ప్రకారంబు విచారించియటనున్న పెద్దకాలంబునం బట్టియు విముక్తక్షేత్రంబునందునుంబో లనిజశేఖరదేశంబునం దానధివసిన్పుటఫలంబు గాగోరితన్ను నద్దేశన్ని ఘోరతపిరతపంబు వేసిన మన్దరాచలంబుకృతార్థంబగునట్లుగా నగ్గిరీంద్రంబునందున్న దివోదాసుప్రతిజ్ఞ చెల్లిన్చువాడై తత్కాలసన్నిహితంబైన నానాదిగ్దేశదేవతాసమూహంబుగనుంగొని యిట్లనియె॥ఉ॥ ఓసురముఖ్యులార కమలోద్భవుడాదరమొప్ప గాదివో। దాసునకిచ్చె నాపురవసుంధరలయంబు జగద్ధితార్థమై। రాసుతుడాతడీభువనరాజ్యభరంబు వహిన్చునప్పుడే। వాసువసిద్ధసాధ్యగరుడామలవెల్పులిబన్నగేంద్రముకా॥గీ॥ ఆజ్ఞ వెట్టినగాని రాజ్యంబు సేయ। బహుముఖంబైన రాజ్యంబు వదిలపడపు। ఫణులు పాతాళమునను న్నబాడివారు। నిర్జరులు నాకమునయందు నిలుచువారు॥వ॥ అని వరంబువేడినబితామహుండును నాయనుమతిన భోస్నితంబునాసంగెననియానతిచ్చి॥సీ॥ మహనీయరుద్రాక్షమాలికాభరణులు భస్మత్రిపుండ్రకోద్భాసితులును। వికటుపాటలజటామకుటవర్ధనులును సముదీర్ణశార్దూలచర్మధరులు। దన్తసర్మితయోగదణ్డమణ్డితులును నసిలభుగ్నిరిస్మాసూత్రాన్వితులును। నాసాశిఖాగ్రవిన్యస్తలోచనులును బంచాక్షరీమంత్ర పఠనరతులు। నైనప్రమథులు గొల్చిరానగజతోడ। నన్దికేశ్వరుడెక్కియానన్దలీల। సకలజగదీశ్వరుడు సర్వజ్ఞ్యపిధి। మన్దరాద్రికిగదలెసమగ్రబుద్ధి॥వ॥ మఱియు సారస్వతేశ్వరుండు రత్నజాతీశ్వరుండును సప్తసాగరేశ్వరుండు శైలేశ్వరుండు త్రిపురేశ్వరుండును బాణేశ్వరుండును ప్రహ్లాదేశ్వరుండు భృంగీశ్వరుండును మొదలైన పరమేశ్వరులు దివ్యజ్యోతిర్లింగమూర్తులు శతసహస్రలక్షకోట్యర్బుదన్యర్బుదసంఖ్యాకులు విశ్వేశ్వరమహాదేవునను గమిన్చిరిలోలార్కకేశవులు విశాలాక్షియుం దుంఠివిఘ్నేశ్వరుండును దణ్డపాణియు జ్ఞ దలిరస్టలు నెల్పులిరుపక్కియలనుం బిలువనుంగూడి రాగా కేశ్వరుండును॥సీ॥ లవణపాథోధివేలావేష్టితంబైన యల్లొనేరేడుదీవి యతికరిన్చి। యిక్షురసాబ్ధిపరీతాన్పలంబైన ప్లక్షాంఘ్రిపద్వీపపరిధిగడచి। హాలారసోదన్వదభిముద్రితంబైనశాల్మలద్వీపభూస్థలను దాటి। ఘృతపయోరాశిసంక్లిప్తావధికమైన చన్పతుక్రౌశద్వీపజగతిజేలి। యమ్మహాద్వీపమునకు రత్నాఢ్యమైన। మకుటమును బోలెనొప్పారుమన్దరమున। గనకకలధౌతమాణిక్యకన్దరమున। గాపురము సేసెశివుడంబికయును దాను॥వ॥ ఇట్లుకృతనివాసుడైయిందుధరుండమ్మన్దరాచలంబునందు మణికన్థరామన్దిరంబున విహరిన్చుచుమ్పర్వతరాజనన్దనజూచి యిట్లనియె॥సే॥ నలినాక్షి నైరావణంబు కుంభములతో సరివచ్చుని డుబ్బచన్ను నోయి। తన్వజ్ఞిపారిజాతప్రజాతములతో బ్రబలివచ్చునిహస్తపల్లవములు। కాన్త

కౌస్తుభమణిగ్రావవక్షస్థలముతో నెనవచ్చు నీలేత యిగురుమోవి। యలినీలకున్తలయవృతపూ
రంబుతో దొరవచ్చు నీముఖసరసఫణితి। యువిధయిూయుపమానవస్తువులు గలిగె। నంబుని
ధియందు నీమనోజ్ఞాంగములకు। నిమ్మహామదరాద్రికవ్వమ్ముగాఁగ। సురలు నసురలు సంప్రీతి దర
రువఁబట్టి॥ చ॥ చటబడితీవ్రఘోషణవశంబున నాక్కటదీగ చుట్టునె। త్రిజగములైయున్న పాపత
రిత్రాటిపుల కలనిర్ఝరాంబువుల్। గిటగొనిమీవనున్ది దిగగిన్నరకన్నిపయోధిఁ ద్రచ్చున। త్రిజ
ఫణిరాజు చుట్టిన విధంబున నున్నది చూడుమి గ్గిరిన్॥ అనియెనన్త॥ సీ॥ సోమార్కమయమహా
సోపానములుడిగ్గి ప్రష్కరాభోగంబు పుక్కిలిన్ని। గ్రహతారనక్షత్రగణము నాస్ఫాలిన్చి వి
ధుఃర్రీటు నిమాళి పెల్లి గొల్పి। వడకుగుబ్బలిరాచ హావిపూర్ధం బెక్కి కనఖలక్షేత్రంబు గొఁగలి
న్ని। కాశికాసగరోపకన్థదేశము డాసియేడ్మూలముఖములనే గెజలధి। కిమ్మహానదియిన్యో
టికిరుగెలకుల। విడిసియున్న సల్దిక్కులవేలుపులును। నంబుధరమార్గమున నెగిరభవుగూడమ
న్తరమునకు సంభృతానన్దలీల॥ గీ॥ అపుడు జంబూతరుద్వీపకపులయందు వాసికెక్కినయద్దివో
దాసునాజ్ఞ। గొన్ది సన్దినినాకకు న్నికుడుపిపేద। యనదభూతంబు సున్న విరౌభటులు॥ క॥ కోయి
లదిరుపలబెగుమా। గోయిలదిరుపతులగుంభకోణాదికపు। ణ్యాయతనంబుల మాయం। బైయె
క్కడబోయెనా కొమురా న్తకు ప్రతిమల్॥ గీ॥ మోసపోకము నానమ్ముద్ధరాలు। డాసి సరిస
ష్ణులేక పాతాళమునకు। దానుగొడుకులునాకకొ న్తవడనెనేని। గుదిలపరుపరెన్నపుబండ్లు
గు దెలవార్థు॥ వ॥ అప్పుడు చతురన్తమహీమణ్డలంబు సర్వదేవతాశూన్యంబగుటుం జేసి విశ్వే
శ్వరావసథంబు స్తవరాజస్తోత్రపాఠంబును కాశికాకోష్ఠంబులహృల్లేఖాదిమంత్రజపంబు
నుశవస్థానంబుల బంచాక్షరీపన్నబ్రహ్మపాశుపతాద్యఘోరశారభాధివిద్యానుసన్ధానంబు
న విష్వక్సేనావాసంబులంబురుషసూక్తద్వాదశాక్షరాష్టాక్షరప్రధాననామస్మరణంబును లే
కతక్కుండ క్కెన వేలుపులగుళ్లయందును సంధ్యాకాలబలిపటహశంఖకాహళ కోలాహలం
బుడిగె నేనును జర్ఘాటదేశహాటకమణికిరీటంబును గిష్కింధాచలహేమకూటమతంగగిరి
ప్రాన్తంబును తుంగభద్రాతటినైకటికంబును భాస్కరక్షేత్రప్రాంతికంబును బంపావిరూపా
క్షదేవదివ్యవికటపాటలజటాజూటకోటీపినద్ధముగ్ధేందు లేఖామయూఖకన్దళగళదమృత
బిందుధారానిష్యన్దసేకసంవర్ధితసుకుమారసరళసహకారజంబుజంబీర నారికేళకేసరకు
రువకాశోకశాకోలకుటజపాంభద్రద్రాక్షారుద్రాక్షసర్జఖర్జూరభూర్జబిల్వచిరిబిల్వాదితి
రులతాకున్జఖండస్నిహిరకిరణప్రస్థంబునగు సామిమలవిడిచుమన్దరాచలంబున కరిగిరిప్విధంబు
న దేవసఙ్ఘంబులు దివికింగా ప్రవేయకులంబు బలిసద్మంబునకుం బోవ నిర్దేవంద్వంబు నిరవగ్ర
హంబు నిస్సపత్నంబునుం గా కాశీనగరంబునకు మొదలి పట్టణంబుగా పన్చికొని దివోదాసన్దే
కపాసరప్రాయంబుగా వత్సరాయుతాష్టకంబు రాజ్యంబు సేసిన నక్కాలంబునం దు॥ ఉ॥ దే
వతలెలదక్కుఁగలదీవులకుం జపకేగునట్టిబో। బోవగలేకకున్ని కుదువన్ని ను వేల్పులు దైత్య
దానవుల్। నేకులైమహీవిభునిచేనధికారనియోగవృత్తికై జీవితమన్దినిల్చిరిత్యజింపగజా
లక జన్మదేశముల్॥ గీ॥ తత్పరతమిజగొలిచి రాధరణినాథు। దైత్యదానవులవధూతదానవా
రి। పరితపాతమాజాలగోపాలమైన। సుట్టిపగవారిపగవాని చుట్టలగుట॥ గీ॥ విశ్వేదేవగణం

బులో వేరువేఱ। వచ్చి పితృదేవతలు మహీశ్వరుని గొలిచి। చులకఁగాల్పట్టియాడ్చినఁజూదు
వట్టి। వేలుఁదురుగాకతనవారు విడుతు రెట్లు॥ సీ॥ సిద్ధులారాజుఁగొల్చి ప్రసిద్ధిఁగాంచిరి గ్రహ
ములకతఁడనుగ్రహము జూపె। విద్యాధరుండయ్యె విద్యాధరులకతఁడతఁడు రుద్రులకు సౌహా
ర్ద్రి మొసఁగె। రక్షించె నాతఁడు రక్షస్సమూహంబునతఁడు తార్క్ష్యులకు నధ్యక్షుమిచ్చె। మన్నిం
చె నాతఁడు గిన్నరవ్రాతంబు తుషితులనతఁడు సంతోషపఱిచె। నతనిభూతపిశాచకూష్మాండ
గణము। ఢాకినీప్రేతరంకులు హాకినులును। గర్కరీపాదుకావీటికాకరంక। పేటికలు దాల్చి
కొల్చిరి భృత్యులగుచు॥ వ॥ అవ్విధంబున రిపుంజయుండు ప్రజాపాలనంబు పరమధర్మంబుగా
శక్తిత్రయచతురుపాయషాడ్గుణ్యంబులు గాలంబెఱింగి నడపుచుఁ బెద్దకాలంబు రాజ్యంబు సేసె
జాతుర్వర్ణ్యంబులు చతురాశ్రమంబులు దమతమధర్మంబులు తప్పక వర్తించెనప్పుడు వేల్పులు ధ
రావియోగవేదనాదూయమానమానసులై మరుత్వంతుం బురస్కరించుకొని మంతనంబుండి ది
వోదాసునకు రాజ్యపదభ్రంశంబెవ్విధంబునం గావింతమొకోయని విచారంబునకుం దొడం
గిరప్పుడు గార్యంబు నిరమించి బృహస్పతి యింద్రాదిదేవతలకిట్లనియె॥ క॥ ప్రాణాపానవ్యా
నో। దానసమానములు దృప్తివలకొనఁజేయం। గానోపెడునది యన్నము। ప్రాణంబననన్న
మనఁగఁబర్యాయంబుల్॥ గీ॥ అగ్నిమనలోన నాక్కరుఁడౌనొ కాఁడొ। చేయఁడేమారుతము
మన చెప్పినట్లు। వరుణుఁడెవ్వలివాఁడు మువ్వురును లేక। యాయితంబగు నెబ్భంగి నోయిరం
బు॥ వ॥ వరుణానిలాగ్నులు దమతమశక్తులుపసంహరించిరేని బిఠరపాకంబు సాగదు పిఠరపా
కంబు సాగక యోదనంబు పరిపక్వంబుగా నేరదు పరిపక్వాన్నంబు లేక వైశ్వదేవబలిహరణా
దిక్రియాకలాపంబులు గుంఠితంబులగు హవ్యకవ్యక్రియాశూన్యులయిన బ్రాహ్మణులు రాజు
నంపు విరక్తులగుదురు బ్రాహ్మణులు విరక్తులైనప్పుడు తక్కిన వర్ణంబుల ప్రజలు వైరాగ్యంబు
వహింతురు ప్రజానురంజనంబు నంగదా రాజు రాజౌట ప్రజావిరక్తిఁ గోశదుర్గబలాదిసప్తాంగం
బులు పరిక్షీణంబులగు సప్తాంగపరిక్షయంబునఁ ద్రివర్గంబు నశించుఁ ద్రివర్గనాశంబున నుభ
యలోకమార్గంబు సుఖిలీభవించుం గావున॥ గీ॥ మొదలి వైశ్వానరుని నిజమూర్తిశక్తి। సంహ
రింపఁగఁదగుఁ గాశిజనపదమున। నగ్ని లేకున్న నోగిరంబసువుపడక। రాజు ప్రజలును నెబ్భంగిఁ
బ్రదుకఁగలరొ॥ ఉ॥ చండకరాన్వయాంబునిధిచంద్రుఁడు భూరమణుండతండు తా। గుండి
యవాఁడు వేలుపులకోటులసంఖ్యలు భూతధాత్రిపై। నుండఁగనీక కాశిపురివాకిఁడు రాజ్య
ము సేయుచెట్టులే। దండికి మెచ్చి నారము ప్రతాపవిహీనుఁడు భూమిపాలుఁడే॥ గీ॥ అనిన నా
చార్యవచనంబులాదరించి। యింద్రుఁడనుపఁగ ధాత్రికి నేగెనగ్ని। మొదలఁగాశీపురమునకు
ముట్టుడముగ। సకలగృహములఁ దనమూర్తిసంగ్రహించె॥ మ॥ కరమాశ్చర్యముగాఁ బ్రతిక్ష
యమునం గాష్ఠంబులందగ్ని దే। పరనిప్పచ్చరమైయడంగుటయు సర్వస్త్రీలు పాకక్రియా। పగ
తల్దక్కిరియాయజూకభవనప్రాగ్వంశమధ్యంబులన్। వరిబియ్యంబెడయొల్కి వీడును స్వధా
స్వాహావషట్కారముల్॥ ఉ॥ యంత్రితభక్తిభావమున నగ్నిసమింధని సామి ధేనిరు। జ్మంత్ర
ములుచ్చరించుచు సమగ్రతరారణిమంథనక్రియా। తంత్రమునాచరించి వసుధామరముఖ్యులు
వీతిహోత్రునా। మంత్రణసేయలేరయిరి మచ్చరకించియుఁ గాశికాపురిన్॥ ఆసమయంబున॥

ఉ॥ భూపతిసమ్ముఖంబునకుఁ బోయి కరద్వయము ల్మొగిడ్చి విజ్ఞాపన సేసె నాంధసిక సంఘము
మెల్లన కొంకి కొంకి యుపశ్లోకరోక్తిఁ జెప్పెదు సెడంగడు నజ్ఞులనీతి యోవనం బ్రాపలు మేది
నీశ్వరుల మాన సముద్ధిరిశంపుపూవులన్॥ గీ॥ అవధరింపుము నీప్రతాపాతిశయము గరిమమున
కోహటించియో కాని వహ్ని కాశికాపట్టణమున నివేశమునకుఁ బదిలమైయుండ నోపక పారి
పోయె॥ ఉ॥ అంబుజబాంధవాన్వయనృపాగ్రణి బోనము నేఁడు సూర్యపాకంబున నాయితం బ
యి నశక్యమభోజనశాలలోనఁ బల్కియంబడి నారుపంకజదళాక్షులు రెండవజాము ఘంట బ్రే
యంబడె నారగింప సమయం బని చెచ్చెర విన్నవించినన్॥ గీ॥ వేల్పులో నరించినట్టి సర్వ తృప్తియ
గుట్టనెతిఁ గియింతియ శాకయొండేమియనుచు నారగించే దివోదాసుఁ డగ్కకిరణ తాపప
క్వంబులగు పదార్థంబు లెలమి॥ వ॥ భోజనానంతరంబ యాస్థానమధ్యంబునం గొలువుండి దివో
దాసుండు వాసవాదులు సేసిన యపకారంబునకుఁ బ్రతీకారంబు చింతించుచున్న యవసరం
బునఁ బౌరజానపదుల గుజనులగ్నితిరోధానంబునకు భయంబంది యమ్మహీవాత్సాతంబు విన్న
వింప నేతెంచిన॥ ఉ॥ అందఱు నాదరించి మిహిరాన్వయముఖ్యుఁడు వారి యాత్మలానందముఁ
బొందనిట్లని యె నాకనివాసులు సేసినట్టికీడొందు నెనన్ను మేరు వెఱకుండుఁడు భూప్రజలార
నేఁడయా నందవనంబునందు దహనంబు ఘటించెద యోగసంపదన్॥ మ॥ అనుమానింపక
యాసుధాంధసులు మాయాకల్పనావంచనంబున వైశ్వానరునిన్ హరించిరి యవుం బోయిం
తమాత్రంబులనె నానా యోగమహానుభావమునకున్ భంగంబు వాటిల్లునే సనెకల్దాఁచినఁ
జెండ్లిమానునొ కోదుశ్చారిత్రము ల్గంటిరే॥ సీ॥ దహనస్వరూపంబు దాల్చి యేఁగైకొందు హవ్య
కవ్యాహుతుల ధ్వరములఁ బర్జన్యమూర్తి చేపట్టియే వర్షింతు సలిలధారలు సస్యములు ఫలింప
శశిదివాకరుల వేషము దాల్చికొని యేన ఖండింతు గాఢాంధకారపటలిఁ బవనునాకారంబు
భరియించి యేను బ్రాణ్యంతర్బహిర్వ్యాప్తి నాదరింతు వేల్పులందఱు నేనయై వివిధకృతుల
విశ్వలోకంబు రక్షింతు వేయు నేల యింక నాదానికట నేన యేలువాడ నాగలోకంబు నాకంబు
యోగశక్తి॥ వ॥ అని యోగవిద్యాబలంబున సర్వదేవతామయుండై దివోదాసుండు రాజ్యంబు
సేయుచుండె నంత నటబరమేశ్వరుండు మందరాచలంబునం దధివసించి కాశీవియోగవేదనా
హూయమానమానసుండై తత్సమాగమోపాయంబుఁ జింతించుచుండె నప్పుడు॥ గీ॥ అభవుఁ డిం
దుకళాధరుఁ డయ్యు నమర వాహినీధరుఁ డయ్యు నుర్వరమైన కాశికావిప్రయోగాభిఘూ
తజనిత తాపభారంబు సైరింపనోపఁడయ్యె॥ వ॥ అంత నొక్కనాఁడద్దేవుండు గజాననసిం
హాముఖగృధ్రాస్యకాకతుండికయుష్ట్రగ్రీవహయగ్రీవవారాహీశరభాననయులూకిక శివా
రావమయూరివికటానన యష్టవక్త్రకోటరాక్షికుబ్జికవికటలోచనశుష్కోదరలలజిహ్వాదం
ష్ట్రగ్రవానరాననముక్తాక్షికేకరాక్షిమహాతుండసురాప్రియకపాలర క్తరక్తాక్షి- శుకి- శ్యేని-
కపోతిక- పాశహస్త- దండహస్త- ప్రచండ- చండవిక్రమ- శిశుఘ్న- కపాహర్త్రి- చకోరి-
రుధిర- పాయిని- గర్భభక్షణి- యశసహస్త- యాంత్రమాలిని- స్థూలకేశి- బృహత్కుక్షి-
సర్పాస్య- దండశూక- కర- క్రౌంచి- మృగశీర్ష- వృషానన- యంత్రశ్యామ- ధూమ
నిశ్వాస- వ్యోమైకచరిత- యూర్ధ్వదృక్- తాపని- శోషణి- వృకోదరి- స్థూలనాసిక- విద్యు

త్ప్రభ- మార్జాలి- పూతన- యట్టాట్టహాస- కామాక్షి- యనునీచతుష్షష్టి యోగినులరా
వించి మీరు నానాప్రకారమాయావేషచేష్టావిడంబంబులం గాశీనగరంబునం బుణ్యస్త్రీలపాతి
వ్రత్యంబులు పురుషుల యాచారంబులు చెఱుచు నది వర్ణాశ్రమంబులు నిజధర్మంబున వర్తిం
పకున్న దివోదాసుండు రాజ్యపదభ్రంశంబునుం బొందెడు నప్పుడు గాని మాకుఁ గాశీసమాగ
మంబు సిద్ధింపదని నవారును మహాప్రసాదం బని॥ సీ॥ పుష్పలావికయోర్తు బూమికర్త్రియయోర్తు
గంధవాహినియోర్తు కర్తులందె హస్తాంఘ్రిరేఖాసమాలోకనక్రియాసాముద్రికజ్ఞానచతు
రయోర్తు సలిలాగ్నివాయ్వాయస్తంభవిద్యాకళాప్రావీణ్యయోర్తు సైరంధ్రియోర్తు మాసక
మ్మరెయొకర్తు మంత్రవాదినియోర్తు రంగవల్లివిచిత్రరచననిపుణ చదువఁ బాడంగ నర్తింప సరస
మాడఁ గథలు సెప్పంగ నగ్గింపఁ గన్నులార్ప వీణ వాయింపఁ బొగడంగ విరులు గట్ట నేర్చునట్టిది
యొకరితనియత యోతుజ॥ వ॥ ఇవ్విధంబుల నానారూపవిధంబులు గైకొని వారణాసికిం జని
రనంతరంబ॥ గీ॥ మనసిజారాతి సిద్ధయోగినులఁ బంపి యూరడిలియుండఁ జాలక యుష్ణకరుని
నని చెఁ గాశీనగరికి వృత్తాంతమరయఁ గౌతుకము గాలయాపనాక్షమము గాదు॥ సీ॥ పురవైరి
రవి గాశిపురి కన్పనప్పడే కాంతంబు సేసి యిట్లనుచుఁ బలికె వాసవాధిపది వోదాసు ధర్మాత్ము
ని సేయుపాయంబున నేనిధర్మ విముఖుఁ గావింపుము విడియంగ నాడకు ధర్మమార్గైకతత్పరుని
నతని మనమాదరింపకుండిన ధర్మమెబ్బంగి నభివృద్ధిఁ బొందు గావున నయంబు దప్పకుండదు
సెడనొకతప్పవెఱపు మత్సరాహంకృతుల ననుగామము ను గ్రోధ మోహములఁ బ్రత్యనాయం
బు మూఁదలించు దప్పలేక యశిక్షింపఁదగవు గాదు॥ గీ॥ కదలకుండును మది నెంత కాలమేని
ధర్మమతి సుస్థిరంబగు కర్మసాక్షి యంత కాలము నరునకు నావహిల్ల దేయుపాయంబు నీసూక్ష్మ
మెఱఁగి కొనుము॥ వ॥ అని చెప్పినం బ్రసాదం బని శివాజ్ఞ శిరంబున వహించి రవి గాశీపురంబునకరి
గి యాచకుండొక్కొక్కమాటు దూతయొక్కమాటు వదాన్యుండొక్కమాటు దీనుండొక్కొ
క్కమాటు గార్తాంతికుండొక్కొక్కమాటు దృష్టప్రత్యయవాదియొక్కొక్కమాటు జటిలుం
డొక్కమాటు దిగంబరుండొక్కొక్కమాటు జాంగలికుండొక్కొక్కమాటు పాషండుం
డొక్కొక్కమాటు బ్రహ్మచారియొక్కొక్కమాటు గృహియొక్కొక్కమాటు వానప్రస్థుం
డొక్కొక్కమాటు యతియై నానాప్రకారవేషభాషాచేష్టాయంత్రమంత్రతంత్రమాయాప్ర
యోగబలంబున॥ గీ॥ ఇన్నివిధముల జనియించియునుఁ డు గాశి వ్రణము గానంగ లేఁడయ్యె రా
జునందు నవికరంబు మహీపాలునందయేల కనఁగఁ లేఁడయ్యె నొకవృద్ధజనునియందు॥ వ॥ ఇట్లు
విఫలప్రయత్నుండయియునుండు నిజాంతర్గతంబున॥ సీ॥ కార్యంబు నివృత్తిగతికి రాకుండఁగ
మందరంబున కెట్లు మరలిపోదు అదె వచ్చెని దె వచ్చె నని నాకెదురుచూచు నీశు నీక్షింతు నే నే మొ
గమునఁ బలియాజ్ఞ నిర్వహింపక కాని దేవతాప్రమథులందే నెటు ప్రభుతఁ గాంతు నొచ్చెఁ
బు ధరియించియొ దిగియుండక యెట్లు నిటలలోచను మ్రోల నిలుచువాఁడఁ గనలియున్నాఁడు
నేఁ డెల్లి కాశివిరహవేదనాతిభరము చేత వేఁగి భర్గుఁ డడ్డపడువారెవ్వరు లతఁ దలిగిన ప్రోడు
గాననిచటన కాలంబు గడపువాఁడ॥ వ॥ హరిశ్చంద్రశిబిదధీచిప్రముఖులగు పెద్దలుం గాశీసం
సేవనంబున సంసారదుఃఖంబులు వ్యజించిరని ప్రభావజుఁడగు భాస్కరుండు లోలార్కుండన


నుత్తరార్కుండనసాంబాదిత్యుండనగరుడాదిత్యుండనమయూఖాదిత్యుండన ఖఖోల్కాది త్యుండననరుణాదిత్యుండనవృద్ధాదిత్యుండనవిమలాదిత్యుండనగంగాదిత్యుండనంబండ్రెండు మూర్తులువహించి కాశీపురంబునందధివసించెఁ గాశీవాసనిమిత్తంబుగా మనంబులోలంబగు లోలార్కుండద్యోగ్రమంబున నీయాదిత్యులప్రభావంబభివర్ణించెద నాకర్ణింపుము॥ సీ॥ కాశీ పురికినుత్తరాశాప్రదేశంబునఁ దనుండుటనుత్తరార్కుఁడయ్యె। నితిహాసమొకటిసయ్యున ని మాహాత్మ్యంబు నంప్రకాశమొనర్పఁజాలెడునది। వినుపింతు విను కాశివిప్రుఁడొక్కఁడు సదా చారసంపన్నుఁడు శాంతిశాలి। యతిథిప్రియుఁడు ప్రియవ్రతుఁడను పేరివాఁడతని భార్య శుభ వ్రతాభిధాన। దంపతులు వారికుదయించెఁ దనయయొర్తు। మూలనక్షత్రమునయందు మొదటి కాల। కేంద్రమున నాంగిరసుఁడుండఁ జంద్రవదన। బాలబద్ధిల్లె రూపసంపదను దాను॥ గీ॥ దాని పేరును లక్షణమానివర్య। సర్వలక్షణసౌభాగ్యజన్మభూమి। బాలయంతంతవర్ధిల్లెఁ బ్రతిదినం బుఁ। జంతతండ్రికివర్ధిల్లెనంతకంత॥ గీ॥ తగినవరుఁడెవ్వఁడొక్కొ యీతలిరుబోఁడి। కను గుణుండెవ్వఁడొకొ విశుద్ధాభిజాత్య। పరమసౌభాగ్యభాగ్యసంపదలకనుచు। నిత్యమును జం ద్రియాత్మఁ జింతించుచుండె॥ గీ॥ మూలనక్షత్రములయందు మొదలికాల। కన్యగంబానఁ బుట్టి నకారణమునఁ। గర్మరుఁడు విప్రుఁడానందకాననమునఁ। జచ్చెఁ జింతాజ్వరము పైనజ్వరము బాఁకి॥ వ॥ శుభవ్రతయును బతిననుగమించె సులక్షణయుఃఖావేశయయ్యును ధీరోదాత్తగా వునఁ దాత్పర్యంబునందలిదండ్రుల కౌర్ధ్వదైహికవిధులు నిర్వర్తించి నిజాంతగతంబున॥ సీ॥ ప్రాణంబు ప్రాణంబులైన తల్లిని దండ్రి హృదయంబులోన నే నెట్టు మఱతుఁ। బితృమాతృహీ ననైయతి నైచ్యవృత్తి నే నెబ్బంగి నీఁదుదు నీభవాబ్ధి। నేల కల్పించె నాకీ రూపలావణ్యసౌభాగ్య సంపద జలజభవుఁడు। కులశీలరూపాదిగుణములు వీక్షించి యెవ్వారికి నేర్తు నేననన్ను। ననుచు నిర్వేదమునఁ బొందె నలరుబోఁడి। పురుషునెవ్వనిఁ జిత్తంబుచొరఁగనీక। బ్రహ్మచర్యవ్రతస్థి తిఁ బదిలపఱిచి। యుత్తరార్కునికడఁ జేసె నుగ్రతపము॥ ఉ॥ నిత్యము నిష్ఠతోడ ధరణీసురకన్య క కాశినుత్తరాదిత్యుని పార్శ్వదేశమునఁ దీవ్రతపంబొనరింపవచ్చి సాం। గత్యము చేసెఁ గూ ర్మిచెలికత్తియ్యు కైవడి నొక్క మేఁక సం। ప్రీత్యనులబ్ధిసంగనయుఁ బ్రేమమొనర్చుచునుండె దాని పైన్॥ గీ॥ రాత్రి దూర్వాప్రవాళచర్వణమొనర్చి। యుత్తరాదిత్యకుండికనుదకమాడి। పగలు నాల్గాలు సేవించుఁ బద్మనయన। వత్సలత మీఱ నెలప్రోఁకవయసు మేఁక॥ వ॥ అంతం బెద్దగాలం బున నీలలోహితుండు ప్రత్యక్షంబై వరంబు వేడుమనిన సులక్షణయవ్విరూపాక్షునకుఁ బ్రణమి ల్లి యిట్లనియె॥ గీ॥ మీనకేతనదమన యీ మేఁకపిల్ల। ప్రాణసఖివోలె నాయొద్దఁ బాయకుండు। శర్వ యీనోరుమాలిన జంతువునకు। మొదలిపదమిమ్ము వరమిమ్ము పిదప నాకు॥ వ॥ అనిన విని శం కరుండు గరుణాకింకరంబైన కటాక్షాంకురంబున నంగురంగాక్షిం గనుంగొని గౌరీహృదయా నురాగంబున బర్కరియన్యజన్మంబున నంగాశిరాజు పట్టపుదేవికిం గూఁతురై పుట్టునట్లుగా వరం బొసంగిన బర్కరిపేరనయుత్తరాదిత్యకుండంబు బర్కరీకుండంబనం బరఁగె గుణానురాగిణి యైన గౌరి సులక్షణఁ దనకుం జెలికత్తియఁగాఁ గైకొని విజయజయాంకిత శుభనందను నంద కాముదియామిళీచంపకమలయాదకర్పూరతిలకవిశోకకమలగంధిని ఛందనవిశ్వాసమ్మృగ

మదోత్తమకోకిలాలాపమధురభాషిణి గద్యపద్యనిధియను కృష్ణ మొదలయిన చెలికత్తియలును బోలె బాలబ్రహ్మచారిణియయిన యయ్యలివేణి నాదరించె నివి యుత్తరార్కమాహాత్మ్యంబను టయు నైమిశారణ్యవాసులు మహాత్మా యింకనుం గాశికానగరపంచక్రోశపుణ్యక్షేత్రంబున గల దేవతాస్థానంబులు పుణ్యతీర్థంబులు వివరించి మమ్ముం గృతార్థులం జేయుమనుటయు. ❊

పంచమాశ్వాసము - సమాప్తము.



కాశీఖండము - షష్ఠాశ్వాసము.



ఆశ్రితకటాక్షవీక్షణ। విశ్రాణనవిభవజితవిహానాధరవ। ర్ణాశ్రమరక్షాతత్పర। యాశ్రి తమందారరెడ్డియల్లయవీరా॥ వ॥ అక్కథకుండు శౌనకాదిమహామునులకిట్లనియె॥ సీ॥ యదు వంశమునయందు నవనిభారాపనోదార్థంబు దుష్టదైత్యావలేప। హరణార్థముగఁ బుట్టెనంభో జనాభుండు దేవకికిని వసుదేవునకును। ద్వారవతీపురాధ్యక్షుండు దైత్యారియవరోధకాంతా సహస్రములకుఁ। గాంచె నందనులలక్షయు నెనుబదివేలమాన్యులైన ప్రధానమహిషులందు। జాంబవతియను దేవకి సాంబుఁ గనియె। నక్కుమారుండు లేఁత ప్రాయంబులందు। వీథినాకసాఁ దుసఖులతో విహృతిసలుప। నెచటనుండియొ నారదుఁ డేగుదెంచె॥ క॥ ఆటతమకమునన మ్మధు। కైటభరిపునందనుండు గౌరవబుద్ధిన్। బాటింపనేరఁడయ్యెను। హాటకగర్భునితనూజ నభ్యాగతునిన్॥ ఉ॥ తోడికుమారులున్ సఖులు దూరమునందకరారవిందముల్। మోడిచి ఫా లభాగమున మోపి నమస్కృతులాచరింపఁగా। నాడుచునుండెఁ గాని మునికంజలి సేయఁగ నేరఁడయ్యె నవ్వేడుకకాఁడు పుట్టదొకవేళ వివేకము దొడ్డవారికిన్॥ చ॥ త్రిదశమునీశ్వరుం డును మదింగలుషంబొకమూలనుండఁగా। యదుకులసార్వభౌము గని యర్చనఁ గైకొని యిష్ట గోష్ఠితో। ముదితలనమ్మియేమరుట మోసము మీయని బుద్ధి చెప్పన। చ్చదురున సన్న సేయఁదగ జాంబవతీసుతు నెన్నఁ ధూర్తుఁగాన్॥ గీ॥ ఎన్నియాతోయమున మిన్న కేగెదివికి। నారదుఁడు శౌరిచేత సత్కారమొంది। నెరసు పొడగాన లేఁడయ్యె నెమకి నెమకి। సాంబు పైఁ బొంచ జన్య రథాంగపాణి॥ వ॥ అంతఁ గొన్ని దినంబులకు॥ గీ॥ సాంబు నడచిన దాఁక వ్రతంబు పట్టి। జలజ సంభవతనయుండు చలపకారి। ద్వారవతికేగుదెంచె నంతఃపురములఁ। బుండరీకవిలోచనుం డుండు వెలిఁగి॥ గీ॥ వెదకి సాంబునిఁ బొడగాంచి విబుధమౌని। హరికిఁ దనరాక వెలిఁగింపుమ నుచు బలికెఁ। బోవుటనుచితమొప్పదు పోవకునికి। యేమి సేయుదు ననియాతఁడిచ్చఁ దలఁకి॥ వ॥ ఎట్టకేలకు శుద్ధాంతగతుండైన తండ్రిసమీపంబునకరిగి యవ్వేళగమనాపరాధంబు గారణం బుగా శౌరిచేతఁ గుష్ఠవ్యాధిబాధితుండుగా శపింపంబడి సాంబుండు॥ గీ॥ తండ్రికిని నారదునికి వందనము సేసి। జాంబవతిపట్టి శాపావశానమెఱిఁగెఁ। గాశికకు నేఁగి యత్యంతగాఢభక్తి। భానుసేవింప నీవ్యాధి మానుననియు॥ వ॥ ఇట్లు నారదానుమతిం గృష్ణుచేత శాపమోక్షప్రకా

రంబెఱింగి సాంబుండు కాశికరిగి తదుపదిష్టమార్గంబున భానుసేవించి కుష్ఠవ్యాధిబాధా విముక్తుండయ్యెనిది సాంబాదిత్యమాహాత్మ్యంబు ॥ సీ॥ పరమసంయమికశ్యపప్రజాపతికిని వినతకాత్మజుండైనవిహగభర్త। విషధికుక్షినిషాదవితతిభక్షించుచో ద్విజుఁగాంచియుమిసినవిమలబుద్ధి। యిభకచ్ఛపములరోహిణిశాఖతోఁ దాల్చి దివిమీఁదఁ బాఱినపవనవేగి। యరికోటిఁగెల్చి చిచ్చార్చి చక్రము ద్రూఁచి యమృతంబు దెచ్చిన యసమబలుఁడు। జిష్ణుపవికొక్కయీఁకయిచ్చినప్రదాత। యచ్యుతునివాహనము దార్ఢ్యుండగ్రజులును। దానుఁ దల్లియుఁ గాశికాస్థలమునందుఁ। గొలిచి రర్కులనలుగురఁ గుంభజన్మ॥ వ॥ అని చెప్పినవిని యగస్త్యుండు హస్తంబులు మొగిడ్చి పార్వతీహృదయానందవర్ధనకుమార యొక్కసందేహంబు నడిగెదం దెలియనానతిమ్ము దక్షప్రజాపతిపుత్రి కశ్యపప్రజాపతిపరిగ్రహంబి గరుత్మంతుని జనని వినత యేమికారణమున దాస్యంబు వహించెననియడుగుటయు బాహులేయుండు కుంభసంభవునకిట్లనియె॥ గీ॥ సవతికద్రువ శేషతక్షకులు మొదలు। గాఁగ వేవురుభుజగపుంగవులఁ గాంచె। నండములమూఁటిఁగలధౌతగండశైల। సన్నిభంబులఁగనెఁ బుణ్యసాధ్వి వినత॥ ఉ॥ ఆదిమమైనయండమునయందు దలియించె నుగూబపల్గుసూ। ర్యోదయవేళ మజ్జగము నుబ్బరఁబోవఁగనయ్యులూకము। ష్టాదశసంఖ్యదీవులకు సర్వవిహంగమకోటికిన్ మహా। హ్లాదముగావహించె నులలాటమునందధిరాజపట్టమున్ ॥ గీ॥ ఖగములకు నాదిజంబైన కారణమున। సమ్మతింక విహంగమజాతి మొదల। కౌశికము రాజ్యయోగ్యంబు గాదటంచు। నగియెఁ బిమ్మట దుర్లక్షణములు చూచి॥ సీ॥ భంగించినట్లుండుఁ బడఁతమాటికి మాటి కూర్ధ్వకంపంబు సేయుట కతాన। జంకించినట్లుండు శ్రవణనిష్ఠురముగాఁ జెలఁగి ఘూత్కారంబు సేసె నేని। బెదరించినట్లుండుఁ బృథువర్తులములైన దృగ్గోళకంబులు దిరుఁగఁబడిన। గర్వించినట్లుండు ఘుస్రంబు నాల్గాలు నెదిరిఁదన్నునుఁ గాంచునెఱుక లేమిఁ। బుట్టుపుణ్యంబు మాలిన చెట్టపులుగుఁ। గూబయొక్కఁడఁగలహంసకోకకీర। నీలకంఠాదిబహుపక్షినివహరాజ్య। భారమెక్కఁడ నిదియ సంబంధమనుచు॥ వ॥ కులముపెద్దలు పరాభవించిన॥ ఉ॥ గద్దియడిగ్గి కౌశికుఁడు గాధిలిసూనుఁడు గొండవట్టినన్ । ముద్దియదక్షుకూఁతురువిమోహత రెండవపుత్త్రునైననుం। దద్దయు వేడ్కఁ జూతువనితాలిమిలేక నఖాంకురంబున। న్బిద్దము చేసెమైసగము రిండనిగర్భముతోడి యండమున్॥ వ॥ అపరార్ధకాయహీనుండును బూర్వార్ధతనుండును నైనపుత్త్రుండనూరుండననుద్భవించి యపకారంబు సేసినతల్లింగిని సిసవతికి దాసివి గమ్మని శపియించిన॥ సీ॥ ఏలరానాయన్న యేకాపరాధంబు సైరింపవైతివి శాపమునకు। మోక్షమెన్నఁడు గల్గునక్షీణకారుణ్యగరిమఁ జెప్పరయాత్మఁ గలఁగెనాకు। ననవుడుఁ బిచ్చికుంటమ్మతో నిట్లను నేనూఱువర్షంబు లేగునంత। మూఁడవయండము వనుద్భవించినతనయుండు తల్లినీ దాస్యముడుపు। నేమరక దీనిరక్షింపుమీవు నియతి। ననుచు బుద్ధులు చెప్పియయ్యరుణుఁడరిగె। జననియనుమతిఁ గాశికాస్థానమునకుఁ। దారకబ్రహ్మవిద్యానిధానమునకు॥ వ॥ ఆశాపంబు కారణంబుగా నొక్కనాఁడు కద్రూవినతలు సముద్రతీరంబున వినోదార్థంబు విహరించువారు వేలావనధిప్రాంతంబున మరుత్వంతునితురంగంబుచ్చైశ్శ్రవంబు మేయుచున్నం గనుంగొని వినత యోహోయీ

హయోత్తమంబింత యొప్పునె మహాపురుషుకీర్తిపూరంబునుంబోలెఁ గాంతిని జంద్రికాధవళంబయి యున్నయదియనినఁ గద్రువ యేకన్నులం గనంగొంటివి తురంగంబునందు నిందుబింబంబునందుఁ గందునుంబోలె వాలధియందు వాలంబులొక్కకొన్ని నీలంబులై యున్నయవియు నిపలికెనాననియును గాదనియును గొంతదడవిద్దఱు వాదంబు సేసి దాస్యంబు పణంబుగాఁ బన్నిదంబు చతిచిరప్రొద్దునకుం బ్రొద్దుచాలమి నిజనివాసంబులకరిగిరంతటను నాఁడు ప్రాతఃకాలంబునఁ గద్రువ కొడుకులం బనిచినం గొండఱకార్యంబు సమ్మతింపక కినుకం బడిరి కొందఱు వాలమాత్రసూక్ష్మాకారంబు వహించి వాలంబునందు ద్రేలిరి వినత యోటువడి కద్రువకు దాస్యంబు సేయుచుండె నట్టి యేనూఱువత్సరంబులకుఁ దృతీయాండంబునం దుదయించిన గరుత్మంతువలన నమృతాపహరణంబు నిష్క్రయంబుగా దాస్యంబువలన విముక్తిం బొందెఁ గుంభసంభవ నీయడిగినప్రశ్నంబులకు నిది ప్రత్యుత్తరంబు॥ సీ॥ పక్షిసామ్రాజ్యసంపత్ప్రద భ్రంశంబు బొందిన పెనుగూబ పులుఁగుఱేఁడు। కటిభాగమున కధఃకాయంబు శేషంబు వేలవంబగు జట్టుపిచ్చుకుంటు। సవతికేనూఱువత్సరముల దాఁక దాస్యంబు సేసి కృశాంగియైన వినత। యవిలాశనము లవీపునఁ బెద్దకాలంబు భరియించి తిరిగిన పక్షిరాజు। తల్లినలువురు గాశికాస్థానసీమ। హరుని ప్రతినిధులైన భాస్కరులఁ గొలిచి। యచిరకాలంబునన యభీష్టార్థసిద్ధిఁ। గనిరి ప్రతిబంధములు వాసి కలశజన్మ॥ వ॥ గరుడుని పేరఁ గరుడాదిత్యుండును నులూకంబు పేర మయూఖాదిత్యుండును వినత పేర ఖషోల్కాదిత్యుండును నరుణు పేర నరుణాదిత్యుండును ననం బరగిరింక వృద్ధాదిత్య కేశవాదిత్య విమలాదిత్య గంగాదిత్య యమాదిత్యుల మాహాత్మ్యంబు సెప్పెద నాకర్ణింపుము॥ సీ॥ వృద్ధహారీతుండు వృద్ధత్వమునఁ బాసి తరుణుఁడై హరిఁ గొల్చి వరము వడసె। నాదికేశవదేవుఁ డభ్యాసమున నుచ్చియంశంబు గొల్చిన యర్కమూర్తి। విమలాహ్వయుఁడు రాజు గమలబంధు భజించి ప్రబలకుష్ఠవ్యాధిబాధఁ బాసెఁ। దొల్లి గంగ భగీరథుఁడు దెచ్చునప్పుడన్నదిఁ జూచి వినుతించినాఁడు ధరణి। యముఁడు యమతీర్థమునఁ దండ్రి నర్కగొల్చి। తపము గావించి పడసెఁ దత్కరుణసిద్ధి। నిదియె చిహ్నంబులగుఁ గాననినులకెల్లి। వాటమైయుండు భరవానివానివలన ॥ వ ॥ వెండియుం గాశీవియోగవేదనాక్రాంతస్వాంతుండై యంధకారాతి తద్వృత్తాంతశ్రవణకుతూహలంబున విధాతమహాపరేతనిలయంబునకుం బంచువాఁడైయవ్విరించి రావించి యిట్లనియె॥ ఉ॥ పోయెదు యోగినీబలము పోయెను బోకను బోయెఁ బిమ్మటం। జోయజబాంధవుండతఁడు నుండడ సెంగడు నీకుచూడఁగాఁ। బోయినయట్టి తామరలపోలికి నందఱు గాశిఁ జిక్కిరీ। తోయము నీవు వోద్రుహిణ తొల్లిటివారలయట్లు కాకుమీ॥ వ॥ అని సంప్రసాదంబనిపూని బ్రహ్మ వృద్ధబ్రాహ్మణవేషంబునఁ గాశిఁ బ్రవేశించి పేరోలగంబున్న దివోదాసునాశీర్వదించి యిట్లనియె ॥ గీ॥ అధిపయానందకాననాభ్యంతరమున। యజ్ఞములు సేయువాఁడ నీయభ్యనుజ్ఞ। ననుమతింపుము సాహాయ్యమాచరింపు। రాజునడపింప కెట్లు ధర్మంబు నడచు॥ గీ॥ అకట విశ్వేశ్వరుఁడు లేమిననదవోలె। నున్నయది కాశికాపురి యో నృపాల। యున్న వేల్పులు రాకున్ననుం ద్రుగాని। వామదేవు నిరప్పింపవలెను మయ్య॥ వ॥ అని మైపోకగానాటి యర్ధాంగికారంబు వడసి ధాతదశాశ్వమేధయాగంబులును। పయోగం

బులు నాహరించి బ్రహ్మేశ్వరదేవుం బ్రతిష్ఠించి భాగీరథీపశ్చిమతీరంబున నంతర్గృహంబున దక్షిణద్వారంబున దశాశ్వమేధంబు సర్వతీర్థోత్తమంబు॥ గీ॥ ధాత గాశీపురంబున దడయుట యును। నుల్లమున నయందుగోపింపకున్నె శివుడు। రాజమౌళికి మూర్త్యంతరంబు గాదె। గణన సేయంగ నానందకాననంబు॥ వ॥ అప్పుడు గౌరీకాంతుండు నిజాంతర్గతంబున యోగినీబృందం బు మసలెవివస్వంతుండు వెనుకమఱచె నంభోజసంభవుండును గదలనికంబంబయ్యె నిక్కం బరమవిశ్వాసనిధులగు ప్రమథులం బంచెదం గాకయని బహుమానపురస్సరంబుగా నొక్క తోయంబున శంకుకర్ణ మహాకర్ణులను నొక్కపగ ఘంటాకర్ణ మహాకాళులను నొక్కకడ సోమ నందినందిశేష కాహళ పింగళ కుక్కుటులను నొక్కవర్గంబునుం గుండోదర మయూర బాణ గోకర్ణులను నొక్కమొత్తంబునం దిలకర్ణ స్థూలకర్ణ ద్రుమి చండ ప్రభామయ సుకేశీ భాగ తేయ కపర్ది పింగాక్ష వీరభద్ర కిరాత చతుర్ముఖ నికుంభ పంచాక్ష సారభూత పక్షక్షేమక లిరాథ సుముఖాదులను బంచిన॥ గీ॥ భూతపనిపూని నిజముగా బ్రతినవట్టి। పోదురానందకాననం బునకు బోయి। మోహమాహాత్మ్యమెట్టిదో మునివరేణ్య। ప్రమథులప్పుడు మఱతురు భవుని యాజ్ఞ॥ శా॥ నేమంబొప్పగ గాశికానగరికి న్విశ్వేశ్వరాజ్ఞా మహా। సామర్థ్యంబు జటాకిరీటములమై సంధించి మున్పోయి త। త్సీమాంతంబున నంతయున్మఱచియా సిద్ధుల్ శివార్చారతిన్। స్వామిద్రోహము వాపికొం డ్రెచట మెచ్చన్పొచ్చు దధ్యానముల్॥ వ॥ అందుం గపర్దియను ప్రమ థుండు ప్రతిష్ఠించిన కపర్దీశ్వరలింగంబు ప్రభావంబు పన్యసించెద నాకర్ణింపుము॥ సీ॥ కాశికు త్తరదిక్ప్రదేశంబునందును విమలోదకంబను కమలసరసి। యాబావి తేటనీ రాస్వదించిననందు దీర్ఘమాడిన పితృదేవతాళి। కతిభక్తి దర్పణంబాచరించిన మర్త్య దఘకోటిమనిమితూటాడ జాలు। నీయర్థము నకొక్కయితిహాసమే నీకు జెప్పెద దృఢభక్తి జిత్తగింపు। మాది త్రేతాయుగం బునయందొకండు। హరునిభక్తుడు వాల్మీకి యనగ గలడు। వాడు హేమంతబుతు కాలవాస రములు దివిరియక్కుండమునయందు దీర్ఘమాడు॥ వ॥ ఒక్కనాడు మధ్యాహ్నవేళ నవ్వాల్మీకి విమలోదకుండంబునం గ్రుంకు వెట్టి యనంతరంబ యాపాదమస్తంబుగా భస్మోద్ధూళనంబు సేసి రుద్రాక్షమాలికలు ధరియించి కపర్దీశ్వర మహాదేవు సమ్ముఖంబునం బంచాక్షరీ పంచ బ్రహ్మ శతరుద్రాది మంత్రంబుల ధుర్యవమత ప్రతిమఠంబ కరాసకాదుల వేలాకరణాకీవర్త న్యాదులగు గూఢశబ్దభేదంబులు నెడనెడ ఝుంఝుంహుంహుం ప్రధాననానాస్తోత్రశబ్దాక్ష రంబులు సరిగమాది స్వరంబులు దివ్యస్తుతిపదంబులు త్రిపురవిజయ దక్షాధ్వరధ్వంసాది బిరుదంబులు శంఖమురజాదివాద్యంబులు దినంబును సంఘటించి ప్రస్ఫురితాందోళితతంత్ర భిన్నాదిగమకభేదంబులతోడ నయ్యయి ప్రయోగంబుల నాహత ప్రత్యాహతంబులు పుట్టిం చుచు జంచుపుట చాచపుట షష్టితాల పుత్ర సంపద్వేష్టకోద్ఘుంటికాది తాళంబుల ఘంటారవ శంకరాభరణాది గ్రామంబులను రాగరాగాంగ భాషాంగ క్రియాంగోపాంగాది దేశిరాగం బులను సంఘటించి దత్తిల కోహళ భరత మతంగ నందికేశ్వరాది మతానుసారంబును వివిధ ప్రబంధంబుల నిర్మించి వానికి బహువిధ స్థానమండల చారి కరణాంగహార రేచక దళన వర్తనా దిశిరోభావ చక్షుర్భావ చాలనంబులు మెఱయ దేశిమార్గ లాస్యతాండవంబులు పరిఢవించు

చు నిట్లు దానదూర్యంబున ననుసంధించుచుం గొంతదడవవ్విరూపాక్షునిం జాక్షుషంబైన యోగంబునం జింతించుచుండె నయ్యవసరంబున॥ సీ॥ ఘూర్ణంబునీచములై కన్నులు వెల్లనై యుదగం బుపీచపుతో నొత్తగిల్లం। జేదోయి గుఱిచయై చెవులు విల్వంకలై పూసలె మూకలు మల్లుంబోయి నట్టి। వక్షంబు గుంతయై వపనంబు పరుసనై తెరనోరి దేవుండు తీంగెసాంగ। శీర్షంబు వలుదయై చెక్కిళ్లు లోతులై ముక్కు ద్వయి యాశిన్నములు గృశించి। యస్థిచర్మావశేషావయవములందు। జుబుకకొన్నతనూరుహస్తోమములను। బాలసుకలపున భీభత్సవాడమం జేయం। గస్త్రైమరవ చ్చినిలిచె రాక్షసుం డొకండు॥ వ॥ ఇట్లు బహిరంగణంబున రాక్షసుం జూచి వాల్మీకి పంచాక్షరా ఘోర పాశుపత మంత్రాభ్యాసనావశంబునం బుట్టిన దిట్టతనంబునం దరలక నిలచి యెవ్వండవె చట నుండి వచ్చితి వెచ్చోటికేగెదవు దృష్టిపథంబున నిలచిన పిశాచ భూత భేతాళ కూశ్మాండ ప్రేత సంఘంబులలో నొక్కరుండవుగావలయు మేముదపస్వులము శివనామజాపకులము మం త్రస్థలము భస్మోద్ధూళనచర్మధరులము రుద్రాక్షమాలికారక్షోవజ్రపంజర మధ్యస్థితులము మముంబోంట్ల నీకు వెఱపింపం బనిలేదు చేరరాకయటయుండుమని నంగృతాంజలియై యబ్భూ తంబమ్మహీసురున కిట్లనియె॥ గీ॥ ధాత్రి గోదావగీసింధుతటమునందు। బ్రథితమైన ప్రతిష్ఠానపట్ట ణమున। నగ్రజన్ముండ మత్తపరిగ్రహముల। కారణంబున బ్రహ్మరాక్షసుండనైతి॥ గీ॥ ఎండ నెండితమంచున నివముగొంటి। వానందడిసితి సీతున వడకుచుంటి। గాలిహూలితినశనం బుగాననైతి। డప్పింగుందితిడస్సిదట్టంబునైతి॥ వ॥ ఇవ్విధంబునం బెద్దకాలంబు గుతి లపడి యాచార విరహినాండనై యుక్కపురుష నాశ్రయించు వాండనై నిరాధారంబు దనంజరించుచు నొక్కనాండు॥ సీ॥ మాటలాడుచుమాత్రమలములుత్సర్జించుమిహిరో యంబున మేలుకొనండు। సంధ్యవార్పండు మంత్రజపసంయుతంబుగ విడికచ్ఛతో నుండు విడువకెపుడు। బ్రహ్మసూత్రము ధరింపంగ సిగ్గువహియించుం జల్దియోగిరము నిచ్చలు భుజించు। బుతువేళ సపరిగ్రహింపండు నిజభార్య నన్యకళత్రంబున భిలషించు। నెవ్వండవ్విప్రదాయాదుడేగుదెంచె। మార్గవశమున భాగ్యసామగ్రికలిమి। నాశ్రయించితి నతని మధ్యాహ్నవేళం। బ్రాంత దేశంబునందొక్కరావినుండి॥ వ॥ అతండిప్పుడర్ఘార్జనంబునకు నిక్కాశికాపురంబున కేగుదెంచె బుణ్యక్షేత్రప్రభావంబునం బరాభూతుండనై బహిర్భాగంబునన వున్నవాడ నింక నే మి సేయుదు నాధారభూతంబైన యతనిం గోలుపోయితి నెచ్చోటనుండి యేనియు నేతెంచి కా శికారక్షకులు నన్ను బాధ పెట్టుదురోయని భీతియయ్యెడు నిన్ను శరణంబు వేండెద మహాత్మా రక్షింపవేయనినం గృపావశంవదుండైయవ్వాల్మీకి కక్షపాలంబులో నివిభూతిహస్తంబున ధరిం చి డగ్గఱంజని పంచాక్షరీమంత్రంబున నభిమంత్రించి లలాటంబున రక్షాతిలకంబు లిఖించి కాశీన గరంబు ప్రవేశింపుము మద్విభూతిధారణమహిమంబున నిన్ను భైరవాదులు భర్జింపనోడుదురు గపర్దీశ్వరదేవుదర్శనంబు మద్దేవుండు నీకు నరిష్టనిరసనంబును నిష్ఠావాప్తియుం జేయు నసి నమహాప్రసాదంబని యతడట్లు సేసి ముక్తుండయ్యె నిది కపర్దీశ్వర మాహాత్మ్యంబు॥ క॥ అంద ఱు పారిపదులు నీ। చందంబున శంభులింగసంస్థాపనమా। నందవనీనగరంబున। యందొసరిం చిరియతి ప్రయత్నంబులతో న్॥ గీ॥ కలశసంభవ విశ్వేశకులగృహంబు। కటకసాధారణం బెత్త్రి

కాశినగరమిందురేఖావతంసు మోహింపఁజేయ। జాలునట దాని మహిమ గోచరమె పొగడ॥
ఉ॥ కీటపతంగసర్పపశుకీశమృగాదిసమస్తజంతుసం। ఘాటము ఖండనిద్రకయి కాశికిఁ గన్ను
లు మోడ్చునంతలోఁ। గైటభజిద్విరించిబలఘస్మరముఖ్యసమస్తదేవతా। కోటికిరీటకూటములఁ
గూర్చు నమస్కరణార్హ్యమాణాంజలుల్॥ క॥ ఏనాటనుండి వచ్చియు। మానవులేహ్యొంద్రుదిపు
టమైత్రావరుణా। యానందగాననంబున। నానాకైవల్యశోభనములకు ఫలముల్॥ గీ॥ మర
ణమానందవనములో మంగళంబు। భూరికాశీపురంబులో భూషణంబు। గౌరి యవిముక్తమున
యందుఁ గుంభజన్మ। పరమనిర్వాణజనులకుఁ బట్టుచేల॥ వ॥ కుంభసంభవ దశాశ్వమేధతీర్థం
బున దశహరాఖ్యతీర్థ దశాశ్వమేధేశ్వరు దర్శించి మానవుండు దశజన్మార్జితంబులైన పా
పంబుల దహించు శంకుకర్ణేశ్వరు శశాంకకళాలంకారు మహాకర్ణేశ్వరు దృక్కర్ణకుండలు
ఘంటాకర్ణేశ్వరు ముక్కంటి మహాకాళేశ్వరుఁ గాళగళు సోమనందీశ్వరు నందివాహను నంది
కుశేశ్వరుఁ గందర్పదమనుఁ గాళపింగళేశ్వరు గంగామౌళి కుక్కుటేశ్వరుల లాటాక్షుఁ గుం
డోదరేశ్వరుఁ ఖాండురాంగు మయూరేశ్వరు నారాయణప్రియు బాణేశ్వరుఁ బినాకపాణిఁ ది
లకర్ణేశ్వరుఁ జతుర్నిగమమౌళిరత్నంబు స్థూలకర్ణేశ్వరు గరుడాపూర్ణహృదయు ద్రుమిచండే
శ్వరు సంధ్యాతాండవప్రియుఁ బ్రభామయేశ్వరుఁ ద్రిభువనాధిపతి శుకేశేశ్వరు నాకాళికేశుం
గొలిచి మర్త్యుండు గార్యార్థంబునొందుఁ గపర్దికోదగ్భాగంబున బింగళాక్షేశ్వరునకు వి
ముక్తేశ్వరునకుఁ బశ్చాద్భాగంబున వీరభద్రేశ్వరు గేదారేశ్వరు దక్షిణభాగంబున గిరాతేశ్వ
రు వృద్ధకాళేశ్వరు సన్నిధిం జతుర్ముఖేశ్వరు విశ్వేశ్వర శ్రీమన్మహాదేవు దక్షిణంబునం బంచాక్ష
రేశ్వరు నంతర్గృహోత్తరద్వారంబున బార భూతేశ్వరుం ద్రిలోచనేశ్వరు పురోభాగంబు
న సంధ్యాక్షేశ్వరు విశ్వేశ్వరోత్తరభాగంబున లాంగలేశ్వరు భజించు పంచజనుండు పంచమహా
పాతకంబులం భజించు నివ్విధంబునం బ్రమథులు లింగప్రతిష్ఠలాచరించి లింగార్చనాపరులై
వారాణసీపురంబునం బ్రతివసించుటయు॥ క॥ చింతించె విశ్వనాథుం। డంతఃకరణమున నేయు
పాయంబున నేఁ। గాంతు నాకో కాశీవృత్తాంతంబని మందరాచలాగ్రస్థితుఁడై॥ సీ॥ ఏమి నేయు
నా యోగినీబృందలంబివ్పు కాశికా కాకటకశృంగాటకముల। నానందకానన నాభ్యంతరంబున యం
దు బిసరుహాప్తుండేల మసలెనొక్కొ। వారాణసీపురావాససౌఖ్యంబుల మరిగి వాక్పతియుమ
ఱచెనొక్కొ। గణనాయకులు శంఖకర్ణాదులవిముక్తము బువంచుఁ గాపురంబుండిరొక్కొ।
యొక్కమతమున పీరందునునికి మేలు। భేదమున నన్యరాజ్యలబ్ధికిఁ బెనంగు। నాకు నాయంతవా
రినన్నంగఁ గలిగెఁ। దడసి కార్యంబు గొనుట హితంబు కాదె॥ గీ॥ ఊరకుండంగ నేటికి వారణా
స్యాఁ గాశికని చెదవృత్తాంతగతులు దెలియ। బుద్ధిమంతుండు పోకలబోయి నాఁడు। కూర్చు విప్పం
గనోపు నాకొడుకు గుఱ్ఱ॥ వ॥ అని వినాయకు రావించి బుద్ధులానతిచ్చి పంచినం బనిపూని కాశికాన
గరంబునకరిగి॥ సీ॥ గంధర్వనగరరేఖలు మేఘపదమునఁ జేకొనుదులు వేశ్మసీమలందు। నమ
రకోదండఖండమునట్టనడు కేయిధూమకేతువుజలస్వామి కాష్ఠ। గరమరిష్టములైన కలలుని
ద్రలయందుఁ గాఁపున్న యిండ్లశృంగములఁ బులుఁగు। గంధర్వసమితిలోఁ గలనగ్నికణములు
పురవీధికా మధ్యమున వఱ్ఱ్లు। బాష్పసలిలంబు దేవతా ప్రతిమలందు। గలుగఁ జేయుచు బ్రజలకా

కస్మికంబు। వెఱపు పుట్టించునందందవిఘ్నరాజు। ప్రతిదినంబును గాశికాపట్టణమున॥ గీ॥ తాన
యుత్పాతములు మూడ్చు దరతరంబు। తానవిధియించుచుండును త్పాతశాంతి। తాన హితమా
చరించు మిత్రంబు పోలెఁ। దానె వెఱపించుఁ భావిదుర్దశలు చెప్పి। సీ॥ కలలోన బుట్టిన కథ తె
న్నియున్నియుఁ బూసగ్రుచ్చినయట్లు పాసఁగఁ జెప్పు। హస్తరేఖలు చూచి యాయుష్యమును
భవిష్యముఁ జేటతెలివిగా నానతిచ్చుఁ। గూఁతులిద్దఱు నీకు గొడుకులిద్దఱు ఏకు నని మోము సూ
చి సత్యంబు నొడువుఁ। దాత గారను వావిదనవారి తన మొప్పగురిసు మోపకయుండఁ సరసమా
డు। వ్రతము నోమించు దివసవారములు దెలుపు। ననుకలంబైన భామినీజనులయెడను। గుండు
బాఱజయు శిఖయును గుఱుచపాడవు। వ్రేలి దర్భాంకురము నౌప్పి విఘ్నరాజు॥ ఉ॥ ఏనికమోము
బూమియు వహించి చరించుచునుండు కామధు। గ్ధేను వుడుంఠి గాశినిది దెల్లము వేల్పులగిడ్డిగా వి
నాఁ। డీను నెమోక్షతణ్ణక మునిచ్చునె కాంక్షితదుగ్ధధారదూ। ర్వానవపల్లవావలులు వైచి
నమాత్రన భక్తకోటికిన్॥ వ॥ ఇవ్విధంబున దివ్యాంతరిక్షభౌమోత్పాతంబులు పుట్టించుచు నా
నాప్రకారంబులం జరించుచుం గాశీపట్టణంబునకు చిరకాలంబు నందరిష్టంబు ప్రాపింపఁ గలద
నువార్త ప్రమోయించి హితుండై నుంబోలె లోలోన బోధించి పౌరజనంబులం గొందఱం గు
టుంబసహితంబుగా వేలార్చియంతంబోవకయంతః పురంబులు మాయాబలంబునం బ్రవేశించి
రాజశుద్ధాంతకాంతలకు విసరింభభాజనంబై జితేంద్రియుండను స్థాన పరుండు శమదమాది
గుణగరిష్ఠుండు సత్యసంధుండు నిస్పృహుండని తన్ను సర్వజనులు సంస్తుతించునట్లు గాఢుంత
భట్టారకుండను నామంబున మెలంగి లీలావతి యనుపట్టన దేవీముఖంబునఁ దివోదాసుం గాంచి
యతండడిగిన ప్రశ్నంబులకు సదుత్తరంబులిచ్చి మెచ్చువడసి యతని పురోహితులలో నొక్కరుం
డై వర్తించుచుండెనంతనొక్కనాఁడు॥ ఉ॥ వారక కాశియందునలువంకలఁ బుట్టెడు దుర్నిమి
త్తముల్। పౌరులు విన్నవింపసరపాలుఁడు విస్మయమందతత్ప్రతీ। కారము నాచరించుట
కుఁ గా హితచింతకు నాప్తుఁడుంఠి। భట్టారకు బిల్వఁ బంచి నికటంబున నుంచి ప్రియంబె లర్పఁ
గాన్॥ గీ॥ చెప్పుమా ఢుంఠిభట్ట కాశీపురమునఁ। బుట్టుచున్నవియుత్పాతములు దఱుచు
గఁ। గారణం బెద్ది దీనికిఁ గలుష మిట్లు। వాటిలెనొ ధర్మమే వంక బల్లటిలెనో॥ వ॥ అని
ననతండిట్లనియె॥ గీ॥ పార్థివోత్తమ యింమహోత్పాతములకు శాంతిఁ గావింతు మం
త్రరక్షాబలమున। నాకుఁ జూడంగఁ గాశికానగరి విడిచి। వుండఁదగుఁ గొన్నిదినములీవా
డువంక॥ శా॥ ఆత్మార్థంబు ధనంబు ధాన్యమును నాత్మార్థంబు పశ్వాదికం। బాత్మార్థంబు సు
తాప్తబంధుజనమాత్మార్థంబు గేహాచ్ఛ్రియం। బాత్మార్థంబు పరిత్యజింపఁదగు రా
జ్యంబైన నస్పందమై। యాత్మార్థం పృథివీం త్యజేత్తనెడు వాక్యంబు శ్రుతంబే నృపా॥ వ॥
అని చెప్పి యింకనుం బెద్దలతోడ విచారించునది యేను దివ్యజ్ఞుండనై టికిం బదునెనిమిది
యౌ దినంబునకు నుత్తరదేశంబుననుండి యొక్కబ్రాహ్మణుండు రాఁగలండతండు నీకు హితో
పదేశంబు సేయంగలండు తద్వాక్యంబులు ప్రమాణీకరించునది యని ఢుంఠిభట్టారకుండు
నివాసంబునకరిగెనంత నక్కడ॥ క॥ అరవిందాక్షునిఁ గనుఁగొని। హరుఁడును గాశీప్రవృత్తి
యారయఁ బంచెం। గిరివదనుండును నీవు సబరికింపుం డేకకార్యపరులై యనుచున్॥ క॥ పని

పూనికాశికిం జని । వనరుహాలోచనుఁడు వెడఁదవాలికకన్నుల్ । తనకుఁ గలబలముగ నియెం । బనివడి దిత్వభవత్క్షిపరికించు నెడన్ ॥ వ॥ గంగావరణాసంగమంబునం బాణిచరణతలంబులు ప్రక్షాళించియు వగాహనంబు చేసిన దిగారణంబుగాన త్రీర్థంబు పాదోదకతీర్థంబనం బరగెఁ గృతకాలోచితక్రియాకలాపుండై పుండరీకాక్షుండు ॥గీ॥ త్రిపురకాంతలశీలంబులపహరింప । బుద్ధవేషంబు గైకొన్న శౌరి కలాపు । జలజనాభుండు సుగతవేషము ధరించె । గాశికాప్రజకులధర్మగతి హరింప ॥వ॥ పుణ్యకీర్తి నామంబు వహించి తన మూలభృత్యుండైన గరుత్మంతునకు వినయకీర్తియని పేరు పెట్టి యతని శిష్యుంగా బరిగ్రహించి లక్ష్మిం బరివ్రాజకం గావించి యమ్మహాదేవికి జ్ఞానకౌముది యను నామధేయంబు గల్పించి తానును శిష్యుడును నొక్కముఖంబునం బురుషులం బ్రమోహింపను నగములయొక్క తియును నొక్కముఖంబునం బురంధ్రీజనంబులం బ్రబోధింపసంకేతంబు సేసి వేఱువేఱ మార్గంబులం గాశికానగరంబు ప్రవేశించి ॥గీ॥ పటములందు నాగరలిపి ప్రస్ఫుటముగ । వరమషీతూలికారేఖ వ్రాసినట్టి । యర్హదాగమగ్రంథమత్యాదరమున । సరసఁ బఠియింపబోధించు సద్గురుండు ॥గీ॥ తత్వదృష్టి ననాదిసిద్ధంబు భవము భవము పుట్టింపనడఁపంగ బ్రభుఁడు లేఁడు । దనకుఁ దానుద్భవంబొందుఁ దనకుఁ దాన । విలయమునబొంమభవమిది వినుమకీర్తి ॥గీ॥ బ్రహ్మవిష్ణురుద్రాదుల బ్రదుకులెల్లఁ । బట్టి చూడంగ మనబోంట్ల బ్రదుకులట్ల । యనఘ వారిదేహంబులు నస్మదాది । దేహములఁ బోలెఁ గాలంబుదీనగాన ॥ క ॥ భద్రగుణాయాహారము । నిద్రాభయమైథునములు నిఖిలయగుతనూ । భృద్రాజికి సాధారణముద్రలు మరి తారతమ్యములపను లేఁక ॥సీ॥ హంసతూలికపాన్పులందు రాణులను శయనించువారికి సరియె నిద్ర । మెఱుఁగుఁదీఁగెలఁబోలు మెలఁత లెందఱు గల్గినప్పుడు నొక్కతొయ్యాలియరతికి । డప్పికె నీరువఁటక మాఁకలికి శేషజంతుసంతతికాత్మశక్తికొలఁది । యూకటము నైకెటభాసురాంశక మెల్లఁ బ్రాణికోటికిఁ బ్రాణభయము సమము । గానఁ దనయట్ల యెదిరిని గాన్పుగాన్పు । జీవులకు దారతమ్యంబు చెప్పఁదగదు । సర్వభూతములందును సమత మేలు । కరుణ చేపట్టవలయుఁ గాఁ గాదు హింస ॥గీ॥ చెలఁగి యీర్పేను మశకంబు చీమనల్లి । యల్పమను బుద్ధి హింస సేయంగదగదు । వానిహృదయంబులందున్న వాఁడు జీవుఁడాతఁడల్పుండె యితరజీవాత్మకంబె ॥ వ॥ సుఖంబె స్వర్గంబు దుఃఖంబె నరకంబు శరీరత్యాగంబు మోక్షంబు ॥ మ॥ అహహా వేదముదాన చెప్పును నహింస్యాత్సర్వభూతాని యం । చహహా తానక థాక్రతుక్రియలఁ బశ్వాలంభము స్మైదినీరుహవిచ్ఛేదము చేయఁ జెప్పునది యక్రద్రోహంబు కాదో కదా । బహుభాషల్దిరుగంగనాడుటలు నుంబ్రామాణికత్వంబులే ॥వ॥ అహింస పరమధర్మంబు హింస నరకభీరువులై నరులు పరిత్యజించునది హింసకుండు నరకంబునకు నహింసకుండు స్వర్గంబునకుం జను దానంబులనేకంబులు గలుగనీ యయ్యవి యున్నభీతి దానంబుం బోల నేరవు పరతం పురుషులును నానాసిద్ధాంతశాస్త్రంబులాలోకించి భీతునకభయదానంబును వ్యాధితునకౌషధదానంబును శిశ్రూషునకువిద్యాదానంబును నాఁకొన్నవారి కన్నదానంబును దానంబులలో నెల్లం బ్రశస్తదానంబులని చెప్పుదురు మణిమంత్రౌషధిప్రభావంబుల చింత్యంబులు ప్రయత్నంబున నదృష్ట్యా ఖ్యాసంబాచ

రింపనది పరిపూజ్యంబులు ద్వాదశాయతనంబులవి యయ్యవి యంచేసిఁ గర్మేంద్రియజ్ఞానేంద్రియపంచకంబులును మనోబుద్ధులని హేతుదృష్టాంతంబులం బ్రమాణ ప్రమేయాది షోడశపదార్థవాదులగు నైయాయికులును ద్రవ్యగుణాది షట్పదార్థవాదులగు వైశేషికులును నవ్యక్తమహాదహంకృతి చతుర్వింశతితత్వవాదులగు సాంఖ్యులును శివశక్తిసదాశివేశ్వరవిద్యా తత్వప్రభృతి షట్త్రింశత్తత్వవాదులగు శైవుల నపలపించుచుఁ బ్రత్యక్షానుమానోపమానార్థాపత్తిజ్ఞానంబుల యందు నింద్రియార్థసన్నికర్షోత్పన్నంబై యవ్యభిచారియు వ్యవసాయాత్మకంబునగు జ్ఞానంబు సర్వజనంబులకుం దేట తెల్లంబుగావున ప్రత్యక్షం బవలంబించి యెల్లవారిని దమతమ ధర్మంబులు విడిచి సుగతధర్మంబు చేపట్టునట్లుగాఁ బుణ్యకీర్తి నామధేయుండగు మధుసూదనుండు వినయకీర్తి నామధేయుండగు శిష్యుగరుత్మంతు బోధింపుచుండె వేఱొక్కయెడ విజ్ఞానకౌముదియను పేరువహించి పరివ్రాజకావేషధారిణి యగు విషధికన్యయుపన్యాసచాతుర్యంబొప్ప మాధుర్యగుణధుర్యంబయి మధుసమయమంథరగంధసారగిరిగంధవాహప్రవాహలహరికాస్ఫాలనానందకందళిత మాకందమసృణకిసలయరసాస్వాదనకషాయకంఠకలకంఠకామినీకోమలకుహూయమానకోలాహలపంచమంబునను కరించుతిన్ననియెలుంగున ॥ సీ ॥ బ్రహ్మానందరూపంబట్టితథ్యంబు నానాత్మపరికల్పనంబు మిథ్య । మదిమినింద్రియశక్తి మొలవపోకుండంగ మైథునక్రీడయేమఱనియుయుయువు । సౌఖ్యార్థియయిన యాచకునికిచ్చుట పాడి పంచభూతాంశుక ప్రకృతి దనువు । యౌవనంబులు పోయె నారావు క్రంమఱ సపతిత యమ్ములు సంచయములు । గడచినప్పుడు క్రిములొండె గాకు లొండె । గుక్కలొండె నీయనుభుక్తికొనెడు దేహ । మొకడు ప్రార్థించి యడిగిన నొసగవలదె । తన్నువిచ్చిన యది గదా దానగుణము ॥వ॥ వానివర్ణంబు విచారింపవలదు వృద్ధాచారంబు విచారించి చూచిన బ్రహ్మపుత్రులుగదా దక్షుండును మరీచియు మరీచినందనుండయిన కశ్యపుండు ధర్మమార్గంబునం దక్షునికన్యకలబదుమూవ్వర నెట్టువివాహంబయ్యెనిదానీంతనులు మర్త్యులల్పబుద్ధులల్పపరాక్రములు గావున నిది గమ్యయిది యగమ్యయని విచారంబు సేయుచున్న వారు పరమపురుషుని ముఖబాహూరుపాదంబులం జాతుర్వర్ణ్యంబు జన్మించెనొక్క తనువునందుఁ బుట్టిన నలువురు సోదరులౌదురో కారో యట్టివారికి భిన్నవర్ణత్వం బెట్టు సిద్ధించుం గావున వర్ణావర్ణవివేకంబు విడిచి వలసినట్లు పురంధ్రీపురుషులు విహరించునది యని పెక్కుప్రకారంబుల విజ్ఞానకౌముది సమయశాస్త్రంబు వక్కాణింపవినిపురాంగనలు భర్తృశుశ్రూషాదిధర్మంబులుజ్జగించి రయ్యవసరంబున ॥చ॥ వననిధికన్యయుం హరియువాడలవాడల బౌద్ధధర్మముల్ । జనమతముల్ నిరంతరముఁ జెప్పఁగఁ జెప్పఁగఁ గాశికాపురి । స్వనతన ధర్మముల్విడిచి తామరసాయతలోచనాజనం । బును బురుష ప్రతానమును బూనెను బుద్ధజనవ్రతంబులన్ ॥గీ॥ వర్ణములు నాశ్రమంబులు నరుసఁదప్పె । వేదములు నాగమంబులు విన్నబోయె । సౌరభంబులు కృష్ణపంచములఁ జెడియె । వృద్ధిబొందెన ధర్మంబు విశ్వమునను ॥ వ ॥ అప్పుడు దివోదాసుండు డుంఠిభట్టారకుండు చెప్పిన విప్రుండెప్పుడు వచ్చునో యని దివసంబులు లెక్కపెట్టుకొనుచుండంబదునెనిమిదవ ది

వసంబున మధ్యాహ్నకాలంబునం గుసుగత వేష ధారియగు మధుసూదనుండు బ్రాహ్మణవేషంబు దాల్చి యేతెంచి సముచిత ప్రకారంబున దివోదాసుం గాంచి యాశీర్వదించి యతండు నుపసమున్నతకనకాసనంబునం గూర్చుండె నా వేళ విఘ్నేశ్వరుండు రాజహృదయంబునందు నావేశరూపంబున నధివసించె నాయకాధిష్ఠుండై భూపతి వైరాగ్యంబు వహించి కపటబ్రాహ్మణున కిట్లనియె॥ గీ॥ బడలువడితి రాజ్యభారంబు భరియించి । పాడ మెను దివిరక్తిభూసుపర్వ। యేమి సేయువాడ నెక్కడి కేగుదు। నేది దిక్కు నాకు నెఱుఁగఁ జెప్పు॥ వ॥ తపస్సామర్థ్యంబున నంబర్గన్యాగ్న్యనిలాత్మకుండనై తెఁ బ్రజలౌరసులైన పుత్రులుంబోలెఁ బరిపాలింపంబడిరి దేవతలం దృణీకరించిన యొక్కయపరాధంబునం దక్క నాయందుం గాన వచ్చిన యపకారంబొండు లేదు నాభాగ్యంబున నీవు హితోపదేశంబు సేయు నాచార్యుండవునుం బోలె నేగుదెంచితి యింతకాలంబు నారాజ్యంబున నకాలమరణంబును జరావ్యాధిదారిద్ర్యంబులు లేవిప్పుడేమి కారణంబునో యవియును దివ్యాంతరిక్షభౌమోత్పాతంబులు పుట్టుచున్నయవి నాకుం జూడ వేల్పుల వేడబంబ కావలయు మృత్యుంజయుండు త్రిపురవిజయంబును నారాయణుండు బలిధ్వంసనంబును బురందరుండు వృత్రాసురవధంబును మాయాబలంబున నొనర్చిరి బలవద్విరోధంబు దురంతరంబవుటయిప్పుడెఱుంగంబడియె నిన్నియు నట్లుండనిమ్ము యెబది వేలేండ్లు రాజ్యంబు సేసితి జరాభరాక్రాంతుండనైతి నింద్రియంబులు విరతింబొందుచున్నయవి యింక సకలకర్మనిర్మూలనక్షమంబైన మోక్షంబ పేక్షింపవలసియుండు నమ్మహాపదార్థంబు నా కేయుపాయంబున సిద్ధించు నానతిమ్మని నవిని బ్రాహ్మణవేషధారియగు హృషీకేశుండమ్మహీవరునకిట్లనియె॥ గీ॥ కాశికాపట్టణమున లింగప్రతిష్ఠ । యాచరింపుము కల్పింపు హర్మ్యరేఖ । బొందితోడన శివలోకమున కునరిగె। దనఘ నామాట వేదతుల్యంబు సూపె॥ గీ॥ పుత్రుఁ బట్టంబు గట్టుము బుద్ధి చెప్పు। మాతనికి దేవతాభక్తి యతిశయముగఁ। దనయు సంక్రాంతసామ్రాజ్యతంత్రుఁడగుచు। వనమునకు నేగఁ గాఁదగు వార్ధకమున॥ వ॥ అని బుద్ధి చెప్పి బ్రాహ్మణుండక్కడికేనియుం బోయె దివోదాసుండును నమాత్యుల మండలేశ్వరుల నధ్యక్షులం బురోహితులం బ్రతిహారుల ఋత్విజుల గణకుల రాజపుత్రుల బ్రాహ్మణుల నూపకారుల జికిత్సకుల నంతఃపురజనంబులకు రావించె గుమారు సమరంజయానందుకెనప్పగించి యతనికిం బట్టాభిషేకంబు సేసి కాశికానగరంబునందుఁ దన సర్వశ్రీసమృద్ధి యు వెచ్చించి మహాప్రసాదంబు నిర్మించి యందు శివలింగంబు ప్రతిష్ఠించి కింకిణీజాల మండితంబైన దివ్యవిమానం బెక్కి శరీరంబుతోడన శివలోకంబునకుం జనియె నాప్రసాదంబు సర్వశ్రీసమృద్ధి వినియోగ నిర్మితంబు గావున భూపాలశ్రీయనం బ్రసిద్ధిఁ గాంచె దివోదాసేశ్వరలింగంబు భాగీరథీతీరంబున భజించువారికి భుక్తిముక్తిప్రదాయకంబయి ప్రకాశించె నిది దివోదాసవృత్తాంతంబీయుపాఖ్యానంబు విన్నను బఠించిన లిఖించిన జనులకాయురారోగ్యైశ్వర్యాభివృద్ధియగునని చెప్పి కుమారుండు కుంభసంభవునకిట్లనియె॥ చ॥ కరివదనుండు నిందిరయుఁ గైటభవైరియు నెక్కుమాయల। న్నగణిపుఁ గాశికాపురమున న్వెడలించి పినాకపాణికిం। బరమసముద్యమస్ఫురణఁ బంపిరి లేఖలు సర్వకార్యముల్। గలగరసయ్యొరమ్ము శశిఖండశిఖామణి యంచు భక్తితో॥ సీ॥ సంతోషమునఁ జతుష్షష్టి శక్తిగణంబు నాహ్లాదనృత్తంబు నభినయించె। గవులులోలార్కకేశవ ఘటోత్కచులు పన్నిద్దఱు ప్రమోదభాజులైరి। వనజాసనుండు నాల్గునవదలనుతించె వే బు

దార్థములభక్తివిశ్వనాథు। గణనాయకులు శంఖకర్ణ ఘంటాకర్ణ నందిసేనాదులానందమొంది। రఖిలమాయాప్రయోగవైయాత్యగరిమ। ఢుంఠివిఘ్నేశ్వరుండు వైకుంఠపతియుఁ। గమలవాసినియును నేక కార్యపరత। నాదివోదాసు వెడలంగ నడఁచుటయును॥ వ॥ అనంతరంబు విదితదివోదాసవృత్తాంతుండై యంతకమథనుండంబికయును మహాశాఖవిశాఖులైగమర్షులు రుద్రులు ప్రమథులు దేవర్షులు దిక్పాలురుం గొలిచి చను దేరఁ గిన్నరకింపురుషగరుడగంధర్వసిద్ధవిద్యాధరులు జయజయధ్వనులతోడం గైవారంబు సేయ నందివాహనారూఢుండై మందరంబుననుండి యానందకాననంబునకు విచ్చేసి యవిముక్తమంటపంబునం జేరోలగంబుండి తత్కాలసన్నిహితులయిన యోగినీభానుపద్మభవ ప్రమథలక్ష్మీనారాయణుల యథాప్రధానంబుగా సంభావించి ఢుంఠివిఘ్నేశ్వరునాలింగనంబు సేసి గండస్థలంబున నఖాంకురవ్యాపారం బాచరించుచునిట్లనియె॥ సీ॥ నీకతంబునఁ గాదె లోకభీకరులైన త్రిపురదానవుల మదిఁ జంపఁగలిగె। నీకతంబునఁ గాదె కాకోలవిషవహ్నినలహోకయును బోలె నార్పఁగలిగె। నీకతంబున గాదె నిరవగ్రహస్ఫూర్తి నంధకాదుల గర్వమడపఁగలిగె। నీకతంబున గాదె నేఁడు వారాణశీసంగమోత్సవకేళి సంభవించె। నాత్మజుఁడవన్న మిత్రంబవన్న భటుండ। వన్న సచివుండవన్న నాకన్న నీవ। నిన్ను నెబ్భంగి వర్ణింప నేరవచ్చుఁ గంఠపీఠాగ్రకరిరాజ ఢుంఠిరాజ॥ వ॥ జయజయ విఘ్నేశ్వర భక్తనిర్విఘ్నకారక యవిఘ్నవిఘ్నకర సర్వగుణాధీశ సర్వగుణాగ్రగణ్యాగణప్రణత పదాబ్జగణనాతీత సగుణసద్గుణ సర్వజ్ఞ సర్వేశ సర్వభూత నిధాన సర్వమాయాప్రపంచ సర్వకర్త్రాగ్రపూజిత సర్వమంగళ యమంగళోపశమన సిద్ధసంధ్యాపద సిద్ధివినాయక సర్వసిద్ధైకనిలయ సర్వబలాధార సర్వబలాశ్రయ సర్వఫల ప్రదబలాకోజ్వలదంతాగ్రయనంతమహిమాధార ధరాధర విదారణ దంతాగ్రపోతదిఙ్ముఖనాగ విభూషణభువనంబుల కభ్యుదయంబు గావింపుము॥ గీ॥ ఆవరణరూపమునఁ గాశియరహంబు। గాఁచెదగు నీకు బహువిధాకారకలన। ననుచు నానతియిచ్చెఁ జంద్రార్ధమౌళి। భవుఁ డభువనాద్భుతక్రియాప్రౌఢి మెఱయ॥ వ॥ అట్లద్దేవుండవధరించుటయు గంగాసంభేదనంబున నర్కవినాయకుండు గాశీక్షేత్రదక్షిణంబున దుర్గావినాయకుండు భీమచండిసమీపంబున నిరృతిభాగంబున భీమచండవినాయకుండు పశ్చిమదిగ్భాగంబున దేహళీవినాయకుండు వాయవ్యదిగ్భాగంబున ఢుంఠివినాయకుండు త్తరదిగ్భాగంబునం బాశపాణియనాకుండు గంగావరణాసంగమంబున ఖర్వవినాయకుండు యమతీర్థంబునకు బశ్చిమదిగ్భాగంబున సిద్ధవినాయకుండు వీరు వాహ్యావరణదేవతలు గంగాపశ్చిమతీరంబున నుత్తరార్కసమీపంబున లంబోదరవినాయకుండా పశ్చిమంబునఁ గూటదంతవినాయకుండు భీమచండునకుం గించిదీశానదిగ్భాగంబునఁ గాలకంఠవినాయకుండు దేహళీవిఘ్నేశ్వరునకుం బ్రాగ్దిగ్భాగంబునం గూష్మాండవినాయకుండు దంతవిఘ్నేశ్వరునకు నాగ్నేయదిగ్భాగంబున ఢుంఠివినాయకుండు పాశపాణివిఘ్నేశ్వరునకు దక్షిణంబున వికటవినాయకుండు ఖర్వవిఘ్నేశ్వరునకు నిరృతిభాగంబున రాజపుత్ర వినాయకుండు గంగాపశ్చిమతీరంబున రాజపుత్రవిఘ్నేశ్వరునకవాగ్భాగంబునం బ్రణవవినాయకుండు వీరు ద్వితీయావరణదేవతలు త్తరవాహినియగు వియద్గంగాతీరంబునఁ లంబోద

రునకు దగ్భాగంబున వక్రతుండ వినాయకుండు కూటదంతునకు దగ్భాగంబున నేకదంతవి
నాయకుండు శాలకంటునకీశానదిగ్భాగంబునం గపిసింహద్విపత్రిముఖవినాయకుండు కూ
ష్మాండునకుం బూర్వదిగ్భాగంబునం బంచాస్యవినాయకుండుండుం దివిఘ్నేశ్వరునకాగ్నే
యదిగ్భాగంబున హేరంబవినాయకుండు వికటదంతునకు సమీపంబున నాశావినాయకుం
డు రాజపుత్రపుత్రునకు నిర్బతిభాగంబున వరదవినాయకుండు ప్రణవవిఘ్నేశ్వరునకు యా
మ్యాదిగ్భాగంబునం బిశంగిలాతీర్థంబున దేవనదీతటంబున మోదకప్రియవినాయకుండు వీరు తృ
తీయావరణదేవతలు వక్రతుండునకు దగ్భాగంబున గంగాతీరంబున నభయ వినాయకుం
డేకదంతునకుం గౌబేరదిగ్భాగంబున సింహతుండవినాయకుండు వక్రతుండున కీశానది
గ్భాగంబునం గూణితవినాయకుండు పంచాస్యనకుం బ్రాగ్దిగ్భాగంబున క్షిప్రప్రసాదవినా
యకుండు హేరంబునకు వహ్నిదిగ్భాగంబునకుం జింతామణివినాయకుండు విఘ్నరాజునక
వాగ్భాగంబున దంతహస్తవినాయకుండు వరదునకు యాతుధానదిగ్భాగంబునం బిచండిల
వినాయకుండు మోదకప్రియునకు దక్షిణంబున నుద్దండముండవినాయకుండు చతుర్థావరణ
దేవతలు అభయప్రదునకుత్తరంబున గంగాతీరంబున స్థూలదంత వినాయకుండు సింహదం
తునకు దగ్దిగ్భాగంబునం గరిప్రియవినాయకునకుం గూణితునకీశానదిగ్భాగంబునం జతుర్దం
తవినాయకుండు క్షిప్రప్రసాదునకుం బూర్వదిగ్భాగంబున శ్రీతుండవినాయకుండు చింతా
మణికి వహ్ని దిగ్భాగంబునం జ్యేష్ఠవినాయకుండు దంతహస్తునకు రక్షోదిగ్భాగంబున దక్షువి
నాయకుండు పిచండిలునకు యామ్యదిగ్భాగంబునం గాలవినాయకుండు దండతుండునకు
దక్షిణదిగ్భాగంబున నాగవినాయకుండు వీరు పంచమావరణ దేవతలు వారాణసికింద్రాగ్ని
యమనిర్బతివరుణవాయు కుబేరేశానదిగ్భాగంబుల మణికర్ణికా పత్న్యాశా వినాయక సృష్టి
వినాయక యక్షవినాయక గజకర్ణ వినాయక చిత్రవినాయక స్థూల జంఘవినాయక మంగళవి
నాయకులు యమతీర్థంబునకుత్తరంబున మిత్రవినాయకుండు వీరు షష్ఠావరణ దేవతలు మో
దాది పంచవినాయకులును జ్ఞానవినాయకుండును ద్వాదశవినాయకుండును వీరలవిముక్తక్షే
త్రసప్తమావరణదేవతల లిరియేబదియార్గురు సప్తమావరణవినాయకులు గాశీక్షేత్రంబు
రక్షింతురు॥గీ॥ ఏబదియునాఱుమూర్తుల నెసక మెసఁగి। యావరణసప్తకంబున నధివసిం
చి। కాశికాపురి రక్షించుఁ గదల కెపుడుఁ। గుధరకన్యకతొలుచూలు కొడుకుడుంఠి॥వ॥ ఇట్లు
గణేశ్వరపరిపాలితంబైన పురంబునందు॥చ॥ శుభదివసంబున న్విమలశోభనలగ్నమునందు
మేరుసన్నిభమగు హేమపీఠమున నిల్పిరమాదులు సేసలొల్కఁగాఁ। దిభువనరాజ్యలక్ష్మికిన
తిస్థిరభక్తిరతిసరోరుహ। ప్రభువుఁ డుఁగైటభాంతకుఁడు బట్టముగట్టిరి ఫాలలోచనుఁ॥
గీ॥ హరియు వినతాసుతుండు దుగ్ధాబ్ధిసుతయు। సౌగతాదివికారవేషంబులుడిగి। యాత్మవే
షంబులు వహించిరనఘ విశ్వేశ। వేషములు గాశియందు వేత్త్వేరనిలిచె॥వ॥ తత్ప్రసంగంబునం
దీర్థంబులు గలిగెనవి యెయ్యవియనినఁ బాదోదకతీర్థంబులు గలిగె క్షీరాబ్ధితీర్థంబు గదాతీర్థంబు
లక్ష్మీతీర్థంబు తార్క్ష్యతీర్థంబు నారదతీర్థంబు ప్రహ్లాదతీర్థం బంబరీషతీర్థంబు దత్తాత్రేయ
తీర్థంబు భృగుతీర్థంబు వామనతీర్థంబు నరనారాయణతీర్థంబు విదారణనారసింహతీర్థంబు
గోపీగోవిందతీర్థంబు విశేషతీర్థంబు శంఖమాధవతీర్థంబు హయగ్రీవతీర్థంబులివి వైష్ణవతీ

ర్థంబులు॥మ॥ అలఘుశ్రీనిధిఁ గాశికాపురిఁ బ్రసంగానుప్రసంగంబులం। దెలియం జెప్పితిఁ
గొన్ని లింగములనంతీర్థంబుల సక్కమై। తిలమాత్రంబు ననందుఁ దద్విరహితోద్దేశంబు లే
కున్కిం గలశీసంభవ సన్నిధంబు గెలునంగావచ్చుఁ బద్మోద్భవుల్॥వ॥ అనిన విని యగ
స్త్యుండు మహాత్మా పంచనదీతీర్థ మాహాత్మ్యంబెఱిగింపవే యనిన స్కందుఁ డిట్లనియె॥సీ॥ వేదశి
రుండను నావిప్రర్షి భృగువంశసంభవుం డుదపంబు సలుపుచుండె। చైత్రోపశుచి యను బాక
శాసను గొల్వమానినీమణి యొటమేని చూపి నయ్యాప్సరను జూచి యమ్మునీంద్రుండు ప్రస్ఖలి
తేంద్రియుండయ్యెఁ గదల వెలది। కమలలోచన నమస్కారంబు సేయుచు బ్రత్యవాయమున కత
భయముఁ బొంది। వెఱకుమని పల్కె తాపసీయుఁ డుర్వశీరసము। మొలఁతకు చేతిలోఁ బోసి ద్రుంగు
మని యెఁ। ద్రావియ వీగర్భమై యపుత్రనయు గాంచి। సంయమీశ్వరునకు నిచ్చె చని యెదివి
॥గీ॥ బాలయెనిమిదియేండ్లప్రాయము గుడు। వేవ్యాసక్తి నిత్తు నిన్నంచు బుషి పలికిన। నయ్యావి
శ్వాధికుండైన యతని నీమ్మనస్సున నిపల్కె సుయ్యానలిన పదన॥వ॥ అనుటయుఁ మునీంద్రుం
డు తపోబలంబునం గాని యట్టి పతిసిద్ధి పడయుఁ గాశీక్షేత్రంబునఁ దపంబు సేయుము బాల్యం
బునందు నీకు ధర్మంబు సిద్ధించెం గావున ధూతపాపయను నామంబు వహింపు మని సమహాప్ర
సాదంబని యానందకాననంబునందు ఘోరంబయిన తపం బాచరించిన॥గీ॥ బ్రహ్మ ప్రత్యక్ష
మైవచ్చి పద్మనయన। యడుగు వరమన్నఁ బ్రాంజలియగుచు నింతి। పరమపావనిఁ గాఁ జేయు
బ్రహ్మ నన్ను। ధరణిఁ బావనవస్తుసంతతుల లోన॥వ॥ అనినం గమలాసనుండు॥గీ॥ ధరణిలో
మూఁడుకోట్ల తీర్థంబు లెక్కఁ। గలుగు పుణ్యతీర్థంబులు గమలవదన। ప్రతివసించును రో
మకూపంబులందు। నిపుడు నీదేహమునను నీకీవరంబు॥వ॥ అని విధాతయంతర్హితుండయ్యె నా
కన్యకాఁ డు ధర్మాఁ డుదన్నభిలషించి పైఁబడంగం దలంచిన నవ్వధూతపాపచేయెఱకతలం
గిన॥గీ॥ జముఁడు శపియించె దానిఁ బ్రస్తరముగాఁగఁ। గరుణి శపియించె జముజడత్వంబుఁ
బొందఁ। జంద్రకాంతశిలాంబునిర్ఝరము సతియు। జడమహానిర్ఝరంబు దా జముఁ డున
య్యె॥వ॥ చంద్రకాంతశిలారూపంబునైకాని చంద్రోదయంబున స్రవియించు చుధూతపాప
పుణ్యనదియయ్యె ధర్ముండును ధర్మనదంబను పేరఁ బుణ్యనదంబయ్యె వేదశిరుండు నతీస్వ
రూపిణియైన కూఁతురు ధూతపాపనదస్వరూపుండైన ధర్మున కు వివాహంబు సేసి గభస్తీశ్వ
లిభభస్తీశ్వరుసన్నిధి మంగళాగౌరి నుద్దేశించి మయూఖాదిత్యతీర్థంబున నుగ్రతపంబాచరిం
చిననతనికిరణంబులవలనం బ్రస్వేదంబు ప్రవించి కిరణానదియనం జారె ధర్మనందనుడు ధూత
పాపనదియు సంగరణాతరంగిణియు గంగాయమునలుం గూడనైదు నదులు పంచనదంబను
పేరఁ బుణ్యతీర్థంబై త్రైలోక్యప్రసిద్ధిఁ గైకొనియె నిది పంచనదీతీర్థంబీ తీర్థంబున నాప్లు
తుండైన మానవుండు పాంచభౌతికంబైన శరీరంబుఁ బావనంబు సేసి పంచమహాపాతకంబులం
బాయు దివోదాసును చ్చాటనంబు సేసి కైటభారాతి పంచనదంబునందు విశ్రమించె నగ్నిబిం
దుండను మహామునీంద్రుండానర్చ నానావిధస్తోత్రంబులకుం బరితుష్టిం బొంది యిష్టవరంబు
గృతచేసి వెండియు॥గీ॥ అగ్నిబిందుఁ డని పేరు నిజాహ్వయంబు। గూర్చి మధుకైటభారాతి కూర్మి
మిగుల। బిందుమాధవుండను పేరఁ జేరిమవడసె। నమ్ముతుఁ డుభక్తపరతంత్రుఁ డౌనొకాఁ

వ॥ బిందుతీర్థంబునందుండి యగ్నిబిందుమునికి గోవిందుం డానందకాననంబునందు దీర్థ మాహాత్మ్యకథనప్రసంగంబున దానధర్మవ్రతంబు లనేకంబు లుపదేశించి కరుణావశంవదుండై యతనిం గనుంగొని యింక నేమియడిగెదవడుగుమనుటయు॥ గీ॥ అధికసద్భక్తిసంపద నగ్నిబిందుం డచ్యుతునకు నమస్కారమాచరించి। పద్మలోచన కాశికాపట్టణమునం బ్రతివసించిన నీదు రూపంబు లెన్ని॥ వ॥ మఱియు భవిష్యద్రూపంబు లెన్ని యానతిమ్మనిన మధుసూదనుం డతని కిట్లనియె॥ సీ॥ పాదోదకంబునం బ్రథమతీర్థంబున నాదికేశవుండన నధివసింతుం। దద్దక్షిణంబున శ్వేతద్వీపమున నేను జ్ఞానకేశవసంజ్ఞ సంశ్రయింతుం। దార్క్ష్యతీర్థంబునందుం దార్క్ష్యకేశవుండనై పూజనంబులు గైకొందు। సంత నారదతీర్థంబునం గేశవాభిధానుండనై యధివసింతుం। గ్రమముతోడ నీనాల్గుతీర్థములయందు। సమ్యగాత్మజ్ఞాన తార్క్ష్యమహత్వములను బ్రహ్మవిద్యోపనిషదర్థపరిచయంబు। పంచజనులకుం గలుగు నాప్లవనపరతకు॥ ప్రహ్లాదకేశవునినను నాహ్లాదముతోడ నెవ్వండభ్యర్చించుం। బ్రహ్లాదతీర్థమునం దేని ప్రహ్లాదనతనతనికిత్తు భవ్యశుభంబుల్॥ గీ॥ అంబరీషతీర్థంబున నధివసింతుం। గేవలంబన నాదిత్యకేశవుండన పాతకధ్వాంతవిధ్వంసపాటవమునం। జేయుదు శుభంబుల తీర్థసేవకులకు॥ వ॥ దత్తాత్రేయ భృగువామననరనారాయణవిదారణనరసింహగోపీగోవిందలక్ష్మీనృసింహశేష మాధవశంఖమాధవహయగ్రీవకేశవనిర్వాణకేశవత్రిభువనకేశవజ్ఞానమాధవశ్వేతమాధవ ప్రయాగమాధవులను దివ్యమూర్తులు ధరించి బహుప్రదేశంబులనుండుదు రీతీర్థంబులు మదీయనామ వ్యపదేశంబులం బ్రసిద్ధంబులై యుండు నివి మదీయతీర్థంబులు॥ చ॥ అనఘ రహస్యమొక్కటి ప్రయత్నమున న్వినుపింతు నీకు సజ్జనునకుం గాని చెప్పకుము సాధుచరిత్రునకీవు నెన్నండుం। జెనుమ సనంబునం గలవు నెక్కులు దీర్థములన్ని తీర్థముల్ ఘనమహిమం బ్రసిద్ధి మణికర్ణికతోడ బునికి మింతయుం॥ రగడ॥ శ్రీమత్కాశీపుటభేదనలక్ష్మి శ్రుతిమణికర్ణిక మణికర్ణిక యామవతీవరచూడామణికపిహారకమలతీర్థిక మణికర్ణిక పాదోదకపంచనదాదిమహాపావన తీర్థోత్తమ మణికర్ణిక। వేదపురాణాగమవిద్యాపణవీథి మాణిక్యము మణికర్ణిక। పంచమహాపాతక తిమిరౌఘవిపాటనరవిమండలి మణికర్ణిక కాంచనగర్భహిరణ్యకమండలుగండూషితజఘర మణికర్ణిక। సంధారించిన కైవల్యశుభప్రచయంబులకును ఖని మణికర్ణిక। పంచక్రోశీముక్తిక్షేత్రాబ్జమధూళీపూరము మణికర్ణిక బిందుమాధవుండను నాకాంతయు ప్రేమకళాపాత్రము మణికర్ణిక। మందాకిన్యంభోవేణీభరమధ్యనాభిచక్రము మణికర్ణిక। నరనారాయణమూర్తిధారియగు నా కువిహృతిదేశము మణికర్ణిక। గరుడఖచరవిద్యాధరకిన్నరగంధర్వనిషేవిత మణికర్ణిక। దుంఠివినాయకమదజలమిళనకటువాహపుష్కరము మణికర్ణిక। కంశేకాలకిరీటవిటంకగ్లౌరుచిచులికితజల మణికర్ణిక। మాణికర్ణికంబగు తీర్థంబున మజ్జనమాడిన మానవహస్తయుడు। భూరిణహత్య మొదలైన యఘౌఘము పొడవడంగించును నిమిషమాత్రమునం। గాశీతీర్థము లెన్ని యున్నియు నగదలివచ్చి మధ్యాహ్నకాలమున। రాజుంగూడి శ్రీమణికర్ణికతీర్థంబు నాశ్రయించుం। బ్రతిదినమ్మును మధ్యాహ్నసమాగమమున నానును మదనధ్వంసియు నంబరమౌక్తియు। సాధ్యసిద్ధగంధర్వాదులతో సంసేవింతుము శ్రీమణికర్ణిక। వత్తురు మధ్యాహ్నస్నా

నమునకు నానుకీశేషాసులు భుజగేశ్వర। యుత్తరవాహినియగు గంగానదికుత్తమభూషణమగు మణికర్ణిక। నిత్యులుం బ్రాతఃకాలము మణికర్ణిక మణికర్ణిక మణికర్ణిక యని । యుచ్చరించు మానవుల హస్తముల కు సిరికకాయలు మోక్షవైభవము। లోకదానముకోటిదానసమమై యొసంగుఫలమును నరునకు మణికర్ణిక। యొక పూర్తము కోటిపూర్తసమమై యొసంగుఫలమును నరునకు మణికర్ణిక। యొక యాగము కోటియాగసమమై యొసంగు ఫలము నరునకు మణికర్ణిక యొక ధర్మము కోటిధర్మసమమై యొసంగుఫలము నరునకు మణికర్ణిక। యుదయవేళ నెవ్వండు మణికర్ణికయందు కంబునం గ్రుంకను సూర్యుంబునం। ద్రిదశులు నబ్జానావునకు సంపాదింతురు సేవాంజలులు పుకుటముల। మణికర్ణికహరిశ్చంద్రతీర్థమున మానవుండెవ్వండు పితృతర్పణములు। ప్రణిదానంబును జేయు నాతనకిభద్రపరంపరలిత్తురు। మణికర్ణికప్రముదతీర్థరాజతటమధ్యమున హరిశ్చంద్రేశ్వరుడను। గణనాథుని భజియించు వారలకుం గామధేనువై యుభిమత … గు। మణికర్ణ్యంతరమున గాయత్రిమంత్రంబొకమాఱుచ్చరించినను। గణకుబుపరిశేరమాల్లు గాత్రిగాయత్రిజపించిన ఫలమొసంగును। గంకవంకనుగంగా కేశవులను గొంకవంకహరిశ్చంద్రమటపని। సకలుమమానసమణికర్ణికతీర్థావధి సీమంబులుగా నెఱుంగుము। యావజ్జీవంబగ్ని హోత్ర… ధియాచరించిన ఫలముగలుగుం। బావకునందుపమణికర్ణికనొక భవ్యాహుతి వోసిన మాత్రమునను పమణికర్ణికనాజ్యగిలాహుతి హోమవిశ్వానము మానక… పరిమితంబై నిరతిశయంబై యక్షయ్యంబగు ఫలము ఘటించును। జక్రపుష్కరిణియను నామమునం బ్రకాశింపంబడిన యది మణికర్ణిక చక్రమేమిచంద్రకమమునం దీరిగెను సంసృతికి నివిడు గర్మమణికర్ణిక। శివుం గాశీపతి విశ్వనాయకుని సేవింపం డంపెత్తినయప్పుడు। ద్రవరూపంబు పరిత్యజించి వనితారూపము దాల్చు మణికర్ణిక। ప్రత్యక్షంబై పుణ్యపురంధ్రీభావంబు భజించిన సమయంబున । నత్యంతమనోహరహావ భావాభిరామయగు శ్రీమణికర్ణిక । నాలుగు భుజములు వాలికకన్నులు నయనాన్వితమగు ఫాలభాగమును । బాలేందుకళామధ్యంబున సితభసితంబు ధరించును మణికర్ణిక । కటకహారకేయూరమేఖలాకంకణాదిభూషణభూషితయై। కుటిలాలకములపైం జిన్ని పువుంగు స్తరించు నచ్చుగ మణికర్ణిక। బహుకల్పాంతంబులు సరిగడచిన పండ్రెండేండులచిన్నప్రాయమున। జహదజహద్వృత్తంబగు చేతస్సు ప్రతి… వహించును మణికర్ణిక । యొకచే నిందీవరమాలిక యను నాకచే హాడఫలంబు ఫలంబును। బ్రకటితంబుగను దోయియంజలిబంధంబు వహించును మణికర్ణిక। పద్మసమానంబగు నాననబింబము చేనొప్పెడు నది మణికర్ణిక। పద్మరాగ వజ్రమాణిక్యంబులనగు పలువరసలు గలయది మణికర్ణిక । పడమరముఖమైనా సాశిఖరము పైనిమ్మంపంబగు చూట్కుల సొగసు పుడు రాజకళాభరణమున్నమునను ద్విపేక్షించును శ్రీమణికర్ణిక । కన్నియ గేదంగి పూరేకుం గబరికాభారమునందురు మణికర్ణిక । చిన్నిపూంచన్నులవలిపెపు కంచెల ధరియించును శ్రీమణికర్ణిక । మణికర్ణికచింతామాణిక్యము మణికర్ణిక బృందారకధేనువు మణికర్ణిక కల్పద్రుమవాటిక మణికర్ణిక సిద్ధరసస్పందము। శ్రీమణికర్ణిక యని మాదిమహాసిద్ధికారణము సేవకకోటికి । శ్రీమణికర్ణిక నగ్ని బిందుముని సేవింపుము పుణ్యాత్ముండవయ్యెదు॥

* * * * * * *

వ॥ మణికర్ణికాతీర్థంబునకు వాయవ్యభాగంబునఁ బాశుపతతీర్థంబందుఁ బశుపతీశ్వరుండు లింగరూ
పధరుండై పశుపాశమోక్షంబు సేయు బాశుపతతీర్థంబునకుం బూర్వభాగంబున రుద్రావాసతీ
ర్థంబా తీర్థంబునకు రుద్రేశ్వరుండధిదేవత రుద్రావాసతీర్థంబునకు యామ్య దిగ్భాగంబున
విశ్వతీర్థంబందు విశ్వనాథుండు విశ్వాభిధానయగు గౌరితోఁ గూడి విశ్వపూజ్యుండై యుండు వి
శ్వతీర్థంబునకు సంగడి మోక్షతీర్థంబు మోక్షేశ్వరునకు సమీపంబున విముక్తేశ్వరుండు విముక్తే
శ్వరునకు సమీపంబునం దారకతీర్థంబందుఁ దారకేశ్వరుండు సంసారతారకుండై వసించుఁ
దారకతీర్థంబునకు సమీపంబున స్కందతీర్థంబు స్కందతీర్థంబునకు నవ్వల ఢుంఢితీర్థంబునకు స
మీపంబున భవానీశంకరతీర్థంబు॥ సీ॥ మణికర్ణికాతీర్థమధ్యస్థితిక సాగ్రశ్రీ పాశుపతతీర్థసీమ గ
డచి। శ్రీరుద్రతీర్థపశ్చిమభాగమున నేగి విశ్వతీర్థంబు వెన్వెంట మెలఁగి। మోక్షేశ్వరస్థానమా
ర్గనతత్క్షణము దాఁటి తారకబ్రహ్మతీర్థంబు గడచి। బావాలేయ క్షేత్రపదము నుల్లంఘించి ఢుంఢి
రాట్తీర్థోపకంఠమురసి। భవతి భిక్షాం ప్రదేహి యన్నలుకు పలికి పటువు సాఁచిన కాశికాపద
మానందు నాకొని వారికిడు సుధాహారభిక్ష గౌరి కంకణములు ఘల్లుఘల్లుమనఁగ॥ మ॥ నియమవి
బోధ్యగగాశికాపురి భవానీశంకరుల్ విష్టపత్రయముం గాతురు తల్లిదండ్రులగుచు న్నాత్మీయు
మొప్పంగ బ్రత్యయమేత ద్విషయంబునం దెలియఁగా దాయప్పు మధ్యాహ్నమ। క్షయ భిక్షాన్న
ము వెట్టుచుందురు బుభుక్షాక్షీణమర్త్యాళికిన్॥ గీ॥ గృహము వారాణశీసీమ గృహిణి గౌరి। విశ్వ
నాథుండు గృహమేధి శాశ్వతుండు। పరమకారుణ్యనిధులు దంపతులు దారు మునికి నప్పుడుసి
ద్ధించు మోక్షభిక్ష॥ వ॥ భవానీతీర్థంబునకు సమీపంబున జ్ఞానతీర్థంబు జ్ఞానవాపీసమీపంబున జ్ఞా
నేశ్వరు సేవించిన నరుండు జ్ఞానవంతుండగు జ్ఞానతీర్థసమీపంబున శైలాదితీర్థంబు శైలాదితీర్థ
సమీపంబున నందితీర్థంబు నందితీర్థంబునకు వాయవ్యభాగంబున విష్ణుతీర్థంబందేను సన్నిహితుండ
నైయుండుదు వాతీర్థంబునకు వాగ్భాగంబునఁ బితామహతీర్థంబు పితామహతీర్థసమీపంబున
నాభితీర్థంబు నాభితీర్థసమీపంబున బ్రహ్మనాదతీర్థంబు స్వర్గద్వారసన్నిధి భాగీరథీతీర్థంబు తద్ద
క్షిణంబున ఖరతీర్థంబు బాతీర్థదక్షిణంబున మార్కండేయతీర్థంబు మార్కండేయతీర్థసమీపంబు
న వశిష్ఠతీర్థంబు వశిష్ఠతీర్థసమీపంబున నరుంధతీతీర్థంబు వ. ష్ఠతీర్థంబునకు యామ్యదిగ్భాగం
బున సముద్రాతీర్థంబు తత్సమీపంబున ఇంద్రసంస్థ్యతీర్థంబు తత్సమీపంబున యోగినీతీర్థంబు తత్స
మీపంబున నగస్త్యతీర్థంబు తత్సమీపంబున గంగాకేశవతీర్థంబు తత్సమీపంబున వైకుంఠమాధ
వతీర్థంబు తత్సమీపంబున వీరమాధవతీర్థంబు తత్సమీపంబున గోపాలమాధవతీర్థంబు తత్సమీపం
బున నిర్వాణమాధవతీర్థంబు తత్సమీపంబున మహాబలనరసింహతీర్థంబు తత్సమీపంబున జ్వాలా
జ్వాలనరసింహతీర్థంబు తత్సమీపంబున గోలాహలనరసింహతీర్థంబు తత్సమీపంబున మహాభ
యనరసింహతీర్థంబు తత్సమీపంబున నత్యుగ్రనరసింహతీర్థంబు తత్సమీపంబున వికటనరసిం
హతీర్థ తత్సమీపంబున నంత వామనతీర్థంబు తత్సమీపంబున దధివామనతీర్థంబు తత్సమీపంబు
న దామ్రమహాగ్రాహతీర్థంబు॥ సీ॥ వారాకరంబులో వటపత్రశయను సరోజగర్భులు నూఱు
నైన పదులు। తిరిగొండ కమృతాబ్ధి ప్రవృత్తిచో గురుపతైన దుకకచ్ఛపములు ముడుపములు।
సోమకాసురు జంపి శ్రుతులు దెచ్చంబుధాతికర్పంబున ట్టిమత్స్యమూర్తులు రుంది। ధమణగోపాలవేష

మున ప్రవేశ పల్లెలో విహరించు కృష్ణులు వేలసంఖ్య। పరసురాములు మచ్చంద్రమత్స్యానుకూలులు రా
ఘవేశ్వరులేకోత్తరంబు శతము। కృష్ణ ప్రడసాకడ సేవిను మునీంద్ర। కాశికాపట్టణంబైద
క్రోశములను॥ గీ॥ శంఖపద్మగదాఖడ్గసంయుతుండు సనఘ మధుసూదనాహ్వయుండైననన్ను
గమలమును శంఖమును జక్రగదలు దాల్చి। నట్టి నన్ను సంకర్షణుండండ్రు బుధులు॥ గీ॥ శంఖ కౌ
మోదకీచక్రజలజపాణి। నైన నన్ను దామోదరుండండ్రు బుధులు। శంఖచక్రాంబురుహగదాస
హితు నన్ను। వామనుండందు రాగమవ్యాప్తమతులు॥ గీ॥ పాంచజన్యంబు గదయును బంకజంబు
చక్రమును దాల్చ ప్రద్యుమ్నసంజ్ఞ దాల్తు। శంఖఖడ్గగదాంభోజ హస్తు నన్ను। విష్ణుఁడందురు వి
జ్ఞానవిమలహృదయ॥ గీ॥ శంఖచక్రగదాఖడ్గసహితు నన్ను। మాధవుండండ్రు మేధాసమగ్రమ
నెబ్బంగినయ్యె। శూద్రుఁడో బ్రాహ్మణుండో వైశ్యుండో రాజో। తెలియవచ్చునె యీతనికులశీ
లంగు॥ వ॥ అర్ధనారిగావునం బురుషుండుగాఁడు గడ్డంబు గలిగినకతంబున యోషగాదు సమ
ర్చనీయలింగమూర్తియగుట నపుంసకుండుగాఁడు పెద్దకాలంబువాఁడుగావున బాలుండు
గాఁడు చిరంతనుండుగావునఁ దరుణుండుగాఁడు జరామరణవర్జితుఁడగుట వృద్ధుండుగాఁ
డు మహాకల్పాంతంబునం బ్రహ్మాదుల సంహరించియుం బాతకిగాఁడితని చందంబెవ్వండెఱుం
గునదియట్లుండె॥ క॥ మామగురుస్థానంబున। సామాన్యుఁడనెట్లు జలజసంభవసుతుఁడన్।
సామాఖ్యంబున యోగ। క్షేమములారసి ప్రియంబు చెప్పందగునే॥ క। మాతాపితృవర్జితుఁడగు
నితనికిని నెట్లు బిడ్డనిచ్చితి నాదిన్। నాతప్పగాక యిదిదా। నీతని తప్పెట్లు నాకు నిటు కావల
యున్॥ గీ॥ పెద్దలయ్యును గడుబిట్టు బిగిసియుండు। నట్టియభిమానములను గర్వములఁ బట్టి।
యెల్లవారికి నెట్లనీయవగుణంబు। వెన్నతోఁ బెట్టినదియుంత విసువనేల॥ గీ॥ అహహా యలచం
ద్రుఁడనువాఁడహంకరించి। రోహిణీదేవినాల్లకరోసియుండ। బాలినతగ క్షయవ్యాధిబాధితుఁ
డుగఁ। గనిసి శపియింపనేనలఁగనిననోర్వ॥ క॥ ఇది ధర్మంబనువీనుల। కిది విధిమాతాపితృప్ర
హీనులకహహా। యిదికట్టడతిరుపరులకు। నాదరిందను నెఱుగకునికి కేలా మాటల్॥ శా॥ తా
న్ఱేనిదిరస్కరించెనను నాస్థానంబునం దేవతామౌనిప్రాతములోన మామయను సన్మానం

బు శూన్యంబుగా। నేనుం దన్నుం దిరస్కరించెద మఖంబిప్పాటఁ గల్పించి నం। ధా నైయత్యము
బూనియల్లుఁడును సన్మానంబు శూన్యంబుగన్॥ వ॥ అనియజ్ఞసంభారంబులొడంగూర్చి యజ్ఞ
పురుషుండైన పురుషోత్తముండుపద్రష్టగా బ్రహ్మవాదులగు మరీచ్యత్రిభరద్వాజాది సప్తర్షులు
ఋత్విజులుగాఁ ద్రైలోక్యంబును దక్షిణాద్రవ్యంబుగా భృగుండు బ్రహ్మగా నాంగిరసుం
డాచార్యుండుగా భగపూషాదులు సదస్యులుగా దిక్పాలకులు రక్షకులుగా నట్లు ధర్ముండు
నుఁ జంద్రుండును గశ్యపుండును సహాయులుగాఁ గామధేనువు హవిస్సును గల్పవృక్షంబులు స
మిత్కుశంబులును విశ్వకర్మ దారుపాత్రశకటమంటపాలంకారంబులు గల్పించువారుగా ధర్మ
పత్నియగు శతరూపాదేవితోఁ గూడి మహాధ్వరము సేయం బ్రారంభించిన॥ గీ॥ అరణిసంగ్ర
హమొనరించి యజువిపట్టి। పెద్దకొలువుండె ముత్యాలగద్దెయెక్కి। చుట్టుబలిసికూర్చుండిరి సు
రలు మునులు। వింధ్యమోఁకిడి నెట్లుండె విశ్వసభయు॥ వ॥ అప్పుడు పరమమాహేశ్వరుండు ద
ధీచుండనువిప్రర్షి సభామధ్యంబున నిలిచి యెల్లవారును విననిట్లనియె॥ సీ॥ భారతీదేవి కైవారవా
క్యంబులు పఠియించుచున్నది ప్రస్ఫుటముగ। నాచార్యపదవికి సర్థిమైనాయితంబైయున్నవాఁడు
చధ్యానుజుండు। కర్మకాండవిదుండుగాఁ జియున్నాఁడు బ్రహ్మత్వమునకు దక్షణంబందిభృగుఁడు।
గట్టువాలైలక్ష్మి గసేయుచున్నది చేరియంతఃపురస్త్రీజనముల। దేవిశతరూపచాలయెదిర్చె
మౌని। నీవు దీక్షిప్యమానుండవిద్ధమహిమ। నధ్వరారంభమింతొప్పునయ్య దక్ష। శివునిదోఁడైని
యొక్కయొచ్చెంబకాని॥ క॥ అపరాధమింక నెట్టిది। తెపుడా ముఖమునకుఁ దన్నుఁ జీరినమా
త్రం। త్రిపురాంతకుఁ బిలిపింపక। యుపదర్శనమాచరించుటు చితమె హరిక్రీ॥ క॥ వామాంగ
ము వైకుంఠుఁడు। వామాంగము వేధమదనవైరికి నని యో। సోమపరమె యెఱుఁగుదో యెఱుఁగవో
యామృడు రప్పింపవలదె యధ్వరమునకున్॥ సీ॥ శితికంఠునకును నెచ్చెలి కాఁడుగాఁడకోయ
టమటీఁడైన యీయక్షభర్త। యహికంకణునకు మూఁడవకన్ను గాదొకో పాల్మాలునట్టి ఈ
పావకుండు। పురవైరికవతంసపుష్పంబు గాదొకో నిర్భాగ్యుఁడైన యీనీరజారి। గంగాధరు
నకు లెంకల లెంక గాఁడొకో కొనుగూళ్లయైన యీయనిమిషేంద్రుఁ। డేమిగుడువంగదచ్చి నా
రింద్లువిడిచి। హరునిపెలిపెట్టినట్టియీయాగమునకుఁ। బంచవదనునికను జేపురించెనేని। ద
క్షణమునందతమయాంద్రద్రాల్లుదెగవె॥ గీ॥ ఏలవచ్చినవాఁడు బాతేందుమౌళి। విరహితంబైన
యీదియాగవిధికిఁ జముఁడు। మఱచెనే శూలిదాకాలిమడమతాఁపు। దీర్ఘనిర్ఘాతసంఘాతని
ర్ఘుణుండు॥ క॥ వినరే శ్వేతాశ్వతరో। పనిషత్తు హరుండు భోక్త భర్గుఁడు భోగ్యం। బనిలాశిఖ
రుఁడు ప్రేరిత। యని చెప్పెనో లేదో యదిప్రయత్నముతోడన్॥ వ॥ వియదాది పరమాణ్వంతం
బయిన చరాచరాత్మ జగత్ప్రపంచంబునకు సృష్టిస్థితిలయకారణంబైన శంభుండు నీకుమా
ననీయుండుగాకుండుట యెట్టువిచారింపుమా॥ గీ॥ బ్రాహ్మణుఁడనాశ్రితుఁడ నీకుఁ బరమహి
రుఁడ। దక్షయొకమాట వినవయ్య తగవుగల్గి। క్రతుఫలాధీశు భువనరక్షాధురీణు। భోగికంకణు
రప్పింపుయాగమునకు॥ వ॥ అర్థహీనంబైన వాక్యంబునుగమృహీనంబైన శరీరంబును బతిహీ
నంబైన నారీరత్నంబును గంగహీనంబయిన దేశంబును బుత్రహీనంబయిన దాంపత్యంబును దా

సహీనంబయిన వైభవంబును మంత్రహీనంబయిన రాజ్యంబును శ్రుతిహీనంబయిన యాశౌచంబును యోషాహీనంబయిన సౌఖ్యంబును దర్భహీనంబయిన సంధ్యావందనంబును దిలహీనంబైన పితృతర్పణంబును హవిర్హీనంబయిన హోమంబును శివహీనంబయిన క్రియాకలాపంబులు నిరర్థకంబులు॥ గీ॥ అనినఁ గోపించి దక్షుఁ డీయవనిసురుని। వెడలఁ ద్రోయుఁడు ప్రాగ్వంశవేశ్మమనఁగఁ। దనకుఁ దాన నడచుచు నాస్థానమెల్లఁ। దల్లడిల్లంగ వెడలెనుద్దామభంగి॥ వ॥ అతనితోడ దుర్వాసుండును దంకుండును నుపమన్యుండును రుచికుండును గాలవుండును మాండవ్యుండును వామదేవుండును నుద్దాలకుండును వెడలి రంతకమున్న మీఁదెఱింగి బ్రహ్మ సత్యలోకంబునకరిగె। మఖంబు ప్రారంభింపంబడియెఁ దద్వృత్తాంతంబంతయు నారదువలన విని సతీదేవి మహేశ్వరుననుమతి దివ్యరథారూఢయై తండ్రికిఁ బుద్ధి చెప్పఁ బోయెఁ గైలాసంబుననుండి యేతెంచి॥ గీ॥ యజ్ఞవాటంబు సొత్తెంచి యఖిలజనని। యర్థిఁ గూర్చుండె రత్నసింహాసనమున। భక్తితో దేవసభయును బ్రహ్మసభయు। నంజలులు ఫాలభాగంబునందుఁ గూర్పె॥ వ॥ అప్పుడు దక్షప్రజాపతి కోపించి కూఁతుఁ జిత్తంబెఱింగ యిట్లనియె॥ సీ॥ హరుఁడమంగళవేషుఁ డౌఁ గాఁడొ చెప్పు మాయెఱుఁగక యిచ్చితిమి నిన్నేమి చెప్ప। నిటు చూడుమిందఱు నింతులొప్పియున్నవారలఖిలభూషణభూషితాంగులగుచు। దన రూపునకుఁ దోడు దలముదప్పిన గర్వమరగఁటుఁ జూడఁడే యఱిగినపుడు। నా పెండ్లికొడుకులందే పాటివాఁడు దానే నేల రప్పింతు నట్టివాని। నీవు వచ్చితి మేలయె నిదియచాలు। నతఁడు రాకున్నఁ గొదలేశమైన లేదు। దాను భిక్షాకపాలంబు దాల్చి వచ్చి। బండు సేయుటకంటె రాకుండుటురువు॥ అనిన విని సతీదేవి తండ్రికిట్లనియె॥ శా॥ ఆహా లెస్స వివేకమేపుర హరుం డాసించియున్నాఁడె నీ। స్వాహాకారము శంభుఁ బాసి యిటనీ సత్త్రంబునందేనున్నా। స్వాహారంబు భుజింపవచ్చితినె మోహాంధుండవై యీశ్వర। ద్రోహంబేటికి జేసెదంచు హితబుద్ధుల్ సెప్పఁగా వచ్చితిన్॥ గీ॥ శివుఁడు దాత భోక్త శ్రీమహాదేవుండు। సర్వమును హరుండు శాశ్వతుండు। శంభు వేరు సేసి సాగింపవచ్చునే। క్రియలు పెట్టివేలయయితి చెప్పుడు॥ దండకము॥ అతఁడు సదా నిదిధ్యాసితవ్యుండు మంతవ్యుఁడాతఁడు శ్రోతవ్యుఁడాతండు ద్రష్టవ్యుఁడాతండు జన్మస్థితిధ్వంసనంబుల్ దిరోభావమోక్షంబులుం గృత్యములాఁగ నాతండు లోకంబులుం బట్టి పాలార్చు రుద్రుండు విశ్వాధికుండంచు నామ్నాయసంఘాతమామ్రేడితప్రక్రియం బోయమై యాతనిం జెప్పు సత్యంబు నిత్యంబు శుద్ధంబు బుద్ధంబనంతంబు శాంతంబు గూటస్థమాత్మ ప్రతిష్ఠంబఖండంబు సత్తద్ద్వితీయంబు చిత్తేశమాసంవమాద్యంబ వేద్యంబు దిగ్దేశకాలవ్యవచ్ఛేదనీయంబు బ్రహ్మంబు దత్త్వముల్ వేదవేదాంతవిద్యామహావాక్యమీమాంసహంసుల్ విచారింతు రధ్యాత్మయోగంబునన్ షణ్ణవత్యంగుళీమానయుగ్దేహమధ్యాంతరాళానలావాసకోణత్రయీగేహమోహాత్పరిఘాళేఖ కాసూ్యతనిర్భిన్నషట్పద్మకీగర్భవిష్కంభనిష్కంపనీనారశూకోప మాధామధామచ్ఛటాళోకిశంపాలతాలంఘితద్వాదశాంతేందునిష్యందమానామృతాసారధారాప్లుతాస్పందితాసందులై యోగిబృందారకుల్ లీలతో లోనగం ద్రాతనిన్ నిక్కమై యాతఁడొక్కండ భూతాత్మభూతంబునం దుండి నా సాత్మ్యముం బొందినట్లుం

డు గోష్ఠాఘటాంతస్థితంబై ఘటాకాశమయ్యెన్ మఠాంతస్థితంబయి మఠాకాశమయ్యెన్నిజంబాక్క యాకాశమాకాశముల్ పెక్కులైనట్టి చందంబులన్ భ్రాంతి దోఁచుం గదా త్రిపురమథను ఫాలనేత్రుం ద్రిలోకీగృహస్థుం ద్రయీమౌళిమాణిక్యఖడ్గంబు బ్రహ్మాండకుటుంభరిన్ శంభుగుంభీసగ్రామణికంఠహారుం గటీఘారశాటీభవత్సింధురక్రవ్యభుక్కృత్తిమృత్యుంజయుం గూఢపాత్కుండలుం బాండురాంగుం గురంగాంకఖండావతంసుం గిరీశుం గళాలాలితుష్కావిర్భవద్భీషణోదర్బుధజ్వాలమాలాసమాలీఢపుం డ్రేతుకోదండునిన్ భూర్భువస్స్వర్జగద్ధామలీలాకళాదోహళవ్యాళహాలాహలగ్రాసకల్మాషకంఠోపకంఠున్ సమద్బ్రిష్టవైకుంఠముఖ్యామరగ్రామకోటీరకోటీమణిశ్రేణిశోణప్రభాజాలబాలాతపస్మేరపాదారవిందున్ భజింపందగున్ సత్క్రియారంభకాలంబునన్ జనకకనకశైలకోదండుఁ డల్పుండు గాఁ జూచితే తండ్రి కల్పాంతసంధ్యామహాతాండవాడంబరారంభసంరంభసంక్షోభితాశేషలోకప్రపంచుండు వంచింపసర్వుండొకో యయ్య త్రయ్యంతవిద్యావధూరత్నసీమంతసిందూరపాంశుచ్ఛటాపాటలశ్రీపదాంభోజయుగ్ముండు తన్మాత్రదేతాత దైతేయలీలావతీగండపాళీపరిన్యస్తకస్తూరికాపత్రవల్లీమతల్లీకళాదోర్బాహార్గళాస్తంభువై నీకవష్టంభసంరంభమేలయ్య యీలాగునన్ మధుమథనమహాప్రబుద్ధుండవై విట్టి దుశ్చేష్టితంబెట్లు వీక్షింపుచున్నాడవజ్ఞాప్తనీయిల్లువేల్పుండనీ బండ దుర్గోష్ఠిలో గూడియున్నాఁడవింకొక్కనాఁడైన నే మోమునంజూచె దీశానుపాదాబ్జముల్ వహ్నియీ కూడు దీపయ్యె నేనీకు నిర్భాగ్యయేనాంకయంతఃకళంకంబు దెల్లంబుగా వించితిన్నాళకున్ లెస్సగా కేమిపోలస్త్యనిన్నుం గనుంగొన్న సిగ్గయ్యెడున్ శక్రనీ మొక్కళంబుల్ వినంబడ్డవే కావె వాచస్పతీ నీ చరిత్రంబు నీచంబు చాలున్ వృథాలాపములే సేయనీయున్నవారిందరున్నారు చూడంగనే డెల్లియెల్లుండి యీలోననే లోకముం బాందనున్నారొ యే దుర్గతిం జెందనున్నారొ యేయాపదం దూలనున్నారొ యే పంచలం గూలనున్నారొ యీమీద దైవంబెఱుంగున్॥ వ॥ అని పలికి భవాని కన్నుమొగిచిన॥ సీ॥ పాదపద్మములందు బ్రభవించునప్పుడు ప్రత్యగ్రయావకద్రవము చెలువు। కటిమండలంబుపైఁ గనుపట్టునప్పుడు కనకకాంచీదామకంబు డాలు। వలుదచన్నులమీద మొలతెంచునప్పుడు కాశ్మీరజాంగరాగంబు పోలువు। సీమంతపదమున జిగురొత్తునప్పుడు రమణీయ సిందూరరజము సొబగు। బ్రోదిసేయుచు భుగ్నభుజగహారు। రాణివాసంబు దివ్యవిగ్రహమునందు। రపులుకొని మండె నాస్థానరంగభూమి। నధికరోషోదితంబు యోగానలంబు॥ సీ॥ ఆక్రోశ మొనరించె హాహాస్వనంబుతో బంధువర్గము శోకపరవశమున। మొగములు దెల్లగా మునులు దేవతలును భీతిల్లి చేతులు పిసికికొనిరి। చ్యుతవిశంకటతరస్ఫులింగప్రకరమై భ్రాంతిఁ బోఁదె బుత్విగ్గణంబు। ప్రజ్వలింపగరాని భంగి గాకోకభంగి దరును గానుండె వైతానవహ్ని। ఉత్పాతములు పెక్కు భువిని దివిని విడిచిపోయిరి యొకపాటి విబుధమునులు। యజ్ఞవాటంబునందు గామారిదేవి। మోగనహ్నికి దేహమాహుతియొసర్ప॥ గీ॥ భామతో గూడి వచ్చిన పారిషదులు। వేగమున నేగ సత్తిపుద్ది విన్నవింప। భవుఁడు గోపించె ఘోర్భ్రుకుటిభయదఫాల। భాగుడై యప్పు...

వ॥ ఆప్రభామండలంబునడుమ నొక్క దివ్యపురుషుండావిర్భవించి యమ్మహాదేవునకు నమస్కరించి॥ సీ॥ వదనంబు దెఱచి మ్రింగుదునె బ్రహ్మాండంబు పలుమోవకుండఁగఁ బాండురాంగ। పిండిపిండంబుగాఁ బృథివీధరంబులు దంతునే కాలదండమున నభవ। దందశూకాధీశుతలలు దండిసిలంగఁ దాటింతునే కాలధరమహాశ। వ్రచ్చివైతునె కేలివాలారునఖముల నఖిలదిక్కులు శశాంకార్ధమకుట। యేమిసేయుదు నానతియిమ్ము నాకు। ననుచుఁ గ్రమ్మఱ మ్రొక్కి బాహాప్రవిలించి। తన్మహాధ్వనిఁ గలఁగి యుత్కటములగుచు। జడధులేడును ఘూర్ణిల్ల శంభుసుతుఁడు॥ వ॥ అనినరుద్రుండతని రౌద్రోద్రేకంబునకు వీరరసశేఖర రుద్రకుంభ ప్రమోదంబంది భద్రస్వీకు వీరభద్రనామంబిచ్చితి నవ్యాక్షేపంబున దక్షయజ్ఞంబు సంక్షయంబు నొందింపుము ప్రమథాక్షౌహిణీబలంబు నీకు సహాయ్యంబయ్యెడునని యానతిచ్చిన మహాప్రసాదంబని విరూపాక్షుం బ్రదక్షిణీకరించి దక్షిణాభిముఖుండై ధాటీసంరంభంబున నరిగెనప్పుడు॥ క॥ సంగడిఁ బిఱుందముందట। నింగియు నేలయును నిండి నిష్ఠురభంగిం। బుంగవకేతనుసుభటులు। భంగురవీరప్రతాపభయదస్ఫురణన్॥ క॥ కొండలు మహీరుహంబులు। గండోపలములు ధరించి కహకహనగుచున్। మెండుకొని యజ్ఞవాటిక। కొండొరులను గడవ నరిగి రుద్భటభంగిన్॥ వ॥ అందుఁ గొందఱు యూపస్తంభంబులుత్పాటించిరి కొందఱు కుండంబు పూరించిరి కొందఱు మంటపంబులు పడఁద్రోచిరి కొందఱు వేదికలు ద్రొచ్చిరి కొందఱు హవిస్సులు భక్షించిరి కొందఱన్నంబు లారగించిరి కొందఱు పాయసంబులు మెసఁగిరి కొందఱు పిండివంటకంబులు మ్రింగిరి కొందఱు ఘృతదధిక్షీరక్షౌద్రపుండ్రేక్షుఫలాదు లాస్వాదించిరి కొందఱు యజ్ఞపాత్రంబులు పగుల మొత్తిరి కొందరు సుగిస్సినంబులు విఱిచిరి కొందరు శకటంబు వీటతాటంబు సేసిరి కొందరు చషాలంబులు చెవులందగిలించుకొనిరి య్విధంబున నిమర్యాదంబైన నిరవగ్రహంబై పారిషదుల యాగ్రహంబులు చెల్లుచుండఁ గోపాటోపాసమున్నిద్రుండై॥ సీ॥ తనమీఁద వైవంగ దంభోళి యెత్తినఁ జెలఁగి సంస్తంభించె జిష్ణుభుజము। కైటభారాతిచక్రము పయోగించిన పసఁజక్కిలముఁ బోలె విఱిచి బొక్కఁ। బటుచపేటంబునఁ బండ్లూడుల్లఁగ మొత్తి పూషార్కువదనంబు బోసివుచ్చెఁ। జిప్పముత్యంబు రాల్చినభంగిన లవోకభగుని గ్రుడ్లు ధరఁబడఁగఁ జిదిమె। నర్ధచంద్రబాణంబున యజ్ఞమృగము। శిరము డెగవేసి కల్పైనంబరముమీఁద। ధాత సతిముక్కు శోణంబు దాఁకఁ గోసెఁ। బ్రకటవిస్ఫూర్తిఁ (?) శ్రీవీరభద్రమూర్తి॥ గీ॥ ద్రోహులగు వేలుపులలోన దారలియున్న। పదియునొక్కండ్రు రుద్రులఁ బాఱవిడిచె। గాసిసేయక కాకోలకంఠుపట్టి తండ్రి పేరివారగుట చిత్తమునఁ దలఁచి॥ వ॥ అంత॥ క॥ సిగ్గువడి విఱియఁ బాఱిరి। భగనఁ బారివుచ్చి వీరభద్రుని ధాటిన్। నుగ్గులయి యపురుసపురయి। గ్రుగ్గులకాత్మైవికావికలయి యమర్త్యుల్॥ గీ॥ దక్షునల్లుండ్ర మెడలసూత్రములు గట్టి యూపములు సూత్రములతోడ నుద్దిసేసెఁ। దా మెనలుగూర్చి నడపించె దకరతరంబ (?)। వీరభద్రుండు పశువుల వ్రేల్చునట్లు॥ మ॥ పనిలేచటిఁ బాధపట్టననుసబ్రహ్మణ్యమైతో మొత్తో (?)। యనియుచై చర్ఘ్వనిఁ గూఁ

త పెట్టి మఖశాలాగ్రంబునన్ శ్రాద్ధదే। వునిఁ గట్టించెను వీరభద్రుఁడు భటవ్యూహంబుచే నాగ్రహం। బునఁ ఘూర్మోణిపయోధరద్వితయమున్ ముద్దాడు హస్తాబ్జముల్॥

క॥ తాపించె ధనదు వదనము। గూపెట్టఁగఁ గాలకంఠుకొడుకు త్రతరవేః దీపాపాణాంచలమున (?)। బాపపుయాగమునఁ దొట్రుపడిరుత్తములున్॥ చ॥ మతకరిపాకశాసనుఁడు మత్తశిఖావళశాబకంబునా। కృతిధరియించి ప్రాంతమునఁ గేలి మహీధరశృంగ మెక్కె నిర్వ్యవ్యతపతినుండె వేలుపుల వేదనఁ బెట్టెడు వీరభద్రును। ద్ధతిఁ బరికించుచున్ నయపథంబు బృహస్పతిచే నెఱుంగఁడే॥ గీ॥ తఱిగెనర్యముదీర్ఘదోర్దండయుగము। క్రకచమున వీరభద్రుఁడు కరుణ దొఱఁగి। త్ర్యంబకుని పట్టి పవను వధ్యంబు సేసె। వానియంతఃపురస్త్రీలు వనటఁ బొంద॥ చ॥ వలపలికాలముక్కున నువాత సుధారసముప్పతిల్లఁగా। వెలికిలవైచి తుంటెరణవీరశిఖామణి వీరభద్రుఁడ। చ్చలమున రోహిణీరమణు చారుశరీరము దత్పదాహతిం। గలిగినకందు గాదెపాడ గానఁగనయ్యెడు నేఁడు చిహ్నమై॥ గీ॥ ఈశ్వరద్రోహి గర్వాంధబుషిసురేంద్ర। బంధునాశైకకారణపిహాపకర్మ। చావుమని యొక్క పెట్టునఁ జక్రధార। దక్షుతలద్రెవ్వ వ్రేసె ఫాలాక్షుసుతుఁడు॥ వ॥ ఇవ్విధంబు మధుమథనచక్రాయుధంబు విఱిచె జంభాంతకుభుజాస్తంభంబు సంస్తంభించె భగునికన్నులు కెలికెఁ బూషుపండ్లు వెఱికె మఖమృగంబు శిరంబు ఖండించె దక్షుతలద్రెవ్వ వ్రేసె దాక్షాయణి సుతుపాట్టగుజ్జరుకమట్టి భారతీదేవి ముక్కు చిదిమె గాలివధ్యంబు సేసె జముని మెడ దండెదగిల్చి యదితియధరపల్లవంబు చక్కడచి యగ్ని నాలుకలు గోసి నిర్ఋతి దలవట్టి వంచి కింపురుషపతి మొగంబు పాషాణపట్టణంబున బిట్టురాచి యనంతరంబ గరుడులం దోలి ఖచరుల జోకొట్టి యచ్చరల సిగ్గువుచ్చి కిన్నరులఁ దన్ని గుహ్యకుల గోడుగుడిపి సాధ్యులం జెఱిచి రుద్రులం బఱపి మరుత్తుల నుత్తాడించి విశ్వుల వైచి విద్యాధరుల వెలిచి గంధర్వుల గారించి యక్షుల నధిక్షేపించి చక్షుశ్రవుల శిక్షించి చారణుల జంకించి కింపురుషులఁ బరిభవించి వీరభద్రుండు మాఱులేక మలయుచుండె నివ్విధంబున॥ ఉ॥ తామరసాసనుండగు పితామహు కూరిమిపట్టియైన మా। తామహుయాగతంత్రమున దంత్రము చేసి శివాజ్ఞ విక్రమో। ద్దాముడు వీరభద్రుఁ డుపదంపడి యందఱఁ గాచె దేవతా। గ్రామణులందనూవ్రణవికారములన్నియు మానునట్లుగన్॥ గీ॥ రణములోనైన తనువికారంబు లెల్ల। దేవతలకు శమించె నద్దేవుకరుణఁ। దాల్చె దక్షుండు భవితవ్యతాబలమున। గంఠనాళాగ్రమునయందు గలుగ శిరము॥ గీ॥ శంకరద్రోహపాపప్రశాంతిఁ గోరి। దక్షుఁ డెంతయుఁ గాలంబు దపము సేసె। బహుళకైవల్యసామ్రాజ్యపట్టభద్ర। సింహపీఠిక గాశికాక్షేత్రసీమ॥ వ॥ దక్షుండు తనపేర దక్షేశ్వరలింగంబు ప్రతిష్ఠించె॥ గీ॥ అంబికకుఁ బుట్టినిల్లు నీహారశిఖరి। యత్తవారిల్లు కాశి మహాప్రరంబు (?)। హిమకరోత్తంసునకుఁ బుట్టినిల్లు కాశి। యత్తవారిగృహంబు నీహారశిఖరి॥ వ॥ సమదేశ్వరుండు సరస్వతీశ్వరుండు రత్నేశ్వరు పురోభాగంబున నధివసింతురింక వ్యాసేశ్వరమాహాత్మ్యంబభివర్ణించెద॥ గీ॥ బాదరాయణుఁ డఖిలభూపరిధియందు। సకలతీర్థంబులను సే

శాంతబుద్ధి । నైమిశంబను పుణ్యకాంతారమునకు । నరుగుదెంచెనుశిష్యసంహతియు దాను ॥ క ॥ ఆతతమతినతఁడష్టా । శీతిసహస్రములుఋషులుశిష్యగణములువెంగా । నేతెంచిశిష్యులునుదా । ప్రాతఃకాలమునభాగదేవభద్రేశుణునిక్ ॥ వ ॥ లక్ష్మీశ్వరుండదైవంబుజనార్దనుండెభుక్తిముక్తిప్రదాయకుండు విష్ణుధర్మంబె ధర్మంబు॥ సీ॥ సత్యంబుభుజగేంద్రశయనుండెదైవంబుసత్యంబుదైవంబుచక్రధరుడు । సత్యంబువైకుంఠసదనుండుదైవంబుసత్యంబుదైవంబుశాశ్వతుండు। సత్యంబుకైటభశత్రుండదైవంబుసత్యంబుదైవంబుశార్ఙ్గధరుడుసత్యంబుశ్రీధరాజానిసహితుండెదైవంబుసత్యంబుదైవంబుశ్యామతనుడు । మఱియుసత్యంబుదైవంబుమఱియుమఱియు । పుండరీకదళాయతాక్షుండొకండె ॥వ॥ అనియీపరికారంబున వారణాశియందుబంచనదంబునం బాదోదకంబులందీర్థంబాడి యాదికేశవుజాంచరాత్రవిద్యాగమ మార్గంబునర్చించి విశ్వేశ్వరభవనద్వారంబున నిలిచిదక్షిణహస్తంబెత్తిసకలవేదపురాణేతిహాససిద్ధాంతనిశ్చితార్థంబుసత్యంబుసత్యంబుపునస్సత్యంబువేదశాస్త్రములకుంబరంబైన జ్ఞానంబుగేశవుకంటెబరంబైనదైవంబులేదనినపలికి॥ శా॥ ఏపట్టునవిన మైతిమింకనొకమాతేజాటుగా జెప్పవా। భట్టారాయనినందికేశ్వరుడువిస్పష్టంబుగాబల్కినం। బట్టెంగంఠబిలంబుచెయ్యిదివియక్ రాదయ్యెవారాణశీహట్టస్థానమునందువ్యాసునకుశిష్యశ్రేణిభీతిల్లగక్ ॥క॥ భుజవాక్స్తంభంబున। బ్రజనితభయుడగుచుముట్టుబడిమదిదలచెం। గజరాజవరదుగరుడ। ధ్వజుడప్పుడయేగుదెంచెవ్యాసునికడకుక్ ॥వ॥ వచ్చిబాదరాయణుడ బుద్ధిమంతుండవిట్టియపరాధంబెట్టుచేసితనికినిసినందికేశ్వరనాకుబ్రియంబుగానీతని యపరాధంబుక్షమించిగరుణార్ద్రదృష్టింజూడుమనివేడుకొనియెనప్పుడుసత్యవతీనందనునకువాగ్భుజాస్తంభంబులునివర్తిల్లెగృష్ణద్వైపాయనుండునుబహుప్రకారంబులంబరమేశ్వరుం బ్రస్తుతించితననేరవ్యాసేశ్వరలింగంబుప్రతిష్ఠించెనావ్యాసేశ్వరుభజించువారలకుభోగమోక్షప్రదాయకుండనివవినికుంభసంభవుండుశంభునందనునకభివాదనంబుసేసిసవిస్మయంబుగానిట్లనియె॥ సీ॥ శైవాలివాగ్భుజాస్తంభంబానర్చుటనజ్ఞానవిరచితుండయ్యెనేని। భాగీరథీతటోపాంతస్థలంబునలింగప్రతిష్ఠగల్పించెనేని। పుణ్యపంచక్రోశభూతీర్థమహిమంబునెఱవుగాసర్వంబునెఱిగెనేని। ముక్తిమంటపమధ్యమునబురాణంబులుశైవంబులేప్రౌఢుడవునేని। దపములకుబాధకములుగ్రోధంబులగుట। దెలిసియుక్రింతయేనిదితిక్షలేక। యేలశపియించెగాశిపుణ్యైకరాశి। గంధవతిపట్టియానతీకార్తికేయ॥ వ॥ అనినగాంగేయుండౌర్వశేయయడుగవలసినయర్థంబయడిగితిసాత్యవతేయుండువాగ్భుజాస్తంభంబునాటంగోలెబుద్ధిమంతుడై యుండెగాశికానగరంబుమీదంగోపించిబాదరాయణుండుశపించుటకుం గారణంబుమీదవివరించెదగాశికామాహాత్మ్యవర్ణనావిశేషంబువినుము॥ గీ ॥ కలుగసీకాశిశంభులింగములుకోట్లువిశ్వనాథుండులింగంబుశాశ్వతుండు। గలుగసీతీర్థములుగోట్లుకాశియందు । ననఘమణికర్ణికయతీర్థమనియెరుంగు॥ క॥ సేవ్యుడువిశ్వేశ్వరుడుస్నా । తవ్యముమణికర్ణికాహ్రదజలౌఘముశ్రో । తవ్యంబులుశంభుకథా । దివ్యపురాణములుగాశితీర్థమునందుక్ ॥ సీ ॥ వసియింపవలయుయావజ్జీవమనురక్తిపరతవారాణశీపట్టణమున । జక్రపుష్కరిణినిచ్చలుదీర్థమాడంగవలయుసంకల్పపూర్వకముగాగ । నర్పింపవలయుగంధాక్షతంబులబుష్పఫలపత్రములవిశ్వపతిమహేశు । నిలుపంగవలయునెగసుపాటిలకుంపనాత్మధర్మస్వవర్ణాశ్రమముల। స్నానమహి

మంబుభక్తితాత్పర్యగరిమ। వినఁగవలయుఁబురాణార్థవిదులవలనఁ। దనయథాశక్తివలయునుదానమిడఁగఁ । గాశికైవల్యమిన్నింటఁగానిలేదు॥ గీ॥ యాత్రవిధ్యుక్తసరణిఁ జేయంగవలయు। వలయుఁబరిపాటిక్షేత్రదేవతలఁగొలువ। వలదుబాంకాడవలదుజీవములకలుగ। వలదునగియైనఁబరమర్మములువచింప॥ గీ॥ ప్రాణసందేహమైనట్టిపట్టునందు। నస్పృతములువల్కకయైననునార్వశేయ। యన్యరక్షింపఁదలఁచుటత్యంతమైన। పరమధర్మంబుగాశికాపట్టణమున॥ క॥ కాలాంతకుకటకమునఁబి। పీలికఁగాచుటమహర్షిబృందారకయూ। త్రైలోక్యంబునుగాచుట। పోలఁగనీధర్మసూక్ష్మములుదెలియుమిటక్ ॥ గీ ॥ తీర్థసన్న్యాసకారుధైర్యధీరబుద్ధిఁ। గాశివసియించుపెద్దలగౌరవించు। టధికధర్మంబుదాననాహ్లాదమందు। వివిధకైవల్యసంధాయివిశ్వభర్త॥ సీ॥ ఉదయించునదినెట్లుకొనియింద్రియవ్యాప్తిమనసుచాంచల్యంబుమాన్పునదియు। మదిలోనమోక్షకామమువీడుకొనునదిపాయంగనిడునది। ప్రాణభయను । వ్రతదానధర్మసంరక్షణార్థంబుగాఁగాచించునదియాత్మకాయరక్ష। తత్కాలదేహయాత్రామాత్రమునఁగాకసమకూర్చునదిధాన్యసంగ్రహంబు। నణఁచునదిదంభముజ్జగించునదియీర్ష్య। యడుగునదిరాగలోభగర్వోదయములు। శాంతిదాంతితితిక్షానృశంససత్య। నిరతుఁడగునదికాశిలోనిలుచునరుఁడు॥ క॥ ఒకవర్షశతంబుననొం । డొకతీర్థమునందుఁగలప్రయోజనలాభం। బొకదివసంబుననానం। దకాననమునందుసర్వదాసిద్ధించుక్ ॥ క॥ నేమమునసొక్కప్రాణా। యామంబునఁగాశిఁబడయునట్టిఫలశ్రీ। సామగ్రియొండెడముని । గ్రామణిసాష్టాంగయోగగతిఁగనరునరుల్ ॥ సీ॥ చక్రవాళపరీతసర్వాసర్వంసహాప్రథితతీర్థములలోఁజెరుగుగాశి। కాశికాపట్టణక్రోశపంచకతీర్థసమితిలోసారంబుజహ్నుకన్య। జహ్నుకన్యాతీర్థసముదాయమునయందుఁగడుఁబెద్దమణికర్ణికాహ్రదంబు। మణికర్ణికాతీర్థమజ్జనఫలముకంటెనువిశ్వనాథుదర్శనమధికము। విశ్వపతికంటెఁగైవల్యవిభునికంటెఁ । గాలకంఠునికంటెముక్కంటికంటెఁ। దీర్థములుదైవములులేవుత్రిభువనముల। సత్యమింకనుసత్యంబుసంయమీంద్ర॥ సీ॥ అఖిలకాలముశంభునర్చికచినఫలంబుసకృదీక్షణమునసంభవించు। భువసహస్రములసంపాదితంబగుపుణ్యమొకప్రదక్షిణమునకుపమగాదు। పుష్పప్రదానంబుఁబోలంగలేవుషోడశమహాదానకాండములుగూడి। తలకూడునశ్వమేధఫలంబుపంచామృతాభిషేకవిధానమాచరింప। వాజపేయసహస్రప్రవర్తనమునఁ। గలఫలంబుబిచ్చునైవేద్యకల్పనమున । నిన్నియనుజిత్తగించివిశ్వేశునభవుఁ। గాశికాధీశుభజియింపుకలశజన్మ॥ క॥ గొడుగులువింజామరములు। బడగలునుందాలవృంతపటవాసములున్ । మృదునిడొసంగినధన్యుఁడు । పుడమిసితైకాతపత్రమునఁబాలించుక్ ॥ వ॥ మఱియుస్త్రీక్యబుద్ధివినయంబుమానావమానంబులవికృతిలేమియకామిత్వంబనౌద్ధత్యంబహింసయు ప్రతిగ్రహావృత్తియందాభికత్వంబులుబ్రతదమునాలస్యంబపారుష్యంబదీనతయాదిగాఁగల గుణంబులు గాశీతీర్థవాసికవశ్యంబుసంభావనీయంబులు॥ గీ॥ కలశసంభవవ్యాసుండుగాశిమీఁద । గోలకోపించెఁజెప్పుమంచీవడిగితి। బాదరాయణుకోపప్రపంచమునకు। గారణముసెప్పెదనువినుగౌరవమున॥ సీ॥ త్రిషవణస్నానంబుదీర్చుభాగీరథిశివధర్మములుసెప్పుశివ్యతతికి। నుదరపోషణముసేయునుస్యూ

ధుకరవృత్తిలింగార్చనంబు గల్పించు నియతి। ముక్తిమంటపమధ్యమున బురాణము చెప్ప బంచాక్షరంబు జపంబు సేయ। భూతి సర్వాంగీణముగ సముద్ధూళించు ధరియించు రుద్రాక్షదామకములు। శ్రుతులు నాల్గు నేర్పఱిచిన సూక్ష్మబుద్ధి। బ్రహ్మసంవేది యాదిపురాణకర్త। భారతాఖ్యానసంహితాప్రథమసుకవి। గంధవతిపట్టి యానందకాననమున॥ వ॥ ఇవ్విధంబునం బెద్దకాలంబు గాశీనగరంబునం గృష్ణద్వైపాయనుండు శిష్యవర్గంబునుం దానును సపవర్గపదవికల్యాణలాభార్థంబు వసింప నమ్మునిమనస్థైర్యంబు పరీక్షింపం దలంచి విశ్వేశ్వర శ్రీమహాదేవుండు విశాలాక్షి కిట్లనియె॥ గీ॥ బాదరాయణు భక్తి యేపాటి యదియొ। యరయుదము గాని యుల్లము భిక్షాటనమున। కేగుదెంచిన యప్పు డింటింట భిక్ష। గలుగకుండంగఁ జేయంగ వలయు నీవు॥ వ॥ అనిన నద్దేవి మహాప్రసాదంబని యఖిలభూతాంతర్యామిని గావునం గాశికానగరంబున గృహిణీగృహస్థులయంతరంగంబుల నధివసించి భిక్షాప్రదానప్రతిష్టంభకారణం బై యుండెఁ గృష్ణద్వైపాయనుండును॥ సీ॥ కాలోచితము లైన కరణీయములు దీర్చి యరుణోదయము గాక యట కమున్న। యరుణాంశుమండలం బర్ధోదయమునందు సమయంబు వీక్షించి సంధ్య వార్చె। గంగలోఁ జక్రపుష్కరిణీహ్రదంబున నఘమర్షణస్నాన మాచరించె। నిలుచుండి జపియించె నియతి మై గాయత్రి సంఖ్య యష్టోత్తరశతము గాఁగ। నగ్నికార్యము దీర్చెఁ గామారి గొల్చె। ముక్తిమంటపికామధ్యమునఁ బఠించె। శివపురాణంబు మధ్యాహ్నసీమదాఁక। సపరనారాయణుండు బాదరాయణుండు॥ మ॥ ఝుటితిస్యూతపలాశపత్త్రపుటికాశాటీప్రదేశంబులన్। ఘటముల్ దామరపాకులన్ గుగుళులన్ గండోలముల్ పూనిబా। సటు వేదంబుఁ బఠించుచుం గదిసి వైశంపాయనాదుల్ సము। ద్భటభంగిం గొలువంగ నేగె ముని భిక్షాకృత్యయాత్రార్థమై॥ సీ॥ నెట్టుకొని కాయ పీరెండ పట్టపగలు। తాను శిష్యులు నిల్లిల్లు దప్పకుండఁ। గాశికావిప్రగృహవాటికల నొనర్చె। నఖిలవిద్యాగురుండు భిక్షాటనంబు॥ శా॥ ఛాత్రుల్ పైలసుమంతజైమినులు వైశంపాయనుం డాదిగాఁ। బాత్రంబుల్ ధరియించి యన్నిదెసలన్ భైక్షంబు వేడంగ న। క్షత్త్రాధీశ్వరుమాళిపట్టణమునం గాశిం దలంపన్మహా। చిత్రంబో గిరమబ్బదయ్యె బుషికిం జేకూరదయ్యెం దుదిన్॥ గీ॥ తిరిగె నింటింట భిక్షాం ప్రదేహి యనుచు। బాదరాయణుఁ డీశానుపట్టణమున। నాట్టువెట్టిన భంగి నేయమ్మ లియ్యను। పిలిచి యొకపట్టెఁ డన్నంబుఁ బెట్టదయ్యె॥ గీ॥ వండుచున్నారమనునాకు వనజనేత్ర। గిరిగిరమ్మనునాకు లేఁదీగఁ బోఁడి। దేవకార్యంబు నేఁడనుతెలవయొర్తు। ద్వారకవాటంబు దెఱవదు వనితయొకతె॥ వ॥ ఇవ్విధంబున భాగ్యహీనుండు ధనంబునుం బోలె భిక్షాన్నంబు వడయలేక మఠంబునకుం జని జఠరక్షుత్పావ్యథాదూయమాననమానసుండై గృష్ణద్వైపాయనుండు శిష్యుల రావించి యిట్లనియె॥ గీ॥ అబ్బెనే నేఁడు మీకు మధ్యాహ్నభిక్ష। బ్రహ్మపురి వాడఁ గాశికాపట్టణమున। నబ్బదో నాకబోలె మహామహులార। వాడవాడలన్ పెద్దవల్లకాఁట॥ సీ॥ దుర్భిక్షదోషంబు దారకొన్నఁ గడపని గడపని గృహసూతకంబునండు। నింటఁ బీనుంగువోయిన యేని గడపనికడపని కెనుక్రమ్ముక గవిసెనేని। కువలయేశుండు వండుపుగొన్న గడపనికడపని భవనంబు గాలెనేని। పితృకార్యవిధి సమీపించినఁ గడపనికడపని మ్రుట్టంటుగవిసెనేని। కేళగాకున్నఁ గడపని వేలుపులకు। మీఁదు వోకున్న గడపని మిన్నకెట్లొ

గడపనింటింటనీ కాశికాపురమున। బ్రహ్మణ్యగేహిని యిది మహాద్భుతము గాదె॥ వ॥ పెద్దకాలమునం బట్టి మన మున్నవారమిక్కాశీపట్టణంబున భిక్షాన్నంబు పుట్టని దినంబు సుంగలదె కుతపకాలంబునందు॥ సీ॥ మొంగిట గోమయంబున గోముఖము దీర్చి కదల నాలుగు గ్రుగ్గుకట్టి పెట్టి। యతిథి నచ్చో నిల్పి యర్ఘ్యపాద్యము లిచ్చి పుష్పగంధంబులఁ బూజ చేసి। ప్రక్షాళితం బైన పసిండిచట్టువమున నన్నంబును నిచి నెయ్యభికరించి। ఘలపాయసాపూపబహుళపదార్థములతో భక్తివిశ్వాసతాత్పర్యగరిమ। బెట్టుదురు మాధుకరభిక్షభిక్షుకులకుఁ। గంకణంబులతో సూడిగములు రాయ్య। గ్రమ్మ కరముల బాలిష్ఠాంగనలు గాశి। నన్నపూర్ణభవాని కట్టనుఁ గుఁజెలులు॥ క॥ ఆపరమపురంధ్రులయం। దే పుణ్యాంగనయు భిక్ష యిడదయ్యెఁ గటా। రేపాడి మేలుకనియే। నే పాపాత్ము ముఖంబు నీక్షించితినో॥ గీ॥ వాడబారిన యవివక్త్రవనరుహముల భాజనంబులలోఁ జనిచ్చ స్పరంబు మీకు భిక్షాన్నములు లేమి మాకుఁ దెలిసెఁ। జేలవంటులు గొయ్యలే చెప్ప గాఁదె॥ వ॥ చతుర్విధపురుషార్థములకు నకటపుట్టిల్లైన యిక్కాశీపట్టణంబునకు నేఁడు భిక్షాన్నంబు పుట్టమికిఁ గారణం బెయ్యది యో మీర పరామర్శించి రండనిన నట్ల కాక యని గురునియోగంబున నందఱు నన్ని ముఖంబులకుం జని యేయవకరంబునుం బొడఁగానక క్రమ్మఱవచ్చి శిష్యులందఱు బాదరాయణున కిట్లనిరి॥ గీ॥ అవధరింపుము నారాయణావతార। బాదరాయణ కాశికాపట్టణమున। నవకరము లేదు నీయట్టి యధికపుణ్యు। లుండ నివ్వీటి నెట్లు గీడొందనేర్చు॥ సీ॥ విశ్వేశ్వరుం డెందు విచ్చేసియున్నాఁడు కైలాసశైలశృంగంబు విడిచి। ప్రవహించు నెందేని భాగీరథీగంగ యుపకంఠమున హారమై యనంగ। నాఁకొన్నవారికి నమృతదివ్యాన్నంబు గృప సేయు నెందేని గిరితనూజ। యుండు నెందు కుంతివినాయకుం డెందు నో సలిమైయుపరాజపట్టంబున వహించి। యెందులను నుంద్రుమీయంత లేసివారు। పరమపుణ్యులు సంయమీశ్వరుల నేకు। లట్టి కాశిని భిక్షాన్న మబ్బదనుట। వినఁగఁ బోసఁగునె యిది యేమి విధము గాక॥ సీ॥ జిలుఁగు సంధ్యారాగచీనాంబరము గట్టి కుసుమగర్భము గఁగీలొక్క పువ్వుఁ దురిమి। కస్తూరితోఁ గూర్చి గంధసారము లిడ్డి ముత్యాలతాటంకములు ధరించి। సీమంతపథములఁ జేర్చుక్కసవరించి కురులపైఁ జిన్నిపూఁగుత్తు లుంచి। శ్రీపాదముల హేమనూపురంబులు దాల్చి కటిమీఁద వజ్రాలకమరు నిల్పి। యన్నపూర్ణ విశాలాక్షి యనెడు కేళ్ళఁ। గాశికామధ్యశృంగాటకమునయందు। విశ్వపతి దేవి మధ్యాహ్నవేళఁ బెట్టు। నమృతపాయసదివ్యాన్న మనుదినంబు॥ గీ॥ మనము మనమన పూర్వజన్మములయందుఁ గడపినారము మధ్యాహ్నకాలభిక్ష। యనుభవింపక పోవంగ నలవియగునె। కమలజునకైనఁ బ్రాగ్భవకర్మఫలము॥ క॥ అందఱు భుజంగభూషణు। లందఱునుం గాలకంతులందఱు గిరిశుల్। అందఱు ధృతేందుకడలా। నందవనీనగరనివసనస్థితులు నరుల్॥ గీ॥ బ్రహ్మలోకంబు గాశికిబడిసివాటు। విష్ణులోకంబు గాశికి విని మయంబు। దాసదాసానుదాసబృందంబు గాశి। కింద్రచంద్రాదిలోకంబు లిద్ధమహిమ॥ సీ॥ శివుని నివాళించు శేషాహి నడు రేయి బహుఫణారత్నదీపముల చేత। సంతతహితంబుతై యర్చించు నీశాను ఫలపుష్పములఁ గల్పపాదపములు। కామధేను వులింగాఖం

జేందుశేఖరనూత్నధారలసోలలార్చు।నిధులుదొమ్మిదియుఁగంచెకాలునకునిచ్చునిర్మ
లమణులుగానికలుగాఁగ।గాశికాపట్టణంబుశంకరునినెలవు । గలిప్రవేశింపఁదానందకా
ననమున।శ్రీనివాసంబువారాణశీపురంబు।ముక్తిసంధాయకంబవిముక్తకంబు॥ వ॥ అనిశిష్యు
లుగాశీమాహాత్మ్యంబుప్రశంసించినవినిబాదరాయణుండువారలకిట్లులనియె॥గీ॥ ఉపవసిం
తుముగాక నేఁడుడిగియుడిగిక। యస్తమించుచునున్నవాఁడహిమభానుఁ। డెల్లిపారణకైన లే
దెట్టుమనకు।మాధుకరభిక్షబ్రాహ్మణమందిరముల॥ వ॥ అనియారాత్రిగడపిమఱునాఁడు
మధ్యాహ్నకాలంబునశిష్యులుండానువేయువేఱవేదవ్యాసుండువిప్రభవనవాటికభిక్షాటనం
బొనర్చితొలునాఁటియట్ల ముక్కంటిమాయనేమచ్చకంటియువంటుకంబువెట్టకున్నఁగటక
టంబడిభిక్షాపాత్రంబునట్టనపువీథింబగులవైచికోపాటోపంబున॥ గీ॥ ధనమదంబును వేదవి
ద్యామదంబు।మోక్షలక్ష్మీమదంబునుముదిరెఁగాదె।కాశికాపట్టణంబునఁగరుణలేక।బ్రాహ్మ
ణులునన్నునిటుభంగపఱిచిరనుచు॥వ॥కృష్ణద్వైపాయనుండాత్మగతంబున॥గీ॥ ధనములే
కుండెదరుమూఁడుతరములందు।మూఁడుతరములఁజెడుగాకముక్తిలక్ష్మి।విద్యయునుమూఁ
డుతరములవెతలవలయుఁ।బంచజనునకుఁగాశికాపట్టణమున॥ వ॥ అనిపారాశర్యుండుతత్క్షు
త్పిపాసాపరవశుండై శపియింపంజూచు నవసరంబుననొక్కవిప్రభవనంబు వాకిటంబార్వ
తిప్రాకృతవేషంబున॥ఉ॥ వేసవిపాటపాటసరపెంద్రుకతోఁ దిలతండులాన్వయ । శ్రీనటి
యింపఁగాసడలిప్రేఁకనిచన్నులుపాలవంకలై। కౌనసియార్పవాలుదెలికన్నులకల్కితనం
బువిడ్వకనక।మానినిహస్తమూఁదియొకమంజులభాషిణివచ్చెవీథికిన్॥ఉ॥ వేదపురాణశా
స్త్రపదవిన్ నడవనీయసిరైన పెద్దముల్ । తైనువ కాశికానగరహాటకపీఠశిఖాదిరూఢయ ।
య్యాదిమశక్తిసంయమివరా యిటురమ్మనిపిల్చెహస్తసం। జ్ఞాదరవిలరత్నకటకాభరణంబు
లుఘల్లుఘల్లనన్॥వ॥చేరంబిల్చియమ్మత్త కాశినిసాత్యావతేయునకిట్లనియె॥శా॥ ఆకంఠంబుగ
విప్రుమాధుకరభిక్షాసన్నబుభుక్షింపఁగా।లేకున్నంగడునంగలార్చెదవె మేలో లెస్సశాంతుం
డవే । నీకంటెన్నశికొనుసులేకతుకటానీవారముష్టింపచుల్ । శాకాహారులుగందభోజులశి
లోంఛప్రక్రములుదాపసుల్ ॥ గీ ॥ ఓమునీశ్వరవిసవయ్యయున్నయూరు। గన్నతల్లియునొ
క్కరూపన్నరీతి। యటువిశేషించిశివునియర్ధాంగలక్ష్మి। గాశియిట్టిమీఁదసాగ్రహముదగ
దు॥గీ॥ పేయిశాఖలతోసామవేదరాశి। యేకవింశతిభేదమైయుజ్మిగమము।తొమ్మిదియునూ
టయొక్కండుద్రోవలంది। నారిమెనాథర్వణయజుస్సులుండుగాసి॥వ॥ ఇట్టికాశికానగరం
బుమీఁదభిక్షలేకుంటగారణంబుగానీయంతవాఁడుగటకటంబడిశపియింపందలంచునే బ్రా
హ్మణుండవుగదానీవేమన్ననుం జెల్లునటువిశేషించియాకొన్నవాఁడఁగావుననీయవసరంబు
ననిన్నుఁబోచ్చుగుండాడుటనుముబోఁటిగృహిణులకుమెచ్చుగాదుమాయింటికిం గుడువర
మ్ముకుడిచి కూర్చున్నపిమ్మటంగొన్నిమాటలునీలోనాడఁగలవవ్వాడను॥ గీ॥ వైశ్వదేవాదివిధు
లసర్వమునుదీర్చి।యరయుచున్నాఁడునాభర్త యతిథిరాక। యతిథిపత్త్యకేరాకున్ననారగిం

పఁడొంటియొకనాఁడుపతియిట్టియొఅకమునను॥గీ॥ అభ్రగంగనుపస్పర్శమాచరించి।వేగ
విచ్చేయవలయునావిభుఁడుదశమి। యాఁకటికినోర్వలేఁడు బ్రాహ్మణవరేణ్య। యర్కమం
డలమిదెవ్రాలెనపరదిశకు॥ వ॥ అనినవేదవ్యాసుండుమైత్రైదువకిట్లనియె॥గీ॥ కమలలోచ
నకిన్నరాంగనవెనీవు।నీవుగంధర్వభామవేనీలవేణి।యప్సరస్త్రీవెనీవుబింబాధరోష్ఠి। రమణి
నీవువిద్యాధరరాజసుతవె ॥సీ॥ కల్యాణినిన్నునీకాశికాపురములోనెన్నండుఁగాననీవెవ్వర
మ్మ।నిన్నుదర్శింపంగనిఖిలేంద్రియములకునత్యంతసంతృప్తియావహిల్లె।రాహుదంష్ట్రాంకుర
క్రకచఘట్టనభీతిజగతికేతెంచినచంద్రకళవె । నన్నురక్షింపంగ నాపాలఁగల్గినభాగ్యదే
వతవుతప్పదునిజంబు। ఒంటిఁగైవల్యలక్ష్మివియొండవేనిఁ। గామినీత్వంబుగైకొన్నకాశిపురి
వె।యొండెనాఁకొన్నవారలనూఱడించి।యమృతాభిక్షాన్నమిడువిశాలాక్షివీవు॥గీ॥ చేయఁ
గలవాఁడనేనునీచెప్పినట్లు । బ్రాహ్మణుఁడఁగానవాఁజాపలముప్రకృతి। బుద్ధిగృపసేసిర
క్షింపుపుణ్యసాధ్వి। కాంతనీపేరునాకునిక్కముగఁజెప్పు॥వ॥అనినయమ్మత్తకాశినిసాంత్యావ
తేయునకిట్లనియె ॥శా॥ ఊఁకోచెప్పఁగనెంతయేనీదడవానోవిప్రశార్దూలనీ। బాళోఁనెన్నుఁ
డవుభోజనోత్తరమునందాస్థానమైయుండియ । ట్టాఁకంబెట్టకచెప్పెదన్ సకలవృత్తాంతంబు
న్నుందేటగా। వీఁకన్ వేళయతిక్రమించెఁగుడువన్ విచ్చేయుమాక్రమ్మఱన్॥ వ॥ అనినంబా
రాశర్యుండయ్యార్యతోనమ్మాయొక్కవిన్నపంబుగలదాకర్ణింపుమనియిట్లనియె॥గీ॥ఆయుత
సంఖ్యశిష్యులాయాయివీధుల।వేయువేఱభిక్షనేఁడితేర । నేనునొక్కవీధినేకాంతవృత్తిమైఁ
బర్యటించితెత్తుఁబంతుభిక్ష ॥ చ॥ దినముదినంబుదప్పకిటుఁద్రిమ్మరిచాలఁగభిక్షయెత్తియేఁ
జనునెడఁగూడవత్తురుకృశానసమానులునన్నుఁబైలజై।మినుముఖులైనశిష్యులుసమిద్ధసుతీం
బురసూర్యవీథికిన్ । మునికొనియొయ్యనొయ్యగరమ్ముంగరవల్లియనుంబతింనుమన్ ॥గీ॥ శి
ష్యులును నేనుఁగూడిరాజీవనేత్ర। యాశ్రమమునఁబాషాణమఠాంతరమున । రాశిఁపోయు
దుమఖిలపాత్రములయందు।నందఱునుదెచ్చినట్టిభిక్షాశనంబు ॥సీ॥ పాయసాపూపసూపప
దార్థనివహంబులేకేభవించిననేర్పుతెంచి।యన్నింటనగమతిధ్యభ్యాగతార్థంబుభాజనంబులనిం
చిపాయఁబెట్టి।సగమునుభాగీరథీసలిలధారాప్రపూరంబునఁబ్రక్షాళితంబుసేసి।తారతమ్యము
నవృద్ధపురస్సరంబుగాఁబరిపాటిసత్వరబంతిసాగ । యర్థినమృతాయితామని యహానతిం
చి।యేనుమున్నప్రాణాహుతులెత్తఁజూచి।దేయఁబ్రాహ్మణాగ్నిహోత్రంబుశిష్యకోటి। యొం
తయునుగాలమీవ్రతంబిట్లుసెల్లె ॥ఉ॥ ఎన్నఁడుఁజూడమున్నివమునిట్టిమహాద్భుతమేమిచెప్ప
దుం।గన్నరకంఠియొట్టిడినకీలునఁగాశిపురంబునందు।భిక్షాన్నములేదునీయడుగులాననిజంబు
గవిన్నవించెదన్।నిన్నటనుండియేమునిరునీఁకయుసుంటిమినట్లుపాసముల్ ॥ఉ॥ చట్టలుదప్పి
మైనవుతుసారయిఛాత్రులునారుగాశికా। హట్టములందుఁగూటికినుపాయములేక పరిభ్ర
మింపవా।రెట్టరిపోవనిమ్మనుచునించుకయేనియుఁదాల్మిలేకయే । నెట్టుభుజించువాఁడభవ
శేక్షణయొక్కఁడనీగృహంబునన్ ॥గీ॥ అస్తమింపంగఁజేరెనాఁడహిమకరుడు। శిష్యులేకాక

దముల్ ।గట్టిరి వేర్పతించినుడికారము సొంపెసలార భారతిం ।బెట్టురచించితిపుణ్యుఋషిపెట్ట
యిలోకు–దినంబుమాత్రలోఁ బట్టునశీకతిబైరపుపుణ్యగుణంబులరాశిఁ గాశికన్ ॥క॥ క్రో
ధంబుఫలమొనిమజాల । బోధమునకుదీర్ఘవాసమునకర్హుండే। క్రోధమువారాణశిపైఁ। గోపిధిం
చి విశ్వభర్తగోపింపఁడోకో॥వ॥ వారాణశిముక్తిస్థానంబీతీర్థముమీఁదనెవ్వండన్యాయము
దలంచువాఁడు రుద్రపిశాచంబగునని పలికి భవానీభవునియాననంబు వీక్షించిన॥గీ॥ కాశ్యనుం
డంగసర్వజ్ఞుండుగాఁడువీఁడు । వెడలిపొమ్మనుమాటలు వేయునేల ।° క్రోధనుండిట్లు కైవల్య
కులగృహంబు। నానివాసంబు కాశికానగరమెట్లు ॥వ॥ అనివిరూపాక్షుండుపరుషాక్షరంబు
లదన్నునధిక్షేపించి పలికి నంగలంగివడవడవడంకుచు వేదవ్యాసుండయ్యాదిమదంపతులపా
దారవిందంబులకుం బ్రణమిల్లి యపరాధంబు సేసితిగోపంబుపసంహరింపవలయుననిప్రార్థిం
చిన ॥సీ॥ కాశికాపురిదొంటికట్టడనుండ నీపుణ్యకాలమునందుబూతతిథిని। వచ్చువాడవుశి
ష్యవర్గంబునీవునునైదుగ్రోశములకునవులనేల।నుండువాడవు పైశికుండలు ప్రాకారవలయం
బుబోడగానవచ్చుచోట । దక్కన్యతీథులడీర్ఘంబునిందింపకుబుద్ధిమంతుఁడవుగాబొమ్ము బ్ర
దుకు।మంచునంతర్హితుండయ్యెనగజతోడ।విశ్వనాథుండుమునియునువిశ్వభర్త । యానతి
చ్చినయట్లయయ్యధివసించె । గాశికాపురికెడదవ్వుగలుగునడవి॥గీ॥ అనినవినికుంభసంభవు
డాదరమున।నాంబికేయునకభివాదనంబు సేసి । కాశిగలతీర్థములునులింగములునాకు ।నా
నతిమ్మనిప్రార్థించియడుగుటయును॥వ॥ కార్తికేయుండౌర్వశేయునకిట్టులనియె॥గీ॥ అన
ఘయిట్టులమాతల్లియడిగెశంభు । హస్తములుమోడ్చియడిగినప్పధికకరుణ । నానతిచ్చెవిశా
లాక్షియానెడు పేరియస్మదంబకుగరుణచంద్రార్ధమౌళి ॥వ॥ తిశాలాక్షీ మోక్షలక్ష్మికింబు
ట్టినిల్లగు కాశీపట్టణంబున విశ్వేశ్వరాభిధానుండనైన నాచుట్టునను బంచక్రోశమధ్యం
బునను విరించిహరిపురందరాదిబృందారకవందనీయంబులయిగూఢంబులునగూఢంబులుగూ
ఢాగూఢంబులగు దివ్యలింగంబులుం బుణ్యతీర్థంబులుం బావనవాపీకూపతటాకంబులు లెక్కిం
చిచెప్ప గోచరంబుగావు ప్రధానమాత్రంబునం జెప్పెద సావధానమతివైయాకర్ణింపుము సా
రసలోచనసార్థస్వతేశ్వరుండు సారస్వతప్రదుండు నీలవేణిగోపేతుండు దాక్షిణ్యనిధియ
చలతన్యకదధీచీశ్వరుండు పాపమోచకుండు కనకకేతకీకుసుమగర్భపత్రసగోత్రగాత్రీశ్వ
రుండి మహామంత్రఫలప్రదాత లజ్జావతివిశ్వేశ్వరుండు గుజ్జకల్పతరువృతలోదరీవేదేశ్వరుం
డుకరుణోదధికుశేశయ గంధయాదికేశవృందఖిల కేశనాశకుండు తన్వంగిసంగమేశ్వరుం
డుతంగొటి జున్నురతిబోటి చతుర్ముఖేశ్వరుండు భయత్రాతయింతిశాంతికదేవి చింతావ

ణికాంతకాంతికేశ్వరుండు సంతతికరుండువిపులశ్రోణికపిలాహ్రదంబులఖిల
మదగదాగదంకారంబుకిసలతోష్టియామసూయేశ్వరుండుకొంగువసిఁడిము
గ్గసిద్ధివినాయకుండు కామదుగ్ధేనుపుశరణ్యహిరణ్య శివులింగంబు ముంగిటని
ధానంబుమందకమనమందాసురేశ్వరుండువందారుజనమందారంబునురతిస
తకవీశ్వరసహంవేశ్వరప్రసన్నవదనేశ్వరులుశాశ్వతైశ్వర్యసంధాయులుచుం
డిప్రసన్నోదకుండంబుమరితఖండనంబష్టాదశయోగపీఠికాధిష్ఠాత్రి యట్టహా
సేశ్వరుండు ఘటితాఘప్రఘట్టుండు జగద్ధాత్రిమిత్రావరుణ వృద్ధవశిష్టకృష్ణ
యాజ్ఞవల్క్యప్రహ్లాదవైరోచనేశ్వరులు సర్వాధీనఫలప్రదాయకులు పల్లవ
పాణిబాణాచంద్రపిద్వేశ్వరుల భద్రవిద్రావణులుకర్ణమోటీకనికటాదేవి
జంబేటికాలువగౌరీవీరేశ్వరుండువారాణశిపంచముద్రమహాపీఠపట్టాభిషిక్త
ండులీలావతీ వాలిహనుమదాశ్వినేశ్వరుల లింగంబులుమంగళప్రదంబులువెం
డియు॥దండకము॥ వినుమభినవవిద్రుమాతామ్రదంతచ్ఛదా భద్రకుండంబుగం
దూషితాశేషదోషంబు భద్రేశ్వరశ్రీమహాదేవుండంచుండు దతుకుండపూ
ర్వోత్తరాశావిభాగంబునంజక్రకుండంబుచక్రేశుఁడందుండుఁ జత్సేసంసావ
రచక్రక్రమప్రక్రియాధీకృతిపార్థతన్నైరుతాంశంద్రికూటేశ్వరుడుండుసా
చేరువన్ శూలకుండంబుశూలాహ్రదస్నానపానంబులన్ మానవుండొందునే
నోసివృత్తిందదగ్రంబునన్నారదేశుండు గోటీశుఁడుం గోటితీర్థంబునం గాల
కాధీశుఁడున్ దుర్గసాముండియున్ భార్గవేశుడునున్ గాపిలేశుండునోంగార
మత్స్యోదరి. తీర్థరాజంబులన్ శంకుకర్ణేశ్వరాఘోరనాథేశుడన్ రుద్రదాసా
హ్రదంబున్ మహాపాతకోపద్రవోద్రేకవిద్రావణప్రౌఢముద్రాసమన్నిద్రరౌ
ద్రోదయస్ఫూర్తులై యింద్రునాచక్కటింగౌస్తుభేసుండుసిద్ధేశుఁడుం గామకుం
డంబులక్ష్మీశసతాసిన్యతేశానులుంజంద్రకుండంబునింద్రేశచంద్రేశ్వరాగ్నీశు
లున్ బాలచంద్రేశ్వుడున్ వృద్ధగాళేశలింగంబుదక్షేశలిఙ్గంబునై రావణాధీశ
లిఙ్గంబుధన్వంతరీశానలింగబునున్ దుంగనాథేశలింగంబుశ్రీభైరవాధీశలింగం
బుదర్శించిమర్త్యుణ్డుమృత్యూద్భవంబైనభీత్యుద్భవంబున్ బెడంబాయువ్యాసే
శ్వరవ్యాసకుండంబులున్ బంచచూడాసరోమధ్యమేసానమందాకినీతీర్థముల్
రామభద్రేశుఁడున్ జంబుకశ్రీమతంగేశులున్ సిద్ధకూపంబుసిద్ధేశుఁడున్ వ్యా
ఘ్రలింగంబుశాతాతపేశానుఁడున్ హారితేశుండు గాణాదకూపంబుగాణా
దలింగంబునాషాఢనాథేశుఁడున్ భారభూతేశుడున్ శ్రీగభస్తీశుడున్ మంగ
ళేశుండునుం ద్వష్టృనాథేశుఁడున్ ద్రౌపదైతేశుఁడున్ మంగళాదేవియున్ శ్రీ

మయూఖాంకుఁడున్ వ్యాఘ్రపాదేశుఁడున్ శ్రీవిభాండేశలింగంబు సిద్ధేశలిం
గంబు నాలుగుకోట్యర్బుదన్యర్బుదానేకలింగంబులాకాశగంగా ప్రతీర్థంబున
ం గాశీగాక్షేత్రసీమావిభాగంబునున్ భోగమోక్షంబులున్ సేవకశ్రేణికిం జా
లుకల్యాణి కాత్యాయనీ దేవి నారాయణీ శ్రీవిశాలాక్షి సత్యంబు ముమ్మాటికిన్॥
క॥ గంగాధరుసన్నిధి హరి। ముంగిట జదివినను విన్న ముక్తి ధరిత్రీ। లింగాభిధాన
మాలిక। భంగించును బంచజనుని పాపౌఘములన్॥ గీ॥ ఒక్కపేరి లింగంబులు
పెక్కుగలవు। కలవు పెక్కొక్కపేరివకలువకొలఁకు। లొక్కపేరివకలవు పెక్కు
పవనములు। గాశికాపణమునందుఁ గలువకంటి॥ గీ॥ అంఘ్రుల సంఖ్య లెక్కింప
నలవిగాదు కుండములసంఖ్య లెక్కింపఁ గొలఁదిగాదు। వాపికలసంఖ్య లెక్కింప
వలనుగాదు। పద్మలోచన గాశికాపట్టణమున॥ మ॥ మునుపున్ముచ్చటయును సహస్య
మునను స్మద్రించి నానాదివౌకసులాస్థానము గూడియాడుదురు శ్రీగాశీప్రదేశం
బున। స్వర్గసౌఖ్యంబు భాగ్యమైన మనకున్ గల్పింపదా శైవమీకథ మాలంబగునా
క మేలయని యుక్కింతాతిరేకంబునన్ గీ॥ కాశిశివలింగకోటులం గన్నతల్లి కా
శి కైవల్యఫలదానకల్పవల్లి। గంగగారాబు నెచ్చెలికత్తె కాశి। సురనరోరగదై
త్యసంస్తుత్య గాశి॥ గీ॥ శైలసుత సర్వతీర్థైకజన్మభూమి। సర్వవేదపురాణశా
స్త్రములగరిడి। సర్వపాపౌఘజలదజంఝామరుత్తు। సర్వమోక్షమ్ముకును నా
స్పదము కాశి॥ ఉ॥ దుర్గహిమాచలంబుపయి దుస్సహమైన తపంబు సేసితో। ద్దా
గ్గరిమంబునన్ ననుఁ గుతూహలిఁ జేసితివీవు గాశి నైసర్గికమైన తేజమున సంతస
మందఁగఁ జేయునన్నుని। మార్గము కాశికానగరి మార్గముఁ జూడుమ యెద్దియె
క్కుడో॥ క॥ నీ వెంత ప్రియవు నాకును। దేవి విశాలాక్షి సర్వదేవనమస్యా। కైవల్య
జన్మనిలయము। శ్రీవారాణశియు నంతప్రియయమైయుండున్॥ గీ॥ స్కంద
నందిమహాకాళకరటిముఖులు। నైగమేషవిశాఖులు నలిననేత్ర। పట్టిచూడంగ
నాకెంత పరమహితులు। పాయక వియుక్తమున నున్న ప్రజలునట్లు గీ॥ వ్రేల్చి నా
గుతపంబు గావించినారు। తీర్థములు సరంపములును సాధించినారు। కమలలోచన
యానంద కాననమునఁ బాయకుండెడు జనులు ప్రాగ్భవమునందు గీ॥ భువనభా
రంబునకుఁ గాఁగఁ బుట్టినారు। కాశిఁ గాపున్న ప్రజలు దక్కఁ గలతాంగి। యక్ష
గంధర్వగరుడవిద్యాధరులు సుందదశాకులు సర్థవాదంబు గాదు। గీ కాశికాపు
రి నున్నపుల్కసునిఁ బోలరితరభూములనున్నవారెంతవారు శ్రోత్రియులయిన
టబుట్టనీశుతులు నాఖ్యిన భ్యాసింపంగనీరోజాయతాక్షి. సీ॥ సాక్షాద్ద్వివసందఖా
ధికేక్షణుఁడనవచ్చుఁ గాశిఁ గాఁపురమున్న కాపుకొడుకు। కాశి బంచక్రోశిక్ష్య

సీమ మొలచిన గరికతోఁ బ్రతిరావు కల్పకములు కల్పాంతకాలంబు గరుసుడా॥ గి
నాఁడు గాశి ముంపగలేమ కడలి వెల్లి బ్రహ్మాదులకుఁ గాశి పాదచారమ కాని యెక్క
మర్యాద లేదెక్కరింత। సుదతి పాపములకు నుజుక్కెమరు కాశి। పెలఁది యుప
పాతకములకు విషము గాశి భామ కల్యాణమున కాటపట్టు కాశి యింతి మోక్షము
లకుఁ బుట్టినిల్లు కాశి॥ గీ॥ అన్నికుండంబులను తీర్థమాడిన ఫల। మన్నిలింగంబులకు
మ్రొక్కినట్టి ఫలముగలుగు నీహారగిరిరాజకన్య నిజము మరిగి యీతీర్థములు విన్న
మానవులకు॥ సీ॥ జపియింపఁ దగుఁ బితృశ్రాద్ధకాలంబుల నిమ్మహాస్తోత్ర మద్రీంద్ర
తనయ పంచమహాపాపభంజి భ పంచాస్యమిమ్మహాస్తోత్ర మదీంద్రతనయ-
పఠియింపవారల పాలికల్పదు మిమ్మహాస్తోత్ర మదీంద్రతనయ - నాకస
త్యంతమనఃప్రమోదావహం బిమ్మహాస్తోత్ర మదీంద్రతనయ - డాంభికునకు
ద్ధతునకు నధార్మికునకుఁ గూటసాక్షికి శఠునికిఁ గుత్సితునకు హేతువాదికిఁ గ్రూరున
కీననర్హ -మిమ్మహాస్తోత్రరాజ మదీంద్రతనయ॥ వ॥ అని గంగాధరుండు కాశీలిం
గతీర్థవృత్తాంతంబు విశాలాక్షికి వినుపించుచుండె నాసమయంబున మందరాచలం
బున నుండి దివోదాసనివాసానంతరంబు గాశికేతెంచి బహిర్గేహంబున బట్టా
భిషేకంబు గైకొని యంతర్గేహప్రవేశంబునకు శుభముహూర్తంబు ప్రతీక్షించు
చుండ నమ్మహోత్సవకాలంబాసన్నంబగుటయు నందికేశ్వరుండేతెంచి యిట్లని
యె॥ సీ॥ ఊర్జమాసంబున సుదురాజునభివృద్ధిప్రతిపద్దినంబున భాస్కరుండు తన
కహర్మ్యశిఖాగ్రకలశకుభంబుగా నభిజిత్తునందు మధ్యాహ్నవేళఁ బ్రాలేయ
కరుఁడు సప్తమరాశితోఁ గూడఁ బంచగ్రహము లుచ్చపదవి నుండఁ గరణంబు
యోగనక్షత్రంబులును లెస్సగా లగ్నసంశుద్ధి కలిమి మెరయ మంచి కాలంబు సా
దిమవసు గెలిచి బ్రహ్మహరివాసవాదులు పరమనిష్ఠఁ గాచియున్నారు సిరా
కఁ గాలకంఠ వేగ విచ్చేయు గేహప్రవేశమునకు॥ వ॥ అని నందికేశ్వరుండు విన్న
వించిన నంబరమానందగండళితహృదయారవిందుండై యిందుశేఖరుండు విశా
లాక్షీసహితుండై మోక్షలక్ష్మీవిలాసదర్పణంబైన యంతఃప్రాసాదమందిరంబు
ఁ బ్రవేశించిన సురభిగంధంబులై గంధవాహంబులు వాలసెగంధర్వులు దివిగాంధ
ర్వంబున మంద్రకాదిమహాప్రబంధంబులు వాడిరప్సరసలాడిరి మహర్షులువాం
చిరి చారణులు సంస్తుతించిరి ప్రమథులు ప్రమోదించిరి విద్యాధరులు పుష్పవృష్టి
ఁ గురిసిరి చరాచరభూతజాతంబు సంప్రీతి మేదురంబయ్యెఁ బంచమహావాద్యం
బులు చెలంగెనిబ్భంగి గృహప్రవేశమహోత్సవారంభంబు త్రిభువనదృక్కరం
భంబయ్యె నయ్యవసరంబున॥ ... .*

ఉ॥ వెగ్గలమైన వాసనలు విశ్వజగంబును గ్రమ్మ వేలఁగాఁ - గుగ్గులుధూపధూ
మములు గోచరలీల నజాండగోళము న్దగ్గర బారె వానిమిళనంబున గాదె నభంబు
నిల్వపూ। మొగ్గయి బోలె నిప్పుడు సముంచితనీలిమ యయ్యె బూడిదకిన్ ॥ గీ ॥
అవసరం బిచ్చి శివుడు బ్రహ్మాచ్యుతాది। దేవతల గారవించె నతిప్రియమున। నటు
విశేషించి మధుకైటభాసురారి। నాదరించెను గారవం బతిశయిల్ల॥ గీ॥ నీకతంబు
నగాదె నాకీకనయన। కలిగె గ్రమ్మర నానందకాననంబు। తక్కొరుడు నేర్చునే ది
వోదాసనృపతి। విబుధసందోహవిద్వేషి వెడలనడువ॥ వ॥ నీకుం బ్రియం బెయ్యది
యడిగియ వరంబు గానిత్తునని నచ్యుతుండంబికావల్లభునకిట్లనియె- గీ॥ ప్రియము
నాకొండు గలుగనే త్రిభువనముల। గలదు ప్రియ మొక్కటియు చూడ గాలకంఠ। వి
నుము కాశికాపురమునివేశనంబు। కరుణ సొంపార నిమ్ము నీ పారుగునందు॥ వ॥ అని
నశంభుండౌ గాక విశ్వంభర నా చేరువ నేయుండు మొదలనిన్ను నారాధించి వి
ష్ణుటం బ్రజబున న్నదశించు వారి దె చూడు దక్షిణమంటపంబయిన యాయపవ
గ్గ నుంటపంబున గాశీమాహాత్మ్యపుణ్యకథలు వినునది మణికర్ణికాస్నానానన్త
రంబును ముక్తిమంటపంబున బురాణంబు వినుట గర్తవ్యంబు॥ గీ॥ కాశితీర్థంబులెన్నె
నిగలుగ నిమ్ము। చక్రతీర్థంబు తీర్థంబు శార్ఙ్గపాణి। కాశిలింగంబు లెన్నెని గలుగనిమ్ము
విశ్వపతి నేసలింగంబు విహగగమన॥ క॥ కైవల్యమంటపంబిది। నా విహారణ
భూమి పద్మనాభ విముక్త। శ్రీవనితా శుద్ధాంతము। గ్రైవేయ విభూష కాశి
కాపురమునకున్॥ వ॥ ఈ ముక్తిమంటపంబునకు భవిష్యద్వాపరంబున గుక్కుటమ
ణ్టపంబను నామాంతరంబు గలుగగలయది యావృత్తాంతంబు వివరించెద నాక
ర్ణింపుమానందకాననంబున మహానందుండను బ్రాహ్మణుండు గ్రవేదిపిన్న నాడు
పితృమాతృవియోగంబు నొందియు వినయనివాసంబయిన యౌవనంబున విష
యాసక్తుండై విషమశరశలాకాకీలితంబయిన చిత్తంబున నుత్తమాంగననుం
బొరిగింటి బ్రాహ్మణుని భార్య మైత్రీచ్ఛద్మంబున నపహరించి యపేయపానంబ
భక్ష్యభక్షణంబ గమ్యాగమనంబనాచారాచరణంబులు కృత్యంబులుగా వర్తిం
సీ॥ శైవుడై యొక వేళ సర్వాంగకంబుల భూతియు రుద్రాక్షములు ధరించు। బరిఇం
చు శ్రీశపరమభాగవతుడై యుపశాంతి ధరియించు నొక్క వేళ। గౌరగమ్మైలా
రుగొనియాడునొక వేళ నొసలిపై బండారుపసపు దాల్చి। ప్రణుతించు నొక్కవీ
రాజై వినొక వేళ బవనిడయి సమగ్రభక్తి గరిమ। బౌద్ధుడై యొక వేళ గాపాలికుడ
యి। యొక్క వేళను జైనుడై యొక్క వేళ। దిరుగు నాయాయి చిహ్నముల్ పరిఢవిం
చి। యర్థకాంక్ష మహానందుడవనిసురుడు॥

గీ॥ శైవపరిషత్తుగూడి వైష్ణవుల నవ్వు। బదరు శైవుల వైష్ణవప్రతతిగూడు। శైవు
డును గాఁడు తాను వైష్ణవుఁడు గాఁడు। పరమధూర్తాగ్రగణ్యుండు బ్రాహ్మణుం
డు॥ క॥ ఏ వేషము ధరియించిన। నా వేషము తనకు నందమైయుద్ధాత్రి। బేవుఁడు
చెట్టునఁబుడికిన। భావంబుననుండు రూపు ప్రాయము కలిమిన్॥ గీ॥ ద్వారవతిగ
జ్జమట్టి హస్తనముగరఁచి। ఫాలమున నూర్ధ్వపుండ్రంబు పట్టెదిద్దీ। యుభయా
దర్భలదరియించి యుదయవేళ। గంగ దరినుండు దానాభికాంక్షనతఁడు॥ ఉ॥
ఏమని చెప్పఁగా శివపురీనెందును సంకుచితాగ్రహస్తుఁడై। భూమిసురుండు దాన
ములు పుచ్చుకొనండు దరిద్రుఁడయ్యునే। నేమరపాటు చూచినను నేటితటంబున
దానకాంక్షచేఁ। దామరపాకుచందమున హస్తములిచ్చియధీయుండు దానికిన్॥
గీ॥ ఇవ్విధంబున బ్రాహ్మణుం డెఱిగి యెఱిగి। తిరుగుచుండంగ బెక్కు వత్సరములరి
గె। గలుగుదురు పుత్రులిద్దరక్కాముకునకు। గుండగోళకవంశంబు గొనలుసాగ॥ వ॥
అక్కాలంబునందొక చండాలుండు బహుధనాఢ్యుండు పర్వతదేశవాసి తీర్థయా
త్రాప్రసంగంబున గాశికేతెంచి చక్రపుష్కరిణీహ్రదంబున దీర్థమాడియా
శ్రద్రివస్త్రింబడైదరికి నే తెంచిన లుబ్ధులం జూచియుచ్చైస్స్వనంబున॥ శా॥ చండా
లుండను వింధ్యభూధర మహాసానుస్థలీపక్కణ। స్థుండం గాశికి వచ్చి సిద్ధతటినీ తో
యంబులం గ్రుంకితిన్। వెండిం బైడయు దెచ్చినాడ గలడే విప్రోత్తము విద్యాసమ।
ర్థుం డీయర్థ వానికే నుపితృసంతోషార్థము నైయిచ్చెదన్॥ గీ॥ అనినవిని భూసురో
త్తములద్దిఅయ్యా। కాశియట గంగయట మణికర్ణికయట। విశ్వపతియట యవి
ముక్తవిహృతిభూమి। మాలచే దానమందు బ్రాహ్మణుగలడె॥ గీ॥ అనుచు జేతుల
గణంబులదిమి కొనుచు। బోవనున్నారు నవినున్న భూమిసురులు। చూపనున్నా
డు వ్రేలభూసురు డొకండు। సాహసికుని మహానందు సన్నసేసి॥ సీ॥ ప్రార్థింప
నున్నాడు పాదాగ్రములవ్రాలి వెరివాడవాడు దద్విప్రకులుని। మేల్ టోననున్నా
డు మిధ్యాసమాధియుక్కటపధార్మికుడపు కన్ను దెరచి। ప్రణుతింపనున్నా
డు బ్రాహ్మణబ్రువు మాల గేల్ చోయి నొసలిపై గేలుకొలిపి। దీవింపనున్నాడు దె
లిసి దోహరి బంటు చెవి నక్షమాలిక చేపి విప్రుజుడు। ప్రబలతరభక్తి నీలీలబ్రస్ఫుట
ముగ। వివిధదంభంబులిబ్భంగి విస్తరిల్ల। నంత్యజుండును నగ్రజన్మాధముండు।
గంగదరిదీర్ఘు రఖిలసత్కారవిధులు॥ వ॥ అనంతరంబపవ్రద్రవ్యజిహీర్షాలోభ
గ్రహగ్రస్తుడైన యగ్రజన్మాధముం డచండాలుని గటాక్షమున వీక్షించి నిస్పృ
హత్వంబు నటించుచు॥ గీ॥ ఆసలేదు ధనంబుపై నంత్యజన్మ। చాలు యాయావరము
శిలోంఛ బుసాకు। గలుగునే వేడ్కసమలోష్టకాంచనులకు। నధనములమీద

ననివిప్రుఁడపలపించు॥ వ॥ ఆచందంబున మనసుపట్టియుండంజాలక॥ సీ॥ అవుఁగా
కయేమిద్రవ్యము దెచ్చినాఁడవు తెచ్చినాఁడ ధనంబు డింపములుగను। దెత్తుఁగాక
మియీదీరు నెంతసువర్ణ మెంతయిచ్చినజిత్తము గురునంత। మేలుగాకేమిటం
కాలజాళెము తెవ్వియుల్ల పెట్టియనిండియున్నయవియె। యుండుఁగాకేమియే
నోయెందరో పాత్రమీవ పాత్రంబుగాకెందరేల। యనుచునొయ్యొయ్యమంత
నంబాడుచుండ। బ్రాహ్మణుండును జండాలభటుతుఁగూడి। ద్రవిణలాభంబు తీర్థ
యాత్రాఫలంబు। దివుటమైగౌరిభాగీరథీతటమున॥ గీ॥ అంతనమ్మక బ్రాహ్మణుం
డర్థపరత। నిట్టులను బుల్కసునితోడ నెడదవడక। నేనయీయర్థము పరిగ్రహిం
చుఁబాడ। నూరుడుగలసినసీధనంబొల్లఁజూవె॥ వ॥ అనిపలికిన జండాలుండు
సమ్మతించి మణికర్ణికాహ్రదంబుతీరంబున గోమయంబునంబట్టుసేసి మార్తాం
డకిరణంబులతో మారుమండు పదియాఱువన్నె బంగారంబు రాశివోసి చతురశ్ర
ప్పుగునప్పట్టుమీఁద బ్రాహ్మణునిలిపి భాగీరథీజలంబులదత్పాదంబులు ప్రక్షాళిం
చి గంధపుష్పాక్షతలం బూజించి యమ్మహాదానంబు ధారాసలిల పూర్వకంబు
గా విశాలాక్షీసహితుండు గాశీపతి విశ్వనాథుండు సంప్రీతుండగుంగాకయనిన
తనికిదానం బిచ్చిన బ్రాహ్మణుండు సంతుష్టాంతరంగుండై నిజనివాసంబునకు
తుగుజన్నాలుండునుదన దేశంబునకుం బోవుదదనంతరంబ॥ క॥ బహుళద్రవ్యంబు
బ్రతిగ్రహముగొని మెమాల చేతగంగకడనుని। మ్మహిసురుడు వంశమునకును।
బహిష్కృతుడో యనుచు జాటబంపిరి విప్రుల్॥ క॥ చండాలాత్తద్రవిణుడు। చండాల
బ్రాహ్మణుండు జగతి సాక్షాత్। చ్చండాలుడుగాశినిష్ఠి। డుండినసేముండమందు
రుర్విదివిజుల్॥ వ॥ ఇవ్విధంబునంగాశికానగరంబున భూతాక్రోశంబుగాగన్న
వాఁరెల్లనుండ నిందింప విని విని విసివి వేసరి యొక్కనాఁడర్ధరాత్రసమయంబున
మహానందుండానందకాననంబు వెడలి పారభీతుండై కాకభీతంబగు దివాంధం
బునుంబోలె జీకాకుపడి పుణ్యదేశంబులు చారనెలవులేమిఁ గుటుంబసహితుండై
కీటక దేశంబునకుం బోవుచాఁడై యడవిమార్గంబున॥ గీ॥ తానునిల్లాలు కొమ్మయు
దనయయుగము। మొలలదీనారములజాళెములు వహించి। సాతుఁగూడి చనంగ
దస్కరులబాకి। నలుగురం బట్టి ధనమెల్ల నొలిచికొంద్రు॥ వ॥ వొలిచికొనియా
దొంగలిట్లని విచారింతురు॥ గీ॥ ధనము హెరాళమబ్బెనీతడు భళాయి। వీడు
పారిపోననతిగిన వెదకి వెదకి। మనల నెపమూర్చుఁగాకేల మనగనిచ్చు। నితనివధి
యింతమని నిశ్చయింతురపుడు॥ వ॥ వధియింపనిశ్చయించి బ్రాహ్మణునిం జేరిక
ఖిద్దీడిరోయి విప్రుండ నీవు నీకుటుంబంబును మీయిష్టదైవంబులం దలంచికొండ

నుటయు॥ గీ॥ అంబురుహనేత్ర శ్రీవిశాలాక్షిఁదలఁచు। బ్రాహ్మణుడు చిత్తమున
విశ్వభర్తఁదలఁచు। దలఁచుబుత్రత్రయంబు సత్కీర్తియుక్తి। గంధపీఠాగ్రకరిరాజు
డుంఠిరాజు॥ వ॥ వెండియు మహానందుండాత్మగతంబున॥ సీ॥ వారుగింటి బ్రాహ్మ
ణిబుణ్యగేహినినేలయపహరించితి గన్నులార్చియార్చి। పడరాని బ్రాహ్మణ
పదవిభస్మంబుగా మధుమాంసముల కేలమరులుకొంటి। బరమనాస్తికుడనయి
పాషండవేషంబు ఘటియించుకొని యేలగాననైతి। జక్రపుష్కరిణిలో జండాల
కునిచేత ధనమపారంబేల ధారగొంటి। నాతతాయికి శతునకన్యాయరతికి బాప
బుద్ధికి విశ్వాసపాతకునకు। నాకు సిప్రాప్త మనిమహానందుడుండె।, మ
స్తకము వాంచి కాంతారమధ్యభూమి॥ చ॥ తలలు దెగంగ వ్రేయుదురు తస్కర
వీరులు వారినల్వురన్। నలువురుజచ్చియన్యజననంబున గుక్కుటజాతిబుట్టుటం। ద
లపగగోళ్లనంగగలకోళ్లను నాలుగునుండు గానన। ప్పలుగులుగూట బెట్టుకొని
పోదురు గాశికి సార్థవాహనుల్॥ సీ॥ రేపాడి మణికర్ణికాపయోవేణికమజ్జనం
బాడు నేమంబు మెరయ। ముక్తిమంటపములో మునిజనంబు పఠింప వినునాదియు
పురాణవిస్తరంబు। విశ్వనాథుని దివ్యవేశ్మంబునకు జేయు మైత్రిమీర బ్రదక్షిణత్ర
యంబు। ద్వారభూములజల్లునీరాంజనక్రియాదివ్యాన్నములదీర్చు దేహయాత్ర
నాల్గుజాములును సంజ్ఞాస్వనంబు బొనర్చు। గౌరిభజియించునొక వేళగామరు
సామి। బ్రణవమంత్రంబు క్రేంకారపదముగూర్చు। మిక్కుటంబగు గరిమతో గుక్కు
టములు॥ వ॥ ప్రాగ్జన్మవాసనావశంబున జాతిస్మరణంబు గలిగియా కుక్కుట చతు
ష్కంబు ముక్తిమంటపంబునాశ్రయించి మోక్షంబువడయుం గావున నమ్మంట
పంబునకు గుక్కుటమంటపంబను సంజ్ఞాంతరంబు సంభవించు ననిశంభుండు విశ్వం
భరునకు నావృత్తాంతం బానతిచ్చి విశ్వేశ్వరలింగంబుతో సాంగత్యంబు వహిం
చెనని చెప్పుటయు॥ గీ॥ కుంభసంభవుడంబికాసంభవునకు। బ్రణతుడై దేవతా
యాత్రపరత దెలుపు। క్రమమునై నేదిమొదలుగా గాశియందు। తీర్థమాడగ
నహంబుదివిజవంద్య॥ వ॥ అనిశంగుమారస్వామి చక్రపుష్కరిణీ తీర్థంబుదే
వర్షిపితృతర్పణంబు నాదిత్యద్రౌపదీవిష్ణుదండపాణిమహేశ్వరుండుంఢివినాయ
కజ్ఞానవాపినందికేశ్వర నరకేశ కాశీశ్వరుల సేవించి విష్ణువిశ్వేశ్వరుల నారా
ధించెనదియనంతరంబ యోంకారలింగంబు మత్స్యనరీకృత్తివాసో లింగంబు
గత్నేశ్వరాస్ఫుచన్ద్రేశ్వర కేదారేశ్వర కరవీకేశ్వర వృషేశ్వర పార్వతీశ్వర పశుప
తీశ్వర గంగేశ్వర స్వస్తీశ్వర సతీశ్వర తారకేశ్వరుల దర్శించునది శైలేశ్వర సంగ
మేశ్వర మన్దాకినీశ్వర మణికర్ణికేశ్వర కోటీశ్వర [illegible]లేశ్వర శుక్రేశ్వ రా

గ్నీశ్వరులగు లేశ్వర భారభూతేశ్వర కపీశ్వర మందారేశ్వర తిలకపర్ణీశ్వర త్రి
పురాంతకేశ్వర మనఃప్రకారేశ్వర ప్రీతికేశ్వర బ్రహ్మేశ్వర రాగస్త్యేశ్వర కశ్యపే
శ్వర హాటకేశ్వర సేనావినాయక త్రిసంధ్యేశ్వర విశాలాక్షు పరమేశ్వర శాలినా
యక వృద్ధాదిత్య చండచండేశ్వర భవానీశ్వర పదాన్నేశ్వర వీరభద్రేశ్వర పంచ
వినాయకులం బూజించునది॥ సీ॥ యాత్రాక్రమంబిదియానంకాననవాస్తవ్యదె
వతావర్గమునకు। నిది కాశికాఖణ్డమిమ్మహాఖణ్డమ్ము। శ్రీమహాస్కాందవార్ధికినమృత
ము। పఠియించిననుదీని వ్రతిలిఖించిన విన్న దానంబు చేసిన దారులోహం। పాపా
ణపీటికో పరిభాగమున నిల్పి గంధపుష్పముల నక్షతలు బూజ। సేసినను గాశికాభ
ర్తశివుడు విశ్వనాయకుడు లక్ష్మి నిచ్చు దీర్ఘాయు నొసగు। ధ్రాభవంబు ప్రసాదిం
చు భక్తతతికి। శ్రీవిశాలాక్షి కృపసేయు జింతితములు॥ శా॥ కర్ణాటక్షితిపాల
మౌక్తికసభాగారాంతరాకల్పిత। స్వర్ణస్నానజగత్ప్రసిద్ధకవిరాట్ సంస్తు
త్యచారిత్రుడు। గ్దార్ణోరాశి గభీరపారిష్ఠాముఖమధ్యాస్ణాపరాహ్ణార్చితావర్ణా
వల్లభ రాజశేఖరమణీపంటాన్వయగ్రామణీ॥ క॥ హేమాద్రిధీరదక్షా-రామ
శ్రీభీమశంకర కృపాలక్ష్మీ। సామగ్రీపరివర్ధిత । భూమీసామ్రాజ్యవిభవపుణ్యా
శ్లోకా॥ ... ...

మాలిని॥ వికచకమలనేత్రా వేమమాంబాసుపుత్రా । సకల నృపశర
ణ్యా సంశ్రితాశేషపుణ్యా. మకరనిధిగభీరా మానినీచిత్తచో
రా। ప్రకటగుణతరంగా రాగువేశ్యాభుజంగా॥

గద్య॥ ఇది శ్రీమత్కమలనాభపౌత్ర మారయామాత్య పుత్ర
సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయ ప్రణీతంబయిన
కాశీఖండంబను మహాప్రబంధంబునందు
సప్తమాశ్వాసము- సంపూర్ణము

Moonoosawmy Naidu
Counter Clerk
Submarine Telegraph office
Madras.

END OF
TITLE